# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారము, మార్చి 26, 2003

11వ శా. స. X స. వాల్యూం -- V నంబరు --3

శక సంవత్సరము - 1925, చైత్రం - 5

**WEDNESDAY, THE 26th MARCH, 2003**
**11 L.A. X S. VOL-- V No. - 3**
**5 - Chaitra , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## బుధవారము, మార్చి 26, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –1)
5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. 2002 – 2003 సం.నకు అనుబంధ అంచనాల సమర్పణ

8. ప్రభుత్వ బిల్లులు

1. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి సరుకుల ప్రవేశంపై పన్ను (సవరణ) బిల్లు
(ప్రవేశపెట్టబడినది)

2. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి మోటారు వాహనాల ప్రవేశంపై పన్ను (సవరణ)బిల్లు
(ప్రవేశపెట్టబడినది)

9. సభా కార్యక్రమము

10. 2003–04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XXX (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXXVIII (38) | – | పౌర సరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. XXVIII(28) | – | పశుసంవర్థన, మత్స్యాగారములు |

11. ప్రభుత్వ బిల్లులు

1. 2003, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత అమ్మకముల పన్ను బిల్లు
(ఎల్.ఎ.బిల్ నెం.4/2003 ) (ఆమోదించబడినది)

2. 2002, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత వర్ణముల మరియు అనుసూచిత జాతుల కమిషన్ బిల్లు
(ఎల్.ఎ.బిల్ నెం.50/2001 ) (ఆమోదించబడినది)

3. 2003, కాంట్రాక్ట్ కార్మికుల (క్రమబద్ధము మరియు రద్దు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్ నెం.5/2003 ) (ఆమోదించబడినది)

12. 2003–04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. XXX (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXXVIII (38) | – | పౌర సరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. XXVIII(28) | – | పశుసంవర్థన, మత్స్యాగారములు |

(ఆమోదించబడినవి)

---------

## సభా కార్యక్రమము

డా.జి. చిన్నారెడ్డి(వనపర్తి) : 610 మీద హౌజ్ కమిటీ ఇచ్చిన రిపోర్టును ఇంప్లిమెంట్ చేయాలి. ఇంటరిమ్ రిపోర్టు ఇచ్చి పది రోజులు అయిపోయింది

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్): అమ్మా, 610 .....

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): ఒక స్టేట్‌మెంట్ ఇప్పించడమ్మా.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): కాందీశీకుల పేరు మీద కోట్లాది రూపాయాల విలువైన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. దాని గురించి చర్చించాలి. కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ ఇదంతా చేస్తున్నట్లుగా పేపర్లో వచ్చింది.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రాంతీయ అసమానతలకు కారణం అవుతున్నది.

డా.జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, హోమ్ మినిస్టర్ డిపార్టుమెంట్‌లోనే దాదాపు 260 మంది ఎస్.ఐ.లు ఇక్కడ అన్యాయంగా పనిచేస్తున్నారు.

(కాంగ్రెస్, బిజెపి, సిపిఐ.ఎం పార్టీలకు చెందిన అనేక మంది సభ్యులు లేచి నిలబడి అంతరాయం కల్గించసాగారు)

మేడమ్ స్పీకర్ : నన్ను చెప్పనీయండి. First Adjournment Motion given noticeof by Dr. Y.S. Rajsekhara Reddy and others regarding implementationof House Committee interim report on G.O.Ms.No. 610 intoto, second adjournment motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding valuable land worth crores of rupees is being alienated in the name of doing justice to the repatriates and the poor in and around Hyderabad and Ranga Reddy districts by the Chief Commissioner of Land Revenue and third adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding interim report of House Committee on610 G.O. which was issued under Presidential Order under Six Point Formula and non-implementation of recommendations of the House Committee thereon leading to agitation among employees and un-employed - have been disallowed.

(అంతరాయం )

304 కింద నోటీసు ఇవ్వండి. నేను అలా చేస్తాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నది.

మేడమ్ స్పీకర్ :రేపు ఎలాగూ మీకు వస్తుంది ఇంకొక నోటీసు 304 కింద ఇవ్వండి.

శ్రీ ఎ .ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్): ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ఏమి చేస్తారో చెప్పండి.

మేడమ్ స్పీకర్ : 304 ఇచ్చినట్లయితే, tomorrow you will not get the opportunity..

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి : ఒకటిన్నర సంవత్సరం పాటు హౌజ్ కమిటీ నడిచిందమ్మా . తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రకాష్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉన్నారు. ఒక టైమ్ బౌండ్‌గా చేయకపోతే ఎట్లా? ఇది ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు సంబంధించినది.

శ్రీ డి. నాగేందర్ : హోమ్ మినిస్టర్‌గారు చెప్పారు తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరగకుండా చూస్తామని.....

Madam Speaker : If you do not want to listen, what can I say. 304 కింద ఇవ్వండి నేను అలా చేస్తాను. రేపు మీకు అపర్చన్యూటీ వస్తుంది, I will allow it to discuss.

Sri P.Goverdhan Reddy(Munugode) : Let the Government assure the House.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫేయర్స్ .

(అంతరాయం )

(శ్రీ కాగిత వెంకట్రావు నుండి అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ : తెలంగాణ గురించి నీకు (శ్రీ కాగిత వెంకట్రావు నుండి అంతరాయం ) ఎందుకయ్యా? కూర్చో .610 జిఓ ఇంప్లిమెంట్ చేయాలా వద్దా?

మేడమ్ స్పీకర్ : నాగేందర్ అంత ఆవేశం అక్కర్లేదు. అంత ఆవేశం పడక్కర్లేదు.

(శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ : ఏ ..దయాకర్, నువ్వు కూడ తెలంగాణా వాడివే, రిపోర్టు ఇంప్లిమెంట్ చేయాలా వద్దా?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, హౌస్ కమిటీ ఎప్పుడు అయినా రిపోర్టు సబ్మిట్ చేసినపుడు, there is a procedure. రిపోర్టు వచ్చిన తరువాత దానిని మీరు గవర్నమెంట్‌కు పంపిస్తారు, గవర్నమెంట్ దానిని ఎగ్జామిన్ చేసి యాక్షన్ టేకన్ రిపోర్టును ఫైల్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా .......

(అంతరాయం )

Let me complete. I am told by the Hon'ble Speaker that the report of the House Committee was sent to the Government and the same is under consideration. Another important thing is that the said House Committee is still under job and that they only submitted their interim report. The Government will come back to the House with the Action Taken Report on the interim report of the Committee. This is the procedure. The Minister for Home has already stated that whatever the anamolies are there, they will be rectified and necessary justice will be done. దానికి పెద్ద రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదు. ఎక్కడ అనామలీస్ ఉన్నా, హోమ్ మినిస్టర్‌గారు కూడ చెప్పారు, we will examine it and come back to the House with the ATR.

శ్రీ నోముల నర్సింహయ్య : అమ్మా, హస్ కమిటీ మెంబర్‌గా నేను మాట్లాడుతాను. నాకు ఒక్క నిమిషం ఇవ్వండి.

(ఈ దశలో డా. పి. శంకర్‌రావు మాట్లడటానికి ప్రయత్నించారు )

మేడమ్ స్పీకర్ : ఐ విల్ నాట్ అలౌ ఎనీబడీ.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, హౌస్ కమిటీ ఇంటెరిమ్ రిపోర్టు ఇచ్చింది. అది యునానిమస్ రిపోర్టు కూడ . ఆ మేరకు , that interim report has already been sent to the Government. ఇంతకు ముందు హోమ్ మినిస్టర్‌గారు, మిగిలిన మంత్రులు ప్రభుత్వం తరపున మాట్లాడుతూ ఏ విధమైన ఇర్రెగ్యులారిటీస్ జరగలేదని ఇదే హౌస్‌లో చెపుతూ, ఏదైన జరిగి ఉంటే వెంటనే we will rectify the matters అని చెప్పారు. హోమ్ మినిస్టర్‌గారు అప్పుడు మాట్లాడుతూ, తెలంగాణాకు ఎక్కడ అన్యాయం జరిగి ఉన్నా తన తల తీసి ఇస్తానన్నారు. వారి తల ఎవరికీ అవసరం లేదు. ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని హౌస్ కమిటీ క్యాటగారికలీగా రిపోర్టు ఇచ్చింది, and that has been sent to the

Government. ఏటిఆర్ అనేది ఫార్మల్‌గా ఎప్పుడో హౌస్‌లో పెట్టే పద్ధతి కాకుండా , చాల క్యాజువల్‌గా రిప్లయ్ చెప్పకుండా దీని యొక్క కార్యక్రమాన్ని ఏ తారీఖు లోపల పూర్తి చేస్తారు? ఒక వారం లోపలనా, ఒక నెల లోపలనా? ఖచ్చితంగా ఎప్పుడు ఈ కార్యక్రమం పూర్తి చేస్తారు అనే ఒక మాట చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పారు. యాక్షన్ టేకన్ రిపోర్టు గవర్నమెంట్ సైడ్ నుండి వస్తుందని వారు చెప్పారు. నేను సబ్జెక్టులోకి పోను.

ఉ. 8.40

ఇక్కడొకటి గమనించాలి. హౌస్ కమిటీ ద్వారా పిలిస్తే అధికారులు రావడం లేదు. వారికి నిర్లక్ష్యం. ఇప్పటికే సమయం దాటి పోయింది. రిపోర్టుకి సంబంధించి, ప్రభుత్వం వైపు నుంచి కొన్ని డిపార్టుమెంట్సుకి చెప్పాం. తమరి ద్వారా నోటీసులు ఇచ్చాం. చర్చించాలన్నాం. ఎజెండాలోకి రావడం లేదు. దయచేసి స్టేట్‌మెంట్ ఇప్పించి, వాళ్లు ఎట్లా మూవ్ అవుతారో చెప్పమనండి. సంవత్సరాలు గడిచిపోయాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, ఇప్పుడు వారిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషను విషయంలో మాకు అభిప్రాయ భేదం లేదు. ఆ విషయంలో మేము కూడా సీరియస్ కన్సెర్న్‌తో ఉన్నాం. ఆ రిపోర్టును అమలు చేయాలనే మా పార్టీ కూడా కోరుతోంది.

ప్రభుత్వానికి సంబంధించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని చెప్పాము. అన్యాక్రాంతం చేసేది వేరే ఎవరో కాదు, గవర్నమెంటులో ఉన్న సిఎల్ఆర్ ఆఫీసు నుండి ఫైల్సు చక చక నడిచి, వందల కోట్ల రూపాయల భూమి కాందిశీకుల పేరు మీద పోతున్నాయి. ఇప్పుడీ విషయంలో ఏ నిర్ణయాలు తీసుకున్నారో వాటిని ఆపి, వెంటనే చర్య తీసుకుంటారా లేదా? బాధ్యులైన వారి మీద ఏ రకమైన చర్య తీసుకుంటారు?

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker this is my personal request to you that as the interim report of the House Committee has already been sent to the Government for examination and implementation of the recommendations given by it, you please direct the Government to fix a time limit to implement the report.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :– మేడమ్ స్పీకర్, కాంగ్రెస్ శాసనసభ్యులు మాట్లాడుతూ 610 జీవో అమలు విషయంలో నా తల తీసుకుంటానన్నానని అంటున్నారు. నా తల నేను తీసుకునే శక్తి నాకు లేదు. ఒకసారి డిబేట్ టైములో ఎమోషన్లో ఒక మాట చెప్పాను. మా గవర్నమెంటులో తెలంగాణాకు ఎక్కడ అన్యాయం జరిగినా తల తీసుకుంటామని చెప్పామే తప్ప వెనక్కిపోమని చెప్పాము. I stand by this. మీరు చేసిన పాపాలను మేము సరిదిద్దుతామని చెబుతున్నాను. It is under process. మీరు అధికారంలో ఉన్నపుడు మీ మహానుభావులు తెలంగాణాకు చేసిన అన్యాయాలను, వెనుకబాటుతనాన్ని సరిదిద్దడానికి, ఆనాడు మీరు చేసిన దానిని సరిదిద్దుతాము. వాళ్ల పార్టీలోనే తెలంగాణా కాంగ్రెస్, రాయలసీమ కాంగ్రెస్, కోస్తా కాంగ్రెస్ – ఇది ఏమిటి? వాళ్ల పార్టీకి ఒక సిద్ధాంతం ఉందా? ఈ రోజు మధ్యంతర నివేదిక హౌస్ కమిటీ ఇచ్చారు. ఇంకా ఆ కమిటీ జరుగుతూనే ఉంది. వారు చూస్తూనే ఉన్నారు. ఇచ్చిన మధ్యంతర నివేదికను పరిశీలించి, గవర్నమెంటులో ప్రాసెస్ చేయమని చెప్పాము. It is under process. త్వరలో పూర్తి చేస్తామని, తప్పకుండా చేస్తామని తెలియ జేస్తున్నాను . (కాంగ్రెసు సభ్యుల నుద్దేశించి) మీలాగా మేము వెనక్కిపోము. మీరు చేసిన పాపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉంది. అవి మా హయాములో జరగలేదు. జరిగిన చిన్న

అంశాలను రెక్టిఫై చేస్తున్నాము. వెనక్కి పోలేదు. పోము కూడా అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ కమిటీకి ఎప్పుడు ఏ సమాచారం కావాలంటే ఆ సమాచారం హోం డిపార్టుమెంటు ద్వారా క్లియర్‌గా ఇచ్చాము. టోటల్‌గా వారిచ్చిన రిపోర్టు ప్రకారం ఇమీడియెట్‌గా ఎగ్జామిన్ చేయాలి. We are doing it. ఎగ్జామిన్ చేసి, ప్రాపర్‌గా యాక్షను తీసుకుని మీకు తెలియజేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మా పార్టీ గురించి మాట్లాడేరు, మరి మేము మాట్లాడవద్దా? అధ్యక్షా, హోం మినిస్టరు గారు మాట్లాడే మాటలు వింటే తెలుగుదేశం ప్రభుత్వం నిన్ననో మొన్ననో అధికారంలోకి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. గడచిన 20 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 15 సంవత్సరాలు నూటికి నూరు పాళ్లూ మీరే అధికారంలో ఉన్న మాట అవాస్తవమా? 1995 తర్వాత జోన్ రెగ్యులేషను మార్చింది వారు కాదా? ఈ పాపాలకు ఎవరు బాధ్యులో ఎంక్వయిరీ చేయిద్దామా? చర్చకు పెడదాం. వారెంత నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు? గడచిన 20 సంవత్సరాలలో 15 సంవత్సరాలు అధికారంలో ఉండి, మీరు కాంగ్రెసు పార్టీ గురించి మాట్లాడతారా? మేము చేసినవి పాపాలా? మీరెంత కాలం చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకుంటారు? ఇంత నిస్సిగ్గుగా మాట్లాడటానికి, సిగ్గు ఉండాల్సిన పని లేదా? ఈయొక్క సమస్య పైన 20 సంవత్సరాలలో జరిగిన అన్యాయాలు ఏమిటి? అంతకు ముందు జరిగిన అన్యాయాలను రెక్టిఫై చేయడం కోసం కాంగ్రెసు పార్టీ ఏం చేసిందో చర్చకు పెడదామా? ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారు? కొత్తవాళ్లెవరైనా వింటే వీరు ఏ ఆరు నెలల క్రితమో, సంవత్సరం క్రితమో అధికారంలోకి వచ్చారని, వీరికి సంబంధం లేదని అనుకునే పద్ధతిలో మాట్లాడుతున్నారు. మా పార్టీ గురించి అంటారా? మాకు తెలంగాణా కాంగ్రెసు, రాయలసీమ కాంగ్రెసూనా? Yes. మాది భారత జాతీయ కాంగ్రెసు పార్టీ అని మీకు చెప్పాల్సిన పని లేదు. ఏం మాట్లాడుతున్నారు? ఒక ప్రాంతానికి, ఒక జిల్లాకు, ఒక నియోజకవర్గానికి సంబంధించి ఏ కష్టం వచ్చినా, ఏ నష్టం జరిగినా మాట్లాడకపోతే మేము ఎన్నికైన ప్రజాప్రతినిధులము కామా? We will definitely talk. చాలా గట్టిగా మాట్లాడతాము. ఎందుకు మాట్లాడము? ఇంత అన్యాయంగా మాట్లాడతారా? మేము పాపాలు చేశామా? గడచిన 20 సంవత్సరాలలో మీరు అధికారంలో ఉండి, మీరు చేసిన పాపాలను బైట పెట్టే కార్యక్రమానికి సంబంధించి, తెలుగుదేశం పార్టీకి చెందిన మెజారిటీ సభ్యులు గల ఒక హౌస్ కమిటీలో, తెలుగుదేశం పార్టీకి చెందిన మెంబరు ఛైర్మన్‌గా ఉన్న కమిటీలో ఈ తప్పులు 1995 నుంచి చేశారని, ఇవి ఎక్కువ అయ్యాయని రిపోర్టు ఇస్తే, ఇవి కాంగ్రెసు పార్టీ చేసిన పాపాలా?

ఉ. 8 . 50

ఎంత నిస్సిగ్గుగా మాట్లాడగలుగుతున్నారు మీరు ? ఇప్పుడు కూడా అడిగేది ఒకటే . 95 సంవత్సరం తరువాతే ఎక్కువ తప్పులు జరిగాయి . రిపోర్టు ఇచ్చారు మీరు చూడండి ఆ రిపోర్టులో ఉంది . ఈ రిపోర్టు చర్చకు పెడతారా ? మీరు రెడీయా ? ఈ రిపోర్టు ఇచ్చింది మేము కాదు . తెలుగుదేశం పార్టీ సభ్యులు మెజారిటీగా ఉన్న, తెలుగుదేశం పార్టీ సభ్యుడు హౌస్‌కమిటీ ఛైర్మన్‌గా వున్న హౌస్‌కమిటీ ఇచ్చిన రిపోర్టు ఇది . ఆ రిపోర్టును ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తున్నారు అని అడిగితే, దాని గురించి ఇన్నిరకాల మాటలు మాట్లాడాలండీ ? రాజకీయం చేస్తుంది మీరా మేమా ? అన్యాయం జరిగింది, సవరించండి అంటే ఆ కార్యక్రమం చేయకుండా , ప్రత్యేక తెలంగాణా వాదం రావడానికి కారణం నూటికి నూరుపాళ్లు మీరు, మీ ప్రభుత్వం అని చెబుతున్నాను . ఇరిగేషన్ ప్రాజెక్టులుగురించి ఏ మాత్రం పట్టించుకోకుండా కుంభకర్ణ నిద్ర పోయారు కాబట్టి ఇటువంటి సమస్య వచ్చింది . లేకపోతే వచ్చే సమస్యా అధ్యక్షా . తప్పులు మీరు చేసి ఇంకొకరిని అనడానికి కొంచెమయినా సిగ్గు కావడంలేదా ? ఎంత నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు . మేము సిద్ధంగా ఉన్నాము . ఈ రిపోర్టుపై చర్చకు సిద్ధం . చర్చ పెడతాము అంటే ఇప్పటికయినా సరే ఎంత త్వరగా ఈ రిపోర్టు ఇంప్లిమెంట్ చేస్తారని అడిగితే, మంత్రిగారు ఎంత క్యాజుయల్‌గా మాట్లాడుతున్నారు ? రిపోర్టు ఇచ్చారు , గవర్నమెంట్‌కు పంపుతాము, గవర్నమెంట్ యాక్షన్ తీసుకుంటుంది, తరువాత యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇస్తారు అని క్యాజుయల్‌గా ఇటువంటి రిపోర్టులు తీసుకుంటున్నారు కాబట్టి మీరు ప్రాంతీయ అసమానతలు తగ్గించాలనే ఉద్దేశ్యం మీలో ఏ కొంచెం కూడా లేదు కాబట్టి ఇటువంటి సమస్యలు వస్తున్నాయి .

మేడమ్ స్పీకర్ ః మీరు చెప్పాల్సింది చెప్పారు . మీకు టైం ఇచ్చాను . ఇంకా ఏమిటండీ .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః మాపార్టీ మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మేము జవాబు చెప్పాలా లేదా ? మాపార్టీ మీద మాట్లాడడానికి ఎందుకు ఎలౌ చేశారు ? ఏమి పద్ధతి ఇది ?

మెడమ్ స్పీకర్ ః చాలా అవకాశం ఇచ్చాను .

(అంతరాయం )

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి 610 జివో పై సభాసంఘం ఇంటెరం నివేదిక వెంటనే అమలుచేయాలి అని వున్న ప్లే కార్డులు చూపించసాగారు )

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్, ఈ రోజు వాళ్లకు తెలుసో తెలియదో కాని 610 జివో ఇస్యూ చేసింది కూడ, అంతకుముందు ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా నెత్తినోరు కొట్టుకుని ఎంతమంది అడిగినా రెస్పాండ్ కాకపోతే తెలుగుదేశం గవర్నమెంట్ వచ్చిన తరువాత 610 జివో ఇచ్చిన సంగతి బహుశా రాజశేఖర రెడ్డిగారికి తెలుసో తెలియదో వెరిఫై చేసుకోవాలి . రెండవది వారు ఏదో మాట్లాడుతున్నారు సిగ్గులేదా, గిగ్గు లేదా అని అంటున్నారు . ఇక్కడ ఉద్రేకాలకు స్థానం లేదు, అవసరం కూడా లేదు . నేను సిద్ధంగా ఉన్నాను . మీరు అంటున్నారు తెలుగుదేశం పార్టీ ఈ రోజు రాలేదు 20 సంవత్సరాల నుండి ఇక్కడ వున్నారు . 15 సంవత్సరాలు అధికారంలో వున్నారు . అంతకుముందు మీరు వుంటున్నారు . తెలంగాణా ప్రాంతానికి ఉద్యోగాల అపాయింట్‌మెంట్లతో సహా ప్రతి విషయంలోను వారి పీరియడ్‌లో ఏమి జరిగిందో చర్చించడానికి దయచేసి మీరు అనుమతించండి . రేపు డిబేట్ పెట్టండి . ఎవరి టైంలో ఏ విధంగా అన్యాయంచేశారో ఎంత నిస్సిగ్గుగా మీ నాయకులు పనిచేశారో మీరు ఒకసారి చూడండి, చదవండి తెలంగాణా వెనుకబాటు తనరం గురించి గ్రామాలలో మాట్లాడుతున్నారు . మా ప్రభుత్వం వచ్చిన తరువాత చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో కొంత చేస్తున్నాము . వెనుకబాటు తనం తగ్గించడానికి అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటున్నాము . సమానదృక్పథంతో వెళుతున్నాము . ప్రాంతీయ తత్వాన్ని ఈ రాష్ట్రంలో లేపింది మీపార్టీ అని నేను ఘంటాపథంగా చెప్పగలుగుతాను . This Government is committeed for the development of the backward areas in the State. వెనుకబడిన ప్రాంతాలు రాష్ట్రంలోలో ఎన్నో వున్నాయి . ఒక్కొక్క జిల్లావారీ తీసుకుంటే, మేము, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని నిధులు కేటాయించాము . మేము వచ్చిన తరువాత అసమానతలు తగ్గించాము . మీ పీరియడ్లో ఎంత అన్యాయం చేశారో, ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోకుండా మీరు చేసిన అన్యాయం మేము సరిచేస్తుంటే ఇంకా సిగ్గు లేదని ఆయన మాట్లాడుతున్నారు . దయచేసి ఒకరోజు చర్చ చేయండి, this Government is ready to discuss very seriously. వాళ్ల పీరియడ్లో వాళ్లు ఏమి చేశారో, మేము ఏమి చేశామో, ఏ ప్రాంతం ఎక్కడెక్కడ డెవలప్ చేశామో చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాము . ఇది ఇంపార్టెంట్ ఇస్యూ కాబట్టి దయచేసి దీనిపై డిబేట్ పెట్టాలని మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను . రాజకీయ లబ్ధి కోసం ఎక్కడ ఏది జరిగితే అక్కడ వాలుతారు అధ్యక్షా . ఆ రకంగా ఎడ్వాంటేజ్ తీసుకోడానికి ప్రయత్నించేది మీపార్టీ తప్ప మేము ఎప్పుడూ ఆ ప్రయత్నం చేయలేదు . మీరు చేసిన పాపాలు సరిచేస్తున్నాము ఈ విషయంలో ఖచ్చితంగా ఎక్కడా అన్యాయం జరగకుండా చర్య తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఏదో మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం మంచిది కాదని గౌరవసభ్యులకు నేను విన్నవించుకుంటున్నాను .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి

మేడమ్ స్పీకర్ : దీనిపై డిస్కస్ చేయాలన్నదే అందరీ అభిప్రాయం కదా , నేను డేట్ ఫిక్స్‌చేస్తాను . మీ అందరికి అదే అభిప్రాయం ఉంది . తప్పకుండా ఎలా చేస్తాను . రేపు డిస్కస్ చేయడానికి గవర్నమెంట్ రడీ అంటున్నారు . వారికి ఏ విధంగా కావాలంటే ఆ విధంగా మాట్లాడుకోండి . ఎవరు కాదన్నారు . ఇపుడు క్వశ్చన్ అవర్‌కు పోదాము .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మాపార్టీ అభిప్రాయం చెప్పవద్దా ?

మేడమ్ స్పీకర్ : డిస్కషన్ వద్దని చెబుతారా ?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : డిస్కషన్ కావాలా వద్దా అని మా అభిప్రాయం చెప్పవద్దా ?

మేడమ్ స్పీకర్ : డిస్కషన్ కావాలని అన్నారు కదా ?

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, please see the mood of the House. సభముందు వాయిదా తీర్మానం ఉంది . దానిని గురించి వెంటనే చర్చ చేపట్టడానికి మేము సిద్ధం అని ప్రభుత్వపక్షం అంటున్నారు . ప్రైయటెవే మనం ప్పుడు చర్చ చేపడదాము .

మేడమ్ స్పీకర్ : నేను డిసెలౌ చేశాను . రేపు చర్చ చేసుకోండి . ఇప్పుడు చర్చ ఎట్లా చేస్తారండీ, రేపు చేసుకోండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : మిగిలిన ఎజెండా వాయిదా వేసి , ఈ వాయిదా తీర్మానం ఒప్పుకుని వెంటనే చర్చ చేపట్టండి . వారికి ఏ విధమయిన అభ్యంతరం లేదని అన్నారు . ఎవరి ప్రభుత్వాలలో ఏ ఏ మేరకు ఎన్ని ప్రాజెక్టులు కట్టారో, రు 57 వేల కోట్లు అప్పుతెచ్చి ఏమి పొడిచారు ? తెచ్చిన అప్పులో సగం ఖర్చుపెడితే రాష్ట్రానికి సంబంధించిన అన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యేయి . ఈ సమస్య ఉండేది కాదు . Therefore, I request you to kindly allow our Adjournment Motion relating to the implementation of the report of the House Committee. మాకు ఏ విధమయిన అభ్యంతరం లేదు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఇంతకుముందుగా ఈ 610 జివో మీద మాట్లాడేప్పుడు ఆ ఇష్యూ కాదు, సబ్జక్టు మాట్లాడమన్నారు కాబట్టి 610 జివో అనే పదం వాడలేదు . మేము అడిగిన తరువాత హౌస్‌కమిటీ వేశారు . ఆ 610 జివో హౌస్ కమిటీ ఇంటెరం రిపోర్టు ఇచ్చారు . దానిపై చర్చ చేయాల్సిన అవసరం ఉంది .
ఉ.9.00

ఈ లోపల హైకోర్ట్ ఆర్డర్ ఒకటి వచ్చింది. దానిని ఆధారంగా చేసుకుని ఏది ఎడ్వాంటేజియస్‌గా వుంటే ఆ ప్రకారంగా చేయాలని కొంతమంది బయట ప్రయత్నం చేస్తున్నారు. దానిని వెంటనే ఆపవలసిన అవసరం ప్రభుత్వం మీద, ప్రత్యేకంగా హోమ్ డిపార్ట్‌మెంట్ మీద వుంది. ఎందుకంటే ఎస్.ఐ.ల ప్రమోషన్స్ విషయంలో కొంత కమోషన్ వుంది. ఆ సందర్భంలో దీని మీద చర్చ చాలా అవసరం. గవర్నమెంట్ యాక్సెప్ట్ చేస్తోంది కాబట్టి దయచేసి డిస్కషన్‌కు టైమ్ ఫిక్స్ చేయండి.

చర్చ చేసేటపుడు ఆ వివరాలన్నీ డిస్కస్ చేసి ఈ ప్రాంతంలో అన్యాయం జరగకుండా వుండేలా చూడాలని మేము డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం. ఎప్పుడూ కూడా ఈ హౌజ్‌లో తెలంగాణా అనే పదాన్ని వాడడానికి ఇష్టపడలేదు. తెలంగాణా అనే పదాన్ని వాడి, ఇక్కడ జరుగుతున్న అన్ని రకాల అన్యాయాలూ ఎప్పటి నుంచి జరిగాయి, ఎట్లా జరిగాయి, వాటిని ఏ విధంగా సరిచేయాలని డిస్కస్ చేయాలి.

ప్రత్యేకంగా రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు సిటీకి సంబంధించి ఎస్.ఐ.ల విషయంలో చాలా కమోషన్ వుంది. బయట కొందరు కోర్ట్ తీర్పును తమకు అనుకూలంగా మలచుకోవాలని చూస్తున్నారు. దానిని ఆపవలసిన అవసరం వుంది. ఆ అన్యాయాన్ని ఆపవలసిన అవసరం వుంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I very much welcome the statement given by the Hon'ble Minister for Home that the Government is ready for a debate on the Telangana issue particularly injustice meted out to it. Let all the facts come out. You please allow a debate right now so that all the facts will come out. We are too ready for a debate on this issue. The Home Minister has very emotionally spoken. Nearly out of 563 Civil S.I. posts, 370 are non-locals. It is only in one department i.e. Home. That too in Hyderabad City itself.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా నేను మనవి చేసేది, హోమ్ మినిస్టర్ గారు కాని, మా ప్రతిపక్షాల వారు కాని ఆవేశపడవలసిన అవసరం లేదు, ఇది అందరికీ తెలిసిన విషయమే. ఒకవైపున మధ్యంతర నివేదికలో తెలియజేసిన అంశాలు చాలా బాధాకరంగా వున్నాయి, ప్రభుత్వం చాలా సావధానంగా చూస్తాము అంటే చాలా దారుణాలు జరిగిపోతున్నాయి. నేను కొన్ని డిపార్ట్‌మెంట్స్‌ను పరిశీలించాను. నేను సబ్జక్ట్‌లోకి వెళ్లడం లేదు కాని, ఆ డిపార్ట్‌మెంట్స్ అసలు లెక్క చేయడం లేదు. ఒక వైపున ఆందోళన వున్నపుడు ఇటు వైపున ప్రభుత్వం చర్చ చేద్దామని అంటున్నది. కొంతమంది 'నిండి' అరుస్తున్న పరిస్థితి వుంది, అక్కడ ప్రజలు 'ఎండి'పోయి వున్నారు. అందుచేత ఆ సంగతిని తేల్చమని అంటున్నాము. నేను గౌరవ హోమ్ మంత్రిగారిని ప్రార్థించేది, మీ వారు రిక్రూట్‌మెంట్స్‌లోనూ, ప్రమోషన్లలోనూ అవకతవకలు చేసి ప్రాంతీయ అసమానతలను రెచ్చగొడుతున్నారు. మీవారు కావాలనే సిక్స్ పాయింట్ ఫార్ములాను పాటించడం లేదు. ముందు ఆ సంగతి తేల్చండి.

**( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )**

**( కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు, శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య 'వెల్'లోకి వచ్చారు )**

మేడమ్ స్పీకర్ : వాట్ హాపెండ్ ? మీరు వెళ్లి కూర్చోండి. నా మీద ఎందుకు అరుస్తారు ? దేనికండీ, ఏమిటండీ ఇదంతా ? మీరు వెళ్లి కూర్చోండి, నేను ఇస్తాను. It is not correct.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను సబ్జక్ట్‌లోకి వెళ్లకుండా మాట్లాడుతుంటే మీరు మైక్ కట్ చేసారు. మేము చెప్పేది అసలు పూర్తి చేయవద్దా, అసలు మాట్లాడవద్దా ?

మేడమ్ స్పీకర్ : నేను ఎన్నిసార్లు ఇవ్వలేదు మీకు మైక్ ? ప్రతిదానికి పోడియం దగ్గరకు వచ్చేస్తారా ? ఇది మంచి పద్ధతేనా ? ముందు మీరు వెళ్లి కూర్చోండి.

**( పోడియం వద్ద నుండి, వెల్ నుండి సభ్యులు తమ స్థానాలకు వెళ్లారు )**

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు కోపపడితే నేను ఏమి చెయ్యను ? నేను అనేది హైదరాబాదులోని పాత బస్తీ 6వ జోన్‌లోకి వస్తుందని హైకోర్ట్ స్పష్టంగా చెప్పిన తరువాత పోలీసులకు అధికారం ఇచ్చినందువల్ల పోలీసు డిపార్ట్‌మెంట్ రిక్రూట్‌మెంట్స్‌లో నిబంధనలను పాటించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తోంది. హోమ్ మంత్రి గారికి పదే పదే చెప్పాము. 1989లో ప్రమోషన్ ఇచ్చిన సి.ఐ.లు అందరూ .....

మేడమ్ స్పీకర్ : నేను డిస్కషన్‌కు తరువాత అలౌ చేస్తానని చెప్పాను కదా.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను సబ్జక్ట్‌లోకి పోను.

మేడమ్ స్పీకర్ : మీరు ఇప్పుడేమి చెబుతున్నారు ?

శ్రీ నోముల నర్సింహయ్య : నేను సబ్జక్ట్‌లోకి వెళ్లను. ఈ ప్రాంతీయ అసమానతల వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. ఎంతో సుదీర్ఘంగా ఆలోచించి యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌ను చూస్తామని చెబితే ఇది అయ్యేది కాదు. మేము అంతా ఒకే అభిప్రాయంతో, హౌజ్ కమిటీ ఇన్‌టెరిమ్ రిపోర్ట్‌లో ఆ డిపార్ట్‌మెంట్‌లో ఎస్.పి.ఎఫ్.ను అమలు చేయడం లేదు, ప్రభుత్వం చిత్తశుద్ధితో కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇది జరగదు కాబట్టి దయచేసి చర్చకు అనుమతించండి అని కోరుతున్నాము.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ఏ పక్షం ఎన్ని ఉద్రేకాలకు లోనైనా సరే, ఈ శాసన సభకు ఒక హిస్టరీ వుంది. ఎందుచేతనంటే, ఆంధ్ర ప్రదేశ్ ఒక యూనిట్. ఆంధ్ర ప్రదేశ్‌లో వుండే అన్ని బ్యాక్‌వర్డ్ ఏరియాస్ గురించి డిస్కస్ చేసుకోవడం సందర్భం.

శ్రీ పి.గోవర్ధన్ రెడ్డి : రాష్ట్రంలో వుండే మిగతా బ్యాక్‌వర్డ్ రీజియన్స్ గురించి మీరు తరువాత డిస్కస్ చేస్తే చేయండి, మాకు కావలసిందల్లా తెలంగాణా జిల్లాలకు సంబంధించిన విషయాలు.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా,

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )**

ఇది మంచి సాంప్రదాయం కాదు. అక్కడ లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడారు. ఆయన చాలా హైపిచ్‌లో మాట్లాడడం జరిగింది. ఇక్కడ హోమ్ మినిస్టర్‌గారు సమాధానం చెప్పారు. వారూ, వీరూ, ఇద్దరూ ఒప్పుకున్నారు. ఈ హౌజ్‌కు ఒక సాంప్రదాయం వుంది. ప్రతి జిల్లాలోనూ బ్యాక్‌వర్డ్ ఏరియాలు వున్నాయి. అందువల్ల ప్రతి జిల్లా అభివృద్ధి గురించి ఆలోచించవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. ఆ విదంగా చర్చ పెట్టండి, మాకు అభ్యంతరం లేదు. హోమ్ మినిస్టర్ గారు చెప్పినట్లుగా, గవర్నమెంట్ తరపున ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ఈ రాష్ట్రంలో ఏమి జరిగింది, ఎప్పుడు ఏ సందర్భంలో ఏమి జరిగింది, ఎవరి పరిపాలనలో ఎట్లా జరిగింది, ఏ జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేసారు, ఏ జిల్లా ఏ విధంగా వెనుకబడి వుంది అనే విషయాలపై ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్‌ను ఇవ్వవలసిన అవసరం వుంది. ఆ స్టేట్‌మెంట్ పెడతాము, దానిమీద డిస్కస్ చేయమనండి, మాకు అభ్యంతరం లేదు.

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )**

మేడమ్ స్పీకర్ ః మీ అందరూ మీ అభిప్రాయాలు చెప్పారు కదా.  నన్ను చెప్పనివ్వండి.

( తిరిగి అంతరాయం )

మీరు చెప్పింది నేను విన్నాను కదా, నేను చెప్పేది మీరు వినరా ?  మీ అభిప్రాయాలను మీరు చెప్పారు.  మరి నేను కూడా చెప్పాలి కదా.  ఏమి చేయాలి అనేది నేను చెప్పాలి కదా.

( తిరిగి  కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

ఉ.9.10

మేడమ్ స్పీకర్ః  మీరు మీ అభిప్రాయాలు చెప్పారు.  క్వశ్చన్ అవర్, జీరో అవర్‌ని అయిపోనివ్వండి.తరువాత  టీ బ్రేక్‌లో ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ని పిలిపిస్తాను. ఎలా డిస్కస్ చేయాలనేది చూద్దాము.  ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి ఫైనలైజ్ చేద్దాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఎస్.సి. ఆర్థిక సహకార సంస్థచే సంక్షేమ పథకముల అమలులో అవకతవకలు

ప్రశ్న నెం. 251(6727)

సర్వశ్రీ ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం), సంభాని చంద్రశేఖర్(పాలేర్), టి.జీవన్‌రెడ్డి(జగిత్యాల), పి. రామచంద్రారెడ్డి(పీలేర్), బి. సారయ్య(వరంగల్), జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), వై.ఎస్. రాజశేఖరరెడ్డి, పి.శంకరరావు(షాద్‌నగర్), డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్), పి. క్రిష్ణారెడ్డి(నారాయణఖేడ్), శ్రీమతి జి. కుతూహలమ్మ(వేపంజేరి), శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి), శ్రీ డి.వి. బాలవర్ధనరావు (గన్నవరం)– గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)  సంక్షేమ పథకాలు అమలుపరచే విషయంలోను, ఈ పథకాలకు నిధులను విడుదల చేసే విషయంలోను షెడ్యూల్డు కులాల ఆర్థిక సహకార సంస్థలో అనేక అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా?
ఆ)  భూములు లేని షెడ్యూల్డు కూలాల వారికి  పంపిణీ చేసేందుకోసం సదరు సంస్థ సాగు చేసేందుకు ఉపయోగపడని 17,416 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ)  అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి   ( శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ )ః**

అ) షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థలోని పథకాల అమలు విషయంలో కొన్ని అవకతవకలు జరిగినట్లు దృష్టికి వచ్చింది.
ఆ)  రాష్ట్రంలో 1982–83 నుండి ఈనాటి వరకూ కొనుగోలు చేసిన మొత్తం 57,499.19 ఎకరాలకుగాను 324 ఎకరాల 61 సెంట్ల భూమి సాగుకు యోగ్యం కాదనే విషయం గమనించడమయింది.
ఇ)  సంబంధిత అధికారులపై చర్యను ప్రారంభించడమైంది.  ఇది ప్రాసెస్‌లో ఉంది.

డా.యం.వి. మైసూరారెడ్డిః మంత్రిగారు సమాధానం చెబుతూ కొన్ని అవకతవకలు జరిగిన మాట వాస్తవం అన్నారు. అవి మంత్రిగారి దృష్టికి వచ్చిందో, లేదో. సి.ఏ.జి. కొన్ని ఏమి, చాలా జరిగాయని 1995 నుండి 1998 వరకూ రు.2.58 కోట్లు కార్పొరేషన్‌కి వచ్చిందనీ, రు.253 కోట్లు రిలిజు చేశారనీ, but the Corporation held back huge unspent balances. Rs.112 crores in the year 1995-96. Rs.74 Crores in the year 1998-99. ఈ విధంగా చాలా స్కీమ్స్‌కి అలాట్ అయిన అమౌంట్. చాలా స్కీమ్స్‌కి సంబంధించినవి నేను మంత్రిగారి దృష్టికి మీ ద్వారా తీసుకువస్తాను. Purchase of unsuitable land to S.C. beneficiaries. ఈ 5 శాతం కూడా పర్చేజ్ దానిలో కాలేదన్నారు. Expenditure on Horticulture Programmes Rs.26 lakhs wasted. Poultry complex constructed at the cost of Rs.2.78 crores wasted. The Scheme was largely a failure. Mini transport vehicles were not used for the intended purpose. మంత్రిగారు కొద్దిగాఅని అంటున్నారు. 1995-96లో రు.112 కోట్లు, 1998-99లో రు.74 కోట్లు వాస్తవాలు కావాఅని మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను. నేను చెప్పేది కాదు, సి.ఏ.జి. చూపించిన సమాచారం. తరువాత ఈ భూముల పర్చేజ్‌కి సంబంధించి దాదాపు 17,416 ఎకరాలలో 843 ఎకరాలు నిరుపయోగంగా ఉంది. సి.ఏ.జి. రిపోర్ట్ ఇచ్చారు. సంబంధిత అధికారులు, కలెక్టర్లు ఇందులో ఉన్నారు. కర్నూలు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇన్‌వాల్వ్ అయినారు. చెల్లప్పగారి రిపోర్ట్ ఉంది. వారి మీద ఏమి చర్య తీసుకున్నారు. About Diversion of SCA funds. SCA Funds were diverted for CMEY Programme which was not a programme covered under the SCA. Is it a fact?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ః గౌరవ సభ్యులు వేసిన ప్రధాన ప్రశ్నలో ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌కి సంబంధించి ఇర్రెగ్యులారిటీస్ అడిగారు. అయితే ఎస్.ఇ. కార్పొరేషన్ అనేక స్కీమ్స్ అమలుచేస్తుంది. అంత జనరలైజ్ చేసి ప్రశ్న అడిగితే చెప్పడం కష్టంగా ఉంటుంది. ల్యాండ్ పర్చేజ్ మీద వారు ప్రశ్న వేశారు కాబట్టి సమాధానం చెప్పాను. ఇతర అంశాలు ఉంటే వేరే ప్రశ్న వేస్తే చెబుతాను. ల్యాండ్ పర్చేజ్‌లో సి.ఏ.జి., రిపోర్ట్ ఇచ్చిన మాట యధార్ధం. ఆదిలాబాద్, చిత్తూరు, గుంటూరు, కర్నూలు, వరంగల్‌లో, మహబూబ్‌నగర్‌లో 843 ఎకరాలు సాగుకు అన్‌సూటబుల్ అండ్ అన్‌యూజబుల్‌అని చెప్పి కామెంట్ చేయడం జరిగింది. అవన్నీ 1995-2001 మధ్య కాలంలో ఈ ఆరు జిల్లాలలో తనిఖీ చేశారు. పరిశీలిస్తే అవకతవకలు బయటపడ్డాయి. తరువాత ఇరిగేషన్ పొటెన్షియల్ కూడా క్రియేట్ చేయడం జరిగింది. కోర్ట్ డిస్‌పోజ్‌కి కేసులు ఉన్నాయి. షార్ట్‌అవుట్ చేయడం జరిగింది. దానివల్ల 843 ఎకరాలలో ఉపయోగపడకుండా ఉన్న భూమి కేవలం 324.61 ఎకరాలు మాత్రమేఅని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా ఇతర ఇర్రెగ్యులారిటీస్ ఇందాకే చదివాను. ఇతర ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. ఎక్కువ ధరకు కొనడం, కొన్నిసార్లు బెనిఫిషరీస్ వాటిని వదిలిపెట్టి వేరే చోట మైగ్రేట్ అవ్వడం, ఈ విధంగా బినామి పేర్లతో 12.78 ఎకరాలు ఉన్నాయని గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దీనికి సంబంధించి చల్లప్ప రిపోర్ట్, మహబుబ్‌నగర్‌కి ఆనందరావు రిపోర్ట్ అన్నీ కూడా పరిగణనలోకి తీసుకొని చర్యలు ప్రారంభించడం జరిగింది. దీనికి సంబంధించి ఐ.ఏ.ఎస్ అధికారులు ఇన్‌వాల్వ్‌అయి ఉన్నారు. వారి మీద చర్య తీసుకోవడం కోసం జి.ఏ.డికి ఎంట్రస్ట్ చేయడం జరిగింది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో స్టాఫ్ మీద చర్య కోసం రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి పంపించడం జరిగింది. As for other departments are concerned including the S.C.Finance Corporation, మేము చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా ఎస్.సి కార్పొరేషన్ 1982వ సంవత్సరం నుండి ఫిబ్రవరి 2003 సంవత్సరం వరకూ 57,499.19 ఎకరాలను 47,314మంది భూమిలేని మహిళలకు కేటాయించడం జరిగింది. దాని కోసం రు.132.56కోట్లు వెచ్చించడం జరిగింది. It is the most successful scheme. దానిలో సి.ఏ.జి. రిపోర్ట్ చూస్తే కేవలం 5 శాతం ఇర్రెగ్యులారిటీస్ వారు నోటీస్ చేయడం జరిగింది. వాటన్నింటిని రెక్టిఫై చేస్తున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ9.20

డా. ఎం.వి.మైసూరారెడ్డి :- నేను చెప్పిన విషయం కాదు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సి.ఎ.జి) గార్కి ప్రభుత్వం చెప్పిన లెఖ్ఖల ప్రకారం 17416 ఎకరాలను పేద కుటుంబాలకు ఇవ్వడానికని ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి అది. అందులో

కొన్నింటిని మాత్రమే ర్యాన్‌డమ్‌గా సి.ఎ.జి. చెక్ చేయడం జరిగింది. అందులో 843 ఎకరాలు ఇజ్ కాలేదు. ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్‌ని అధికారులు ఫ్లోట్ చేసి కొన్నారు. అందులో మాల్ ప్రాక్టీసెస్ జరిగాయి. Serious malpractices in purchases cannot be ruled out. C.A.G. గారు కొన్ని విషయాలపైనే చెప్పారు. అంతా చెప్పలేదు. మొత్తం భూమి విషయంలో ఏమి చర్యలు తీసుకొంటున్నారు. చల్లప్ప మరియు ఆనందరావు రిపోర్టుల ద్వారా బయటకు వచ్చిన అంశాలపై చర్యలు తీసుకొంటామని అంటున్నారు. కానీ 17,616 ఎకరాలకు గాను 843 మాత్రమే వెలుగులోకి వచ్చింది. మిగతా భూమి విషయంలో ఏఏ చర్యలు తీసుకొంటారు. ఏ జిల్లా శాసనసభ్యులను అడిగినా, పనికిరాని భూములనే ఎస్.సి. కుటుంబాలకు ఇస్తున్నారని అంటున్నారు. ఈ పనికిరాని భూములను కొనుగోలు చేస్తున్న అధికారులపై ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ టి.జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు అవాస్తవమైన జవాబు చెప్పారు. 57,499 ఎకరాలు పంపిణీ చేస్తే కేవలం 324 ఎకరాలు మాత్రమే సాగు యోగ్యంగా ఉందని చెప్పారు. సగానికి మించి సగం సాగుకావడం లేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యక్రమాన్ని అమలు చేస్తే ఇంతకంటే మంచి కార్యక్రమం మరొకటి ఉండదు. ప్రభుత్వం భూముల కొనుగోలు చేసి దళితులకు అమలు చేస్తున్నది. ఇది భూస్వాముల నిరుపయోగమైన భూముల కొనుగోలు పథకంగా మారిపోయింది. ఈ కొనుగోలు చేసిన భూములను సాగులోకి తీసుకురావడానికి మీరు చేపట్టిన చర్యలేమిటి? 57,499 ఎకరాలు పంపిణి చేశామని అంటున్నారు. ఈ భూమిని సాగు యోగ్యంగా చేయడానికి ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయం ఏమిటి? సి.ఐ. వెల్స్ పథకాన్ని పూర్తిగా నిలిపివేసింది. ఇది అమల్లోకి రావాలంటే సామూహిక బావులను మంజూరు చేస్తేనే తప్ప సాగులోకి రావని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. డేవిడ్ రాజు(సంతనూతలపాడు) :- అధ్యక్షా, భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగనటువంటి విధంగా దళితుల అభ్యున్నతి కోసం, సాంఘీక సంక్షేమం కోసం ఎక్కడా లేని విధంగా, తెలుగుదేశం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తోంది. ఇంతపెద్ద కార్యక్రమాలాన్ని చేపట్టే సందర్భంలో సరైన అవగాహన అధికారులకు లేకపోవడం వల్ల, చిత్త శుద్ధి లేకపోవడం వల్ల కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి.

(అంతరాయం )

ఈ కార్యక్రమాలు సక్రమంగా జరగాలంటే, ప్రతి ఆరు మాసాలకు ఒక పర్యాయం జిల్లా కలక్టర్ అధ్యక్షతన, జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులందరితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎస్.సి. కార్పోరేషన్‌కి సంబంధించిన కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయా? లేదా అని అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అన్న విషయాలను సమీక్ష చేస్తే చాలా వరకు ఇటువంటి అవకతవకలను నివారించే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరం ఏప్రియల్ 5వ తేదీన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి, 14వ తేదీన డా. అంబేద్కర్ జయంతి జరుపుకొంటున్నాము. ఆ రోజుల్లో దళితుల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అని సమీక్షించడానికి ప్రభుత్వం ఒక సెమినార్‌ని నిర్వహించి చెపితే బాగుంటుంది. దళిత వర్గాల కోసం కేటాయించిన కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న దళత వర్గాలు, ఎవరైతే లబ్ధి పొందారో వారికే బెనిఫిట్ జరుగుతోంది. జిల్లా కేంద్రాలకు సుదూరంగా ఉన్న వారికి సరైన చైతన్యం లేకపోవడం వల్ల ఈ కార్యక్రమాలు వారికి సక్రమంగా అందడం లేదు. ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించి ఎక్కడైతే సుదూర ప్రాంతాల్లో ఉన్న దళిత వర్గాలకు, నిరక్షరాశ్యులకు ఇటువంటి పథకాలపై శ్రద్ధ వహించి భూమి కొనుగోలు చేసి సక్రమంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

డా. పి. శంకరరావు :- అధక్షా, గత 20 సంవత్సరాల నుండి భూములు కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి గారు చెప్పారు. డిస్ట్రిక్ట్ వైజ్ ఎంత పర్చేజ్ చేశారు? ఎంత భూమి నిరుపయోగంగా, రైతులకు ఉపయోగంలోకి రాకుండా ఉంది. ఇర్రెగ్యులారిటీస్ చేసిన అధికారులు ఎవరు ? వారిపైన ఏ ఏ చర్యలు తీసుకొన్నారో తెలియజేయాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, భూమి లేని దళితులకు ప్రభుత్వం వ్యవసాయ భూములను ఇప్పించి, దారిద్ర్యరేఖకు ఎగువన తీసుకురావడానికి ప్రభుత్వం ఈ ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌ని తీసుకువచ్చింది. 57వేల ఎకరాలకు పై చిలుకు భూమిని కొనుగోలు చేసి వివిధ జిల్లాలోని ఎస్.సి. లబ్దిదారులకు ఇవ్వడం జరిగింది. ఇందులో చాలా అవకతవకలు జరిగాయి. 5,6 జిల్లాల వివరాలను ర్యాండమ్‌గా చెక్ చేయగా, 834 ఎకరాలు సాగు యోగ్యంగా లేవని సి.ఎ.జి. రిపోర్టులో వచ్చింది. రాష్ట్రం మొత్తం మీద ఎంత భూమి ఈ విధంగా ఉంది. ఇంత వరకు 57వేల ఎకరాల భూమిలో ఎన్ని జీవన్‌ధారా బావులు మంజూరు చేశారు. ఎన్ని బావులు త్రవ్వారు, ఎన్ని బోర్లు వేశారు. వీటన్నిటికీ ఎనర్జైజేషన్ జరిగిందా? కరెంటు మెటార్లు ఇచ్చారా? దాని వల్ల లబ్దిదారులు లాభపడుతున్నారా ? లేదా? జీవన్‌ధార బావులు త్రవ్వుకొన్న లబ్దిదారులకు విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వకపోవడం వల్ల అవి నిరుపయోగంగా ఉన్నాయి. వారికి సబ్సిడీపై కరెంటు మోటార్లు ఇవ్వలేదు. అందువల్ల ప్రభుత్వం ఉద్దేశ్యం నీరుకారిపోయింది. వరంగల్ జిల్లాలో జీవన్‌ధారా బావులు ఎనర్జైజేషన్ కాకుండా మూడు వేలు ఉన్నాయి. నిరుపయోగంగా ఉన్న భూములను ఇప్పించిన లబ్దిదారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారా? లేదా? ఎప్పటి లోపు ఈ బావులకు ఎనర్జైజేషన్ చేస్తారు. ఎప్పటి లోపు సాగులోకి తీసుకు వస్తారని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, సి.ఎ.జీ. రిపోర్టు తేల్చిన విషయాలపై చల్లప్ప కమీషన్ చూస్తుందని అన్నారు. ఎ.వి.ఎస్. రెడ్డి గారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఆయన రిపోర్టు, చల్లప్ప రిపోర్టు లో చెప్పిన ఆరోపణలపై అవకతవకలను సరిచేయడానికి ఏమైనా ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నారా? లేదా? దళితులకు ఇస్తున్న భూమి విషయంలో, అసైన్‌మెంట్ కమిటి ఛైర్మన్‌గా నియోజకవర్గ స్థాయిలో ఎమ్.ఎల్.ఏ. ఉంటున్నారు. మీరు ఇచ్చిన భూమి నిరుపయోగంగా ఉంటోంది. అభివృద్ధి కోసం తీసుకొన్న చర్యలను జిల్లా కలక్టర్ పట్టించుకోవాలంటే వారికి ఉన్న పని వత్తిడి వల్ల పట్టించుకోవడం లేదు. ఆ కమిటి ద్వారా చర్చించడానికి రెగ్యులర్‌గా ఏదైనా కార్యక్రమాన్ని తీసుకొని, ఆ దళితులు లబ్ది పొందడానికి ప్రయత్నం చేస్తారా? లేదా? తెలియజేయాలని కోరుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ :- అధ్యక్షా, ఎస్.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ఎస్.సి. లబ్దిదారులను బాగుచేయడానికి వివిధ రకాలైన పథకాలు ఉన్నాయని మంత్రి గారు చెప్పారు. అందులో భూమి కొనుగోలు పథకం ఒకటని చెప్పారు. ఎస్.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ఎన్ని కార్యక్రమాలు అమలౌతున్నాయి? దానికి ఎంత మొత్తాన్ని జిల్లాల వారిగా అలాట్ చేశారు. ఎన్ని నిధులు విడుదల చేశారు. ఎంత ఖర్చు చేశారు.

ఉ. 9.30

ఈ ఎస్‌సి కార్పొరేషన్స్ ద్వారా భూమి కొనుగోలు చేసిన తర్వాత ఆ భూమిని చదును చేసుకోవడం, ల్యాండు డెవలప్‌మెంటు చేయడం, వ్యవసాయానికి ఉపయోగకరంగా చేసుకొనడానికి ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఆ చర్యలు తీసుకుంటారా? ఎస్‌సి కార్పొరేషన్‌లో ఇడిల పోస్టులు ఉన్నాయి. అనేక జిల్లాలలో ఇడి లు ఇన్‌చార్జీలుగా నడుస్తున్నాయని తెలుస్తున్నది. మా చిత్తూరు జిల్లాలో సుమారు ఒక సంవత్సరం ఇడి పోస్టు ఖాళీగా ఉంది. ఈ మధ్య రెండు లేక మూడు మాసాల క్రితం ఒక ఇడిని అక్కడ వేయడం జరిగింది. అయితే అతనిని హౌసింగ్ ఇన్చార్జిగా కూడా పెట్టారు. పూర్తి స్థాయి ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారిని నియమిస్తారా లేదా? ఈ ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. ఎస్. అరుణ (గుంటూరు - 2):- మేడమ్ స్పీకర్, నా నియోజక వర్గంలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా దళితులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మంజూరు అయిన తర్వాత వాళ్లు బ్యాంకుల వద్దకు వెళ్లినపుడు బ్యాంకు

వారు ఆగస్టు వరకు నిధులు మీకు ఇవ్వమని చెప్పడం జరిగింది. అయితే వాళ్లందరూ వలసలు పోయే పరిస్థితి వచ్చింది. ఆగస్టు వరకూ అయినా మీరు ఆ నిధులు మాకు మంజూరు చేస్తారా అని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- అధ్యక్షా, ల్యాండ్ పర్చేజ్ స్కీముకు సంబంధించి, సభ్యులు ఎత్తిన అంశాలను ప్రస్తావిస్తున్నాను. కాగ్ నివేదిక గురించి గౌ.మైసూరారెడ్డి గారు ప్రస్తావించారు. దానిలో 6 జిల్లాల ఎస్‌సి సొసైటీలను టెస్ట్ చెక్ చేశారు. టోటల్ మామూలు ల్యాండ్ పర్చేజ్ కింద అప్పటికే పర్చేజ్ చేసినది 17,416.82 ఎకరాలు. దానిలో నిరుపయోగంగా ఉన్నది 843.09 ఎకరాలు. అన్‌స్యూటబుల్, అన్‌యూజబుల్ ల్యాండ్ కోర్టు లిటిగేషన్సులో ఉన్నాయని వారు పాయింట్ అవుట్ చేశారు. అయితే తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి ఫైనాన్షియల్ కార్పొరేషన్ 2000-01లో రూ. 15.05 కోట్లు, 2001-02లో రూ.13.23 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరం అంటే 2002-03లో రూ.21.10 కోట్లు ఇరిగేషన్ పొటెన్షియల్ పెంచడానికి, అదే విధంగా భూమి కొనుగోలు పథకాలు భూములు కొనడం జరిగిన తర్వాత, భూమి బాగా లేదని, ల్యాండ్ డెవలప్‌మెంటు కింద కూడా కార్పొరేషను 2000-01లో రూ.3.50 కోట్లు, 2001-02లో రూ.3.95 కోట్లు, అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.3.97 కోట్లు ఎస్‌సి ఫైనాన్సు కార్పొరేషను వ్యయం చేయడం జరిగింది. ఈ విధంగా ఇరిగేషను పొటెన్షియల్ పెంచడం, ల్యాండ్ డెవలప్‌మెంటు మీద కూడా ఖర్చు చేయడం వల్ల అంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు, కాగ్ నివేదికలో పొందుపరచినట్లు 843 ఎకరాలుంటే అది తగ్గి ఈనాడు కొంత భూమి ఉపయోగంలోకి వచ్చిన తర్వాత ఇంకా 324.61 ఎకరాలు నిరుపయోగంగా ఉందని, శాసనసభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న 23 జిల్లాలలో ఏ ఏ జిల్లాలలో ఎంత ల్యాండ్ పర్చేజ్ చేయడం జరిగింది, ఎక్కడెక్కడ ఇర్రెగ్యులారిటీస్ నోటీస్ చేశారు -- ఈ లేటెస్ట్ స్టాటిస్టిక్స్ అన్నీ నా వద్ద ఉన్నాయి. దాని ప్రకారం ఇందాకా చెప్పినట్లు, 324.61 ఎకరాలున్నది. ఏ మాత్రం కూడా సాగు చేయడానికి అవకాశం లేనటువంటి భూమి ఇది. అలా కాకుండా ఇతర ఇర్రెగ్యులారిటీస్ కూడా మీ దృష్టికి తీసుకురావడం జరిగింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో 1985-86 ప్రాంతంలో 22.06 ఎకరాలను లబ్ధిదారులు ఎకరం రూ.36,000 ల చొప్పున అమ్మివేయడం జరిగింది. ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.45,000 కు ఎకరం చొప్పున కొని ఇస్తే, లబ్ధిదారులు ఆ విధంగా అమ్ముకుంటే, ఆ భూమిని ఎస్‌సి ఫైనాన్సు కార్పొరేషను రెస్టోర్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది.

అదే విధంగా గుంటూరు గురించి కాగ్ నివేదికలో ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా 57.13 ఎకరాలు కొనుగోలు చేయడం జరిగింది. Lands are presently subjected to inundation of tank waters అని చెప్పాడి గౌ.సభ్యులకు మనవి చేస్తూ వుంటే, భూములు మునిగిపోయిన స్టేజిలో 57 ఎకరాలున్నాయని తెలియజేస్తున్నాను. అదే విధంగా కర్నూలు గురించి కాగ్ నివేదికలో ఉంది.

మహబూబ్‌నగర్ 829.50 ఎకరాలు ఈనాడు డైవర్షన్ ఆఫ్ ఫండ్సు ద్వారా నిర్దేశించినటువంటి అమౌంటు నుంచి ఇతర అమౌంట్సు నన్నింటినీ డైవర్టు చేసి, కొనుగోలు చేయడానికి ప్రతిపాదన చేశారు. దాని మీద ఆనందరావు కమిషను రిపోర్టు సమర్పించింది. దానితో బాటు మెదక్ జిల్లాలో 230.06 ఎకరాలు ఉన్నది. లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు మైగ్రేట్ కావడం జరిగింది. అదే విధంగా Some of the beneficiaries are not interested to cultivate the lands అని మనవి చేస్తూ, కల్టివేటెడ్, అన్ కల్టివేటెడ్ ల్యాండ్ 324.61 ఎకరాలైతే, ఇతర ఇర్రెగ్యులారిటీస్ నోటీసు చేసింది 1286.7 ఎకరాలని గౌ. సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా ఆఫీసర్సు ఇన్‌వాల్వు అయినది ఎవరని గౌ. సభ్యులు అడుగుతున్నారు. జాయింట్ పర్చేజ్ కమిటీ జిల్లా లెవెల్‌లో ఉంటుంది. దానికి జాయింట్ కలెక్టరు కన్వీనరుగా ఉంటారు. ఆర్‌టిఓ అదే విధంగా ఇడిఎస్‌సి సొసైటీ సభ్యులుగా ఉండి వారు ప్రత్యక్షంగా వెళ్లి వాళ్లు చూసిన తర్వాత భూములు కొనుగోలు చేయవలసి ఉంటుంది. సాగుకు వీలు కాని భూములు కొనుగోలు చేయడం జరిగింది అంటే వారు విధి నిర్వహణలో సక్రమంగా చేయలేదనే భావించాలి. ఈ విధంగా

కొద్దిపాటి నిర్లక్ష్యం నుంచి ఇర్రెగ్యులారిటీస్ నోటీస్ చేయడం జరిగింది. దానిలో ఐఎఎస్ ఆఫీసర్స్ 9 మంది, ఆర్‌డిఓలు 4, ఎమ్ఆర్ఓలు 8, ఇంకా ఇతర సీనియర్ అధికారులు 9 , ఇతరులు 9 మంది మొత్తం 39 మంది అధికారులు ఉన్నారు. ఐఎఎస్‌ల నుంచి కింది స్థాయి వరకు ఈ కొద్దిపాటి ఇర్రెగ్యులారిటీస్ చేయడంలో ఇన్వాల్వ్‌మెంట్ ఉందని నివేదికలో ప్రభుత్వానికి తెలియ జేయడం జరిగింది. దానిలో ఐఎఎస్ పార్ట్ వరకు కేసులు అన్ని కూడా జిఎడికి, రెవెన్యూ ఆఫీసుకు సంబంధించిన ఆర్‌టిఓ, ఎమ్ఆర్ఓ రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు , ఇతర పంచాయత్ రాజ్ ఇతర డిపార్టుమెంట్సు ఏవైతే ఉన్నాయో వాళ్లను కూడా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Now onwards, single supplementaries.

## తూర్పుగోదావరి జిల్లాలో అంతర్వేదిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

ప్రశ్న నెం. 252 (7297)

శ్రీ ఎ.వి. సూర్యనారాయణ రాజు (రాజోల్)– గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా ః

అ)తూర్పుగోదావరి జిల్లాలో పుణ్యక్షేత్రం అయిన అంతర్వేదిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ) అయితే, ప్రస్తుతం అది ఏ దశలో ఉంది?
ఇ) దానిని ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి( శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ )ః**

అ) అవునండీ.
ఆ) దీనిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచేందుకు సాధ్యాసాధ్యతలను నివేదికను రూపొందించడానికి ఒక కన్సల్టెంటును నియమించేందుకు చర్యను తీసుకోవడమయింది.
ఇ) సాధ్యాసాధ్యతల నివేదిక అందిన పిమ్మట తదుపరి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎ.వి.సూర్యనారాయణ రాజు ః– అధ్యక్షా, ఈ అంతర్వేది తూర్పు గోదావరి జిల్లాలో మహా పుణ్య క్షేత్రం . టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రస్తావన గత శాసన సభా సమావేశాలలో వచ్చింది. అప్పుడు మంత్రి గారు సమాధానం చెబుతూ ఒక రూ. 64 లక్షలకు ఒక ప్రతిపాదన తయారు చేసి దీనిని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి పంపించాం, వారి నుంచి అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. ఇప్పుడు ఈ రోజు శాసన సభలో చెప్పిన దానికి చాలా సంతోషం . దీనిని ఇంటర్నేషనల్ టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గారు చెప్పారు. అయితే దీని ఫీజబిలిటీ రిపోర్టు విషయంలో కూడా గతంలో కూడా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ గారికి రిపోర్టు పంపిస్తే ల్యాండు కూడా అక్కడ గుర్తించి చిల్డ్రెన్ పార్కు గానీ, క్యాంటీన్ గానీ , ఇతర విధాలుగా డెవలప్ చేయడానికి ల్యాండును గుర్తించి , ల్యాండు మార్కు చేసి ప్రభుత్వానికి జిల్లా కలెక్టరుకు పంపించడం జరిగింది. ఇది సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా సభాపూర్వకంగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ టి.శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, అంతర్వేది ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం, ఈ మధ్య కాలంలో అంతర్వేదిని అంతర్జాతీయ ఖ్యాతికి తీసుకురావలనే ఉద్దేశ్యంతో అక్కడ ఎనౌన్సు కూడా చేయడం జరిగింది. మేము ఒక కన్సల్‌టెంట్‌ను కూడా అపాయింట్ చేయడం జరిగింది. 64 లక్షలరూపాయలతో కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్ పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు మనకు ఎటువంటి డైరక్షన్ రాలేదు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా కలెక్టర్‌గారిని 5 ఎకరాలు స్థలం ఇవ్వాలని మేము అడగడం జరిగింది. కలెక్టర్‌గారు ఒప్పుకోవడం కూడా జరిగింది. 1998 సంవత్సరంలోటూరిజం పాలసీ ఎనౌన్సు చేసిన తరువాత టూరిజం ప్రాంతంగా నోటిఫై చేయడం జరిగింది. కాబట్టి అంతర్జాతీయ ప్రమాణలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థచే పథకాల అమలు

ప్రశ్న నెం .253(5904-డబ్ల్యు )

శ్రీ అసదుద్దీన్ ఓవైసీ – గౌరవనీయులైన ఉన్నత విద్యా, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పేదరిక నిర్మూలన స్వయం ఉపాధి పథాకాల అభివృద్ధి కోసం అల్ప సంఖ్యాక ఆర్థిక సంస్థకు రూ. 12 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు, ఇప్పటివరకు అమలు చేసిన పథకాల వివరాలేమిటి?

**ఉన్నతవిద్యా, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎస్. ఎండి. ఫరూక్)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Hon'ble Minister in answer to questions 'a' and 'b' said 'no'. Does that mean that not even a single amount has been earmarked to Minorities Finance Corporation? Last year, an amount of Rs.14 crores has been earmarked to Minorities Finance Corporation. Annual Target that was fixed for Economic Assistance (Bankable) was Rs.17,120 crores. Under Tatkal, it was Rs.528 crores. Financial target for the year 2002-2003 is Rs.14 crores and under Tatkal, it is Rs.26.40 lakhs. Under revised target , fiscal target was brought down to Rs.11,000/- crores. Financial target was brought down from Rs.14 crores to Rs.11 crores. Tatkal was increased from 528, fiscal Rs.4,000/- crores and financial Rs.3 crores. Fiscal target achieved out of Rs.11,000 crores was Rs.7,500 crores. Funds utilised under economic assistance for anti poverty and self employment was only Rs.6.96 crores. Under Tatkal, it was only Rs.2 crores. Out of Rs.14 crores, only an amount of Rs.9 crores have been spent. In this year, we would like to know as to the steps being taken by the Government to ensure that the full amount is utilised. During the last December when the Minister was on a pilgrimage, the Hon'ble Minister for Home while replying to a 304 Motion had accepted to our request with regard to removing of Managing Director, Minorities Finance Corporation because he is an inefficient person. He is not at all taking interest, especially at the district level, the Minority Development Officer (MDO) has no control over the Minorities Finance Corporation officer. There is no coordination at all. All anti poverty and self employment schemes have been thrown to winds.

Another point I would like to mention is about the integrated development of old city. We would like to know as to what is their financial target. What is their fiscal target? What is their achievement so far? We would also like to know the reasons as to why they could not spend more than Rs.7 crores. Finally, we would like to know as to when the present Managing Director, Minorities Finance Corporation will be changed.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్: అధ్యక్షా, మొదటి ప్రశ్నను గౌరవ సభ్యులు(a) Whether it is a fact that the Government have sanctioned Rs.12 crores to Minorities Finance Corporation for the development of anti poverty and self employment schemes అడిగారు. నేను కాదని చెప్పడం జరిగింది. 19.21 కోట్ల రూపాయలు మనం ఖర్చు పెట్టడం జరిగింది. సెల్ఫ్ ఎంప్లాయమెంటు, యాంటీ పావర్టీ ప్రోగ్రాము కోసం 9.59 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. స్కాలర్‌షిప్పుకు 2.93 కోట్ల రూపాయలు, డోమా స్కీమ్‌కి 97 లక్షల రూపాయలు, ఎంప్లాయిమెంటు ట్రైనింగ్ కోసం .55 లక్షల రూపాయలు, ఎవేర్‌నెస్ ప్రోగ్రాము కోసం .25 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. ఇప్పటికి 14.29 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. Only yesterday, we have received another Rs.14 crores. All put together Rs.19 crores. We will spend that amount also. Regarding shifting of Managing Director, Minorities Finance Corporation, again I will examine. We have spent Rs.9.59 crores. No problem in conducting the meeting with the MLAs. ఖర్చు చేయాలి. ఇప్పటి ఇంకా స్కాలర్‌షిప్పు కోసం ఇతర ప్రోగ్రామ్సు కోసం 50 లక్షల రూపాయలు అప్లికేషన్సు ఉన్నాయి. ఏప్రియల్ మొదటి వారం లోపల పూర్తిగా లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతోంది. మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ఎం .డి. ప్రాపర్‌గా పనిచేయడం లేదని చెప్పి గతంలో హోమ్ మంత్రిగారు ఉన్నప్పుడు అడగడం జరిగింది. ఎగైన్ ఐ విల్ ఎగ్జామిన్, ఓల్డు సిటీలో ఎంతమటుకు కేటాయించారని వాళ్లు అడిగారు. నా దగ్గర డిటేల్సు ఉన్నాయి, వారికి కావాలంటే డిటేల్ రిపోర్టు సబ్‌మిట్ చేస్తాను.

SRI ASADUDDIN OWAISI: I am quoting this figure from Performance Budget. Rs.9 crores have been spent on anti poverty and self employment schemes. Rs.14 crores has been earmarked. We would like to know the reasons as to why only an amount of Rs.9 crores has been spent.

With regard to Integrated Development of Old city, Rs.1.10 crores was given last year. But the entire amount has not been spent. We would like to know the reasons for the same. It clearly shows the inefficiency of the Minorities Finance Corporation. Recovery officer is on leave. Recoveries are not being effected. I request the Hon'ble Minister to call for a meeting of MLAs belonging to the Minorities including the nominated MLA.

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్: అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. గౌరవ సభ్యుల దగ్గర ఏ రిపోర్టు వుందో నాకు తెలియదు కాని నా దగ్గర ఉండే రిపోర్టు ప్రకారం we have spent Rs.9.59 crores. 9.59 కోట్ల రూపాయలని చెప్పడం జరిగింది. No problem in conducting the meeting with the MLAs. I will conduct a meeting with the MLAs. అది ముందు వచ్చింది. 4 కోట్ల రూపాయలు నిన్ననే విడుదల చేశారు. అది కూడా ఖర్చు చేయవలసిన అవసరం వుంది. We will spend that amount also. 50 లక్షల రూపాయలకు మా దగ్గర అప్లికేషన్సు ఉన్నాయి, వారికి ఇవ్వవలసిన అవసరం వుంది. హైద్రాబాదులో కూడా ఖర్చు చేయవలసిన అవసరం వుంది. ఇందాకే చెప్పాను. We have spent Rs.9.59 crores. There is no problem in conducting the meeting with the MLAs. I will conduct a meeting.

SRI ASADUDDIN OWAISI: Can Rs.4 crores be spent in just 24 hours?

**ఎస్.సి.కార్పోరేషన్‌లోని ఇంజనీరింగ్ సిబ్బందికి జీతముల చెల్లింపు**

ప్రశ్న నెం .254(6303 )

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణరెడ్డి(రాపూరు) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎస్.సి. కార్పొరేషను ఇంజనీరింగు సిబ్బందికి జీతాలు చెల్లించడంలో ఏదేని జాప్యం వున్నదా?
ఆ) ఎస్.సి.కార్పొరేషనుకు కేటాయించిన వివిధ శాఖీయ పనులను ఇతర శాఖలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ జె.ఆర్.పుష్పరాజ్):**

అ) అవునండీ.
ఆ) లేదండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి:అధ్యక్షా, మంత్రివర్యులు ఎస్.సి.కార్పొరేషన్ జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. ఎప్పటి లోపల ఇస్తారు? హైకోర్టులో రిటపిటిషన్ అడ్మిట్ అయినది. హైకోర్టు వాళ్లు క్లియర్‌గా డైరక్షన్ ఇచ్చి ఉన్నారు. రెండవ ప్రశ్నకు లేదని చెప్పారు. I think that it is not correct. ప్రతి జిల్లాలో కలెక్టర్సు ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా మైనారిటీస్ సొసైటీస్‌కి ఐటిడిఎ, ఎస్.సి. రెసిడెన్షియల్ స్కూల్సు, బ్రిడ్జి స్కూల్సు ఇవి అన్నీ కూడా ఎస్.సి .కార్పొరేషన్ ద్వారానే టేకప్ చేయాలని గతంలో జి.ఒ. ఇచ్చి ఉన్నారు. అటువంటిది లేదని చెప్పడం మాత్రం భావ్యం గా లేదు. వారిని ఒకసారి చూసుకొని మళ్లీ చెప్పమనండి దీని గురించి మళ్లీ నేను చెబుతాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: అధ్యక్షా, ఈ ఎస్.సి. కార్పొరేషన్ పక్షాన ఉన్న సోషల్‌వెల్ఫేర్ ఇంజనీరింగ్ వింగ్ 1985లో క్రియేట్ చేయబడింది. 23 జిల్లాలో డివిజన్ ఆఫీస్, సబ్ డివిజన్ ఆఫీస్, మూడు సర్కిల్ ఆఫీసులు, అదే విధంగా హెడ్‌క్వార్టర్సులో ఒక సబ్‌డివిజన్ కూడా పెట్టడం జరిగింది. మొత్తం శాంక్షన్ పోస్టులు 837 అయితే అనధికార వర్కు ఇన్‌స్పెక్టర్సు 368 మంది, డైలీ వేజస్ మీద 89 మంది మొత్తం 457 మొత్తం కూడా జిల్లాలో కలెక్టర్సు, ఇ.డి. అక్కడ ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు పెట్టుకోవడం జరిగింది.
ఉ.9.50

అధ్యక్షా, నేను హౌజ్‌లో అడ్‌మిట్ చేసింది ఏమిటంటే ఈ ఎస్.సి కార్పొరేషన్ పక్షాన వున్న ఇంజనీరింగ్ వింగ్‌ని క్రియేట్ చేసింది ప్రధానంగా పౌల్ట్రీ కాంప్లెక్స్‌స్, షాపింగ్ కాంప్లెక్స్‌స్ నిర్మాణాలను , రూరల్ ఆర్.టి.సి కాంప్లెక్స్‌స్ నిర్మాణాలాను పెద్ద ఎత్తున చేపట్టడానికి దీనిని ఏర్పాటు చేశాము. అక్కడు ఉన్నటువంటి జిల్లా కలెక్టర్లలకు సంపూర్ణ అధికారం ఇచ్చి ఎంత అయితే వర్క్ వుందో, దాని మేరకు ఎంప్లాయిస్‌ను తీసుకోండని స్పష్టమైన ఆదేశాలను వారికి ఇవ్వడం జరిగింది. వాళ్ల జీతభత్యాలు మొత్తం అన్నీ కూడా పి.యస్ ఛార్జెస్, యం .యస్ ఛార్జెస్ అంటే వాళ్లకు కేటాయించిన వర్క్ మీద వచ్చినటువంటి పి.యస్ ఛార్జెస్, యం .యస్ ఛార్జెస్ ద్వారా మాత్రమే జీతభత్యాలు ఇవ్వాలనేది స్పష్టంగా నిర్ణయించడం జరిగింది. ఈ నేపధ్యంలో గౌరవ సభ్యులు చేసినట్లుగా ప్రభుత్వానికి సంబంధించిన పోస్టులు శాంక్షన్ కానివ్వండి, ప్రభుత్వ పరధిలో పోస్టుల శాంక్షన్ కానివ్వండి దానికి సంబంధించినది బడ్జెట్‌లో చూపించడం జరగలేదు. పూర్తిగా పి.యస్, యం .యస్ ఛార్జీల మీద ఇవ్వాలనిజిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వీళ్లకు గతంలో బాగా వర్క్‌లోడ్ వుంది కాబట్టి, సాగిపోయింది. అయితే ఈరోజు వర్క్‌లోడ్ లేనందువల్ల కొన్ని జిల్లాలలో మూడు నెలల నుండి, మరికొన్ని జిల్లాలలో ఇరవై ఆరు నెలల నుండి జీతభత్యాలు లేనటువంటి

సంగతి యధార్థమే. ఈనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వాళ్లకు వర్క్‌లోడ్ క్రియేట్ చేసి ఇబ్బందులు లేకుండా చేస్తామని, దానికి సంబంధించిన జిల్లాకలెక్టర్లకు ఆదేశాలు జారిచేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## గిరిజన సహకార సంస్థలలో పదవులను భర్తీ చేయుట

ప్రశ్న నెం . 255 (7514)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు (ఎల్లవరం)– గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గిరిజన సహకార సంస్థలో వివిధ శాఖలలో వివిధ కేటగిరీలకు చెందిన పోస్టులు ఖాళీగా వున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆ ఖాళిల వివరాలేమిటి?

ఇ) ఖాళిలను భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి యం . మణి కుమారి)**

అ)అవునండీ.

ఆ)ప్రస్తుతం కేడరు వారీగా ఖాళిల పరిస్థితి ఈ క్రింది విధంగా వున్నది:

| వరుస సంఖ్య | కేటగిరి | ఖాళి పోస్టుల సంఖ్య |
|---|---|---|
| 1. | సీనియరు అసిస్టెంటు | 9 |
| 2. | హెచ్. వి. డ్రైవరు | 1 |
| 3. | ఎల్.వి. డ్రైవరు | 15 |
| 4. | సేల్స్‌మన్ | 31 |

ఇ) క్రింది కేడరులో ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందికి పదోన్నతి కల్పించడం ద్వారా పై ఖాళీలను భర్తీ చేయవలసి వుంది.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ఈ పోస్టులన్నీ ఎప్పటి నుండి ఖాళీగా వున్నాయి? రెండవది ప్రమోషన్ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నామంటున్నారు, సీనియర్ అసిస్టెంట్లకైతే,జూనియర్ అసిస్టెంట్ల నుండి ప్రమోట్ చేస్తారు, హెచ్.వి డ్రైవరుకైతే, ఎల్.వి డ్రైవరు నుండి ప్రమోట్ చేస్తారు. కాని, ఎల్.వి డ్రైవర్ 15 పోస్టులను ఎవరికి ప్రమోషన్ ఇచ్చి భర్తీ చేస్తారు? అదే విధంగా సేల్స్‌మన్ క్యాడర్ క్రింది వారు కూడా అర్హులైన వారు ఉండరు కాబట్టి ఏ విధంగా వీటిని భర్తీ చేస్తారు? 1996 వ సంవత్సరంలో 200 డిపోలను మంజూరు చేశారు, కాని వీటిని సేల్స్‌మన్‌లను మంజూరు చేయని విషయం వాస్తవమేనా? అలాగే, స్వచ్ఛంద సంస్థ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఎంత మంది? వారి స్థానంలో విధి నిర్వహణకు ఎవరిని ఏ విధంగా రిక్రూట్ చేస్తారని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి యం . మణికుమారి: అధ్యక్షా, ఈ పోస్టులన్నీ సంవత్సరం నుండి ఖాళీగా వున్నాయి. ఎక్కడైతే సేల్స్‌మన్ లేరో అక్కడ, మెజరర్స్‌ను క్వాలిఫికేషన్ చూసుకొని ఆ డిపోను రన్ చేయడం జరుగుతుంది. అదే విధంగా పూర్తి స్థాయిలో ఇక్కడ ఉన్నటువంటి గిరిజన సహకార సంస్థలో సిబ్బంది ఎక్కువగా వున్నారన్న ఉద్దేశ్యంతో 319 మందిని వి.ఆర్.యస్ ఇవ్వడం జరిగింది.

దానిలో 265 మందిని గత సంవత్సరంలో వి.ఆర్.ఎస్ ద్వారా పంపించడం జరిగింది. అంతేకాకుండా గతంలో 850 పోస్టులకు గాను 600 సేల్స్‌మన్‌ల పోస్టులు మాత్రమే ప్రభుత్వం నుండి ఇవ్వడం జరిగింది. మిగిలిన క్యాడర్ల వారిని క్వాలిఫికేషన్ చూసి ఫిలప్ చేయడం జరుగుతుందని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను.

## రసూల్‌పురా మురికివాడ నుండి నిర్వాసితులైన వారికి గృహాల నిర్మాణం

ప్రశ్న నెం.256(7704)

Sri G.Sayanna (Secunderabad Contonement)- Will the Minister for Revenue be pleased to state:

a) whether the Government is contemplating the matter of constructing houses for the people displaced from Rasoolpura slum area by Airport Authroity of India, and
b) if so, the stage at which it stands at present.

**MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPTHI RAJU):**

a) Yes Madam.
b) A comprehensive layout has been prepared and proposals formulated for taking up Housing schemes at Kukatpally and Lothukunta for 4542 houses with the financial assistance of Airport Authority of India. Framed structures have been completed for 1823 houses as against 2958 at Kukatpally. Airport Authority of India released only Rs.125.00 lakhs. Further construction of houses was stopped in the middle since the proposal of construction of International Airport has been changed from Begumpet to Shamshabad. Hence further amount has not been released by Airport Authority of India. Though the work has been taken up by the District Manager, Housing Cell, the beneficiaries have not been rehabilitated. Further, regarding rehabilitation of 1584 beneficiaries at Lothukunta, A.P.Wakf Board has filed O.S.No.121/98 in Wakf Tribunal and the Tribunal have passed status-quo orders due to which taking up of housing scheme has been held up.

శ్రీ జి. సాయన్న: అధ్యక్షా, దాదాపు 8 వేల కుటుంబాలు రసూల్‌పూరా స్లమ్ ఏరియాలో నివసిస్తున్నారు. ఈ కుటుంబాలలో దళితులు, బి.సిలు, మైనారిటీ వర్గాల వారు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. గతంలో రెండు సార్లు వీరిని అక్కడ నుండి తరలించి, వేరే ప్రాంతంలో రిహాబిలిటేట్ చేయాలని చెప్పి రెవెన్యూ అధికారులు చాలాసార్లు ప్రయత్నం చేశారు. లోతుకుంటలో కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అలాగే, కూకట్‌పల్లి, శంషీగూడలో భవనాలు నిర్మించడం జరిగింది. ఆ భవన నిర్మాణం సరిగ్గా పూర్తి కాలేదు. వారికి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ శంషాబాద్‌లో వస్తుంది, బేగంపేట రసూల్‌పూర ప్రాంతంలో ఆ స్లమ్ ఏరియాలో ఉన్న నలభై వేల జనాభాను అక్కడ నుండి తరలించే యోచన వుందా, లేదా అక్కడే వారిని శాశ్వత ప్రాతిపదిక మీద రిహాబిలిటేట్ చేస్తారా? మురికివాడలను, డ్రైనేజ్ సిస్టం చేయడానికి ప్రభుత్వం ఏమైనా ముందుకు వస్తుందా అని మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారిని అడుగుతున్నాను. లోతుకుంటలో వారికి పట్టాలిచ్చారు, వాటిని ఏమి చేసుకోవాలని అడుగుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, a view has to be still arrived at as to what is to be done on this because proposals have been changed.

## ప్రైవేటు కాంట్రాక్టర్లచే టి.టి.డి. కాటేజీల నిర్వహణ

ప్రశ్న నెం.257(6580)

Sarvasri T.Jeevan Reddy, M.V.Mysura Reddy and P.Ramachandra Reddy - Will the Minister for Endowments be pleased to state:

a) whether it is a fact that the maintenance of the cottages of Tirumala Tirupathi Devasthanams at Tirumala Hills has been entrusted to private contractors;

b) if so, the reasons therefor;

c) whether any rules and regulations have been framed in this regard; and

d) if so, the details thereof?

**MINISTER FOR ENDOWMENTS (SRI DANDI SIVARAMA RAJU):**

a) Yes Madam. The maintenance of the cottages of T.T.Ds. at Tirumala Hills has been entrusted partly to private contractors.

b) To ensure better quality of maintenance.

c) Yes Madam.

d) A copy of the terms and conditions are laid on the Table of the House.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం దేశంలోనే అతి పెద్ద హిందూ దేవాలయం . ప్రతిరోజు అత్యధిక యాత్రికులు దర్శనం చేసుకునే దేవాలయం . అక్కడ నిర్వహ ణ ఏదైతే వుందో వేలాది మంది ఉద్యోగస్తులు అన్ని స్థాయిలలో పనిచేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ప్రత్యేకంగా మెకనైజ్డ్ క్లీనింగ్ పేరుతో ఈ గెస్ట్‌హౌజెస్‌ను ప్రయివేట్ పరం చేయాలనే ఆలోచన మంత్రిగారికి ఎందుకు వచ్చింది? It is just vacuum cleaning, washing of pillows and covers and all that is mechanised cleaning . అంత కంటే వేరే ఏమి లేదు.

ఉ. 10.00

అధ్యక్షా, చిత్రమేమిటంటే ఈ పనులను అప్పగించడంలో టెండర్స్ పిలవకుండా తమకు తోచిన ఒక ప్రయివేట్ ఏజన్సీకి లక్షలాది రూపాయలను కట్టబెట్టడానికి ఇలాంటి పనులను ప్రయివేట్ పరం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు.చూస్తూ వుంటే రాను రాను దేవుని దర్శనం కూడా ప్రయివేట్ పరం చేస్తారన్న అనుమానం కలుగుతున్నది. ప్రజలు ఎంతో పవిత్రంగా, పుణ్యస్థలంగా భావించే ఈ తిరుమల పుణ్య క్షేత్రంలో కూడా వరల్డ్ బ్యాంకు ఆదేశాల మేరకు చేస్తున్నారు. సామాన్య ప్రజలు ఎంతో పవిత్రంగా భావించే ఇలాంటి పుణ్య క్షేత్రాలలో కూడా మీరు ప్రయివేట్ కంట్రాక్టర్లకు పనులు అప్పగించడంలో అంతరార్థమేమిటి? నేను మంత్రి గారిపై ఆరోపణలు చేయడం లేదు. ఎంక్వయిరీ చేయించి ఇందులో పాలకవర్గం పాత్ర వుందా లేక ఏ అధికారి పాత్ర అయినా వుందా అన్న విషయం బయటపెట్టండి.టెండర్స్ పిలవకుండా మీరు నామినేషన్ పద్ధతిలో ఎందుకు ఈ పనులు అప్పగించారు?

శ్రీ డి. శివరామరాజుః మేడమ్ స్పీకర్, టెండర్లు పిలవకుండా ప్రయవేటు ఏజన్సీకి ఏవిధంగా పనులు అప్పగించారని గౌ.సభ్యులడిగారు. ఆ మాట కొస్తే గౌ.సభ్యులు ఒకసారి తిరుమల వెళ్లడం కోసం నా దగ్గరకొచ్చారు. వారు అక్కడ మకాం చేసినప్పుడు ఆ కాటేజీలలో వున్న ఏర్పాట్లు వారికి నచ్చాయా లేదా అన్న విషయం చెప్పలేదు. అయితే భక్తులు ఎంతోమంది అక్కడి ఏర్పాట్లు ఇంకా బాగా చేయాలని అనేక విజ్ఞప్తులు చేయడం వల్ల ఆ విధంగా చేయడం కోసం ట్రయల్ పర్పస్‌గా అది చేయడం జరిగింది తప్పితే అక్కడ కన్‌స్ట్రక్షన్స్ లాంటి పనులుఏవీ అప్పగించ లేదు. రూములు క్లీన్ చేయడం, దుప్పట్లు ఉతకడం లాంటి చిన్న

చిన్న పనులుమాత్రమే చేయించడం జరిగింది. ఇవి రెండే కాకుండా ఇంకాస్త ముందుకెళ్లి 15 రోజుల క్రితం కుర్చీలను మెయింటైన్ చేయడం పని కూడా అప్పజెప్పడం జరిగింది. ఇవన్నీ బెటర్ మెయింటెనెన్స్ కోసం చేయడం జరిగింది. వీటికి టెండర్లు పిలిచినా తక్కువ రేట్ కోట్ చేసే అవకాశముంది. కాని తక్కువరేట్లకు కోట్ చేసినా బాగా చేస్తారన్న గ్యారంటీ లేదు. ఇది అటానమస్ బాడీ అయినటువంటి దేవస్థానం ట్రస్ట్ బోర్డు వారు సామూహికంగా చేసిన నిర్ణయం కాబట్టి అంతా బాగా వుంటేనే చేద్దామనే వుద్దేశం తప్ప ఎవరికో అనుకూలంగా చేయడం కాదు. ఇది ఒక మార్పు కోసం, ఒక బాగు కోసం చేసే ప్రయత్నం మాత్రమే అని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం ఆశ్చర్యం కలిగిస్తున్నది. అక్కడ మెయింటెనెన్స్ బాగా లేదంటే అది మీ సమర్థతకు చిహ్నమా? టెండర్స్ పిలిస్తే మీ ఆధిపత్యం వుండదని, నామినేషన్‌పై అప్పజెప్పితే మీరు అనుకున్న రీతిలో పనులు జరుగుతాయనుకోవడం మీ పక్షపాతం కాదా? అక్కడున్న జేఇఒ బాలసుబ్రమణ్యం అనే ఆఫీసర్ అక్కడ ఎంత కాలంగా పనిచేస్తున్నారు? ఎన్నేళ్లయినా ఆయన అక్కడే పనిచేస్తున్నారు. రు.30 లక్షల విలువైన పనులను మీరు నామినేషన్‌పై అప్పజెప్పారు. ఈ విధంగా దేవుని సొమ్ము దోచిపెట్టడం ఎంతవరకు సమంజసం? కనీసం ఆ దేవునికి సంబంధించిన సొమ్ము విషయంలోనైనా నిబంధనలు పాటించనవసరం లేదా?

శ్రీ డి. శివరామరాజుః మేడమ్ స్పీకర్, ఒక ప్రయత్నం చేయడం అసంబద్ధమంటున్నారు.....

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, గౌ.మంత్రి గారు దేవుని సొమ్ము దోచే ప్రయత్నంలో ఇది మొదటి యత్నం మాత్రమే అని చెబుతున్నారంటే మొత్తం కూడా దోచిపెట్టే ప్రయత్నం చేయబోతున్నారని తెలుస్తున్నది.

శ్రీ డి. శివరామరాజుః మేడమ్ స్పీకర్, ఇది దోచిపెట్టే ప్రయత్నంలో భాగమని గౌ.సభ్యులు చెబుతున్నారు. కాని ఇవే పనులు టీటీడీ యాజమాన్యం చేయదలిస్తే ఒక్క యూనిట్‌కు రు.2667/-లు అవుతుంది. దాన్నే ప్రయివేట్ వారికిస్తే వారికిచ్చేది ఒక్క యూనిట్‌కు రు.2118/-లు మాత్రమే.

శ్రీ టి.జీవన్ రెడ్డిః మీరు టెండర్స్ ఎందుకు పిలవలేదు?

శ్రీ డి. శివరామరాజుః అధ్యక్షా, టెండర్లు పిలవడానికి అభ్యంతరం లేదు. వూడ్చటానికి టెండర్లు పిలిస్తే దానికి తక్కువ ధరలు కోట్ చేస్తే దాని మెయింటెనెన్స్ అధోగతి పాలవుతుందనే తప్ప అది ఎవరికో లాభం చేకూర్చాలన్న ఆలోచన కాని మరొకటి కాని కాదు. ఇక ఆఫీసర్ గురించి మాట్లాడారు. ఆ ఆఫీసర్ అవసరం అక్కడ వుంది. ఆయన మెయింటెనెన్స్ లాంటి విషయాలలో ఆయన సమర్థతను బట్టి అక్కడ వుంచాము తప్ప రెండో ఉద్దేశం లేదు. అక్కడ మెయింటెనెన్స్ పాడైనా ఫరవాలేదంటే ఆ కాంట్రాక్టును ఆరు నెలలైన తరువాత ఆలోచించడం జరుగుతుంది.

## వెనుకబడిన జిల్లాలలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయుట

ప్రశ్న వరుస సంఖ్య 258(7191)

సర్వశ్రీ డి.ఉమా మహేశ్వర రావు(నందిగామ), ఎస్.వెంకటేశ్వర రావు - గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రభుత్వం వెనుకబడిన జిల్లాలలో పెండింగ్‌లో వున్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఏదేని ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందా?

ఆ) అయితే, దీనిని ఏయే జిల్లాలలో అమలు చేస్తారు? ఎప్పటిలోగా అమలు చేస్తారు?

ఇ) ఆ ప్రణాళికను అమలు చేయడం కోసం కావలసిన నిధులను సేకరించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి(శ్రీ కడియం శ్రీహరి):**

అ) అవునండీ. ప్రభుత్వం రాష్ట్రంలోని 16 వెనుకబడిన జిల్లాలలో వున్న 39 భారీ, మధ్య తరహా ప్రాజెక్టులన్నింటినీ చేపట్టాలని ఉద్దేశిస్తున్నది.

ఆ) ఆ ప్రాజెక్టులను శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, కర్నూలు, అనంతపురం, మహబూబ్ నగర్, వరంగల్, మెదక్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలలో చేపట్టి పూర్తి చేయడమవుతుంది.

ఇ) కేంద్ర ప్రభుత్వం నుండి కావలసిన అన్ని ఆమోదాలు పొందిన తరువాత ఆ పథకాలను ఏ.ఐ.బి.పి., నాబార్డు, ప్రపంచ బ్యాంకు, జె.బి.ఐ.సి. వంటి నిధులందించే ఏజెన్సీలకు పంపి వాటి అమలును చేపట్టడమవుతుంది.

శ్రీ డి. ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, ప్రభుత్వం చేపట్టదలచిన 16 వెనుకబడిన జిల్లాలలోని 16 భారీ, మధ్య తరహా ప్రాజెక్టులను ఏయే జిల్లాలలో ప్రతిపాదిస్తున్నారు? ముఖ్యంగా మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలలో ఏయే ప్రాజెక్టులను ప్రతిపాదిస్తున్నారు? ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడం వల్ల ఎన్ని లక్షల ఎకరాల భూములకు ఉపయోగం కలుగుతుంది? ఎప్పటిలోగా పూర్తి చేయాలనే ఆలోచన చేస్తున్నారు? అదేవిధంగా మా ప్రాంతానికి సంబంధించి ముఖ్యంగా సముద్రంలో వృథాగా పోతున్న 40 టీ ఎమ్‌సీల వాటర్‌ను స్టోర్ చేసే విధంగా పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి మా ప్రాంత ప్రజల మనోభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరముంది. అంతే కాకుండా ఆ ప్రాజెక్టు వెనుకబడిన జిల్లాలైన నల్గొండ, ఖమ్మం జిల్లాలకు మరియు నాగార్జునసాగర్ కుడి, ఎడమ ప్రాంతాలకు వుపయోగం కలిగే ఈ ప్రాజెక్టు పనులునత్తనడక నడుస్తున్నాయి. దీని నిర్మాణానికి ప్రయవేటు వ్యక్తులు చాలామంది చేపట్టడానికి ముందుకొస్తున్నారు కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు కూర్చొని ఆలోచించి మా ప్రాంత ప్రజల మనోభావాలను కూడా కాపాడాలని కోరుతున్నాను. లేకపోతే డెల్టా ప్రాంతాలైన కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు కూడా ఎడారిగా మారిపోయే ప్రమాదముంది. కాబట్టి మంత్రి గారు ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ప్రశ్న స్పెసిఫిక్‌గా లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రాజెక్టులన్నింటినీ ఒక్క ఐదు నిముషాలలో చెప్పాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ప్రశ్న స్పెసిఫిక్‌గా వుంటే తప్పకుండా అన్నింటికీ సవివరంగా సమాధానం చెబుతాను.

MADAM SPEAKER: Question No.259 (6653) is postponed at the request of the Member.

## సింహాచలం దేవాలయ భూములను రక్షణ శాఖకు విక్రయించుట

ప్రశ్న నెం.260(6803)

Sarvasri K.Viswanatham(Ungutur), K.Hari Babu (Visakhapatnam)and N.Indrasena Reddy - Will the Minister for Endowments be pleased to state:

a) whether there is any proposal to sell lands belonging to Simhachalam temple to the Department of Defence; and

b) if so, the details thereof?

**SRI DANDU SIVARAMA RAJU**:

a) Yes Madam.

b) The proposal for acquisition/transfer of land to Defence Department belonging to Sri Varaha Lakshmi Narasimha Swamy Devasthanam, Simhachalam and an extent of Ac.75.90 cents of Adivivaram is under consideration.

శ్రీ కె. విశ్వనాథం : అధ్యక్షా, సింహాచలం లోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి చెందిన భూమిని అడవివరం సర్వే నెం . 275 లోని 75 ఎకరాల 90 సెంట్ల విస్తీర్ణం గల భూమిని సేకరించే/రక్షణ శాఖకు బదిలీ చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉందని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. ఇప్పటి వరకు ఆ భూమి దేవాదాయ శాఖ క్రింద లేనట్లుగా జవాబులో వుంది. ఇప్పటివరకు ఎవరి ఆధీనంలో ఆ భూమి వుంది? దాన్ని సేకరించి మార్కెట్ రేటుకు రక్షణ శాఖకు ఇస్తారా? లేకపోతే ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇస్తారా? దీన్ని సవివరంగా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు: అధ్యక్షా, సాధారణంగా దేవస్థాన యాజమాన్యాలకు చెందిన భూములన్నీ కూడా చాలా వరకు కౌలుదారుల దగ్గర వుంటాయి. అవసరమనుకున్నపుడు ఆ కౌలుదారులను వెకేట్ చేయించవలసిన అవసరం వుంటుంది. సింహాచలంలో నావల్ వింగ్‌కు లోగడ 35 ఎకరాలను డిఫెన్స్ పర్పస్‌కోసం ఇవ్వడం జరిగింది. అక్కడ ఒక లేబరేటరీ కడతారు. అది రసాయనిక వ్యవహారం, దీని చుట్టూ 70, 80 ఎకరాల మేరకు బౌండరీ లేకపోతే ఏవైనా ప్రమాదాలు జరగడానికి అవకాశం వుంటుందనే ఉద్దేశ్యంతో 75 ఎకరాల 90 సెంట్ల భూమిని అడిగారు. రైతుల దగ్గర వున్న ఈ భూమిని తీసుకుని గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు చెందిన డిఫెన్స్ వారు అడిగినపుడు ఇవ్వకపోతే పరిసర ప్రాంతాలలో ఏదైనా ప్రమాదం రావచ్చు. ఈ 75 ఎకరాల భూమిని వారికిచ్చే అంశం ఇంకా పరిశీలన దశలోనే వుంది. దీన్ని వారికి ఉచితంగా ఇవ్వడం లేదు, మార్కెట్ రేటుకే విక్రయించడం జరుగుతుంది. లోగడ తీసుకున్న భూమికి కూడా వాళ్లు రెవెన్యూ డిపార్టుమెంటుకు ఎమౌంటును రెమిట్ చేశారు.

**విశాఖ మహిళల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేడర్ సంఖ్యను నిర్ణయించుట**

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .260-ఎ( 7629 - ఎక్స్)**

**శ్రీమతి పి. వరలక్ష్మి**(విశాఖపట్నం) -గౌరవ నీయులైన ఉన్నత విద్యా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విశాఖ మహిళా ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రభుత్వం 1992లో స్వాధీనం చేసుకున్నదా?

ఆ) కళాశాల బోధనా సిబ్బంది కేడర్ సంఖ్యను ఇంతవరకు నిర్ణయించని విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, దీనిని ఎప్పుడు నిర్ణయిస్తారు?

**ఉన్నత విద్యా శాఖా మంత్రి (శ్రీ ఎస్. ఎండి. ఫరూక్):**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) ఈ విషయం పరిశీలనలో వున్నది.

శ్రీమతి పి. వరలక్ష్మిః అధ్యక్షా, విశాఖపట్నంలో 1975 వ సంవత్సరంలో విశాఖ వుమెన్స్ సొసైటీ మేనేజ్‌మెంటు ఆధ్వర్యంలో విశాఖ వుమెన్స్ కాలేజీ స్థాపించబడింది. 1979లో ఈ కాలేజీకి ప్రభుత్వం గ్రాంటు-ఇన్-ఎయిడ్ ఇవ్వడం జరిగింది. 1983లో అక్కడ వున్న జూనియర్ కాలేజీని డిగ్రీ కాలేజీ నుంచి సెపరేట్ చేశారు. అప్పుడున్న డిఇఓ గారే ఆ కాలేజీకి కరస్పాండెంట్‌గా అపాయింట్ అయ్యారు. ఆ జూనియర్ కాలేజీలో వున్న లెక్చరర్స్‌లో సీనియర్ మోస్ట్ గా వున్న ఆమెను ఎఫ్ఎసి ప్రిన్సిపాల్‌గా అపాయింట్ చేస్తూ డైరెక్టరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ వాళ్లు ఆర్డర్స్ ఇచ్చారు. అయితే 1992లో ఆ కాలేజీని ప్రభుత్వం టేకోవర్ చేసింది. అక్కడ వున్న లెక్చరర్స్ యొక్క కేడర్ స్ట్రెంగ్త్, సీనియారిటీ ఫిక్స్ చేయడానికి ప్రపోజల్స్ పెట్టమని డైరెక్టరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వాళ్లు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. అప్పట్లో ప్రపోజల్స్ పెట్టారు. అంతేగాకుండా 1998 లో లెక్చరర్స్ అందరూ కూడా కేడర్ స్ట్రెంగ్త్‌ను ఫిక్స్ చేయమని కోరుతూ ప్రభుత్వానికి రెప్రజెంటేషన్ ఇచ్చారు. అదే విధంగా 1999లో అప్పుడున్న మినిష్టర్‌గార్కి కూడా ఈవిషయమై రెప్రజెంటేషన్ ఇచ్చారు. మొన్న 2002 అక్టోబరులో నేను కూడా ఈ కేడర్ స్ట్రెంగ్త్‌ను ఫిక్స్ చేయమని చెబుతూ ఒక రెప్రజెంటేషన్ ఇచ్చాను. కాని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అక్కడ ప్రిన్సిపాల్ పోస్టు లేకపోయినా సరే 2001లో ఒక ప్రిన్సిపాల్‌ను నియమించడం జరిగింది. అక్కడ వున్న ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ ఈ విషయానికి సంబంధించి కోర్టుకెళ్లి ఛాలెంజ్ చేస్తే, కమీషనర్/డైరెక్టరేట్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ ఇచ్చిన రిప్లై చాలా విచిత్రంగా వుంది. The said Junior College is not a Government college. The cadre strength is to be fixed by the Government. Therefore, the claim of the petitioner is limited to the post of Junior Lecturer in English which is a substantive post అని చెప్పడం జరిగింది. ఒకవైపు ఈ కాలేజీని ప్రభుత్వం 1992లో టేకోవర్ చేశారని చెప్పారు, మరొక వైపు వీళ్లు ఇచ్చిన సమాధానంలో ఇది అసలు గవర్నమెంటు కాలేజీ కాదని చెప్పారు. నాకైతే అర్థం కావడం లేదు. ఇది గవర్నమెంటు కాలేజీయా కాదా? గవర్నమెంటు కాలేజీ అయితే ఇంతవరకు కేడర్ స్ట్రెంగ్త్‌ను ఎందుకు ఫిక్స్ చేయలేదు? గవర్నమెంటు కాలేజీ కాకపోతే అక్కడ వున్న లెక్చరర్స్‌ను వున్న ఫలంగా పధ్నాలుగు మందిని ఏవిధంగా ఇతర ప్రభుత్వం కాలేజీలకు ట్రాన్స్‌ఫర్ చేశారు? ఎప్పటిలోగా ఈ కేడర్ స్ట్రెంగ్త్‌ను ఫిక్స్ చేస్తారు? ఈ విషయాలకు సంబంధించి మంత్రిగారు సవివరమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ, నాన్ టీచింగ్ స్టాఫ్ కేడర్‌ను, అదే విధంగా లెక్చరర్స్ కేడర్ స్ట్రెంగ్త్‌ను గుర్తించారా? అని అడిగారు. నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించైతే చేయడం జరిగింది, టీచింగ్ స్టాఫ్‌కు ఇంకా కేడర్ స్ట్రెంగ్త్‌ను ఫిక్స్ చేయలేదు. అది పరిశీలనలో వుంది. విద్యా శాఖ నుంచి ఫైనాన్స్ డిపార్టుమెంటుకు ఆ విషయం వెళ్లింది. ఫైనాన్స్ మినిష్టర్ గారి నుంచి అప్రూవల్ వచ్చిన తర్వాత టీచింగ్ స్టాఫ్‌కు కూడా కేడర్ స్ట్రెంగ్త్‌ను ఫిక్స్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

### విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ప్రకటనలకు టెండర్లను ఇవ్వడంలో అవకతవకలు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 260-బి (7624 -జడ్)**

**సర్వశ్రీ కోట శ్రీనివాసరావు(విజయవాడ), ఎస్. ఇంద్రసేనారెడ్డి, ఎం . ఎస్. పార్థసారథి(కదిరి), కె. హరిబాబు, కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)**- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలలో అవుట్‌డోర్ ఎడ్వర్‌టైజ్‌మెంటు హక్కుల అమ్మకం టెండర్లలో కొన్ని అకవతవకలు చోటు చేసుకున్న మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి. వి. మోహన్ రెడ్డి)ః**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కోటా శ్రీనివాసరావుః అధ్యక్షా, అవుట్ డోర్ డిస్ప్లే ఆఫ్ అడ్వర్‌టైజ్‌మెంటు విషయంలో విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు కొన్ని కోట్ల రూపాయల నష్టం సంభవించిన దానిపై షార్ట్ నోటీసు క్వశ్చన్ వేయడం జరిగింది. క్రిందటి వరకు కూడా కార్పోరేషన్ వాళ్లే ఈ అడ్వర్‌టైజ్‌మెంట్స్ విషయాన్ని నిర్వహిస్తూ సంవత్సరానికి రూ. 80 లక్షలను మాగ్జిమమ్ తీసుకొచ్చారు. అయితే కమీషనర్‌గారు వచ్చిన తర్వాత రూ. 40 లక్షల మెరుగుదల చూపించి, మనం రూ. 1.25కోట్లకు బయటి వాళ్లకు కాంట్రాక్ట్‌కు ఇస్తే రూ. 80 లక్షల ఆదాయం వస్తుంది, ఆవిధంగా ఇవ్వకపోతే కార్పోరేషన్ యాజమాన్యం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై రేట్లు పెరగడానికి అవకాశం లేకుండా చేస్తారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రూ. 1.25 కోట్లకు కౌన్సిల్‌లో 8.11.2002 న ప్రపోజల్ పెట్టారు. రూ. 80 లక్షల నుంచి రూ. 1.25కోట్లకు చేస్తూ, మనకు మరో రూ. 40 లక్షల ఆదాయం పెరుగుతుందని చెప్పారే తప్ప, ఇంతకంటె ఎక్కువ వస్తుందా? ఏ ప్రకారం దీన్ని పెంచగలం? ఇది రూ. 1.25 కోట్లకు సరిపోతుందా? లేకపోతే ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుందా? అనే అంచనాలు తయారుచేయకుండా కౌన్సిల్‌కు ప్రపోజల్స్ పంపించారు. తర్వాత టెండర్ నోటీసులు పంపిస్తూ టెండర్లను పిలిచారు. 9.9.2002 నాడు దీనికి ఓపెన్ సీల్డ్ టెండర్స్ క్రింద ఆక్షన్ పెడితే, ఇది ఎంత హాస్యాస్పదమైన విషయమంటే, ఆ ఓపెన్ ఆక్షన్‌కు కేవలం ఇద్దరు మాత్రమే వచ్చారు. మూడు సీల్డ్ కవర్లు వచ్చాయి.

ఉ 10.20

అందులో ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారిది ఒకటి. రు. 1.35 కోట్లకు కోట్ చేశారు. ఎం . ప్రసాదుగారు, విజయవాడ వారు రు.1.44 కోట్లకు కోట్ చేశారు. మూడవది సుప్రా యాడ్స్, హైదరాబాదు వారు రు.1.62 కోట్లకు కోట్ చేశారు. హైయస్ట్ బిడ్ వచ్చింది కాబట్టి , సుప్రా యాడ్స్, హైదరాబాదు వారికి రు.1.62 కోట్లకు యివ్వడం జరిగింది. మీ ద్వారా నేను మంత్రిగారికి చెప్పేది ఏమిటంటే టెండరు పంపించినప్పుడు, పేపర్‌లో అడ్వర్‌టైజ్ చేసినప్పుడు మీ యొక్క రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కొన్ని చెప్పాలి. మనం చెప్పడం అనేది పద్ధతి. ఈ ఏరియాకు ఇంత వసూలు చెయ్యాలి. స్క్వేర్ ఫీట్‌కు ఇంత వసూలు చెయ్యాలి. ఇది 'ఏ' క్లాస్ ఏరియా, 'బి' క్లాస్ ఏరియా, 'సి' క్లాస్ ఏరియా అని చెప్పాలి. ఒక్కొక్క స్క్వేర్ ఫీట్‌కు ఇంతంత ఛార్జ్ చేయాలని మనమే ఛార్జీలు నిర్ణయించి, టెండరు పంపిస్తే దానిని బట్టి బిడ్ వేసుకునే వాళ్లు చేస్తారు. ఇక్కడ ఒక విషయం చెబుతాను. మన ప్రాపర్టీ, మన ఇల్లు ఎవరికైనా అద్దెకు యివ్వదలచుకుంటే, ఈ రోజున వున్నటువంటి దాని ప్రకారం రు.2,500 లకు నేను అద్దెకు యిస్తాను. రు.400 లు కరెంటు బిల్లు కట్టాలి. రు.300లు ట్యాక్స్ కట్టాలి. 5గురి కంటె ఎక్కువ వుండడానికి వీలులేదు. వాటర్ ప్రాబ్లం వస్తుంది అని కొన్ని కండిషన్స్ మనం పెట్టి యిస్తాము. ఎవరైనా రు.2,500 బదులు రు.4,000 యిస్తామని వస్తే, రు.1,500 లు లాభం వస్తుంది కదా అని నా ఇల్లు యిచ్చినట్లయితే, ఇందులో ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే ఇందుకు బాధ్యులు ఎవరు? అలాగే కార్పోరేషన్‌కు కూడా వాళ్లకి ఇష్టం వచ్చిన రేట్లు పెట్టుకున్నట్లుగా, మీరు టెండర్లలో ఏ రకమైనటువంటి నియమ, నిబంధనలు పెట్టకుండా, దానిలో రు.1.25 కోట్లకు మించి ఎవరైతే బిడ్ చేస్తారో, వారికి మేము యిచ్చివేయడం జరుగుతుంది అని మాత్రం మీరు యిచ్చి, దానిలో మాత్రం ఇన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టాలి, మొదట ఇన్ని లక్షలు కట్టాలి, తరువాత

ఇంత కట్టాలి. బ్యాంకు గ్యారంటీ చూపించాలని ఇవి రాశారు తప్ప ఈ ఏరియాకి ఇంతవరకే వుంది. ఇంత కంటె మీరు ఛార్జ్ చేయడానికి వీలులేదు అనేటటువంటి నిబంధనలు పెట్టకుండా రు.1.62 కోట్లు వారు కోట్ చేశారని చెప్పి వారికి ఇవ్వడం జరిగింది. ఇది మనం ఆలోచించవలసి వుంది. ఏరకమైనటువంటి నిబంధనలు పెట్టకుండా, కరెక్ట్‌గా 9.9.2002న అగ్రిమెంటు జరిగినప్పుడు, అది కార్పోరేషన్ వాళ్లు రాసినటువంటి అగ్రిమెంట్ కాదు. ఎవరైతే బిడ్ పాడుకొని, కోట్ చేసుకొని, కాంట్రాక్ట్ తీసుకున్నారో, ఆ సుప్రా యాడ్స్ అనేటటువంటి వారే ఒక అగ్రిమెంటు తయారుచేసి, 'ఏ' క్లాస్ ఏరియా, 'బి' క్లాస్ ఏరియా, 'సి' క్లాస్ ఏరియా అని వాళ్లే నిర్ణయించి, స్క్వేర్ ఫీట్‌కి ఇంత ఛార్జ్ చేస్తాము, మేము ఇంత తీసుకుంటున్నాం అని వారే అగ్రిమెంటు ప్రిపేర్ చేస్తే, కమీషనర్ ఆఫ్ మున్సిపాలిటీ, విజయవాడ He has signed on that . ఇది ఎంతో అన్యాయం అని చెప్పి నేను మీకు మనవి చేస్తున్నాను. కార్పోరేషన్ యొక్క ఆస్తిని సమస్తం, ఇంతకు మీ ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేసుకోవచ్చు అనేటటువంటి దానిమీద, కమీషనర్ అగ్రిమెంటు చేయడమనేటటువంటిది ఎంత అన్యాయమైన విషయం ? గవర్నమెంటు ఆస్తులకు ఆర్థికంగా వాటి యొక్క పెంపుదల చూడాలి తప్ప ప్రైవేటు యాజమాన్యానికి యిచ్చేసి, వారు యిచ్చినటువంటి దానికే సంతకం పెట్టడం పైగా ఆ వర్డింగ్ అధ్యక్షా, The r_ates proposed by M/s. Supra Advertisers, Vijayawada as follows shall be adopteఢీ అంటే వారు చేసినటువంటి, వారు యిచ్చినటువంటి రేట్లే మీరు ఎడాప్ట్ చేసుకోవాలని ప్రజలకు రుద్దేస్తే, ఒకవేళ అలా చేసుకున్నా రు.1.62 కోట్లకు వారు కోట్ చేసినటువంటి టెండరుకు, పైగా సర్వహక్కులు వారికి యిచ్చేస్తూ, సబ్ లీజ్‌కు కూడా యిచ్చుకోవచ్చు అనేటటువంటిది కూడా యిచ్చేశారు. సబ్ లీజ్‌కు యిచ్చుకోవచ్చు అన్నారు. సబ్ లీజ్‌కు యిచ్చుకోవడం వల్ల వారవీరికి, ఎంత కడతారు. ఒరిజినల్ కాంట్రాక్టరుకు, మళ్లీ వీరు కట్టినటువంటి దానికి సబ్ లీజు తీసుకున్నవారు ఎన్ని కోట్లు దీని మీద ఆదాయం సంపాదిస్తారు అన్నది ఆలోచించకుండా రు.1.25 కోట్లకు మించి బిడ్‌ను మీరు యివ్వడం అనేటటువంటిది కార్పోరేషన్‌కు ముఖ్యంగా రు.2 కోట్లు నష్టం జరిగింది. దీనికి ఒక ప్రైవేటు వారితో, ఒక ప్రత్యేకమైనటువంటి, పర్సనల్‌గా ఒక వ్యక్తికి వచ్చినటువంటి కాంట్రాక్ట్‌కు వారికి వీరు ఫేవర్ చేయడం కోసం చేసింది కాబట్టి దీని మీద జరిగిన అవకతవకలు అధ్యక్షా, ఇంకొకటి, కార్పోరేషన్ వారు దీనికి అడ్వర్‌టైజ్‌మెంట్ చేసేముందు కార్పోరేషన్ యొక్క ఆస్తుల గురించి వేలం వేసేటప్పుడు,లేకుంటే లీజుకు యిచ్చేటప్పుడు అడ్మినిస్ట్రేషన్ ప్రాబ్లమ్స్ వల్ల మేము దీనిని ప్రైవేటు వాళ్లకు యివ్వదలచుకున్నాం అనడంలో తప్పు లేదు. కమీషనర్ గారే అడ్వర్‌టైజ్‌మెంట్‌లో, ఒక కళ్యాణ మండపం మేము లీజుకు యివ్వడానికి కారణం ఏమిటంటే అది శిథిలావస్థలో వుంది. దానిని మెయింటెన్ చేయడానికి కూడా మావల్ల కావడం లేదు. జీతాలు కూడా యివ్వలేని పరిస్థితులలో వున్నాము. ఇలాంటి పరిస్థితులలో దీనిని లీజుకు యిస్తున్నాం అని అడ్వర్‌టైజ్ చేసి చెప్పారు. అసలు గవర్నమెంటు సొమ్ము అంటేనే ఒక రూపాయికి పది పైసలు పాడతారు. దీని మీద ఒక కమిటీని వేసి, విచారణను జరిపించి, దీనిలో జన్యూయిటీని మీరు ప్రజలకు చెబుతారా? అని సభాపూర్వకంగా మీద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

SRI D.SRINIVAS(Nizamabad): I am on a Point of Order?

MADAM SPEAKER : What is your point of order?

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నాకు ఒక అనుమానం వస్తుంది. నేను మరచిపోయి సినిమా చూస్తున్నానని అనుకుంటున్నాను. ఆయన సప్లిమెంటరీ అడుగుతున్నాడా, లేదా అని అనుకుంటున్నాము.

శ్రీ బి.వి. మోహన రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కోట శ్రీనివాసరావుగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో, ఇంతవరకు ఇది అప్లికేషన్‌లు ట్యాక్స్ విధానం కూడా చెప్పాలి. అక్కడ కార్పోరేషన్ పరిధిలో 45 అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజన్సీలు రిజిష్టరు చేశాము. వారు ఎన్నోరకాల ప్రకటనలు, బోర్డులు, షెడ్యూల్స్ ప్రకారం ఏర్పాటు చేశారు. అభ్యంతరము లేని ప్రదేశాలలో నామినేషన్ పద్ధతిపై షెడ్యూలు రేట్ల ప్రకారం యిచ్చేవారు. ఇది కొంత లోపభూయిష్టంగా వుంది. మన మున్సిపల్ కార్పోరేషన్‌కు ఆదాయం తగ్గిపోతుంది అనేటటువంటి ఉద్దేశ్యముతో ఇవన్నీ కూడా కరెక్ట్‌గా లేవనే ఉద్దేశ్యముతో

కార్పోరేషన్ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి 7.8.2000 నాడు మేయర్, డెప్యూటీ మేయర్, సంబంధించిన స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లోర్ లీడర్స్ అంతా సమావేశమై, జనరల్ అడ్వర్‌టైజ్‌మెంట్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎక్కువ పెంచుకోవాలి అని చెప్పి నామినేషన్ పద్ధతికి స్వస్తి చెప్పి, టెండరు విధానం పిలవాలని చెప్పి ఏర్పాటుచేసుకోవడం జరిగింది. వారు చెప్పినట్లుగా టెండరు కూడా సక్రమంగా జరిగింది. దీనిలో నేను టెండరు విధానం కూడా చెబుతున్నాను. 30.8.2002 నాడు ఈ టెండరు పిలవడం జరిగింది. దక్కన్ క్రానికల్, ఈనాడు పేపర్లలో కూడా ఈ టెండరు అడ్వర్‌టైజ్‌మెంట్ చేయడం జరిగింది. టెండరు దాఖలు 9.9.2002 నాడు జరిగింది. ఆక్షన్ టెండరు తెరచి 9.9.2002 న సాయంత్రం 5 గంటలకు దీనిని ఆక్షన్ క్రింద మొదలుపెట్టారు. అంతకు ముందు ఏజెన్సీ సభ్యుల చేత బిడ్స్ కాన్ఫరెన్స్ అని చెప్పి 7.9.2002 నాడు టెండరు కండిషన్స్ కూడా మీటింగు పెట్టి క్షుణ్ణంగా తెలపడం జరిగింది. ఏవిధంగా కండిషన్స్ వుండాలో, ఏ పద్ధతిలో వుండాలో గట్టిగా చెప్పడం జరిగింది. ఇ.ఎం .డి. 4 లక్షల రూపాయలకు డిపాజిట్ కూడా చేయడం జరిగింది. అక్కడ మూడు సీల్డ్ టెండర్లు వచ్చినవి. 1) సుప్రా యాడ్స్ రు.1.62 కోట్లు 2) ఉషశ్రీ ఫిల్మ్స్ రు.1.04 కోట్లు 3) ప్రకాష్ యాడ్స్ రు.1.35 కోట్లు. గౌరవసభ్యులు చెప్పినటువంటిది కరెక్ట్‌గా చెప్పారు. ఎక్కువ సీల్డ్ టెండర్లు వచ్చాయి. సుప్రా యాడ్స్ రు.1.62 కోట్లు. అది ఓపెన్ ఆక్షన్‌లో వచ్చింది. ఇక్కడ పాడిన ఉషశ్రీ ఫిల్మ్స్ రు.1.22 కోట్లు. ప్రకాష్ యాడ్స్ వారు రు.1.01 కోట్లు ఓపెన్ ఆక్షన్‌లో పాడారు. ఈ రెండూ కంపేర్ చేస్తే సుప్రా యాడ్స్ వారు రు.1.62 కోట్లు ఎక్కువ వున్నందున వారికి కన్‌ఫర్మ్ చేశారని గౌరవసభ్యులకు మీద్వారా చెబుతున్నాను.దీనిని ఆ రోజు కౌన్సిల్‌లో అందరూ ఆమోదించారు. అక్కడ బి.జె.పి. సభ్యులు, టి.డి.పి. సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు, ఉభయకమ్యూనిస్టు పార్టీ సభ్యులు వున్నారు. అందరూ ఆరోజు అబ్జెక్ట్ చేయవచ్చు కదా ? ఏకగ్రీవంగా అక్కడ తీర్మానం చేశారు. రు.1.62 కోట్లకు మీరు యివ్వవలసింది, ఇది సక్రమంగా జరిగిందని చెప్పి వారు పరిగణనలోకి తీసుకొని దానిని చేయడం జరిగింది. 5 సంవత్సరములకు గాని దీనిని యివ్వడం జరిగింది. సంవత్సరానికి రు.1.62 కోట్లు, ప్రతి సంవత్సరము 10 శాతం ఎక్సెస్ చేసుకుంటూ పోవడం అని చెప్పి వారు దానిని తీర్మానం చేయడం జరిగింది. దీనిని వీరు అడిగారు. రు.1.25 కోట్లు ప్రైస్ అప్రైసల్ పెట్టారు అని చెప్పి వారు క్వొశ్చన్ అడిగారు. నాకు వచ్చిన మునిసిపల్ ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం నామినేషన్ మీద 1992-93లో 25 లక్షలు వచ్చింది. 1993-94 లో రు.16.10 లక్షలు, 1994-95లో రు.22.62 లక్షలు, 1995-96లో రు.33.30 లక్షలు, 1996-97లో రు.34.36లక్షలు, 1997-98లో రు.42.26 లక్షలు, అదే విధంగా 1999-2000లో రు.63 లక్షలు వచ్చింది. 2000-2001లో రు.68 లక్షలు, 2001-2002లో రు.75 లక్షలు. గతంలో నామినేషన్ పద్ధతిలో రు.75 లక్షలు వస్తే, దానికి సంవత్సరానికి రు.10 లక్షలు మాత్రమే ఎక్కువ వచ్చింది నామినేష.న్ పద్ధతి మీద. దానిని కంపేర్ చేసుకొని ఎక్కువ పెట్టామంటే ఎవరూ కూడా రారు. ఏజెన్సీ నుంచి ఎక్కువ రేటు పెడితే రావడానికి అవకాశం వుంది. ఆలోచించుకొని గతంలో ఏ విధంగా వచ్చింది ఆదాయం అని చెప్పి దానిని కంపేర్ చేసుకొని రు.1.25 కోట్లు ప్రైస్ అప్రైసల్ పెట్టారు. దానిమీద 10 శాతం పెంచుకుంటూ పోయారు. రు.1.62 కోట్లకు బిడ్ చేశారు. దీనిమీద ఏమీ పెరగలేదు. లేకుంటే నేను గట్టిగా చెప్పి వాటిని అక్కడ కౌన్సిల్‌లో ఆమోదించింది.

ఉ. 10.30

కోటి ఇరవై అయిదు లక్షలకు దీనిని పాడారు. కోట్లకుంబకోణం అంటే ఏమి చెబుతాము? ఏదైనా వుంటే నేను గట్టిగా చెబుతాను, నేను ఎవరికి భయపడే వ్యక్తిని కాదు. ఎవరైన తప్పు చేస్తే, ఫలానా వ్యక్తి ద్వారా తప్పు జరిగిందని పిలిచి చెబుతాను. టెండర్ పాడడంలో తప్పు జరిగింది, యాక్షన్ తీసుకోవాలని చెబుతాను. ఇక్కడ ప్రొసీజర్ కరెక్టుగా వుంది. ఎలాంటి ఇబ్బందులు లేవని గౌరవసభ్యులకు చెబుతున్నాను. మూడు నెలలు అయినది, 45 లక్షల రూపాయలు కట్టారు. టెండర్ ప్రొసెస్ బిగిన్ అయినది. వర్క్ స్టార్ట్ అయినది. గౌరవసభ్యులను ఏదైన దోషం వుంటే చెప్పమనండి, దానిని సరి చేస్తాను. టెండర్ ప్రొసెస్ మాత్రం కరెక్టుగా జరిగిందని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కోట శ్రీనివాస రావు: అధ్యక్షా, టెండర్లను పిలవడంలో కాని, టెండర్లను శాంక్షన్ చేయడంలో కాని ఏ రకమైన ఇబ్బందులు ఉన్నాయని నేను క్లైం చేయడం లేదు. టెండర్స్ ఇచ్చిన దానిలో ప్రభుత్వ సంస్థలను ఇంకొకరికి లీజ్‌కి ఇచ్చినప్పుడు మనం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఫార్మ్ చేస్తామా లేదా. మనము పెట్టినటువంటి రూల్స్ ప్రకారంగా వాళ్లు పాడుకుంటారా లేదా వారు ఇచ్చినటువంటి రూల్స్‌కి కమీషనర్, ప్రభుత్వం సంతకం పెట్టాలా, క్లియర్‌గా క్లారిఫై చేయమని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి.వి. మోహన రెడ్డి: అధ్యక్షా, ఒక విషయం చెబుతున్నాను, 5 సంవత్సరాల టెండర్స్ ఇచ్చాము. అక్కడ రేటు వారికి గిట్టుబాటు కావాలి. వారు కోటి ఇరవై లక్షలకు చేశారు. ఎవరైన ఎక్కువ డబ్బుకు వేస్తే, మళ్లీ తిరిగి కమీషనర్ నిర్ణయం తీసుకోమని చెబుతాము. ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్లు పెట్టడానికి లేదు. ఏదైనా అక్కడ కోట్ చేసినప్పుడు కమీషనర్ అనుమతి తీసుకోవాలని చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, టెండర్స్ విషయంలో కండిషన్స్ ఏవైతే వున్నాయో, టెండర్స్ ఫ్లోట్ చేయకముందు చేస్తామా, టెండర్స్ ఫ్లోట్ చేసిన తరువత చేస్తామో, మంత్రి గారికి ఆ మాత్రం తెలియకపోతే ఎట్లా అండి. ఏమైనా సరే ముందు కండిషన్ పెడతాము, తరువాత టెండర్స్ పిలుస్తాము. అబిడ్స్‌లోఉన్నటువంటి రేటు, దిల్‌సుఖ్‌నగర్‌లో ఉన్నటువంటి రేటు ఒకటే ఉంటుందా. ఎడ్వర్టైజ్‌మెంట్ బోర్డ్ అనే దాని మీద ఎక్కడ ఎంత కలెక్ట్ చేయాలి అనేటువంటిది మీరు ఏమైనా నిర్ణయం చేశారా, లేదా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు పబ్లిక్‌ని దోచుకోమని చెప్పారా? అదే రకంగా సబ్ లీజ్‌కి ఇచ్చుకోవచ్చు అనే విషయం మీరు టెండర్‌లో అంతకు ముందు చెప్పారు. టెండర్‌లో చూపకుండా సబ్ లీజ్‌కి ఇచ్చుకోవచ్చు అనేది మీరు తరువాత నేర్చుకున్నారా?

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, నేనేమి ఎవరిని దోచుకోమని చెప్పలేదు. నేను చెప్పాను 7.9.02 న ఏజెన్సీని పిలిపించి టెండర్స్‌కి క్షుణ్ణంగా చెప్పడం జరిగింది. దాని మీద వెళ్లారు. ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు చేయకుండా కమీషనర్ అనుమతి తీసుకోవాలని చెప్పాను. 7వ తేదీన బిట్స్ కమిటీలో నేను క్లియర్ కట్‌గా చెప్పాను. అందులో 14 గైడ్‌లైన్స్ వున్నాయి. దానిని క్లియర్‌గా చెప్పడం జరిగింది. చెప్పినతరువాత దీనిని చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, మా దగ్గర వారు ఇచ్చినటువంటి దానిలో ఈ రకమైన రేట్స్ ప్రపోజ్ చేశారు. ఆ రకంగా రాశారు. కౌన్సిల్ ప్రపోజ్ చేయలేదు. కాబట్టి అదే రకంగా సబ్‌లీజ్‌కి ఇవ్వమని చెప్పి, అంతకు ముందు కౌన్సిల్స్‌లో ఇచ్చినప్పుడు కాని ఎక్కడైన రికార్డ్స్‌లో ఉంటే చెప్పమనండి.

శ్రీ బి.వి. మోహన్ రెడి: అధ్యక్షా, టెండర్స్ కండిషన్స్ పేపర్లలో వేశారు. పేపర్లలో క్లియర్‌గా వుంది. ఆ కండిషన్స్ పెట్టాము. అందులో 14 కండిషన్స్ ఉన్నాయి. అంతేకాని వాళ్ల ఇష్టం వచ్చినట్లు చేయడం లేదు. వాళ్లు ఏమైనా చేస్తే చెప్పండి.

మేడమ్ స్పీకర్: మీ దగ్గర ఏదైనా ఇన్‌ఫర్మేషన్ ఉంటే పంపించండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, నేను పంపించను, వాళ్లను అడగను. నేను ఒకటి చెబుతున్నాను. సబ్ లీజ్‌కి ఇవ్వాలని కండిషన్స్ ముందు లేవని మేము అంటున్నాము, ఉన్నాయని వారు అంటున్నారు. రేట్స్ విషయంలో లేవని మేము అంటున్నాము, అవన్నీ ముందే ఉన్నాయని వారు అంటున్నారు. ఆ ఫైల్స్ ఇప్పుడు టీ టైంలో మీ పేషీకి తీసుకొని రమ్మనండి. Let him satisfy. మేము లేవని ఎందుకు అంటున్నామంటే, మా దగ్గర కాగితాలు కూడా ఉన్నాయి.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, పది సంవత్సరాల నుండి నామినేషన్ పద్ధతిలో పిలిచాము. దానిని బేస్ చేసుకొని పిలిచామని మొదటే చెప్పాను. కోటీ ఇరవై అయిదు లక్షలంటే పది సంవత్సరాల నుండి పది లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. మేము దానిని కోట్ చేసుకొని క్లియర్‌గా చెప్పాము. మేము క్లియర్‌గా చెప్పాము కోటి ఇరవై అయిదు లక్షలని, ఎందుకు ఎక్కువ పెట్టకూడదని వారంటారు? తగాదా అక్కడే వస్తుంది. ప్రతి సంవత్సరం 10 లక్షల రూపాయలు వాళ్లకు ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది. ఆ పది సంవత్సరాలు కోట్ చేసుకొని కోటి ఇరవై అయిదు లక్షలు పెట్టాము. ఇది సింపుల్‌గా వుంది. ఏదైనా వుంటే నేను ఒపెన్‌గా చెబుతాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు అడగవలసింది అడిగారు, వారు చెప్పవలసింది చెప్పారు. ఇప్పుడు 10.35 అవుతుంది. మనకు రెగ్యులర్ అజెండా వుంది, ఇంకా వర్కింగ్ డేస్ మూడు రోజులు మాత్రమే ఉన్నాయి. మనము అన్నీ డిస్కస్ చేయాలి. మనకు ఇప్పుడు డిమాండ్స్ వున్నాయి, బిల్స్ వున్నాయి, 304 వున్నాయి, రూల్ 74 వున్నాయి. ఒకే దాని మీద డిస్కస్ చేస్తే ఎట్లా అండి? మీకు అవకాశం ఇచ్చాను కదా. మీరు అడగాల్సింది అడిగారు, ఆయన చెప్పాల్సింది చెప్పారు. ఇంకా ఏమిటండీ?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, నేను అనేదేమిటంటే వారు ఫైల్స్ చూపిస్తారా, చూపించరా చెప్పమనండి.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, క్లియర్‌గా అటువంటివి ఏమి లేవు. గైడ్‌లైన్స్ ప్రకారంగా వెళ్లాము. కమీషనర్ నిబంధన యాక్ట్‌గా చేయలేదు. వారికి కావాలంటే ఇస్తాము. ఈరోజే కావాలంటే ఎట్లా అండి, అవి విజయవాడ నుండి తెప్పించాలి. ఇప్పుడే కావాలంటే నేనేమి చేయాలి. అది కార్పొరేషన్ సబ్జెక్ట్. వారకి కావాలంటే తెప్పించి చూపిస్తాను. రేపో ఎల్లుండో మీ ముందు పెడతాను.

## జీరో అవర్

(క్వశ్చన్ అవర్ అయిపోయింది, ఇప్పుడు జీరో అవర్)

శ్రీ యు. పురుషోత్తం రెడ్డి(రామన్నపేట్) : అధ్యక్షా, నేనేమి కొత్త విషయాలు చెప్పడం లేదు. కొత్త ప్రతిపాదనలు లేవు. 11 వ సభకు ఎన్నికైన వారు ఏమి దురదృష్టం చేసుకున్నారు? వాళ్ళకు ఎందుకు అన్యాయాలు జరుగుతున్నాయి అనే దాని మీద నేను ప్రస్తావించదలచుకున్నాను. ఇంతక ముందు శాసనసభ్యులకు వాళ్ల నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేయడానికి కాని, ఏదైనా అవసరం వచ్చినప్పుడు ఆనుకోవడానికి కాని 50 లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఇచ్చేది. అది పోయింది. తరువాత శాసనసభ్యులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు, అది కూడా ఇప్పుడు లేదు. దీనికి ఏమిటి కారణమని అడుగుతున్నాను. ఇది ఆలోచించవలసిన అవసరం వుంది. ఇక్కడు ప్రతివారికి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఇప్పుడు కరవు పరిస్థితులు ఉంటే ఏ గ్రామానికైనా వెళ్లినా, ఒక పదివేల రూపాయలు కూడా ఇవ్వలేని పరిస్థితి వుంటే, ఇంక దేనికి ఈ ప్రభుత్వం, ఈ ఎం .ఎల్.ఎలు ఎందుకు, ఏడవడానికా. ఇది మనం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మేము ఏమైనా అవినీతి పరులమా. ఇవన్నీ ఇంతకుముందు అడిగితే, దాటేశారు, ఇది ఎంతవరకు సమంజసం? ఇంకొకటి....

మేడమ్ స్పీకర్: ఒకటే అడగాలి, నాట్ టూ.

శ్రీ యు. పురుషోత్తం రెడ్డి: అధ్యక్షా, ఇది అందరికీ సంబంధించినది ఇదివరకు శాసనసభ్యులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇళ్ల స్థలాలు మేము చీప్‌గా అడగడం లేదు, దేహీ అని అడగడం లేదు. మీ ఇష్టం వచ్చినట్లు సినిమా ఇండస్ట్రీలో వున్న వారికి, ప్రొడ్యూసర్‌లకు స్టూడియోలు కట్టడానికి వందల ఎకరాలు ఇచ్చారు. ప్రొడ్యూసర్‌లకు, ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లకు మీ ఇష్టం వచ్చినట్లు పంచిపెడుతున్నారు.

ఉ.10.40

మేము ఏమి పాపం చేశాము . మాకు ఇవ్వమంటున్నాము . ఇదవరకు జవాబు ఇచ్చినట్లు పరిశీలిస్తామంటె మేము ఊరుకోము . తమాషా అనుకుంటున్నారా? మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు . మాకు హక్కు లేదా? అడిగే ధైర్యం మాకు వుండకూడదా? మీరు ముందుగా ఇచ్చిన వాటిని ఇచ్చేయండి? మాకు ఇవ్వకూడదని అంటె, మీరు తీససుకున్న వారు ఇచ్చేయండి? ఇక్కడ అందరు తీసుకున్నవారే . ఎంఎల్ఏలు, ముఖ్యమంత్రిగారు కూడా తీసుకున్నారు . వారికి ఒక న్యాయం మాకు ఒక న్యాయమా? చాలా మంది ఇప్పుడు ఎక్స్‌ట్రిమిస్ట్సులతో బాధపడేవారున్నారు . ఊరికి పోయె పరిస్థితి లేదు . రేపు ఎట్లా కావాలి ఇళ్లు,. ఎక్కడ పోతాము . ఇళ్లు వుండాలి . ఎక్సు ఎంఎల్ఏలకు కొన్ని రాయితీలు ఇచ్చారు . ఇది తీసేసే హక్కు మీకు ఎక్కడిది? మాకు అర్థం కావడం లేదు . దయచేసి, చెప్పాలి . మీరు ఒప్పుకుంటారా? ఈ హౌసు జరగడానికి వీలు లేకుండా చేస్తాము .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, పురుషోత్తమరెడ్డిగారు మంచి పాయింటు రేజ్ చేశారు . నేను ఏమి అంటున్నాను అంటె, ఇదివరకు చాలా మందికి హౌసు ప్లాట్సు ఇచ్చారు . 1978లో కొందరికి ఇచ్చారు – ఎక్సు ఎంఎల్ఏలకు ఇచ్చారు . ఆ తరువాత 1989లో గెలిచనవారికి ఇచ్చారు . 1983 – 99 లో రెండు సార్లు గెలిచిన మా అటువంటి వారికి ఇవ్వలేదు. మూడవ సారి గెలిచాము . చాలా మంది పేద కుటుంబాల నుంచి వచ్చిన ఎంఎల్ఏలు వున్నారు . ఇబ్బంధి పడేవారున్నారు . విలేజెస్‌లో Extremists problem వల్ల వుండడానికి వీలు లేని వారు వున్నారు . కాబట్టి, పాజిటివ్‌గా కన్సిడర్ చేయాలి . అందరు చర్చించుకుంటున్నారని కాది . ఈరోజు అవసరం వున్నవారికి ఇస్తున్నాము . నార్మల్ రేటు మీద ఇస్తున్నాము . ఐఎఎస్, ప్రెస్ వారికి ఇచ్చాము . ఫ్రీడమ్ ఫైటర్సుకు ఇచ్చాము . బయట నుంచి వచ్చిన వారికి ఇచ్చాము. అన్ని రకాల వారికి ఇచ్చాము . కాబట్టి, దానిని పాజివ్‌గా కన్సిడర్ చేయాలని, ఇక్కడ వున్న చాలా మంది శాసనసభ్యులు దీని విషయంలో కొంతమంది బయటకు చెప్పగలుగుతారు, కొందరు చెప్పలేరు కాని లోపల మాత్రం ఈ విషయం చర్చించాలనే అభిప్రాయం వుంది . దీనిని గవర్నమెంటు సీరియస్‌గా తీసుకుని సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను .

SRI Y. RAMAKRISHNUDU: This is zero hour. I have noted down the points very well.

(Interruptions)

I have noted down your point.

(ఈ సందర్భంలో కాంగ్రెసు సభ్యులందరూ మరియు ఎంఐఎం సభ్యులు కూడా లేచి నిలబడ్డారు . )

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి .... ఇలా స్టాల్ చేస్తే ఎట్లా, .... మనం సబ్జెక్టులోకి పోవాలి . హౌసును నడవనీయమనే పద్ధతిలో వుంటే ఎట్లా..... అన్నిటికి ఒకే పద్ధతా? ...... ప్రయారిటీస్ ఏమిటి? .... చెప్పింది వినండి? ఇప్పుడు ఇది జీరో అవర్ .... 10 . 45 ని . అవుతున్నది . ఇది మంచి పద్ధతి కాదు . ....

శ్రీ వై . రామకృష్ణుడు ః- అధ్యక్షా, మనందరిని ప్రజలు పంపించారు . ప్రజల గురించి ఎజిటేట్ చేయాలనిగాని మన గురించి చేయడం కాదు . ఇది మంచి పద్ధతి కాదు . వారు చెప్పింది నోటు చేసుకున్నాను . తప్పకుండా ఏ విధంగా చేయాలో ఆలోచించి చేస్తాము . ఇంతకు ముందుకూడా రేజ్ చేశారు . ఎంఎల్ఏకు రు . 35 లక్షలు ఇవ్వడం జరిగింది . వర్క్సు శాంక్షన్ చేసే పవర్ ఎంఎల్ఏలకు ఇచ్చావచు . హౌసింగులో ఇచ్చాము . ఎంఎల్ఏకు లేదు అనడం మంచిది కాదు . డ్రాట్ వర్క్సులో కొంత ఎంఎల్ఏలకు ప్రిఫరెన్సు ఇవ్వాలని చెప్పాము . ప్రతి కాన్స్టిట్యూయెన్సికి సంబంధించి ఇష్యూస్లో ఎంఎల్ఏలను ఇన్వాల్వుమెంటు లేకుండా ఎక్కడా జరగడం లేదు . ఏవిధమైన అనుమానం లేదు . మనం ఇక్కడ రేజ్ చేసి, ఎజిటేషన్చేయడం మంచిది కాదు .

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః- అధ్యక్షా .....

మేడమ్ స్పీకర్ ః- మళ్లీ ఒకరు ఒకరు మాట్లాడితే ఎట్లా? మీరుమాట్లాడితే వారు మాట్లాడతారు . జీరో అవర్ మెన్షన్ చేశారు . ఇంకా చాలా ఇష్యూస్ వున్నాయి . ఆల్ ఫ్లో ర్ లీడర్సును నా ఛాంబరులో పిలిచి రేజ్ చేసినదానిపై మాట్లాడతాను అని చెప్పాను . ఇంకా 304 వున్నాయి, రూలు 74 వుంది . డిమాండ్సుపై మాట్లాడాలి . ఈ మాదిరిగా చేస్తె ఎట్లా? ....

డా . ఎం .వి . మైసూరారెడ్డిః- డిసెంట్రలైజేషన్ ప్లానులో రు . 35 లక్షలు ఇచ్చారని అన్నారు . తెలుగు దేశం వారిని ఇన్ఛార్జిలుగా పెట్టారు . ఎంఎల్ఏలను పట్టించుకోలేదు . అది మీ దృష్టికి తెస్తున్నాని .

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి ః- అధ్యక్షా ......

మేడమ్ స్పీకరు ః- మీకు ఆవేశం ఎందుకండీ? మెన్షన్ చేశారు కదా? జీరో అవర్లో ఆన్సర్ రాదు .....
ఉ.10.50

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడుః నేను ఇందాకే చెప్పాను. జీరో అవర్లో నోట్ చేసుకోవడం జరుగుతుంది. జవాబు చెప్పడానికి లేదు. బ్రిటిష్ సాంప్రదాయంలో కూడా చెప్పడానికి లేదు. సభ్యుల బెనిఫిట్ గురించి ఎప్పుడూ డిస్కస్ చేయరు. రాబోయే హౌజ్ గురించి డిస్కస్ చేస్తారు. ఇక్కడ కూడా అలా మీరు చేస్తే ఫరవాలేదు. మేము కన్సిడర్ చేస్తాము.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః ఇలాగే చేస్తే జీరో అవర్ పక్కన పెట్టి హౌజ్ అడ్జర్న్ చేసి లోపలికి వెళతాను. I want to discuss with all Floor leader. I had given you opportunity. you mentioned. మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫేర్స్ చెప్పవలసింది చెప్పారు. మీరు ఎలా అడుగుతారు. దయచేసి వినండి. ఇలా ఈ పద్ధతిలో ఉంటే ఎలా?

Now tea-break for ten minutes.

(The House then adjourned at 10.52 AM)

(సభ తిరిగి ఉ. గం. 11.27 ని.లకు సమావేశమైంది)
(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## జీరో అవర్

శ్రీ టి. వెంకట రమణా రెడ్డి(మెట్‌పల్లి):- అధ్యక్షా, రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- అధ్యక్షా, ఇంతకు ముందు మేము రెయిజ్ చేసిన విషయం మధ్యలోనే ఆగిపోయింది. అని పూర్తికాలేదు. మంత్రి గారు కూడా లేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్ లో చెప్పడమే ఉంటుంది. సమాధానలు ఉండవు. మీరు కూర్చోండి. ఈ రోజు చాలా బిజినెస్ ఉంది. జీరో అవర్ తీసుకుందాము.

(అంతరాయం)

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్ కాదు. మేము మాట్లాడవలసి ఉంది. ఇక్కడ హౌస్‌లో ఉన్న వారి బాధ మీకు చెప్పాలి. 11 వ శాసన సభ ఏమి పాపం చేసుకుంది? దానిలో ఉన్న సభ్యులకు అంతకు ముందు ఉన్న శాసనసభ్యులకు ఇచ్చిన తీరున సౌకర్యాలు ఎందుకు కల్పించరు. ప్లాట్లు ఇవ్వమంటే ఎందుకు ఇవ్వరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఇంతకు ముందు చెప్పారు కదా? మళ్లీ ఇప్పుడెందుకు? కూర్చోండి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో ఆన్సర్ వస్తుందా? కూర్చోండి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- అధ్యక్షా, దీనికి సమాధానం లేకుండా వేరే బిజినెస్ చేయాలంటే నడవదు. ఇక్కడ అన్యాయంగా మా నోరు కొడుతున్నారు.

ఉ.11.30

మిగతా వారికి రు. 50 లక్షల విలువగల ప్లాట్స్ యిచ్చి యిప్పుడు ఎందుకు చేయరు? నేను చాలామంది ఎంఎల్ఏల ఇళ్లు తిరిగాను. అందరూ ధనికులు, కోటీశ్వరులు కారు. వారి లేడీస్ ఏడుస్తున్నారు. ఒకటిన్నర సంవత్సరాల్లో పదవీకాలం అయిపోతుంది. తరువాత ఎక్కడికి పోవాలి? మాజీ ఎంఎల్ఏలను చూస్తే నక్సలైట్లకు, కొంతమందికి కన్నెర్రగా వుంటోంది. కనీసం గుడిసె అయినా యిప్పించండి అని అడుగుతున్నారు. ప్రభుత్వం వారు దూరంగా వుంటారు కాబట్టి వారికి వినపడదు. తీసుకున్న వారంతా ఎందుకు తీసుకున్నారు? ఇక్కడున్న ముఖ్యమంత్రితో సహా అందరూ తీసుకున్నారు. మీకు మంచి ఎట్లా అవుతుంది? మాకు చెడ్డ ఎట్లా అవుతుంది? మాకు అవినీతి, మీకు నీతి ఎట్లా అవుతుంది? స్పీకర్ గారి ద్వారా ఒకటే మనవి చేస్తున్నాను. మాటమాటకు ట్రాన్స్‌పరెంట్ అని అంటున్నారు. చాలా సంతోషం . దాని మీదే నిలబడండి. తమరు సీక్రెట్ బ్యాలెట్ జరిపించండి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మెజారిటీ ఎవరికి వస్తే వారిని మీరు డిక్లేర్ చేయండి. ‘ మా చేతిలో అధికారం వుంది కాబట్టి మేము తీసుకుంటాము. మీరు తీసుకోవద్దు’ అంటే నడవనివ్వము. ఇక్కడ సభ నడుపుకున్నా సెక్రటేరియట్ దగ్గర , ఎక్కడపడితే అక్కడ ధర్నా చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు: పురుషోత్తమరెడ్డిగారు పెద్దలు, అనుభవజ్ఞులు. వారు జీరో అవర్‌లో సమస్యను లేవనెత్తారు. అందరు సభ్యుల అభిప్రాయాలను వారు వెలిబుచ్చారు. The Government has taken note of the feelings of the Hon'ble Member. Finance Minister has noted down. జీరో అవర్‌లో సమాధానం చెప్పడం కరెక్ట్ కాదు. ఇది క్షణాల్లో తీసుకునే నిర్ణయం కాదు. వారు ఆ విషయం గమనించాలి.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి: అధ్యక్షా, ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం .

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి: అధ్యక్షా,

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ టి. వెంకట రమణారెడ్డి: అధ్యక్షా, హౌస్ డిస్టర్బ్డ్‌గా వుంది. ఎలా మాట్లాడాలి?

శ్రీ యం . ధర్మారావు(హన్మకొండ): హౌస్ ఆర్డర్‌లో పెడితే మా సభ్యుడు మాట్లాడతాడు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: పురుషోత్తమరెడ్డిగారూ కూర్చోండి.

శ్రీ యం . ధర్మారావు: సభ్యులందరికీ సంబంధించిన అంశం వారు లేవనెత్తారు. సమాధానం చెప్పవలసిన బాధ్యత అధికార పక్షం పైన వుంది. సభ్యుల సదుపాయాలకు సంబంధించిన విషయం సభ తప్పకుండా చర్చించాలి. సమాధానం చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: జీరో అవర్‌లో ఆన్సర్ వస్తుందా? రాదు. మంత్రిగారు చెప్పారు కదా. మీరు కోఆపరేట్ చేయండి. రూల్ 74 క్రింద కాని, 304 క్రింద కాని అడగండి.

శ్రీ యం . ధర్మారావు: ఇది శాసనసభ్యులందరికీ సంబంధించిన విషయం .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రమణారెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: 1200 ఎకరాల ల్యాండ్ రేస్ కోర్స్‌కు యిచ్చారు.

( కాంగ్రెస్ సభ్యుల నుండి 'షేమ్ం, షేమ్' అంటూ నినాదాలు, ' వుయ్ వాంట్ సీక్రెకట్‌బ్యాలెట్' అంటూ నినాదాలు )

శ్రీ వై. జి. శివరామిరెడ్డి: వేల ఎకరాల ల్యాండ్‌ను యిండస్ట్రియలిస్టులకు, ఐఎయస్‌లకు, ఐపియస్‌లకు, జర్నలిస్టులకు యిస్తున్నారు. రేస్ కోర్స్‌కు కూడా 1200 ఎకరాలు యిచ్చారు. నైట్ సఫారీలకు యిస్తున్నారు. ప్రతి ఒక్కరికి యిస్తున్నప్పుడు మాకెందుకు యివ్వరు? లేదా మొదట స్థలాలు తీసుకున్న వారిని తిరిగి యివ్వమనండి. మాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు కోఆపరేట్ చేసి జీరో అవర్ కానీయండి. ఫ్లోర్ లీడర్స్ వచ్చాక మాట్లాడవచ్చు.

శ్రీ వై.జి . శివరామిరెడ్డి(ఉరవకొండ): జీరో అవర్ తరువాత అవకాశం యిస్తారా?

( కాంగ్రెస్ సభ్యుల నుండి ' నో, నో' అంటూ కేకలు)

శ్రీ యం . ధర్మారావు: ఇందులో రెండవ అభిప్రాయం లేదు. ఇది సభ్యులకు సంబంధించిన విషయం . జీరో అవర్ అయినప్పటికి ప్రభుత్వం స్పందించవలసిన అవసరం వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ స్పీకర్స్ ఛాంబర్స్‌లో యిదే యిస్యూపై మాట్లాడుతున్నారు. వారు సభలోకి వచ్చిన తరువాత మాట్లాడవచ్చు. ముందు జీరో అవర్‌కానీయండి.

( ' నో జీరో అవర్ ' అని కాంగ్రెస్ సభ్యుల నుండి)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కోఆపరేట్.

శ్రీ వై.జి. శివరామిరెడ్డి: అధ్యక్షా, వుయ్ వాంట్ సీక్రెట్ బ్యాలెట్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ స్పీకర్స్ ఛాంబర్స్‌లో యిదే యిస్యూపై మాట్లాడుతున్నారు. వారు సభలోకి వచ్చిన తరువాత మాట్లాడవచ్చు. ముందు జీరో అవర్‌కానీయండి.

( ' నో జీరో అవర్ ' అని కాంగ్రెస్ సభ్యుల నుండి)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: జీరో అవర్, పిటిషన్స్ కానీయండి. తరువాత యిదే యిస్యూ మీద మాట్లాడవచ్చు. స్పీకర్ గారి ఛాంబర్స్‌లో యిదే యిస్యూ మీద ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ అవుతూ వుంది.

(అంతరాయం)

జీరో అవర్ కానీయండి.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా I appeal to all the Hon'ble Members. సభలో జరుగుతున్న విషయాలన్నీ ప్రజానీకం చూస్తున్నారు. ఈవిధంగా ఆందోళన చేయడం సమంజసం కాదు. తమరు కూడా చెప్పారు. లోపల చర్చ జరుగుతూ వుంది. వారి అభిప్రాయాలు చెప్పిన తరువాత కావాలంటే మరలా ఈ విషయం లేవనెత్తవచ్చు. I appeal to the Members to cooperate with the Chair and let the Agenda of the House continue. మన వ్యక్తిగత సమస్యల గురించి సభ నడవకుండా చేయడం మంచిది కాదు. ప్రజలు హర్షించరు. ఇది మంచి సాంప్రదాయం కాదు.

ఉ.11.40

(అంతరాయం )

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి : అధ్యక్షా, వాళ్లు ప్లాట్లు తీసుకున్నప్పుడు ప్రజలు చూడలేదా? ఇదేమి పద్ధతి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇదే ఇష్యూమీద ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ జరుగుతున్నది . వారు వచ్చేవరకు సభను జరగనీయండి.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి (పెదపల్లి): విద్యాధరరావుగారు మాట్లాడుతూ, ప్రజలు మమ్మల్ని చూస్తున్నారని అన్నారు. మరి వాళ్లు గతంలో తీసుకున్నప్పుడు కూడ ప్రజలు చూశారు. ఈ రోజున మాకు ఉండటానికి ఇళ్లు లేకనే అడుగుతున్నాం .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : జీరో అవర్‌లో ఆన్సర్ వస్తుందాండీ? నోట్ చేసుకున్నారు కదా !

శ్రీ ఎన్. దివాకర్‌రావు (లక్సెట్టిపేట్): ఒక ప్రక్క ముఖ్యమంత్రి ఏమో పార్లమెంట్ సభ్యులకు ఇచ్చే నియోజకవర్గ నిధులు రెండు కోట్లు నుండి మూడు కోట్లు చేయలంటూ ప్రెజర్ తీసుకొని రమ్మనమని వాళ్ల పార్లమెంట్ సభ్యులకు చెపుతున్నారు. ఇక్కడేమో ఇవ్వవలసినవి ఇవ్వడం లేదు.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి : మేము జీవితాంతం ప్రజలకు సేవ చేయడం కొరకు వచ్చిన వాళ్లం . అలాంటప్పుడు కనీసం మాకు ఉండటానికి ఇల్లు అయినా లేకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఫ్లోర్ లీడర్స్ మాట్లాడుతున్నారండీ. ప్లీజ్ కోఆపరేట్ .

శ్రీ ఎన్ . దయాకర్‌రావు : ఇంతకు ముందు తీసుకున్న వాళ్లని రిటర్న్ చేయమనండి.

శ్రీ యు .పురుషోత్తమ రెడ్డి : పాయింటాఫ్ ఆర్డర్ ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : జీరో అవర్‌లో పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటండీ? ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం): గతంలో రామకృష్ణుడు, విద్యాధరరావు, ఎన్.టి.రామారావులు అందరూ తీసుకున్నారు. చాల మంది ఇళ్లు కూడ కట్టుకున్నారు. ఈ రోజున చాల మందికి అవసరం ఉంది. చాల మందికి ఇళ్ల స్థలాలు లేవు.

మిస్టర్ డెప్యూటీస్పీకర్ : రత్నాకరరావుగారు, మీరు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. జీరో అవర్‌లో ఆన్సర్ వస్తుందాండీ? అయినా మినిస్టర్‌గారు నోట్ చేసుకొన్నానని చెప్పారు కదా ! స్పీకర్‌గారి దగ్గర ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ అవుతున్నది. వారు వచ్చేవరకు అయినా జీరో అవర్ కానివ్వండి. సభా సమయాన్ని వృధా చేయవద్దు .

డా .వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, పురుషోత్తమరెడ్డిగారిని మాట్లాడనీయండి. రెండు నిమిషాలు ఇవ్వండి.

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : అధ్యక్షా, మేము ఏదో మా స్వార్థం కోసం అడగటం లేదు. ఇంతకు ముందు మనవి చేసినట్లుగా ఇక్కడ ఇళ్లు లేకుండా చాల మంది ఉన్నారు. ఊళ్లో కూడ సరిగ్గా ఇళ్లు లేని వాళ్లు ఉన్నారు. ఎం .ఎల్.ఏ.లు అయినా పాపానికి ఊళ్లల్లోకి పోకుండా ఉంది. ఎం .ఎల్.ఏ.లు ఎట్లా బతకాలి, ఎక్కడ బతకాలి? పరిస్థితి ఎలా ఉందంటే, ఎం .ఎల్.ఏ.లు అంటేనే కొట్టేటట్లు ఉన్నారు. మన ప్రభావం ఎంత పడింది అంటే ఎం .ఎల్.ఏ.లు అంటే నమ్మకం పోయింది, మంత్రులు అంటే ఇంకా పూర్తిగా నమ్మకం పోయింది. ఎం .ఎల్.ఏ.లు, మంత్రులు అందరూ దొంగలు అనే పరిస్థితి వచ్చింది. కాని నిజానికి ఉండటానికి ఇళ్లు కూడ లేని వాళ్లు చాల మంది ఉన్నారు. ఇక్కడ ఉన్న ఆడవాళ్ల దగ్గరకు పోతే తెలుస్తుంది. మీరు మాకేమి పుణ్యానికి ఇవ్వవద్దు. మీరు ఇంతకు ముందు ఏ రేటు ప్రకారం తీసుకొన్నారో అదే విధంగా ఇవ్వండి. అంతకంటె ఎక్కువ అడగటం లేదు. ఈనాడు మీరు జర్నలిస్టులకు, ఎక్కడో ఆడి గెలిచి వచ్చిన స్పోర్ట్స్‌మెన్‌కు ఇస్తున్నారు. ఐఏఎస్‌లకు, ఐపిఎస్‌లకు ఇస్తున్నారు. సినిమా వాళ్లకు అయితే వందల కొద్దీ ఎకరాలు ఇస్తున్నారు. మీరు తీసుకున్నారు. మేము ఏ పాపం చేశామండీ? మీకు నిజంగా న్యాయం అన్నది ఉంటే, మీకు అసలు మనుస్సు అనేది ఉంటే వేము తీసుకున్నాం కదా, వాళ్లకు కూడ ఇద్దాం అని ఒక్క మాట లేచి చెప్పండి చాలు . వాళ్ల నోళ్లు ఎందుకు కొట్టాలి అనే సద్బుద్ధి భగవంతుడు మీకు కల్పిస్తే మీరు లేచి ఒక మాట అనండి. లేదూ, మీరు చాల పారదర్శకం అంటారు కదా, ఒకటే ఒకటి కోరుతాను, మీరు సీక్రెట్ బ్యాలెట్ పెట్టండి, మెజార్టీ నిర్ణయం ఏదయితే అది చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వెంకటరమణగారు మాట్లాడండి.

శ్రీ టి. వెంకటరమణ రెడ్డి : సార్, రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నేను మీకు అవకాశం ఇస్తే, వారికి ఇవ్వమంటారేమిటి?

(శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి నుండి తిరిగి అంతరాయం )

పురుషోత్తమ రెడ్డిగారు, మీరు చెప్పింది నోట్ చేసుకున్నారు. దాని మీదే ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ జరుగుతున్నది. వాళ్లు వచ్చేవరకు సభ జరగనీయండి.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, పురుషోత్తమరెడ్డిగారు చాల సీనియర్ మెంబర్. ఇదే మొదటిసారి కాదు వారు శాసనసభ్యులుగా ఎన్నికయింది. ప్రజలకు నమ్మకం ఉండబట్టే వారు తిరిగి ఎన్నిక కాగలిగారు. అయితే ఎం .ఎల్.ఏ.లు అంతా దొంగలు, మంత్రులంతా దొంగలు అని మనకు మనమే కించపరచుకొంటూ మాట్లాడటం మంచిది కాదు. మీరు దొంగలైతే కావచ్చు కాని మమ్మల్నిందరినీ దొంగలు అని చెప్పడం మంచి పద్ధతి కాదు. మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉంది. ఆ సిద్దాంతం ప్రకారమే ఈనాడు ప్రజల సంక్షేమానికి చర్యలు తీసుకొంటూ ఉన్నది. మీరు అడిగారు, ఎస్....జీరో అవర్‌లో మీరు మీ అభిప్రాయాలను, మీ భావాలను తెలియచేశారు. ఇది నిమిషాల్లో నిర్ణయం తీసుకునే ఇష్యూ కాదు. జీరో అవర్‌కు ఒక పద్ధతి ఉంది. దానికి కట్టుబడి ఉంది ఈ ప్రభుత్వం . మీరు చెప్పారు, ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చారు, దానిని నోట్ చేసుకోవడం జరిగిందని ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు. అది అంతటితో అయిపోయింది. కాని మీరు ఎం .ఎల్.ఏ.లు దొంగలు, మంత్రులు దొంగలు అని, ఊళ్లల్లోకి వెళ్లలేకపోతున్నామని చెప్పి మనకు మనమే కించపరుస్తూ, వర్ణిస్తూ మాట్లాడటం సరైన విధానం కాదు. ఎక్స్‌ట్రీమిస్ట్స్ ప్రాబ్లమ్ వల్ల ఊళ్లల్లోకి వెళ్ల లేకపోతున్నామని అన్నారంటే బాగుంది, అంతేకాని ఈ విధంగా మాట్లాడవద్దు. మీరు సీక్రెట్ బ్యాలెట్ అన్నారు. రాజ్యసభకు మనం ఎన్నిసార్లు సీక్రెట్ బ్యాలెట్ పెట్టుకోలేదండీ? ఒక్క క్రాస్ ఓటింగ్ అయినా జరిగిందా? ఏదో క్రాస్ ఓటింగ్ అవుతుంది అనే అభిప్రాయం మీకు ఉన్నట్లుగా ఉంది. తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణతో ఉన్న పార్టీ . దానికే కట్టుబడి ఉంది. కాబట్టి మీకు అటువంటి అనుమానాలు ఉండనవసరం లేదు, మీకు ఆ ఆలోచన అక్కర్లేదు.

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి : క్లారిఫికేషన్ సార్ ...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : జీరో అవర్‌లో క్లారిఫికేషన్ ఏమిటండీ? ప్లీజ్ కోఆపరేట్.. వెంకటరమణారెడ్డి మాట్లాడండి ...

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి : అధ్యక్షా, విద్యాధరరావుగారు ఏమన్నారంటే, ఎం.ఎల్.ఏ.లను, మంత్రులను దొంగలు అని నేను అన్నట్లుగా చెప్పారు. నేను అలా అనలేదు. అది సత్యదూరం . మన గురించి కొందరు అలా ప్రచారం చేస్తున్నారని చెప్పాను. ఇళ్లు లేని వారి పరిస్థితి దారుణంగా ఉంది అని చెప్పాను. చాల మంది ఇళ్లు లేక బాధపడుతున్నారు. ఆ సందర్భంగా చెప్పాను తప్ప వేరే రకంగా కాదు. అట్లా మీరు వక్రీకరించి మాట్లాడవద్దు. మీ పార్టీ డిస్‌ప్లీన్ పార్టే కావచ్చు.
ఉ. 11.50

మేము కాదనలేదు. సీక్రెట్ వోటింగ్ పెట్టండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇది జీరో అవర్లో రెయిజ్ చేశారు. దీనికి బ్యాలెట్ అవసరం లేదు. We should not discuss in our own interest. We should discuss in the interest of public.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- మరి, మీరు ఏ ఇంట్రెస్టు మీద తీసుకున్నారు ప్లాటు?

SRI Y. RAMAKRISHNUDU: It is very much derogatory and I request their leader to control his own Members.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి :- అధ్యక్షా, ఇది రెవెన్యూ మినిస్టరు గారికి సంబంధించిది. గత సంవత్సరం రాష్ట్రంలో కరువు సంభవించినపుడు, రాష్ట్రంలోని రైతు కూలీలు వలస పోకుండా, వారికి పని కల్పిస్తూ కరువు నివారణ పనులు చేపట్టడం కోసం రైతులను ఆదుకోవడం కోసం చరిత్రలో ఎవరూ చేయని విధంగా వాజ్‌పేయి గారి ప్రభుత్వం రూ.3,500 కోట్ల విలువైన బియ్యం

రాష్ట్రానికి అందిస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా, రాబోయే రోజులలో కరువును అధిగమించడానికి ఉపయోగపడే పనులు చేపట్టలేదు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ పరిధిలోని చెరువులు గాని, కుంటలు గాని, ఫీడర్ ఛానల్సు గాని, ఫీడ్ ఛానల్సు గానీ మరమ్మత్తు చేయకుండా, పనులు పెండింగు ఉన్నప్పటికీ అధికారులు నీటి వనరుల పనుల కోసం ప్రాధాన్యత నివ్వకుండా ఇతర పనులకు నిధులను మంజూరు చేశారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా తీవ్రమైన కరువు వచ్చింది. వాజ్‌పేయి గారి ప్రభుత్వం మళ్లీ రూ.224 కోట్లను, 10 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రంలోని రైతు కూలీలకు పని కల్పించడానికి, వారు వలస పోకుండా కరువు నివారణ పనులు చేపట్టడానికి సహాయం ప్రకటించింది. ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, రాష్ట్రంలోని 70 వేల చెరువులు, కుంటలు, ఫీడర్ ఛానల్సు, ఫీడ్ ఛానల్సుకి అవసరమైన చోట్ల మరమ్మతులు చేసి, అవసరమైన చోట కొత్తగా నిర్మాణం చేయడానికి ప్రణాళిక తయారు చేసి, కేవలం నీటి సంరక్షణ పనులు చేపట్టాలని కోరుతున్నాను. ఈ విధంగా చేపడితే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ప్రజల యొక్క నిజమైన అవసరాలను తీర్చినట్లవుతుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు శాసనసభలో ప్రకటించి, అధికారులకు ఆ విధంగా సూచనలు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. మంత్రి గారి దృష్టికి తెచ్చి, తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి :- ఇది చాలా ఇంపార్టెంటు విషయం. కరువు నివారణ పనులు కాకుండా వారి వారి రోడ్డును టేకప్ చేశారు.

SRI P. GOVERDHAN REDDY: They are misusing the funds. Let them send one Officer to find out things.

**(సజ్జాద్)**

جناب سید سجاد - میں منسٹر یوتھ سروسس کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ آندھرا پردیش میں ست ون جو ادارہ ہے کوئی تین سال سے چیرمین کے بغیر چل رہا ہے اور ایک ائی اے ایس رینک کے آفیسر کو ایم ڈی بنایا جاتا ہے وہاں پر تین سال سے کوئی ایم ڈی آئی اے ایس آفیسر نہیں رکھا گیا - آج جو ایم ڈی کام کررہا ہے وہ پنچایت راج ڈپارٹمنٹ کا ایک معمولی آفیسر ہے وہ ست ون میں ایم ڈی کی حیثیت سے کام کررہا ہے - ست وین کے اندر کئی دھاندلیاں ہورہی ہیں اس تعلق سے میں نے منسٹر صاحب کو کئی بار توجہ دلایا لیکن منسٹر صاحب نے کوئی انکوائری نہیں کروائی - وہاں پر بروکری کرکے کمیشن حاصل کیا جارہا ہے - ست ون کے نام پر سنٹرس کھولتے ہوئے وہاں پر کنٹراکٹ بیسس پر تقررات کرتے ہوئے ایم ڈی رشوت لے رہا ہے - میں منسٹر صاحب کی توجہ دلانا چاہتا ہوں کہ ست ون کے کروڑہا روپیوں کو ایم ڈی تباہ و برباد کررہا ہے ست ون میں کئی دھاندلیاں ہورہی ہیں وہاں پر ایک وظیفہ یاب آفیسر کو بحیثیت اڈمنسٹریٹیو آفیسر تقرر کیا گیا وہ بھی کئی دھاندلیوں میں ملوث ہے - بیوٹیشن سنٹرس کھولنے کے نام پر کئی دھاندلیاں کی جارہی ہیں - ان سب کی فوری انکوائری کروائی جائے - میں منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ فوری وہاں پر چیرمین کا انتخاب کیا جائے اور ایک اچھے ائی اے ایس آفیسر کو ایم ڈی کی حیثیت سے تقرر کیا جائے تاکہ بیروزگار طلباء ست ون میں ٹریننگ حاصل کرکے اپنی روزگار کما سکے - کیا آندھرا پردیش میں ائی اے ایس آفیسرس کی کمی ہے پھر کیوں ست ون میں ایم ڈی کا تقرر کرنے میں تاخیر ہورہی ہے - ست ون کے اندر جو دھاندلیاں ہورہی ہیں اگر اس دھاندلیوں کو بولنا شروع کرا تو کم از کم اس ایوان کے دو گھنٹے خراب ہوجائینگے - مجلس اتحاد المسلمین پارٹی کی نمائندگی پر اس وقت کے چیف منسٹر مسٹر ایم چنا ریڈی صاحب نے ست ون قائم کیا تھا جس سے پرانے شہر کے غریب طلباء انمیں ٹریننگ حاصل کرکے اپنی بیروزگاری کو دور کریں - سب سے پہلے مسٹر قادر علی صاحب جو آئی اے ایس آفیسر تھے انھیں ایم ڈی مقرر کیا گیا تھا - میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ فوری ست ون میں ایک اچھے آئی اے ایس آفیسر کو ایم ڈی کی حیثیت سے تقرر کیا جائے -

శ్రీ పి. రాములు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా దీని మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావించే అంశం చరిత్రకు సంబంధించింది. కొండపల్లి గిరి దుర్గానికి చెందిన భూమిని కాజేస్తున్న భూబకాసురుల సమస్య. ఇది రెవెన్యూ మినిస్టరు గారికి సంబంధించింది. మరి వారు కూడా రాజు గారే కాబట్టి ఈ చారిత్రక కట్టడాన్ని కాపాడాలి. విజయవాడకు 20 కిమీ దూరంలో ఇది ఉంది. కొండపల్లి గిరి దుర్గానికి 700 సంవత్సరాల చరిత్ర ఉంది. దీనిని వేమారెడ్డి గారు నిర్మించారు. రెడ్డి రాజులు, గజపతి రాజులు, గణపతి రాజులు, కుతుబ్‌షాహీ నవాబు మొదలైన రాజులతో బాటు కృష్ణదేవరాయల టైములో బ్రిటిష్ సైన్యంతో పోరాడిన కోట. ఇది 18 కిమీ పరిధిలో 5,138 ఎకరాలు కలిగి ఉంది. దీనికి సంబంధించి ఇప్పటి వరకూ ఎంతో చరిత్ర కలిగిన ఈ కోటను అధికార పక్షంలో ఉన్న చరిత్ర కలిగిన ఈ తరం రాజులు కాజేస్తున్నారని 'ఈటీవీ' వివరాలతో సహా చూపించింది. దీని విషయంలో 60-70 ఏళ్ల రెవెన్యూ రికార్డుల్ని కూడా టేంపర్ చేస్తున్నారని పత్రికలలో వచ్చింది. ప్రత్యేకించి, లార్డ్ విలింగ్టన్ సమాధులను కూలగొట్టి ఆక్రమిస్తూ వుంటే, పురావస్తు శాఖకు ఫిర్యాదు చేశారు. అది అక్కడనే ఉంది. పోలీసు శాఖలో గతంలో ఫిర్యాదు ఉంది. ఇప్పటి పోలీసు కమిషనరు గారు భూకబ్జాదారులను అడ్డుకుంటూ వుండేవారు. కాని ఇప్పుడు ఎందుకు చర్య తీసుకోవడం లేదు? ఎంతో చరిత్ర కలిగి, ప్రాధాన్యత కలిగిన స్థలం ఇది. దీనిని కూడా కాజేసి, గుడిలో లింగాన్ని, గుడిని కూడా కాజేసే పరిస్థితి. మరి పారదర్శకత అంటారు. మరి ఈ విధంగా కాజేయడంలో పారదర్శకతా? ఈ కబ్జాల గురించి ఇప్పుడు రెవెన్యూ మినిస్టరు గారికి చెప్పాం. తమరి ద్వారా చెబుతున్నాం. దయచేసి దీనిని కాపాడండి. చరిత్రను మరిచిపోతే పుట్టగతులుండవు. ఇటువంటి భూబకాసురుల ఆగడాలను అరికట్టి, మనకున్న భూమిని రక్షించుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వారికి వత్తాసు పలికే పెద్దలే దీనిని భక్షిస్తున్నారు. దీనిని కాపాడాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ :- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.
మ 12 . 00

శ్రీమతి అన్నే విజయలక్ష్మి (వుయ్యూరు): అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించిన విషయం . క్రితంసారి కూడా గౌరవ మంత్రివర్యులకు ఈ విషయం చెప్పాను . నా నియోజకవర్గం ఉయ్యూరులో 50 వేల మంది జనాభా వున్నారు . చుట్టుప్రక్కల మూడు మండలాలకు సెంటర్, షుగర్ ఫ్యాక్టరీ ఉండడం వలన ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంటుంది . షుగర్ క్రషింగ్ సీజన్లో ఇది ఇంకా అధికంగా ఉంటున్నది . అందువలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఏర్పాటుచేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను . ప్రస్తుతం ట్రాఫిక్ విభాగమయినా వెంటనే ఏర్పాటుచేసి ప్రమాదాలు నివారించాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను .

శ్రీ ఎస్ చంద్రమోహన రెడ్డి : అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది . సంబంధిత మంత్రిగారికి చెప్పి యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ ఎం నర్సింహులు (ఆలేర్): అధ్యక్షా, నా నియోజకవర్గం ఆలేరు మండలంలో ఎస్ జి ఆర్ పై క్రింద హరిజనులు, గిరిజనుల కోసం డబ్బులు విడుదల చేశారు . చంద్రశేఖర రావుగారి నాయకత్వంలో ఉన్న తెలంగాణా పార్టీకి సంబంధించి జడ్పిటిసి వారు, అక్కడ ఉన్న అధికారులు కుమ్మక్కై రు 2 లక్షలు బ్రాంచి నుండి డ్రా చేసుకుని ఢిల్లీ వెళ్లారు . ఇది ఎంక్వయిరీలో కూడా ప్రూవ్ అయింది . టిఆర్ ఎస్ నాయకత్వం మొదటే ఈ విధంగా ఉంటే దీనిని బట్టి అర్థం చేసుకోండి . నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : గౌరవ సభ్యులు నర్సింహులు గారు చెప్పింది నోట్ చేసుకున్నాను . చట్టపరంగా చర్య తీసుకుంటాము .

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు): అధ్యక్షా, ఇది విద్యాశాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం . నిజామాబాద్ జిల్లాలో నిర్మల హృదయ్ ప్రైవేటు జూనియర్ కాలేజి ఉంది . అక్కడ నందిపేట గ్రామంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కె నాగమణి అనే 17 సంవత్సరాల గిరిజన అమ్మాయి 15వ తేదీ ఇంటర్ పరీక్షలు రాయడానికి హాలుటికెట్ కోసం వెళితే ఫీజు కట్టనిదే ఇవ్వమని నిరాకరించినందున ఆ అమ్మాయి మార్చి 14 తేదీన ఆత్మహత్య చేసుకుంది . ఫీజు కట్టవలసింది రు 5535 లు కాగా రు 2695 లు అప్పటికే కట్టింది . ఇంకా రు 2840 కట్టవలసి ఉండగా దానికోసం తనకు రావలసిన స్కాలర్‌షిప్ బకాయి రు 3200 నుండి అది రాగానే ఇస్తానని ఎంత చెప్పినా ప్రిన్సిపాల్ ఫాతిమాగారు నిరాకరించడంతో ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది . స్కాలర్‌షిప్ సకాలంలో వస్తే ఆమె ఫీజు కట్టి పరీక్ష రాసేది . విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలన ఆమె మరణించింది . ఇక్కడ కేవలం కాలేజి నుండి మాత్రమే కాక ప్రభుత్వం నుండి కూడా నిర్లక్ష్యం జరిగింది . చనిపోయి ఇన్నిరోజులయినా కనీసం ఎవరూ పట్టించుకోలేదు . చాలా పేద గిరిజన కుటుంబం . ఇంటర్ వరకు చాలా కష్టపడి చదివించారు . దీనిపై కాలేజి అధికారులు, ప్రభుత్వాధికారుల మీద చర్య తీసుకోవాలనీ, ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను .

శ్రీ ఎస్ ఎం డి ఫరూఖ్ : గౌరవసభ్యులు చెప్పింది ప్రభుత్వదృష్టికి వచ్చింది . కాలేజి మేనేజ్‌మెంటు మీద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

Ms. DELLA GODFREY(Nominated): The issue pertains to the Hon'ble Minister for Minorities. I want to know whether the Minorities Commission is reconstituted. It was constituted five years ago. If the Minorities Commission is reconstituted what has the Commission done to safeguard the rights of minorities?

SRI N.Md. FAROOK: Regarding re-constitution of Minorities Commission we will take action. I will inform the Hon'ble Member.

## అర్జీల సమర్పణ

డా. కె హరిబాబు : అధ్యక్షా, త్రయోదశి టెంపుల్స్ గ్రూప్‌కు సంబంధించిన భూములకు ఎగ్జంప్షన్ ఇవ్వాలని ఈ పిటీషన్ ఇస్తున్నాను .

( మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ పి కిష్టారెడ్డి : అధ్యక్షా, విలేజ్ సర్వెంట్స్ ఎగ్రిమెంట్ ఇంప్లిమెంటేషన్ గురించి పిటీషన్ ఇస్తున్నాను .

( మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ ఎస్ రాజయ్య(బద్రాచలం) : అధ్యక్షా, ఇది ఖమ్మం జిల్లా తిరుమలాయ పల్లి మండలం బీరూరు గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై అఖిలపక్షంలో తీర్మానం చేశారు . వెంటనే దానిపై చర్య తీసుకోవాలని ఈ పిటీషన్ ఇస్తున్నాను .

( మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ): అధ్యక్షా, కృష్ణాజిల్లా పెడన మండలం, గురివింద గుంట గ్రామంలో గ్రామస్తులపై జరుగుతున్న దౌర్జన్యాలను ఈ పిటీషన్ ద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను .

( మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ ఆర్ వెంకట రెడ్డి (సుజాతానగర్): అధ్యక్షా, ఖమ్మం జిల్లా , సుజాతా నగర్ నియోజకవర్గంలో గిరిజన రైతుల సమస్యలకు సంబంధించిన పిటీషన్ సమర్పిస్తున్నాను .

( మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

## 2002-2003 వ సం.నకు అనుబంధ అంచనాల సమర్పణ

SRI Y. RAMAKRISHNUDU: Sir, I beg to present:

"The Supplementary Estimates for 2002-2003."

MR. DEPUTY SPEAKER: Supplementary Estimates for 2002-2003 presented.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి సరుకుల ప్రవేశంపై పన్ను (సవరణ) బిల్లు

SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2003."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2003."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి మోటారు వాహనాల ప్రవేశంపై పన్ను (సవరణ)బిల్లు

1. SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2003."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2003."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR. DEPUTY SPEAKER: All Notices under Rules 304 and 74 are postponed.

## సభా కార్యక్రమము

డా . జి చిన్నారెడ్డి ః అధ్యక్షా, 74 క్రింద చర్చ . రోజూ పోస్ట్‌పోన్ చేస్తే ఎట్లా సార్ ? మహబూబ్ నగర్ చాలా కరువు జిల్లా . ఇది ఎట్లా సార్ ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు కోపరేట్ చేస్తే రేపు తీసుకుందాము .

మ.12.10

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్)ః అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయ శాఖ పద్దులపైన .....

( శ్రీ యు.పురుషోత్తమ రెడ్డిచే అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్ కోపరేట్. మీకు సఫిషియంట్‌గా టైమ్ ఇచ్చాను, వారు సఫిషియంట్‌గా ఆన్సర్ ఇచ్చారు. జీరో అవర్‌లో రిప్లయ్ ఇవ్వరు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయ శాఖ పద్దులపైన చర్చ జరిగే సందర్భంలో, ఈ రోజున 70 శాతం మంది ప్రజల జీవనోపాధి వ్యవసాయంగా వుంది. వ్యవసాయం మీద ఆధారపడిన అత్యధిక వర్గాల వారు కేవలం పేద వర్గాల వారు. దాదాపు రాష్ట్రంలో వున్న 70 శాతం మంది ప్రజలు పేద వర్గాల నుంచి వచ్చి వ్యవసాయ పరమైన కార్యక్రమాలలో వుంటున్న విషయం మనకందరికీ తెలుసు. అధ్యక్షా, ఇదే సందర్భంలో .....

శ్రీ ఎం.ధర్మారావు ః అధ్యక్షా, ఒక్క నిమిషం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః డిమాండ్స్ జరుగుతోంటే మధ్యలో మీరు ఏమి మాట్లాడతారు ?

శ్రీ ఎం.ధర్మారావు ః గత వారం రోజుల నుంచి కూడా మేము రూల్ 74 క్రింద నోటీసు ఇచ్చిన అంశం అడ్మిట్ అయి ప్రతి రోజూ ఎజండాలో లిస్ట్ అవుతోంది కాని చర్చకు రావడం లేదు. దానిని రోజూ పోస్ట్‌పోన్ చేస్తూనే వున్నారు. ఇంక మనకు 3, 4 రోజుల టైమ్ మాత్రమే వుంది. ఈ టైమ్ కూడా అయిపోతే ఏమి చేయాలి ? దానికి అర్థం ఏమిటి ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరే సమయాన్ని వృధా చేస్తున్నారు. మీరు కోపరేట్ చేయకపోవడం వల్లనే టైమ్ వృధా అవుతోంది.

శ్రీ ఎం.ధర్మారావు ః మేము ఎప్పుడు వృధా చేసామో చెప్పండి. మేము టైమ్ ఎప్పుడూ వృధా చేయలేదు. వన్ వీక్ నుంచీ మా సబ్జక్ట్ డిస్కషన్‌కు రావడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్ కోపరేట్. ఇప్పటికి పోస్ట్‌పోన్ చేసాము, రేపు తీసుకుందాం.

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

**గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

అభ్యర్థన నెం. **XXX (30)** – సహకారం
అభ్యర్థన నెం. **XXVII (27)** – వ్యవసాయం
అభ్యర్థన నెం. **XXXVIII (38)** – పౌర సరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం. **XXVIII(28)** – పశుసంవర్థన, మత్స్యాగారములు

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ రంగంపై 30 శాతం రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి ఆధారపడి వుందని తెలిసీ కనీసం 10 శాతం నిధులను కూడా బడ్జెట్‌లో కేటాయించకపోతే ఈనాడు రైతాంగం పట్ల, ఈ రాష్ట్రంలో వున్న వ్యవసాయదారుల పట్ల ఎటువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందో పూర్తిగా అర్థమవుతోంది. అధ్యక్షా, ఈనాడు వ్యవసాయంలో రైతాంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఒక వైపున అధిక వర్షాలతోను, మరొక వైపున అనావృష్టితోనూ వుండి, ఇవన్నీ కాకుండా విత్తనాలలో కల్తీ, పురుగు మందులలో కల్తీ, ఎరువులలో కల్తీ – వీటన్నిటితో అతలాకుతలం అవుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను గురించి బడ్జెట్ ప్రతిపాదనలలో చూస్తే, కనీసమైన కార్యక్రమాలకు కూడా నిధులను కేటాయించలేదు.

ఈనాడు 70 శాతం నూనెగింజల విస్తీర్ణం ఈ రాష్ట్రంలో తగ్గిపోయింది. అదే విధంగా మెట్ట ప్రాంతాలలో 10 శాతం కన్నా ఎక్కువ విస్తీర్ణంలో పంటలు వేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. మెట్ట ప్రాంతాలలో భూములన్నీ బీడు భూములుగా మారిపోతూ వుంటే, ఆర్థిక శాస్త్రవేత్తలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ వుంటే, ఈనాడు ప్రభుత్వం ముందుగా రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవలసి వుంటే, నిధుల కేటాయింపులో మాత్రం చాలా నిర్లక్ష్యంగా, నిర్లిప్తతతో ఈ ప్రభుత్వం వుందని చెప్పడానికి ఏ మాత్రం సంశయించవలసిన అవసరం లేదు.

గత రెండు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో వున్న రైతాంగం కాని, రైతుల పక్షాన వున్న నాయకులు కాని ఈ సభలో వున్న ఎందరో శాసన సభ్యులు కాని రైతులు పడుతున్న బాధలను గురించి, రైతులను ఆదుకోవలసిన పరిస్థితులను గురించి ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టిన పరిస్థితి వుంది. అదే విధంగా మన దగ్గర వున్న, ప్రభుత్వం సరఫరా చేసిన 'ఎకనామిక్ సర్వే' రిపోర్ట్‌లోని పేజ్ నెం.137, అనెక్సర్ 2.10 టేబుల్‌ను కనుక చూస్తే, జి.డి.పి. గ్రోత్ (–) 1.02 వుంటే, రాష్ట్రంలో జి.ఎస్.డి.పి. గ్రోత్ (–) 6.10 గా నమోదైంది అంటే, ఇది నెగెటివ్ గ్రోత్ కాదా అనేదానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. కనీసం జాతీయ స్థాయి గ్రోత్ రేటుకు కూడా ఈనాడు మన రాష్ట్రం చేరుకోలేకపోతోంది అంటే, ఆంధ్ర రాష్ట్రం అన్నపూర్ణ అనే పేరు మారిపోయే ప్రమాదం వుంది.

ఈ పరిస్థితులలో ఈ ప్రభుత్వం వ్యవసాయ శాఖకు సంబంధించిన పద్దులను పెంచుకోవలసిన అవసరం వుందని ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం నుంచి దానికి సరియైన స్పందన రావడం లేదు. అదే విధంగా ఈనాడు ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే, కాలువల క్రింద సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. అదే విధంగా బావుల క్రింద సాగు విస్తీర్ణం తగ్గిపోతూ వుంది. మన దగ్గర వున్న 'ఎకనామిక్ సర్వే' రిపోర్ట్ చూస్తే, 1998–99 సంవత్సరంలో 60.92 లక్షల హెక్టార్లను సాగులోనికి తీసుకు రావడం జరిగితే, 2001–02 సంవత్సరానికి వచ్చేసరికి 55.49 లక్షల హెక్టార్లకు పడిపోయింది అంటే వ్యవసాయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన ఏ విధంగా వుందో మనకు తెలుస్తోంది.

కేవలం వ్యవసాయ భూముల సాగు తగ్గిపోవడమే కాదు, సన్న, చిన్న కారు రైతులు పండించే కూరగాయల భూముల విస్తీర్ణం చూస్తే 2,49,907 ఎకరాల నుంచి 2,19,419 ఎకరాలకు పడిపోయింది. అంటే కూరగయల ఉత్పత్తి పడిపోయింది, వరి వైపుగా వ్యవసాయం పడిపోయింది, అన్ని రకాల పంటలు దిగజారిపోయిన పరిస్థితి వచ్చింది. మరి, మనకు వచ్చే ఉత్పత్తి ఏమైనా

వుందా అంటే, గతంలో 31,47,660 టన్నుల ఉత్పత్తి వుంటే, అది 28,03,817 టన్నులకు ఈ సంవత్సరం పడిపోయింది. అంటే, ఏ విధంగా వ్యవసాయదారుడు వున్నాడు, ఏ విధంగా రైతాంగం ముందుకు వెళుతున్నారు అనేది ఆలోచన చేయాలి.

దీంట్లో బావుల క్రింద, బోర్ల క్రింద చేసే సాగు విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, రైతు తనకు సరియైన నీటి సౌకర్యం లేక అనేక ఇక్కట్లకు లోనవుతున్న నేపధ్యంలో, గత 2 సంవత్సరాలలో 5 దఫాలుగా రు.1577 కోట్లను మీరు 'నీరు-మీరు' కార్యక్రమం క్రింద ఖర్చు చేసి భూగర్భ జలాలను పెంచుతున్నామని రాష్ట్రంలో ఎంతగానో ప్రచారం చేసి కార్యక్రమాలను చేపట్టగా ఈనాడు నీరు లేదు, భూగర్భ జలాలు లేవు, బోర్లు ఎండిపోయాయి, బావులలో నీరు లేదు, పూర్తిగా వ్యవసాయం కుంటుపడిపోయింది. దీనికంతా అనావృష్టే కారణమని భగవంతుని మీదే భారం వేయడం ఎంతవరకూ సమంజసమని అడుగుతున్నాను. మీరు చేసిన పథకాల వైఫల్యం వల్లనే ఈనాడు ఇంత దౌర్భాగ్యమైన అనావృష్టి ఏర్పడింది, రైతాంగం మీద భారం పడిందని చెప్పక తప్పదు. ఈ విధంగా రైతాంగం ఇబ్బందులు పడుతూ వుంటే, ఒకవైపున ఈ పంటల బీమా పథకం గురించి మనం చాలా గొప్పగా చెబుతున్నాము.

మ. 12.20

ఈ పంటల భీమా పథకం అనేది ఈ రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ఫార్స్‌గా తయారయింది. రైతాంగానికి ఉపయోగంగా లేదు. నిన్న వెంకట సుబ్బయ్యగారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ అమలు చేస్తున్న క్రాప్ ఇన్స్యూరెన్స్ సిస్టమ్ పాలసీ వల్ల రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. చక్కగా అమలు జరిగేలా పాలసీ లేదు. ఇన్స్యూరెన్స్ కంపెనీలు బాగుపడడం, అధిక లాభాలు అర్జించడానికి మాత్రమే ఈ పంటల బీమా పథకం అమలు జరుగుతోంది తప్ప రైతాంగానికి ఏ విధంగానూ ఉపయోగించడం లేదని చెప్పారు. ఈ విధంగా పరిస్థితి ఉంటే, రైతులకు పంటల బీమా పథకం రాష్ట్రంలో ఏ విధంగా అమలు జరుగుతుంది? మనం అప్పు తీసుకుంటే, దానికి ఇన్స్యూరెన్స్ ఉంటుంది. ఈ ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ విధానం పట్ల రైతాంగంలో సరైన అవగాహనను తీసుకురావడం లేదు. ప్రభుత్వం ఇంకా చర్యలు తీసుకోవాలి. రైతాంగంలో ఇంకా ఎక్కువ అవగాహనను కల్పించాలి. ఆ ప్రయత్నం చెయ్యడం లేదు. వరి పైరుకు మూడు సంవత్సరాల సగటు దిగుబడిని తీసుకుని అందులో 80 శాతం పంటల బీమాకు సరిచెయ్యడం జరుగుతోంది. ఇతర పంటలకు 5 లేక 6 సంవత్సరాల దిగుబడిని తీసుకుని 56 శాతం పంటల బీమాకు సరిచేస్తున్నారు. ఈ రకంగా క్రాప్ ఇన్స్యూరెన్స్‌ను తగ్గిస్తున్నారు. గ్రామంలో కానీ, మండలంలో కానీ, జిల్లాలో కానీ అనావృష్టికో, అతివృష్టికో, ఇతర ఇబ్బందులకు గురి అయి, రైతాంగం నష్ట పడితే, క్రాప్ ఇన్స్యూరెన్స్ కంపెనీలు ముందుకు రావడం లేదు. పద్ధతి ప్రకారం మండలాన్నో, జిల్లానో యూనిట్‌గా తీసుకోవాలని చెప్పి, తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు మేలు చెయ్యాలి, నష్ట పోయారు, ఈ పరిస్థితులలో రైతాంగాన్ని ఆదుకుంటాము అనే ప్రయత్నం ఇన్స్యూరెన్స్ కంపెనీలు చెయ్యడం లేదనేది నగ్న సత్యం. మరొక చిన్న విషయం. ఇన్స్యూరెన్స్ కంపెనీల వ్యవహారాలను, రైతుల వ్యవహారాలను సమీక్షించడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక్కరు కూడా రైతు ప్రతినిధికి సభ్యత్వం లేదు. ఈ కమిటీలో రైతుల సమస్యలు సమీక్షించడానికి ఇన్స్యూరెన్స్ కంపెనీలు మాత్రమే ఉంటే ఏ రకంగా రైతులకు న్యాయం జరుగుతుంది? " మాకు అన్యాయం జరుగుతోంది, మా విధానాలు ఆలోచించండి, మా ఇబ్బందులు ఆలోచించండి" అని ప్రభుత్వానికి రైతులు చెబితే, ఆ సమీక్షా కమిటీలో కేవలం ఇన్స్యూరెన్స్ కంపెనీల వారినీ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను వేస్తే, రైతుల ఇబ్బందులు ఎట్లా పరిష్కారం అవుతాయి? రైతులకు సంబంధించి, రైతు ప్రజా ప్రతినిధులు కానీ రైతులు కానీ ఉంటేనే, ఇన్స్యూరెన్స్ కంపెనీ విధానం సరైన పద్ధతిలో తీసుకోడానికి అవకాశం ఉంటుందని లేక పోతే ఏ మాత్రం ఉపయోగం ఉండదని మాత్రం మనవి చేస్తున్నాను. పంట నష్టాన్ని మదింపు చేసేటప్పుడు, ఆ పంటలను బట్టి కాకుండా, రుణాలను బట్టి నష్ట పరిహారం ఇవ్వడం ఎంత వరకూ సమంజసం? ఒక ఎకరంలో పైరు వేస్తే, క్రాప్ లోన్ ఎంత ఇస్తారు? రు. 1000 కంటే కోఆపరేటివ్ బ్యాంకులు ఇవ్వడం లేదు. దానికే ఇన్స్యూరెన్స్ కట్టించుకుని, రైతు నష్ట పడితే రు. 1000 మాత్రమే ప్రీమియం కట్టారు కనుక దానికే ఇస్తాము అనడం సమంజసంగా లేదు. పైరు రావడానికి ఎకరానికి రు. 10 వేల నుండి రు. 20 వేల వరకూ ఖర్చయి, పంట చేతికి వచ్చే సరికి ఆ మేరకు నష్టపోతే, ఇన్స్యూరెన్స్ ప్రీమియం

ఉన్న వరకే ఇస్తామనడం మంచి విధానం కాదు. ఏదయినా సరే పంట మొత్తానికి చేసే ఖర్చు మీద ప్రిమియం చెల్లించాలి. ఆ విధంగా రైతులలో చైతన్యం తెచ్చి, రైతులలో అవగాహన పెంచి, పంట ఖర్చుల మీద ప్రిమియం కట్టిస్తూ, నష్ట పోతే మొత్తం ఖర్చు ఇన్‌స్యూరెన్స్ కంపెనీలు రైతులకు ఇచ్చే అవకాశం ఉంటుంది కానీ కేవలం రైతులను దోపిడీ చేసే విధంగా ఈ వ్యవస్థ తయారు కాకూడదు. రైతులకు గిట్టుబాటు ధర విషయం చూస్తే, బహిరంగ మార్కెట్ రేటు కానీ ప్రభుత్వం నిర్ణయించే రేటు విషయంలో కానీ పొంతన ఉండడం లేదు. ప్రభుత్వం ఒక ధరను నిర్ణయిస్తే, బహిరంగ మార్కెట్‌లో ఆ రకంగా రేటు ఉండడం లేదు. వేరే ధర ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎక్కువగా ఉండడం, మార్కెట్‌లో తక్కువ ఉండడం, ఒక్కొక్కసారి ప్రభుత్వ ధర తక్కువగా ఉండి, బహిరంగ మార్కెట్‌లో ఎక్కువగా ఉండడం జరుగుతోంది. మార్కెట్ మాయాజాలంతో, దళారులతో రైతులు ఎక్స్‌ప్లాయిట్ కాబడుతున్నారు. రైతులు నష్ట పోయే పరిస్థితి ఉంది. ఉదాహరణకు వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వ ధరకు, బహిరంగ మార్కెట్‌లో ధరకు రు. 10 నుండి రు. 20 వరకూ తేడా ఉంటోంది. గిట్టుబాటు ధర రాకపోవడం వల్ల మార్కెట్‌లో రైతులు దోపిడీకి గురి అవుతున్నారు. మరొక వైపున థూకాలలో మోసం, కమిషన్లు, దళారుల విధానం వల్ల రైతుల ఇబ్బంది పడుతున్నారు. రైతులు అన్ని విధాలుగా నష్ట పడుతున్నప్పుడు రైతులను ఆదుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.ఒక్కొక్క సారి మంత్రిగారు మాట్లాడుతూ చాలా సందర్భాలలో డబ్ల్యు.టి.వొ వల్ల ఇబ్బందులు వచ్చి, రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందంటున్నారు. డబ్ల్యు.టి.వొ మన దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉంది. మన దేశంలో, మన రాష్ట్రంలో రైతాంగ పరిస్థితులకు అనుగుణంగా, రైతుల భావాలకు అనుగుణంగా, ఇబ్బందులను సరిచేసుకుంటూ పోవాలి తప్ప కేవలం దీనిని ఒక బూచిగా చూపి, రైతాంగాన్ని నష్టపరచడం ఏ ప్రభుత్వానికీ సమంజసం కాదు. ఈ నాడు డబ్ల్యు.టి.వొ నే కాక రైతాంగాన్ని ప్రభావితం చేసే ఇబ్బందులు కొన్ని ఉన్నాయి. వ్యవసాయ రంగానికి సంబంధించి, సామాజిక సౌలభ్యం, మేధా సంపత్తి, విదేశీ పెట్టుబడులకు సంబంధించి, జౌళి వస్త్రాలకు సంబంధించి, సేవా రంగానికి చెందిన ఇబ్బందులు – ఇన్నిటి వల్ల రైతాంగం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం లేదు. ప్రతి ఒక్క విషయంలోను మనం ఇతర రాష్ట్రాలతో, ఇతర దేశాలతో పోల్చుకుంటాము. గ్రామీణ ప్రాంతాల గురించి పోలిక తీసుకోము. ఏదయినా ప్రశ్న వస్తే, సమస్యను ప్రభుత్వ దృష్టికి తెస్తే, ఇతర రాష్ట్రాలలో ఈ రకంగా ఉంది, ఆ దేశంలో ఈ రకంగా ఉంది అంటూ పోల్చుకుని చెబుతారు. మనం ఏ స్థాయిలో ఉన్నామో చెప్పవలసిన అవసరం ఉంది. సబ్సిడీలకు సంబంధించిన విషయంలో చూస్తే,యు.ఎస్.ఎ లో ప్రతి సంవత్సరం 20 లక్షల మంది రైతులకు 49 వేల మిలియన్ డాలర్స్ సబ్సిడీగా ఇస్తున్నారు. యురోపియన్ దేశాలలో ఏటా 93వేల , 83 మిలియన్ డాలర్స్ సబ్సిడీగా ఇస్తున్నారు. జపాన్‌లో 47 వేల 242 మిలియన్ డాలర్స్ ఇస్తున్నారు. 16 వేల 838 మిలియన్ డాలర్స్ కొరియాలో, మెక్సికోలో 6వేల 537 మిలియన్ డాలర్స్ సబ్సిడీగా ఇస్తున్నారు. ఆ రకంగా ఇతర దేశాలలో పెద్దయెత్తున సబ్సిడీలు ఇచ్చి, రైతుల పరిస్థితులను, వారి సంకల్పాన్ని కాపాడడానికి ప్రయత్నం చేస్తుంటే, మనం ఏం చేస్తున్నాము? అమెరికాలో 21 శాతం, యూరోప్‌లో 35 శాతం, జపాన్‌లో 59 శాతం, కొరియాలో 64 శాతం, మెక్సికోలో 19 శాతం, నార్వేలో 67 శాతం,స్విట్జర్లాండులో 69 శాతం, టర్కీలో 15 శాతం – ఈ రకంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించి, ఆ దేశ ఉత్పత్తులను, వ్యవసాయదారులలో క్షేమాన్ని ఆ ప్రభుత్వాలు కాపాడుతూ వస్తున్నాయి. కానీ మనమేం చేస్తున్నాము? ఏ మాత్రం నిధులు బడ్జెట్‌లో పొందుపరుస్తున్నాము? మన దేశంలో కానీ రాష్ట్రంలోకానీ వ్యవసాయ రంగానికి సబ్సిడీలు చాలా తక్కువగా ఇస్తున్నారనేది వాస్తవం. ఈ నాడు మన దేశంలో 11 కోట్ల రైతు కుటుంబాలున్నాయి అని రిపోర్ట్స్ ఉన్నాయి. వీరికి ఇచ్చిన సబ్సిడీ 1000 మిలియన్ డాలర్స్ మాత్రమే. అతి చిన్న దేశమయిన నార్వేతో కూడా మనం సబ్సిడీలు ఇవ్వడంలో పోటీ పడలేని దుస్థితిలో ఈ నాడు మన దేశం కానీ రాష్ట్రం కానీ ఉంది. చాలా విషయాలలో అమెరికా ప్రెసిడెంట్ కూడా చెప్పుకోవడం జరిగింది.

మ. 12.30

వారి స్టేట్‌మెంట్స్ లోనూ, వారి యొక్క రిపోర్టులలోనూ, మ్యాగ్జయిన్స్‌లోనూ ఉన్నాయి. ఏదేశంలోనైనా రైతులు సుభిక్షంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రైతులకు సబ్సిడీ ఇచ్చే బిల్ 2002 పార్లమెంట్‌లో ఆయన ప్రవేశపెట్టి,

రాబోయే ఆరు సంవత్సరాల వరకు, ఈ సబ్సిడీలు కొనసాగించడానికి నిర్ణయం అక్కడ తీసుకొన్నారంటే ఇక్కడ మన పరిస్థితి ఏమిటని అడుగుతున్నను. ఆ విధంగా మనం ఆలోచిస్తున్నామా? ఎప్పుడు చూసినా మనం వారిని ఉదాహరణగా తీసుకొని చెప్పడం జరుగుతుంటుంది. ఆచరణలో మాత్రం వారితో పోలికే ఉండదు. ఐ.ఎమ్.ఎఫ్. ప్రపంచబ్యాంకు నుండి లోన్స్ తెచ్చుకొంటున్నాము. ఏ మేరకు అవి ఉపయోగపడుతున్నాయి. ఒక కోటి 80లక్షల రూపాయలు రైతుల కొరకు నిధులు తెస్తే , మన దేశంలో, రాష్ట్రంలో ఒక్కో చిన్న సన్నకారు రైతుకి కేవలం రూ.1800లే సబ్సిడి క్రింద మనం ఈనాడు ఇస్తున్నాము. రైతుల విషయానికి వచ్చినప్పుడు ప్రణాళికా రంగంలో, ఇతర వ్యవహారాలు చూపించి తప్పుకొనే ప్రయత్నం చేస్తే రైతులకి నష్టం జరుగుతుంది.

వ్యవసాయ శాఖలో, సైంటిస్ట్ , అగ్రికల్చర్ ఆఫీసర్స్, సబ్ అసిస్టెంట్స్, తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైస్ రిసెర్చ్ స్టేషన్, సిట్రస్ రిసెర్చ్ స్టేషన్‌లో ఖాళీలు ఉన్నాయి. అవసరాలకు తగినట్లుగా గుర్తించే విధంగా పోస్టులను భర్తీ చేయకపోతే రైతాంగానికి కావాల్సిన సహాయ సహకారాలు, సలహాలు ఆ ఉద్యోగస్థులు ఇవ్వకపోతే, రైతులకి ఏవిధంగా మేలు జరుగుతుందని అడుగుతున్నాను. WTO ఒప్పందాలపై 2001వ సంవత్సరంలో సమావేశం జరిగినప్పుడు, వ్యవసాయశాఖమంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. 1.10.01లో వారు ఇచ్చిన WTO ఒప్పందం ప్రకారం విద్యుత్ శాఖ చార్జీలు, ఎరువులు, సాగునీరు వీటన్నిటిపైన వ్యవసాయ సబ్సిడీపై కోతవేసిన ఫలితంగా వీటన్నింటికి ఛార్జీలు పెరుగుతున్నాయని చెప్పారు. స్థూల దేశీయ ఉత్పత్తిలో 30 శాతం వాటా కలిగి, దేశజనాభాలో 66 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడ్డారని, వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతుల పట్ల సానుభూతి ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి గారే చెప్పారు. బడ్జెటులో చూస్తే దానికి అనుసగుణంగా లెఖ్ఖల ప్రతిపాదించారా? బడ్జెటులో మాత్రం కోత పెట్టి, నిధులు కేటాయించకుండా, కేవలం రైతులకు ఏదో చేయాలని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని చెప్పడం తగదు. సబ్సిడీ విషయమై కోత విధిస్తే ఎన్నో రకాలుగా భారం వారి మీద పడుతుందని ముసలి కన్నీరు కార్చడం సమంజసం కాదని తెలియజేస్తున్నాను. ఏ విధంగా మీరు రైతులకు న్యాయం చేయబొతున్నారో చెప్పాలి. మీరు కేటాయించే నిధుల్లో కోత పెడుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల రైతాంగం నష్ట పోయే ప్రమాదం ఉంది. ఈనాడు మన ముందున్న బడ్జెటుని చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని సుస్థిరం చేయాలన్న ఆలోచనతో మంచి బడ్జెటు ప్రవేశ పెట్టిందని చెప్పారు. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుండి, 1996-97వ సంవత్సరం నుండి లెఖ్ఖిస్తే, బడ్జెటు మొత్తంలో మీరు ఖర్చు చెసిన శాతం ఎంత? 1996-97 లో 3.27%, 1997-98 వ సంవత్సరంలో ఎక్కువ ఖర్చు చేస్తారని అనుకొన్నాము. ఎకనామిక్ సర్వే రిపోర్టు ప్రకారం ప్రతి సంవత్సరం తరుగుదల ఉంది. కానీ, ఎక్కువ చేయలేదు. 1996-97 లో ఖర్చు శాతం 3.27% , 1997-98లో మొత్తం బడ్జెటులో వ్యవసాయానికి ఖర్చు చేసింది కేవలం 2.25%, 1998-99కి 2.3%, 1999-2000కి 2.36%, 2000-01కి 2.30% ఇంకా దారుణమైన పరిస్థితి 2001-02వ సంవత్సరంలో 1.71% నికి వ్యవసాయశాఖ పద్దు క్రింద తగ్గించారంటే ఏవిధంగా రైతాంగాన్ని ఆదుకొంటారో తెలియజేయాలని కోరుతున్నాను. ఈనాడు, 2003-04వ సంవత్సరానికి 1166.21 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నామన్నారు. ఈ ప్రతిపాదల మూలంగా రాష్ట్ర రైతాంగానికి మేలు జరుగుతుందని ఆర్థిక మంత్రి తన బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. అలాగే వ్యవసాయశాఖ మంత్రి గారు కూడా వారి రిపోర్టులో చెప్పడం జరిగింది. మీరు ప్రతిపాదించిన ఎస్టిమేట్స్ మాత్రం 2.68% ఔతుంది. మొత్తం మనకు ఉన్న బడ్జెటులో రూ.43,480.44 కోట్ల బడ్జెటులో 1166.21 ఉంటే కేవలం 2.68 శాతం నిధులు మీరు కేటాయించారు. ఇది కూడా వ్యవసాయ శాఖకి సంబంధించింది కాదు. దీనికి అనుబంధంగా అనేక శాఖలు ఉన్నాయి. గత సంవత్సరాలతో పోలిస్తే మొత్తం మీద 20% కోత విధిస్తున్నారు. బడ్జెటులో కోత విధిస్తూ, కేవలం తొమ్మిది వందల చిల్లర కోట్లు మాత్రమే ఖర్చు చేయబోతున్నారు. రు.1166 కోట్లు మనం ఖర్చు చేయాల్సింది. ఈనాడు బడ్జెటు మొత్తంలో ఉన్న రైతులమీద, వ్యవసాయం మీద 2.68 శాతం మీరు ఖర్చు చేశారు. జాతీయ స్థూల ఉత్పత్తిలో 30%ఆదాయాన్ని రైతాంగం ఇస్తూ, 70శాతం పైగా ఉన్న రైతాంగానికి, మీరు కేటాయించిన కేటాయింపుల ద్వారా వారి జీవన స్థితిగతులు మెరుగు పడతాయాఅని ప్రశ్నిస్తున్నాను. ఈ పరిస్థితుల్లో ఈ వ్యవసాయం చేసే రైతులకు మేలు జరిగే అవకాశం లేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక హెక్టారుకి మనం ఖర్చు చేసే మొత్తం, మీ లెఖ్ఖల ప్రకారంగా చూస్తే

కేవలం 79రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తోరని చెపుతున్నాను. హర్యానా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం హెక్టారుకి రూ.1068లు ఖర్చు చేయడం జరుగుతోంది. ఈ ప్రభుత్వం రైతులపట్ల నిజాయితీతో వ్యవహరిస్తున్నదా అంటే రుజువులు సాక్ష్యాలు బైటపెట్టడం లేదు. రైతాంగానికి కేటాయింపుల్లో కోత విధిస్తే, రైతాంగాన్ని ఇబ్బంది పెడితె, రైతుల సంక్షేమం పట్ల దృష్టి కేంద్రీకరించామా అనే విషయమై ఆలోచించాలి. ఇవన్నీ నేను చెపుతున్న లెక్కలు కావు. 79 రూపాయలు హెక్టారుకి ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు చేస్తే హర్యానాలో 1068 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రణాళికా సంఘానికి శిసోడియా కమిటి ఇచ్చిన వాస్తవాలు.

మ. 12.40

వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి. అలా తీసుకున్నపుడు రాష్ట్రంలో ఉన్న రైతాంగం పట్ల మనం ఏ విధంగా వ్యవహరిస్తున్నామో కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈ నాడు దేశం జిడిపిలో వ్యవసాయానికి దానికి అనుబంధంగా ఉన్న రంగాలలో 29.1 శాతం ఉండి, ఇతర దేశాలలో ఫ్రాన్స్, నార్వే, జపాన్ దేశాలలో 2 శాతం ఉంది. కొరియాలో 5 శాతం ఉంది. అలాగే మన దేశంలో 69 శాతం వ్యవసాయ రంగంలో పని చేస్తూ ఉండగా, యుఎస్, యుకె ప్రాంతాలలో 2 శాతం, జర్మన్‌లో 2.6 శాతం ఈ నాడు ఉంది. దానిని మనం గుర్తు చేసుకోవాలి. ఈ విధంగా ఉంటే వాళ్లు తక్కువగా ఉన్నప్పటికీ ఎక్కువ నిధులు కేటాయించుకుంటూ ముందుకు పోతున్నారు. మనం ఎక్కువ శాతం ఉన్నా, మన దేశంలో మన రాష్ట్రంలో అతి తక్కువ నిధులు కేటాయించి రైతాంగానికి మేలు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం? సర్వే ఆఫ్ ఇండియన్ అగ్రికల్చర్ 2002 లో ప్రస్తావన చేయడం జరిగింది. ఈ నాడు అగ్రికల్చర్, గ్రీన్ రెవల్యూషన్‌కు ప్రధానమైన వ్యక్తిగా చెప్పుకోతగిన ఎమ్.ఎస్. స్వామినాథన్ ఎంతో చెప్పారు. హిందూ సర్వే ఆఫ్ ఇండియన్ అగ్రికల్చర్ 2002లో స్వామినాథన్ గారు ఛైర్మన్‌గా ఉన్నారు. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, చైన్నై వారు చేసినటువంటి కామెంట్‌లో 700 మిలియన్ జనాభా ఈ దేశంలో నిర్వీర్యం అవుతుందని అన్నారు. . ఈ దేశంలో విప్లవాత్మకం అయిన మార్పులు చేపట్టి వ్యవసాయాధారంగా జీవించే రైతులకు ఎక్కువ నిధులు కేటాయించాలని, లేనట్లైతే ఈ 700 మిలియన్ జనాభా నిర్వీర్యం కావడం ఖాయమని వారు చెప్పారు. ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు చెప్పిన దానిని మనం పరిగణనలోకి తీసుకోవాలి. దానిని మీరు ఒకసారి ఆలోచించాలి. ఆ విధంగా చేసిన వారి ప్రసంగాలలో ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ సెంటర్స్, అర్బన్ ఫుడ్ పార్కులను గానీ డెవలప్ చేయాలని చెప్పడం జరిగింది. వీటిలో ఏ ఒక్కదాన్నైనా మన రాష్ట్రంలో ప్రతిపాదించామా? ఏ విధంగా దానిని చేపట్టడం జరిగింది? అర్బన్ ఫుడ్ పార్కులలో అంటే గ్రామీణ ఉత్పత్తిదారులు, పట్టణ వినియోగదారులు, వాళ్లిద్దరి మధ్య సమన్వయం లేకపోతే ఈ రూరల్ ప్రొడ్యూసర్స్, అర్బన్ కన్స్యూమర్స్ మధ్య సమన్వయం లేకపోతే ఈ అర్బన్ ఫుడ్ పార్కులు అనేవి కానీ ముందుకు రాకపోతే ఈ దేశంలో రాష్ట్రంలో రైతాంగానికి మేలు జరిగేది కాదు. కాబట్టి ఇటువంటివి చేయాలని పెద్దలందరూ మరియు శాస్త్రజ్ఞులు ఈ రోజు మన ముందు పెట్టారు. వీటికి మనం పూర్తి స్థాయిలో న్యాయం చేయాలి. కనుక వాటి అవసరాలను మనం గమనించవలసిందిగా మనవి చేస్తున్నాను. రైతులకు ఉత్పత్తి వ్యయం ఎలా పెరుగుతున్నదో, దానికి తగినట్లుగా నిధులు కేటాయించబడటం లేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యంత ప్రధాన పంటలు వరి, చెఱకు, ప్రత్తి. మన రాష్ట్రంలో ఒక హెక్టారులో చెరకు ఉత్పత్తి రూ. 38,989 గా నిర్ధారించడం జరిగింది. అదే ఉత్తర ప్రదేశ్ లో రూ. 21,311 , మహారాష్ట్రలో అయితే రూ. 25,804 ఉత్పత్తి వ్యయంగా చెప్పడం జరిగింది. ఒక హెక్టారుకు 8,609 క్వింటాల్స్ చెరుకు మహారాష్ట్రలో పండిస్తే, ఆంధ్ర ప్రదేశ్‌లో కేవలం 798 క్వింటాల్స్ మాత్రమే పండించగలుగుతున్నాము. ఈ ఉత్పత్తిలో దెబ్బ వస్తున్నది. ఉత్పత్తి వ్యయం పెరుగుతున్నది. ఉత్పత్తి తగ్గుతున్నదని మనవి చేస్తున్నాను. అదే విధంగా మన రాష్ట్రంలో ప్రధానమైన పంట వరి . దీనికి క్వింటాలుకు రూ. 445 వ్యయంగా నిర్దారించబడింది. ఉత్తర ప్రదేశ్‌లో రూ. 332 ఉత్తత్పి వ్యయం ఉంది. అక్కడ వరి ఉత్పత్తి తక్కువగా ఉన్నా, ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంది. మన రాష్ట్రంలో వరి ఉత్పత్తి ఎక్కువ, ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉంది. ప్రత్తి విషయంలో చూస్తే ఆంధ్ర ప్రదేశ్‌లో రూ. 1836 ఉత్తత్పి వ్యయం ఉంటే, రాజస్థాన్‌లో రూ. 1034 ఉత్పత్తి వ్యయం ఉంది.

అయితే మన రాష్ట్రంలో పండిస్తున్న అన్ని పంటల ఉత్పత్తి వ్యయం కూడా ఎక్కువగా ఉంది. అది రైతాంగం మీద భారం పెంచుతోంది. ఇతర రాష్ట్రాలతో మనం పోల్చినట్లయితే మన వద్ద ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉంది కాబట్టి దానిని తగ్గించుకునే విధంగా శాస్త్రజ్ఞుల ద్వారా సూచనలు, సలహాలను ఇప్పించి, ప్రభుత్వ శాఖల ద్వారా రైతుల ఆలోచనా విధానాన్ని మార్పుచేసే విధంగా ప్రయత్నం చేయాల్సి ఉంది. కానీ మనం ఆ దిశలో ప్రయత్నించడం లేదు.

రైతుల కొరకు కొత్తగా వ్యవసాయ విధానం మరొకటి ప్రయత్నిస్తున్నాము. బిందు సేద్యం అన్నది ప్రారంభిస్తున్నాము. దీని విషయంలో గతంలో కూడా ఆదే సభలో చర్చ చేయడం జరిగింది. ఈ బిందు సేద్యం ఈ నాడు కొత్తగా వచ్చింది కాదు. 1991-92 లో ఇది వచ్చింది. అలాగే స్ప్రింక్లర్ ఇరిగేషన్ కూడా రావడం జరిగింది. అయితే రైతులకు దీనిపై సరైన అవగాహన లేకపోవడం మూలంగా , చైతన్యం లేక దానిని వాడుకోవడంలో వెనుకబడటం జరిగింది. 1996 సంవత్సరంలో కేంద్రంలో ఆ నాడు కేంద్ర ప్రభుత్వం దీనిని చేయవలసిందిగా ఇన్సిస్ట్ చేసి బిందు సేద్యం, స్ప్రింక్లర్ ఇరిగేషన్ తప్పని సరిగా చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో రైతాంగానికి నచ్చచెప్పి ఉంటే వాటర్ కన్సర్వేషన్ చేయగలిగే వారు. నీటిని నిల్వ చేసుకుని ఉన్న కొద్ది పాటి నీటితో ఎక్కువ పంటను పండించుకునే వారు. విద్యుత్తును ఆదా చేసుకునే వారు. ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేసి రైతులకు 90 శాతం నిధులు ఇచ్చి, 10 శాతం రైతుల యొక్క కాంట్రిబ్యూషన్‌గా ఆ నాడు నిర్ధారించింది. ఆ విధంగా 90 శాతం , 10 శాతం చొప్పున డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ చేయడం జరిగింది. కానీ మనం టార్గెట్స్ ఇచ్చాము. జిల్లాకు 100 లేదా రాష్ట్రంలో 3 వేలు అన్నాము. ఈ విధంగా టార్గెట్స్ పెట్టుకున్నాము. ఈ టార్గెట్సును మీరు ఖచ్చితంగా మధ్యతరగతి, రైతాంగం, పేద రైతాంగం, సన్నకారు, చిన్నకారు రైతులు, దళితులు, గిరిజనులు, ఎవరైతే ఉన్నారో వారికి, మహిళలకు ఇవ్వాలని మీరు సంకల్పించారు. మీరు ఇచ్చిన టార్గెట్స్ ఒక్కటి కూడా ఈ రాష్ట్ర రైతాంగానికి దక్కలేదు. ఇది వాస్తవం . నేను దీనిని గురించి అంత గట్టిగా ఎందుకు చెప్పగలుగుతున్నానంటే ఈ సబ్సిడీ పద్ధతిలో మీరు మార్పు చేశారు. రూ. 8,500 డ్రిప్ ఇరిగేషన్‌కు అవుతుంది. అందులో రైతు రూ. 4,500 కడితే మిగిలిన రూ. 4000 ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుంది. ప్రస్తుతం ఉన్న కరువు పరిస్థితులలో, దుర్భిక్షం, అనావృష్టి సందర్భంలో, మెట్ట ప్రాంతాలలో కూడా రైతులు ఈ డ్రిప్ ఇరిగేషన్ కొరకు రూ. 4,500 ఖర్చు చేసే అవకాశం లేదు. ఈ విషయాన్ని గురించి మీరు ఒకసారి ఆలోచించండి. వారి పరిస్థితులెలా ఉన్నాయంటే, ఇప్పుడు కరెంటు బిల్లులు రూ. 300 లేక రూ. 400 ఉంటేనే వారు కట్టుకోలేక కావాలంటే విద్యుత్ కనెక్షన్సను వదులు కోవాలనుకుంటున్నారు. అలాంటి స్థితిలో ఈ విధంగా మీరు డ్రిప్ ఇరిగేషన్ కొరకు రూ.4,500 ఖర్చు పెట్టుకోండి అని చెపితే అది ఎలా సాధ్యపడుతుంది. అది ఎంతవరకు సమంజసం ? ఒకసారి ఆలోచించండి. కాబట్టి ఇప్పుడు ఇది రైతులను ఆదుకునేందుకు పనికి వస్తుందా? నిజానికి మీరు మీ టార్గెట్స్‌లో ఫుల్ ఫిల్ అయ్యారు. మీరు చేసే విధానంలో మార్పు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మీరు పెట్టుకున్న టార్గెట్ ఫుల్ ఫిల్ అయింది. ఏ విధంగా అయింది అంటే, మీరు కార్పొరేట్ సెక్టారులో ఉన్నటువంటి రైతాంగాన్ని, మహిళల, బలహీన వర్గాల, దళితుల పేర్లతో బినామీ సర్టిఫికేట్స్ తీసుకుని డబ్బును దుర్వినియోగం చేసి, ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని కూడా వాళ్ల హస్తగతం చేసుకున్నారు. కానీ చిన్న, సన్నకారు రైతులకు డబ్బును అందనీయలేదు. ఆ విధంగా అవసరమైన వారెవరికీ ఈ డబ్బు , స్కీము ఉపయోగపడలేదని మనవి చేస్తున్నాను.

భారత దేశంలో టాస్క్ ఫోర్సు ఈ డ్రిప్ ఇరిగేషన్ పెట్టి దానికి ఛైర్మన్‌గా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని అధ్యక్షులుగా చేశారు. ఈ సందర్భంలో మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి సభ ద్వారా విజ్ఞప్తి చేసేది ఏమంటే ప్రభుత్వం ఏదయితే 90 శాతం, 10 శాతం చొప్పున రైతాంగానికి మీరు ఇదివరలో ఇచ్చారో, ఆ విధానాన్ని మళ్లీ తీసుకు వచ్చి, రైతులను చైతన్య వంతం చేసి, వారికి అవగాహన కల్పించి, బిందు సేద్యం, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సిస్టం పట్ల అవగాహన కలిగించినట్లయితే భవిష్యత్తులో నీటి వినియోగం తగ్గడానికి, విద్యుత్తును ఆదా చేయడానికి, రైతులు కూడా దీనిని ఎక్కువగా ఉపయోగించుకునే విధంగా అవకాశం ఉంటుంది. లేకపోతే అది కేవలం 5 లేక 6 సంవత్సరాలుగా పేపర్లకే పరిమితమై కార్పొరేట్ సెక్టార్ రైతాంగానికి

ఉపయోగపడుతుంది తప్ప, సామాన్య రైతాంగానికి బిందు సేద్యం, స్పింక్లర్ ఇరిగేషన్ చేయడానికి ఉపయోగపడదని నేను మీకు మనవి చేస్తున్నాను.

మ.12.50

ఈనాడు దగా పడి దిగాలుపడ్డ రైతాంగం మన రాష్ట్రంలో ఉన్నారు. వారిని ఆదుకోవలసిందిపోయి లెక్కలు చూస్తే ఈ 50 రోజుల్లోనే 45 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నేను ఎవరినీ తప్పుపట్టడం కాదు. రైతులయొక్క పరిస్థితి ఆ విధంగా వుంది. రాష్ట్రంలో రైతు కుటుంబాల పరిస్థితి ఆవిధంగా వుంది. దీని విషయంలో ప్రత్యామ్నాయం ఏమి చేయబోతున్నారో చెప్పి ఆలోచన చేయాల్సిన అవసరం మన మీద వుందా ? లేదా? అడుగుతున్నాను. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఉండగానే ఈ విధంగా గురైతే రైతాంగానికి దిక్కు ఎవరని, ఆ రైతాంగం గురించి ఎవరు ఆలోచించాలి? ఈ రాష్ట్రంలో రైతుల పరిస్థితి 3 ఆత్మహత్యలు, 6 ఆకలి చావులుగా వుంది. దీనిని ఎవరైనా కాదని గలరా అనే పరిస్థితి వుంది. ఇంత పెద్ద అకృత్యాలు ఘోరమైన సంఘటనలు గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్నాయి ఏ మాత్రం స్పందిస్తున్నాము. ఏది అడిగినా మనం ప్రక్క రాష్ట్రాలతో పోల్చుకొనే వాళ్లం . కర్నాటక రాష్ట్రంలో రైతాంగం దురదృష్టకర పరిస్థితులలో ఆత్మహత్య చేసుకుంటే లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. మనం ఎందుకు ఆలోచన చేయమని నేను అడుగుతున్నాను. మొన్న సభలో అడిగినప్పుడు అగ్రికల్చర్ డిమాండ్ మీద సమాధానం చెబుతామని చెప్పడం జరిగింది. మేము ఖచ్చితంగా మా పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాము. కర్నాటక రాష్ట్రంలో ఆత్మహత్యకు గురైనటువంటి రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియో ఇస్తున్నారు, మీరు ఆ విధంగా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటున్నారా? లేదా? ఖచ్చితంగా మీ జవాబులో చెప్పవలసిన అవసరం వుంది. కాంగ్రెస్ పార్టీ పక్షాన వచ్చిన డిమాండ్ కాదు రాష్ట్రంలో యావత్తు రైతాంగం బాధలు పడుతున్నారు, ఆ బాధలో ఉన్న రైతు కుటుంబాలు చేస్తున్న డిమాండ్, దీనికి ప్రభుత్వం స్పందించవలసిన అవసరం వుంది. దీనియొక్క పరిస్థితిని ఆలోచనచేయమని మంత్రిగారిని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. విద్యుత్ బిల్లులు కట్టలేక కొంతమంది రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్‌శాఖ చేసే కార్యక్రమాలలో రైతాంగం ఎంతో బాధపడుతున్నారు. మహరాష్ట్ర ప్రభుత్వం రైతులయొక్క విద్యుత్ బకాయిలు 800 కోట్ల రూపాయలను మాఫీ చేసింది. ఈ రాష్ట్రంలో మీరు ఎందుకు ఆ ప్రయత్నం చేయరు? రైతాంగానికి విద్యుత్ బకాయిలు ఎందుకు మాఫీ చేయరు? రైతాంగాన్ని ఆదుకొనే దానికి ఎందుకు ఆలోచన చేయరు? ఆ దిశలో మీరుఆలోచన చేసినప్పుడు నిజమైనటువంటి న్యాయం రైతాంగానికి దక్కుతుంది. ఈ దేశంలో ఉన్నటువంటి చాలా మంది ప్రముఖులు రైతాంగం పట్ల ఎంతో ఆవేదన చెందడం జరిగింది. ఇద్దరి ప్రముఖల యొక్క విషయాలు ఈ సందర్భంగా మంత్రిగారికి తమరి ద్వారా నివేదిస్తాను. ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ శ్రీ ఎం .ఎస్.స్వామినాథన్‌గారు చెప్పిన మాటలు, '' ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలు పూర్తి చేయడానికి 2003వరకు గడువు వున్నా ప్రభుత్వ తొందరపాటుతో గడువుకుముందే వ్యవసాయ ఉత్పత్తులను, ఇతర వస్తువులను దిగుమతికి అనుమతి ఇచ్చి రైతులను నడ్డివిరిచింది. దిగుమతులపై ప్రభుత్వం దిగుమతి సుంకాలను తగ్గించినందువల్ల వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి భారీగా దిగుమతి అయి రైతులు బికారులు అయ్యే పరిస్థితి దాపురించింది. దిగుమతులు చేసుకోవడం వల్ల రైతులను బాగా దెబ్బ తీస్తుందని చెప్పి శ్రీ ఎం .ఎస్. స్వామినాథన్ లాంటి శాస్త్రవేత్తలు చెప్పడం జరిగింది.'' ఫాదర్ ఆఫ్ వైట్ రివల్యూషనరీ కురియన్‌గారు అయ్యా దేశంలో ప్రభుత్వాల సబ్సిడీల సహాయంతో పెద్ద ఎత్తున పాలపొడి మన దేశానికి ఎగుమతి చేస్తావుంటే మనదేశ పాల ఉత్పత్తిదారులు ఆవులను, గేదలను అమ్ముకొని పాడిపరిశ్రమ నుంచి నిష్క్రమించే పరిస్థితి వచ్చిందని చెప్పడం జరిగింది. ప్రముఖ శాస్త్రవేత్తలు భారతదేశం గర్వించదగిన పెద్దలు చెప్పిన మాటల్ని గుర్తుచేసుకోవలసిన అవసరం వుంది. ఫుడ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్సులో గత సంవత్సరం జనవరి 25 తారీఖున చెన్నై నగరంలో ఒక సమావేశం జరిగింది. ఈ ఫుడ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఇంటర్‌నేషనల్ ట్రీటీ జరిగినప్పుడు రీజనల్ నెట్‌వర్కు ఎస్టాబ్లిష్ చేయాలని దానికి మనందరం సహకరించాలని చెప్పి ట్రీటిలో చెప్పడం జరిగింది. దానికి కన్సల్‌టేటివ్ గ్రూప్ ఆఫ్ ఇంటర్‌నేషనల్ అగ్రికల్చర్ రీసెర్చ్, అలాగే ఎం .ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ కూడా వాళ్లకి సహకరించి ఆ ప్రకారం ఈ యొక్క ఆర్‌సిటి నెట్‌వర్కు డెవలప్‌చేసినట్లయితే ఈ దేశంలో రైతాంగానికి ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది. దీనిలో మనం ఇంకా ముందడగు వేయాల్సిన అవసరం

వుంది. వాళ్లు ఆ నాడు చేసిన తీర్మానికి అనుగుణంగా ముందుకు పోవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగం దీని గురించి పట్టించుకొన్న పరిస్థితులు ఎక్కడ మనకు కనిపించడం లేదు. గ్లోబల్ ఎకనామిక్ ఫండ్ ఐఎఫ్ఎడిలు కలసి ఆర్థిక వనరులను ఈ యొక్క ఆర్‌సిటి నెట్‌వర్క్‌తో జోడించాలని చెబితే దాని వైపు కూడా ఇంతవరకు మనయొక్క సానుకూలంగా సరిగా ఇవ్వడం లేదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ నాడు నెల్లూరు జిల్లా విషయానికి వస్తే 2 లక్షల 40 వేల ఎకరాల డెల్టాలో నీరు ఇవ్వవలసిన పరిస్థితి వుంది. కేవలం లక్షా 40 వేల ఎకరాలలో నీరు ఇచ్చారు, దానికి కూడా చాలిచాలనట్లు ఇస్తే దాదాపు 30, 40 వేల ఎకరాలు ఎండిపోయాయి. వాళ్లకి ప్రత్యామ్నాయం ఏమైనా చేస్తామని కూడా చెప్పలేదు, ఆ పరిస్థితి వుంది. నెల్లూరు జిల్లాలో సన్‌ఫ్లవర్, మినుము, పెసర, సజ్జ, ప్రత్తి, పొగాకు, నిమ్మ, వరి, చెరకు ఈ పంటలు అన్నీ పెట్టుకొనేటటువంటి రైతాంగానికి అవకాశం వుంది. వరి ఈ నాడు అనావృష్టి కారణంగా చాలావరకు నష్టపోయారు. చెరకు విషయంలో వస్తే కొంతవరకు రైతులుముందుకు వస్తే పంటలు వేసి చెరకు పండిస్తే మనం ఏమి చేస్తున్నాము. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టాము కొన్నఅటువంటి వాళ్లు ముందుకు వచ్చి ఆ ఫ్యాక్టరీని తీసుకోలేదు. ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వం నడపాల లేదా తేల్చలేదు. ఆఖరి నిముషంలో తిరిగి ప్రభుత్వం ముందుకు వచ్చి మళ్లీ దానిన వెనక్కు తీసుకొని, రైతులు చెరకును క్రషింగ్ చేయడానికి కోపరేటివ్ డిపార్టుమెంటు వారి అస్థవ్యస్థ విధానం, మీరు అమ్ముతున్నారా? లేకుంటే నడుపుతారా అనేటటువంటిది, రైతులు చెరకు కొట్టేవరకు కూడా తెలకపోతే ఆ చెరకు పరిస్థితి ఏమిటి? చెరకు రైతులను ఏ విధంగా కాపాడుతున్నారు. కోట్ల రూపాయల పెట్టి చెరకు పండించిన రైతులయొక్క ఆర్థిక పరిస్థితులను ఏ విధంగా కాపాడాలని అనుకుంటున్నారు. మీరు అమ్ముకుంటున్నారా? ప్రయివేటు వ్యక్తులకు ఇస్తున్నారా? పోయిన సారి సభలో మాయొక్క మాటలను మీరు ఏమి పట్టించుకోలేదు. ఇష్టప్రకారం మీరు అమ్ముకుంటూ పోయి కొన్నటువంటి వాళ్లు ముందుకు వచ్చి తీసుకోకపోతే తిరిగి మీరే చేస్తామన్నారు. మీరు సరైన ఆలోచన చేసి సరైన విధానంలో చెరకు రైతులను కాపాడాలి కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో రైతులు భాగస్వామ్యంగా ఉన్న ఫ్యాక్టరీ, రైతులు షేర్ హోల్డర్సుగా ఉన్న ఫ్యాక్టరీ అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వానికిఎక్కడ అధికారం వుంది. కోర్టుకు పోతే కోర్టులో అమ్మకాలుచెల్లవని ఆదేశాలు వస్తే మీరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌ని అమ్మివేస్తామంటే ఎట్లా?

మ.1.00

కాబట్టి రైతులు షేర్‌హోల్డర్స్‌గా ఉన్నప్పుడు ఆ ఫ్యాక్టరీలు అమ్మటంపై రైతులకు ఆమోదం ఉందో, లేదో తెలుసుకోవాలి. రేణిగుంట షుగర్ ఫ్యాక్టరీ అమ్మితే కోర్టు దానిని నిలిపివేసింది. నెల్లూరులో కూడా ఇదేవిధంగా జరుగుతోంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉన్నది. పరిస్థితులు ఈవిధంగా ఉంటే చెరుకు రైతులకు ఏవిధంగా న్యాయం జరుగుతుంది? రైతులు కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. ఈనాడు మా ప్రాంతంలో, నా నియోజకవర్గంలో, మా జిల్లాలో నిమ్మతోటలు సాగుచేసే రైతాంగం అధికంగా ఉన్నారు. మాకు వేరే ప్రత్యామ్నాయ పంటలు లేవు. కొద్దిగా ఉన్న భూగర్భ జలాలు, వర్షాధారంగా వచ్చే నీటితో మా ప్రాంతంలోని రాపూరు, పొదలకూరు, చేజెర్ల, ఆత్మకూరు, కలువాయి, సైదాపురం, ఉదయగిరి, వెంకటగిరి మొదలగు ప్రాంత రైతులు నిమ్మతోటలపై ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈ నిమ్మతోటలకు విద్యుచ్ఛక్తి సరఫరా సరిగా ఉండటంలేదు. ప్రతి ఒక్క రైతు లక్ష రూపాయలు ఖర్చుచేసుకుని బోరు బావులను వేసుకుని వ్యవసాయంచేయాలని సంకల్పించినప్పటికీ కరెంట్ సరఫరా సక్రమంగా లేకపోవటంవల్ల నష్టపోతున్నాడు. మీరు మొదట 9 గంటలు కరెంట్ ఇస్తామన్నారు. తరువాత 7 గంటలు ఇస్తామన్నారు. ఇప్పుడు రాత్రి సగం, పగలు సగం ఇస్తున్నామని అంటున్నారు. ఈ సగం కార్యక్రమం ఏమిటో మాకు తెలియదు. మీరు చేసే ఈ కార్యక్రమాలవల్ల నిమ్మతోటల రైతాంగం పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. వేసవి కాలంలో డెల్టా ప్రాంత రైతాంగానికి విద్యుత్ ఇవ్వవలసిన అవసరం లేదు. అప్పటికి వారి పంటలు అయిపోతాయి. వారు బోర్లక్రింద పంటలు పెట్టరు. మెట్టప్రాంత రైతులకు పంటలు పండించటానికి ఈ సమయంలో కరెంట్ తప్పనిసరిగా కావాలి. మీరు మొదట 9

గంటలన్నారు, ఇప్పుడు 7 గంటలంటున్నారు. రేపు రాబోయే ఏప్రిల్ 1వ తేదీనుండి అసలు కరెంట్ ఇవ్వమంటున్నారు. కరెంట్ ఇవ్వనప్పుడు రైతుల పరిస్థితి ఏమిటో చెప్పాలి. మెట్ట ప్రాంతాల్లో హార్టీకల్చర్ గార్డెన్స్ పెట్టాలి. ఈనాడు నిమ్మతోటలు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి? వారికి విద్యుచ్ఛక్తి ఇస్తారా, లేదా? కరెంట్ ఇస్తామన్నప్పుడు 9 గంటలుకాని, 7 గంటలుకాని పగలుపూట ఇవ్వాలి. రాత్రిపూట వెళ్లి నిమ్మతోటలో చెట్టుచెట్టుకు నీరు పెట్టాలంటే సాధ్యమా? మోటారు వేసి వదిలేస్తే ఆ భూమి మొత్తం నీరు పారటానికి ఇది వరి పైరు కాదు. నిమ్మతోటల్లో ప్రతి చెట్టుకు రైతు దగ్గర ఉండి నీరు పెట్టాలి. రాత్రిపూట కరెంట్ ఇస్తే ఆ రైతాంగం అప్పుడు నీరు పెట్టుకోవటానికి సాధ్యపడదు. ఆ తోటలన్నింటిలో రాత్రిపూట విషపురుగులు, విషజీవాలు ఉండే పరిస్థితులు ఉన్నాయి. అటువంటప్పుడు ఏ రైతు రాత్రులు ధైర్యం చేసి వెళ్లి నీరు పెట్టగలడు? దానిపై మీరు ఆలోచించండి. రాబోయే మాసంనుండి మీరు తిరిగి నిమ్మతోటలకు పూర్తిస్థాయిలో పగటిపూట కరెంట్ ఇవ్వటానికి ప్రయత్నించండి.

నెల్లూరులో ఈ మధ్య కాల ంలో మంచినీటి రొయ్యల, మంచినీటి చేపల పెంపకం పెరిగింది. వ్యవసాయానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని మనమే చెప్పాము. ఆల్టర్నేటివ్స్ డెవలప్ చేయమని మీరే పబ్లిక్‌ను ఎంకరేజ్ చేశారు. మనమే ఎక్కువగా వారికి చెప్పాము. దీంతో రైతులు వరిపంట, చెరుకుపంట ప్రక్కనపెట్టి రొయ్యల చెరువులకు వెళ్లారు. రొయ్యల పెంపకం కేంద్రాలు పెంచుకోవటం జరిగింది. వారికి సరైన ఆధారం ప్రభుత్వం చూపించాల్సిన అవసరం ఉన్నది. విద్యుచ్ఛక్తి విషయంలోగాని, స్లాబ్ రేట్స్ పెట్టటంలోగాని, మోటర్స్ ఉపయోగించటంలోగాని ఎన్నో రకాలైన ఆందోళనలు అక్కడ రొయ్యలు సాగుచేసుకునే రైతాంగం చేస్తే మనం ఏవిధంగా స్పందించాము? మన స్పందన ఏమంటే లాఠీఛార్జీలు, రైతులను అరెస్ట్ చేయటాలు. ఇవి తప్ప నెల్లూరు జిల్లాలో వేరేవి జరగలేదు. రైతాంగం చాలా ఇబ్బందులుపడుతున్నారు, వారిని ఆదుకోమంటే వారిని లాఠీలతో కొట్టి అరెస్ట్ చేసి జైలులో పెడుతున్నారు. మంచినీటి రొయ్యలు, చేపలు సాగుచేసుకుంటున్న రైతులను ఏవిధంగా ఆదుకుంటున్నారో దీనినిబట్టి ఖచ్చితంగా అర్థమౌతోంది.

తమరిద్వారా వ్యవసాయశాఖామంత్రిగారికి మనవిచేసేదేమంటే జనాభా పెరుగుదల, వాతావరణంలో మార్పులు, పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణప్రాంత రైతాంగానికి పనులను కల్పించేందుకొరకై మీ బడ్జెట్ కేటాయింపులు పెంచండి. ఇంకా ఎక్కువ సహాయసహకారాలు ఈ రైతాంగానికి అందించండని కోరుతున్నాను. ఈనాడు ప్రణాళికా అంచనాల ప్రకారం గ్రామీణ జనాభాలో దాదాపు 30% మంది దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నవారందరూ రైతాంగమే. సరైన ఆలోచనా విధానంతో పేదవారైన వారందరినీ కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను. సమర్థవంతమైన, ఎటువంటి ఆటంకాలు లేనటువంటి నిరంతరమైన వ్యవసాయాభివృద్ధికి నూతన విధానాలను అవలంభించండి. ఈనాడు శాస్త్రవేత్తలు, పెద్దపెద్ద విజ్ఞానవేత్తలు చెప్పేదానిని మీరు ఆచరించండి, ఆచరణలో పెట్టండని మంత్రిగారికి సూచిస్తున్నాను. ఈనాడు ప్రభుత్వంలో చాలా ఆటంకాలు ఉన్నాయి. మీ అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఆ ఇబ్బందులను తొలగించండి. రైతుల ప్రయోజనంకంటే మన ఇబ్బందులు ముఖ్యం కాదు, అధికారులయొక్క ఆలోచన మనకు ముఖ్యం కాదు. రైతుకు గిట్టుబాటుధర రావటానికి ప్రయత్నించాలి. సన్నకారు, చిన్నకారు రైతులయొక్క చిన్న కమతాల వ్యవసాయాన్ని, మెట్ట వ్యవసాయాన్ని వేగంగా అభివృద్ధిచేయటానికి సమగ్ర పథకాలు అమలుచేయాలి. ప్రకృతి వికటించినప్పుడు, ప్రకృతి మనకు సహకరించనప్పుడు రైతాంగాన్ని ఆదుకోవటానికి మీరొక రిజర్వ్‌ఫండ్ వ్యవసాయశాఖద్వారా ఏర్పాటుచేయండి. ఆ రిజర్వ్‌ఫండ్ ద్వారా ఏ ప్రాంతంలో అయితే రైతాంగం నష్టపోతున్నారో ఆ రైతాంగానికి మేలుచేసే ఆలోచన చేయండి. ప్రతిదానికి మనం కుప్పంగురించి చెబుతున్నాము, ఇజ్రాయెల్ టెక్నాలజీగురించి చెబుతున్నాము. అవసరం ఉన్నా, లేకపోయినా ఇజ్రాయెల్ టెక్నాలజీగురించి చెప్పటంలో ముందుంటాము. కాని ప్రక్కన ఉన్న ఇక్రిశాట్ టెక్నాలజీని ఆలోచనకు తీసుకోవటంలేదు. ఈ ప్రాంతాలకు తగ్గట్లుగా ఇక్రిశాట్‌వారు తయారుచేసిన టెక్నాలజీని మీరు పరిగణనలోకి తీసుకుని మన రాష్ట్ర రైతాంగానికి ఉపయోగ పడే విధంగా చేయాలని కోరుకుంటున్నాను. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి కర్ణాటక ప్రభుత్వం ఇచ్చినట్లుగా మనం కూడా లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. నష్టపోయిన రైతు కుటుంబం

దిక్కుతోచక రోడ్డు మీద పడే పరిస్థితిలో ఉన్న వారిని ఆదుకోవటానికి ప్రభుత్వం తరపున లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.

కరెంట్ బకాయిలు పూర్తిగా మాఫీ చేయాలి. రెండు, మూడు సంవత్సరాలుగా అమిత దుర్భిక్ష పరిస్థితిలో ఉన్న ఈ రైతాంగానికి మేలుచేసినవారు అవుతారు. వారి ముక్కుపిండి, గొంతుమీద కత్తిపెట్టి వారి మోటార్లు, స్టార్టర్లు అన్నీ తీసుకువచ్చి మీ ఆఫీసులో పెట్టుకుని రైతుకు ఏదో మేలుచేస్తున్నామంటే ఇంకా దగాపడిపోవటానికి రైతు సిద్ధంగా లేడు. వారి బకాయిలు పూర్తిగా మాఫీచేయండి. 22 లక్షల పంపుసెట్లతో వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి ఉచిత విద్యుత్ ప్రసాదించండి. ఒక విషయం మాత్రం వ్యవసాయశాఖామంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది. వారంటే మాకు చాలా గౌరవం ఉన్నది. వారి ఒడ్డుపొడవు, కట్టుబొట్టు అంతా కూడా రైతును పోలినట్లు ఉంటుంది. ఆంధ్రరాష్ట్రంలో రైతు ఇంత ముద్దుగా ఉంటారా అన్పిస్తుంది. మంత్రిగారు చాలా బాగా ఉన్నారుగాని, వారి వే ఆఫ్ డ్రెస్సింగ్ కూడా రైతును పోలినట్లుగా ఉన్నదిగాని గ్రామీణ ప్రాంతంలో రైతు మాత్రం ఒంటిమీద బట్టలేక కూటికిలేని పరిస్థితిలో రైతు, రైతు కుటుంబం ఉన్నది. మంత్రిగారు అటువంటి రైతులపట్ల నిజంగా పక్షపాతంతో వ్యవహరించవలసిన అవసరమున్నది. వారికి తప్పనిసరిగా మేలుచేయాలనే ఆలోచన చేయండి. రైతు కుటుంబాలను ఆదుకోవాలని ప్రయత్నించండి. మంత్రిగారికి నేను చెప్పేది ఒక్కటే. ఈనాడు ఈ శాఖకు వారు మంత్రిగా ఉన్నారు. రేపు వారు మరొక శాఖకు మారవచ్చు, ఇంకొకరు మంత్రిగా రావచ్చు. ఈనాడు మీరు చేసే నిర్ణయం, మీరు చెప్పే సమాధానం భవిష్యత్తులో రైతాంగానికి, ఆంధ్రరాష్ట్రంలో ఉన్న రైతు కుటుంబాలకు మేలుచేసేదిగా ఉండాలి. మీరు చేసే పనులు చెడని పదార్థంవలె ఉండాలి. తప్పనిసరిగా రైతులకు అనుకూలంగా స్పందించండని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.
మ.1.10

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, కోఆపరేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు, రామచంద్రారెడ్డిగారు, పెద్దిరెడ్డిగారు, నోముల నరసింహయ్యగారు అనేక సూచనలు ఇచ్చారు. మన రాష్ట్రంలో మొత్తం 53,710 సహకారసంఘాలు ఉన్నాయి. అందులో రిజిస్ట్రార్ పరిధిలో ఉన్న సహకారసంఘాలు 19,855, ఫంక్షనల్ రిజిస్ట్రార్ పరిధిలో 17,4674 సహకారసంఘాలు ఉన్నాయి. ఏ పనీ చేయని సహకారసంఘాలు 16,391 ఉన్నాయి. ఈ సహకారసంఘాలలో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలు, బ్యాంక్స్ ముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయి.

మన రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలు 4,610 ఉన్నాయి. డి.సి.సి.బి. బ్యాంక్స్ 22 ఉన్నాయి. బ్యాంక్స్‌యొక్క బ్రాంచెస్ 571 ఉన్నాయి. మన రాష్ట్రంలో ఆప్కాబ్ ఒకటి ఉన్నది. ఆప్కాబ్ బ్రాంచెస్, ఎక్స్‌టెన్షన్ కౌంటర్స్ 26 వరకు ఉన్నాయి. 39 లక్షలమంది రైతులకు సహకారసంఘాలుగాని, బ్యాంకులుగాని అప్పులు ఇవ్వటం జరిగింది. ఆప్కాబ్‌లో ప్రజలుగాని, మెంబర్స్‌గాని ఇచ్చిన డిపాజిట్స్ రూ.1391 కోట్లు వరకు ఉన్నాయి. జిల్లాల్లో ఉన్న 22 బ్యాంక్స్ డిపాజిట్స్ రూ.2,615 వరకు ఉన్నాయి. మొత్తం కలిపి సహకారసంఘాలు, ఆప్కాబ్, డి.సి.సి.బి.ల లెవెల్స్‌లో రూ.4,500 డిపాజిట్స్ ఉన్నాయి. మనకు రావలసిన బకాయిలు చూస్తే ఆప్కాబ్‌ద్వారా రూ.4,521 కోట్లు, 22 బ్యాంక్స్ ద్వారా రూ.5,952 కోట్లు ఉన్నాయి. ఆప్కాబ్ లెవెల్లో రికవరి శాతం 74% కాగా, డి.సి.సి.బి. లెవెల్‌లో 65%గా ఉన్నది. నాన్ పెర్ఫార్మింగ్ ఎస్సెట్స్ (ఎన్.పి.ఎ.) చూస్తే ఆప్కాబ్ లెవెల్లో 24.67%, డి.సి.సి.బి. లెవెల్లో 21.16% ఉన్నాయి. దేశవ్యాప్తంగా కోటిమందికి కిసాన్ క్రెడిట్ కార్డ్స్ ఇస్తే ఒక్క మన రాష్ట్రంలోనే సుమారు 32,67,295 మందికి ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్స్ ఇవ్వటం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి రికవరి శాతం 7.5% మాత్రమే.

వసూళ్లకు ఒత్తిడి చేస్తున్నామని, జప్తులు చేస్తున్నామని చాలామంది సభ్యులు చెప్పారు. గత సంవత్సరం ఇదే రోజుకు 13% రికవరీ వచ్చింది. ఈ సంవత్సరం ఈరోజుకు 7.5% మాత్రమే రికవర్ అయినది. మన రాష్ట్రంలో గత రెండు, మూడు

సంవత్సరాలుగా కరువు ఉంది. ఈ సంవత్సరం కూడా కరువు భారీగా ఉంది. 1036 మండలాల్లో ఈ కరువు ఉంది. పంటలు పండని ఈ కరువు మండలాల్లో రైతులవద్ద బలవంతపు వసూళ్లు చేయటంలేదు. ఎక్కడైతే కమాండ్ ఏరియా ఉందో, ఎక్కడైతే పంటలు పండాయో ఆ ప్రాంతంలో తప్ప కరువు ఉన్న ఏ ప్రాంతాలో కూడా, ఏ రైతువద్ద కూడా బలవంతపు వసూళ్లు చేయటంలేదు. సహకారసంఘాలద్వారా రైతులకు అనేక రాయితీలు ఇవ్వటం జరిగింది. 1998వ సంవత్సరంలో 6.2% వడ్డీ రిబేటు క్రింద రూ.57 కోట్లు ఇచ్చాము. ఈ సంవత్సరంలో 5% రిబేట్‌క్రింద ఆంధ్రరాష్ట్రంలోని 15 లక్షలమంది రైతాంగాన్ని ఆదుకోవట ం కొరకు రిబేట్‌ను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఈ అసెంబ్లీలో ఎనౌన్స్ చేశారు. దానిద్వారా రూ.81.60 కోట్లు వడ్డీ రిబేట్ ఇవ్వటం జరిగింది. ఇంకా రూ.7.91 కోట్లు బ్యాంక్స్‌ద్వారా రిబేట్ ఇవ్వాలి. దానికి కూడా జి.ఓ. ఇచ్చాము. త్వరలో మిగిలిన 5% రిబేట్‌ను రైతులకు పే చేస్తాము. ఇంట్రెస్ట్ రేట్లగురించి చెప్పారు. కమర్షియల్ బ్యాంక్స్ 5%, 6% వసూలు చేస్తున్నారు, మేము ఎక్కువ వసూలుచేస్తున్నామని అన్నారు. ఇంట్రెస్ట్ రేటు ఎస్.టి.లో 15%, ఎల్.టి.లో 16% ఉండేది. దానిని దృష్టిలో పెట్టుకుని ఇంట్రెస్ట్ రేట్లు తగ్గించుకోవాలనే ఉద్దేశ్యంతో 15% నుండి 3%కు ఇంట్రెస్ట్ రేట్లు తగ్గించటం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఇంట్రెస్ట్ రేటు 3%గా పెట్టుకున్న రాష్ట్రం మన ఆంధ్రరాష్ట్రమేనని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

అపరాధ రుసుం 3% నుండి 0.75%కు తగ్గించాము. జీపులు మొదలైన వెహికిల్స్ వేసుకుని వెళ్లినందుకు వసూలుచేసే కలెక్షన్ ఛార్జెస్ 1% తీసివేశాము. సహకారసంఘాల వడ్డీ రేట్లు తగ్గించటంద్వారా, కలెక్షన్ ఛార్జెస్ తగ్గించటంద్వారా రైతులకు రూ.66 కోట్లు లాభం చేకూర్చాము. లోన్స్ రీషెడ్యూల్ చేస్తున్నాము. 1996నుండి రూ.950 కోట్లు ఎస్.టి., ఎల్.టి. లోన్స్ రీషెడ్యూల్ చేయటం, కన్‌వర్షన్ చేయటం జరిగింది. అంతేకాకుండా ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఒ.టి.ఎస్.) క్రింద 100% పే చేసిన రైతులు రూ.30 కోట్లు ఉపయోగించుకున్నారు. డిసెంబర్ లోపల కట్టిన రైతులు 25% చెల్లించారు. బ్యాలెన్స్ వచ్చే జూన్ లోపల చెల్లించవచ్చును. రూ.23.95 కోట్లు పే చేశారు. అంతా కలిపితే రైతులు ఓ.టి.ఎస్. క్రింద పే చేసింది రూ.125 కోట్ల 95 లక్షల రూపాయలు. నరసింహయ్యగారు, చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ 25% మాత్రమే లోన్స్ ఇస్తున్నారని, ఎక్కువమందికి ఇవ్వటంలేదని చెప్పారు. కమర్షియల్ బ్యాంక్స్, సహకారబ్యాంక్స్‌వంటి బ్యాంక్‌లు 28 ఉన్నాయి. 45% సహకారబ్యాంక్స్‌ద్వారా, సహకారసంఘాలద్వారా లోన్స్ ఇస్తున్నాము.

మ 1.20

మిగతా అరభై శాతం రుణాలను అన్ని బ్యాంకులు కలిసి ఇస్తున్నాయి. దేశంలో ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఈనాడు రైతులను అన్ని రకాలుగా ఆదుకోవడానికి, న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. సహకార సంఘాల ద్వారా ఇచ్చిన రుణాలకు సంబంధించి వడ్డీ రిబేటు ఇవ్వడం, లేదా వడ్డీని తగ్గించడం తదితర కార్యక్రమాలు చేయడానికి మొదటి నుంచి కూడా ఈ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది. ఈ సంవత్సరం రైతులకు ఇచ్చిన వ్యవసాయ రుణాలకు సంబంధించిన వడ్డీని పూర్తిగా మాఫీ చేస్తామని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను దృష్టిలో పెట్టుకుని మేము కూడా ఆవిధంగా వడ్డీని మాఫీ చేస్తామని చెప్పాము. అయితే తర్వాత కేంద్రం తన స్టాండును మార్చుకున్నది. ముఖ్యమంత్రిగారు మూడు సార్లు ఢిల్లీకి వెళ్లి వడ్డీని పూర్తిగా మాఫీ చేయమని కోరారు. అయితే 20 శాతం మాత్రమే ఇస్తామని కేంద్రప్రభుత్వం చెప్పింది. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలకు ఎవరైతే లోన్లను తీసుకున్నారో, వారిలో సన్నకారు, చిన్నకారు రైతులకు సంబంధించి ఆ లోన్లను ఐదు సంవత్సరాలుగా కన్‌వర్ట్ చేయడం, మిగతా రైతులందరికీ ఐదు సంవత్సరాల వాయిదా క్రింద ఇచ్చి ఈ సంవత్సరం వాయిదాకు మాత్రమే ఇరభై శాతం వడ్డీ మాఫీ చేస్తామని కేంద్ర ప్రభుత్వం తర్వాత ప్రకటించడం జరిగింది. మొన్న కూడా ముఖ్యమంత్రిగారు ఈ విషయమై ఢిల్లీకి వెళ్లి, లోన్లను కన్‌వర్ట్ చేయడం కాదు, రాష్ట్రంలో కరువు తీవ్రంగా వుంది, ఖరీఫ్‌కు తీసుకున్న లోన్లకు సంబంధించిన వడ్డీని పూర్తిగా మాఫీ చేయాలని కేంద్రాన్ని కోరడం జరిగింది.

గౌరవ సభ్యులు నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ, సెక్షన్ 116 సి పెట్టి చాలా ఇబ్బందుల పెడుతున్నారన్నారు. ఒకవైపు సంఘాలన్నీ నష్టాలలో కూరుకుపోయాయని అంటున్నారు, మరొక వైపు మీరు ఎక్కువ ఖర్చు పెడుతున్నారని, ఆంక్షలు పెట్టవద్దని అంటున్నారు, రెండూ వారే చెబుతున్నారు. ఇన్ని సంవత్సరాలైనప్పటికీ కోఆపరేటివ్ రంగంలో ఎప్పుడు కూడా ఆంక్షలు పెట్టలేదు. కాని క్రింది స్థాయిలో పిఏసి లెవెల్‌లో బ్యాంకు లెవెల్‌లో విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్నారు కాబట్టే 2001 సంవత్సరంలో మనం చట్టం తీసుకొచ్చాం . 116 సి ప్రకారం వర్కింగ్ కేపిటల్‌లో రెండు శాతం గాని, గ్రాస్ ప్రాఫిట్‌లో 30 శాతం ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది ఖర్చు పెట్టాలని ఆంక్షలు పెట్టాము. ఖర్చును కంట్రోలు చేయడం కోసం దీనికి సంబంధించిన బిల్లు ఈ హౌస్‌లోనే పాస్ అయింది. ఎస్టాబ్లిష్‌మెంటు ఎక్స్‌పెండిచర్ ప్యాక్స్ లెవెల్‌లో 92కోట్లు, బ్యాంకుల స్థాయిలో రూ. 110కోట్లు, ఆప్కాబ్ స్థాయిలో రూ. 26కోట్లు వుంది. జీతాలు ఇతర ఖర్చులు చూస్తే రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో 1/4 వంతు సహకార సంఘాలు లాభాలలో వున్నాయి, 3/4 వంతు సహకార సంఘాలు నష్టాలలో వున్నాయి. ఈరోజు 116 సి ను పెట్టడం వల్ల ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతుందని, దాని వల్ల సంఘాలు వయబుల్ అయ్యే అవకాశం వుంటుందని ఆశిస్తున్నాము.

గౌరవ సభ్యులు రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, కపూర్ కమిటీ సిఫారసుల వల్ల వచ్చే విధానం ఏమిటని అడిగారు. 1999లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కపూర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా చెప్పిందేమంటే, ఏ సంఘాలైతే వయబుల్‌గా వున్నాయో, రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో ఏ సంఘాలైతే వయబుల్ అవుతాయో వాటికి మాత్రమే ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందుతుందని, దేశ వ్యాప్తంగా రూ. 2500 కోట్లు ఇస్తామని చెప్పారు. కపూర్ కమిటీ చెప్పిన కండీషన్స్‌ను మనం ఫుల్‌ఫిల్ చేస్తే తప్పకుండా మనకు కూడా ఆర్థిక సహాయం వచ్చే అవకాశం వుంది. మన ఆంధ్ర ప్రదేశ్‌కు రూ. 835కోట్లు వస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. లాభాల్లో వున్న సంఘాలైతే ఫర్వాలేదు గాని, లాభాలలో లేని వాటిని లాభాలలోకి తీసుకరావడానికి ఈ 116 సి సెక్షన్ బాగా ఉపయోగపడుతుంది. దానికి సంబంధించి ఒక యాక్షన్ ప్లాన్ ఇవ్వమన్నాం, ఆ యాక్షన్ ప్లాను ప్రకారం చర్యలు తీసుకుంటే రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో నష్టాలలో వున్న సంఘాలు లాభాలలోకి రావడానికి అవకాశం వుంది. రైతులను ఆదుకోవడం కోసం, సంఘాలలోని మెంబర్స్‌ను ఆదుకోవడానికి అనేక విధాలుగా మేము ప్రభుత్వపరంగా ప్రయత్నాలు చేస్తున్నాము.

గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, సహకార సంఘాలకు ఎన్నికలు ఎప్పుడు పెడతారని అడిగారు. మాకు కూడా ఎన్నికలు జరిపించాలని వుంది, త్వరలోనే పెట్టాలనుకున్నాం గాని అనేకమైన అడ్డంకులు ఎదురవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఒక సబ్‌కమిటీని వేశారు. సబ్‌కమిటీని ఏర్పాటు చేసిన తర్వాత 2001లో యాక్ట్‌ను అమెండ్ చేయించాం . ఆవిధంగా మొత్తం 42 అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చాం . ఇందులో ఓటింగ్ రైట్స్ గురించి చెప్పవలసిన అవసరం వుంది. రాష్ట్రంలోని సహకార సంఘాలలో పది రూపాయలు కట్టిన సభ్యులు 1.39 లక్షలున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 4600 సంఘాలలో వున్న వీరిలో కొంతమందిని ఆయా పదవులకు ఎన్నుకుంటున్నాం . ఈ సంఘాలకు ఎన్నికలు జరిగేటపుడు జనరల్ ఎలక్షన్స్‌కు జరిగినట్లుగా జరుగుతాయి. జనరల్ ఎలక్షన్స్ మాదిరిగా ఇంత పెద్ద ఎత్తున సహకార సంఘాలకు కూడా ఎన్నికలు జరుగుతాయి కాబట్టి యాక్ట్‌లో ఓటింగ్ రైట్ గురించి ప్రస్తావించడం జరిగింది. ఏ మెంబరైతే రూ. 300 షేర్ కేపిటల్ కడుతాడో ఆ మెంబర్‌కే ఓటింగ్ హక్కు వుంటుంది. అంతేగాకుండా ఒక సంవత్సరం స్టాండర్డ్ మెంబర్‌గా వుండాలని చెప్పడం జరిగింది. అతనికి మాత్రం ఓటింగ్ రైట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పాము. థ్రిఫ్ట్ క్రింద రూ. 200 లు కట్టాలని, డిఫాల్టర్స్‌కు ఓటింగ్ హక్కు లేదని యాక్ట్‌లో పెట్టడం జరిగింది. ఎవరైతే పది రూపాయలు కట్టిన మెంబర్స్ వున్నారో, వారికి లోన్లు ఇవ్వడం, వారి సర్వీసులను ఇతరత్రా ఉపయోగించుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈనాడు నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొంతమంది సభ్యులు ప్రస్తావించారు. ప్రాథమిక సహకార సంఘాలలో రూ. 32 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగం అయినట్లు మాకు రిపోర్టు వుంది. దీనికి సంబంధించి 1794 కేసులు బుక్ చేయడం జరిగింది. వాటి మీద యాక్షన్ కూడా తీసుకుంటున్నాం . కొన్ని కేసులు కోర్టులలో వున్నాయి, మరికొన్ని ప్రాసెస్‌లో వున్నాయి, మిగతావి ఎగ్జిక్యూటివ్ పిటిషన్స్ క్రింద వున్నాయి, ఈవిధంగా రకరకాలుగా వున్నాయి. ఇందులో 704 క్రిమినల్ కేసులున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఆప్కాబ్ రూ. 120 కోట్ల నష్టాలలో వుంది, దాన్ని ఏవిధంగా చేస్తారని అడిగారు. అక్వాకల్చర్‌కు, ఇండస్ట్రియల్ లోన్స్ కు రూ. 88 కోట్లు ఆప్కాబ్ నుంచి ఇస్తే, వడ్డీతో కలుపుకుని మొత్తం అది రూ. 120 కోట్లు అయింది. ఇందులో రూ. 13కోట్లు మాత్రమే వసూలు అయింది. మిగతా బ్యాలెన్స్ వసూలు కావలసి వుంది. దశల వారీగా దాన్ని వసూలు చేయడానికి యాక్షన్ తీసుకుంటాం . రూ. 52 కోట్లకు సంబంధించిన కేసులు కోర్టులో పెండింగులో వున్నాయి. వన్‌టైమ్ సెటిల్‌మెంటు క్రింద కొన్ని వసూలు చేస్తున్నాం . మిగతా బ్యాలెన్స్‌ను రికవరీ చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎప్పటికపుడు ఈ కోఆపరేటివ్ రంగంలో రికవరీస్ ఏవిధంగా వుండాలి, ఏవిధంగా కొల్లేటరల్ సెక్యూరిటీ వుండాలనే విషయాలకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నాం . సహకార రంగానికి సంబంధించి గౌరవ సభ్యులు చాలా కట్ మోషన్స్ ఇచ్చారు, వాటిని విత్‌డ్రా చేసుకుని డిమాండ్స్‌ను చేయాలని వారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు(కొండెపి): అధ్యక్షా, మార్కెటింగ్ శాఖ ద్వారా వ్యవసాయదారుడు తాను పండించిన పంటకు పోటీ ధర పొందేలా దళారుల నుంచి వారిని రక్షించడం అవసరమనే ఉద్దేశ్యంతో వివిధ సరుకులను క్రమబద్ధీకరించడం జరిగింది. రాష్ట్రంలో 294 వ్యవసాయ మార్కెట్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. రైతు బంధు పథకం క్రింద రైతులను ఆదుకుంటూ అనేక రకాలైన సర్వీసులను అందించడం జరుగుతోంది. ప్రస్తుత జనవరి నాటికి రూ. 50.44 కోట్లను రుణంగా అందించడం జరిగింది. రైతు మిత్ర పథకం క్రింద రైతులకు అవసరమైన ఎరువులు, మందులను ఎఎంసి లద్వారా ఎటువంటి లాభాలు లేకుండా సరఫరా చేస్తున్నాం . జనవరి నాటికి రూ. 11.68 కోట్లు దీని క్రింద ఖర్చు చేయడం జరిగింది. రూ. 6కోట్ల వ్యయంతో 56 ఎఎంసి లలో సాయిల్ టెస్టింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మార్కెటింగ్ శాఖా ద్వారా రోడ్ల అభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయించడం జరిగింది. దీనిలో రూ. 50కోట్లు రింగ్ రోడ్లకు, మరో రూ. 50కోట్లు ఆర్ అండ్ బి టేకెనోవర్ రోడ్లకు ఎలోకేట్ చేయడం జరిగింది. రాష్ట్రంలో 105 రైతు బజార్లను ఏర్పాటు చేశాం, వీటి ద్వారా రైతులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగం జరుగుతోంది.

మ 1.30

వాటిలో దాదాపు 11 వేల మంది రైతులు ఒక లక్షా ఇరవై వేల క్వింటాళ్ల కూరగాయలు కూడా అమ్ముతున్నారు. అదే విధంగా 2003, జనవరి మాసాంతానికి 126 కోట్ల రూపాయలు కలెక్షన్ ద్వారా, సెస్ ద్వారా వసూలు చేయడమైనది. మార్కెటింగ్ శాఖ ఏవిధమైన ప్రణాళికా నిధులను డ్రా చేయడం లేదు. కేవలం నాన్-ప్లాన్ క్రింద Salaries and Administration charges క్రింద నిధులు పొందుతుంది. దీనికి 2003-04 సంవత్సరానికి 4.52 కోట్ల రూపాయలు మాత్రమే సూచించడమైనది. ఇప్పటికే దాదాపు 300 గిడ్డంగులు కట్టడం జరిగింది. ఇంకా దాదాపు 100 గిడ్డంగులు మొదలుపెట్టాలి. వాటిని కూడా అందరూ కావాలని అడుగుతున్నారు. దానికి సెకండ్ ప్లాన్ క్రింద యిద్దామనే ఉద్దేశ్యంతో మా శాఖ వుంది. అది కూడా ప్లాన్‌లోనే వుందని అనుకుంటున్నాము. ఎవరైతే మార్కెటింగ్‌లో ఒక్క టన్ను ధాన్యం అమ్మినా, వాళ్లని ఇన్సూరెన్స్ క్రింద **కవర్** చేయించి, ఆ రకంగా కూడా రైతులను ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. పెద్ద మార్కెట్‌లలో మనుషుల కొరకు, పశువుల కొరకు డాక్టర్‌లను

పెట్టాలనే ప్రపోజల్ చేయాలనుకుంటున్నాము. రైతులందరికీ వసతి గృహాలను, వారి సంక్షేమానికి పూర్తిగా చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము. డిపార్టుమెంటు ద్వారా ఇప్పుడు కొత్తగా ఒక ప్రపోజల్ పెట్టుకున్నాము. చిన్న రైతులు లిఫ్ట్ ఇర్రిగేషన్ స్కీములు పెట్టినట్లయితే వారి ఆర్థిక పరిస్థితులలో కొంత సహాయం చేయడానికి కూడా ఈ శాఖ ద్వారా లిఫ్ట్ ఇర్రిగేషన్‌లో కొన్ని ప్రపోజల్స్ తయారు చేస్తున్నాము. రైతుల పట్ల మార్కెటింగ్ శాఖ కష్టపడి పనిచేస్తుంది. సుఖంగా రైతులను వుంచేందుకు ధరలలో గాని, అన్నింటిలో కూడా శ్రద్ధగా పని చేస్తున్నామని మీకు మనవి చేస్తున్నాము.

Mr. Dy. Speaker : Now, the House is adjourned to meet again at 4.00 p.m. today.

**[The House then adjourned at 1.32 p.m. to meet again at 4.00 p.m today i.e. 26th March of 2003.]**

(సభ తిరిగి సా. 4 .00 గం . లకు సమావేశమైనది)
(మేడమ్ స్పీకరు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2003, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత అమ్మకముల పన్ను బిల్లు
## (ఎల్.ఎ.బిల్ నెం.4/2003 )

శ్రీ కె. విజయరామా రావు: అధ్యక్షా, వాల్యు యాడెడ్ టాక్స్ బిల్, 2003 విషయంలో నిన్న ఏదైతే సభలో చర్చ జరిగిందో, దానికనుగుణంగా గౌరవసభ్యులు చాలా మంది, ముఖ్యంగా మైసూరారెడ్డిగారు, హరిబాబుగారు, ఒవైసీ గారు, నోముల నరసింహయ్య గారు, లక్ష్మీ పద్మావతి గారు, అంబికా కృష్ణ గారు, వివేకానంద రెడ్డి గారు, పార్థసారధి గారు, ఉత్తమ కుమార్ రెడ్డి గారు వారందరూ చాలా సుదీర్ఘమైన చర్చ చేయడం జరిగింది. వీరందరూ కూడా చాలా విషయాలు సభ దృష్టికి తీసుకువస్తే, ఇందులో ఉన్నటువంటి మంచి విషయాలు ప్రజలలో ఉన్నటువంటి కొన్ని అపోహాలు అదే విధంగా దీనిలో రాబోయేటువంటి ఇబ్బందుల గురించి తెలియజేశారు.

అధ్యక్షా, అంతకు ముందు నేను ఈ సభలో దీని యొక్క లక్ష్యాల గురించి తెలియజేసాను. దీని బ్యాక్‌గ్రౌండ్ గురించి నిన్న చెప్పడం జరిగింది. దానికి కొనసాగింపుగా కొన్ని విషయాలు మీ ముందు ఉంచి, వారు ఇచ్చినటువంటి సలహాలను అంగీకరిస్తూ వారి సందేహాలను నేను సాధ్యమైనంతవరకు నివృత్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను. ఇప్పుడు మన రాష్ట్రం ఫెడరల్ వ్యవస్థలో ఒక రాష్ట్రంగా వుంది. ఈ టాక్సేషన్ పవర్స్ లోపల టాక్సెస్ అన్ని కూడా పూర్తిగా రాష్ట్రాల పరధిలో రాజ్యాంగ పరంగా ఉన్నాయి. సేల్స్‌టాక్స్ గురించి ఏ నిర్ణయం తీసుకున్నా కూడా పూర్తిగా రాష్ట్రాలకు సర్వాధికారం ఉంటుంది కాబట్టి ఆ అధికారాన్ని పోగొట్టుకోడానికి ఏ రాష్ట్రం కూడా సిద్ధంగా లేదు. కాబట్టి రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు అందరూ కలిసి ఈ విషయాన్ని మనం అమలుచేయాలనే ఒక నిర్ణయానికి రావడం, ఆ నిర్ణయానికి అనుగుణంగా యంపవర్డ్ కమిటీని ఒక దానిని ఏర్పాటుచేసుకున్నాము. ఆ కమిటీ 2000 సంవత్సరం నుండి ఇప్పటివరకు కూడా ఎన్నోసార్లు కూర్చొని దీని కొరకు చర్చించి ఎంతోమంది నిపుణులను కన్సల్ట్ చేసి కొన్ని అభిప్రాయాలు, నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అందులో యూనిఫార్మ్ ఫ్లేవర్డ్ రేట్స్ ఉండాలని మొదటి నిర్ణయం . As a preparation for VAT అందరు కలసి ఇదంతా ఎందుకు, ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్లు చేసుకోండి అన్నప్పుడు చాలా ఇబ్బందులు మన దృష్టికి వచ్చాయి. ఒక రాష్ట్రానికి ఇంకొక రాష్ట్రానికి పోటీ వస్తుంది. ఒక రాష్ట్రంలో ఎక్కించడం, మరొక రాష్ట్రంలో తగ్గించడం మూలంగా కొన్ని రాష్ట్రాలకు ఆదాయం తగ్గడం, కొన్ని రాష్ట్రాలకు ఆదాయం పెరగడం ఈ విధంగా ఒకే దేశంలో వున్న అన్ని రాష్ట్రాలలో పోటి రావడం వల్ల యూనిఫార్మ్ ఫ్లేవర్డ్ రేట్ మనము ఏర్పాటుచేసుకుందాం అన్నప్పుడు 2000 సంవత్సరం ఫస్ట్ జనవరి ముందు, as a preparation for VAT ముందు ఇది చూసిన తరువాత ఒక ప్రిపరేషన్ చేసుకుందామనే అభిప్రాయంతో అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు పంపడం జరిగింది. ఆ యూనిఫార్మ్ ఫ్లేవర్డ్ రేట్స్ మనం అంగీకరంచాము. ఈ యూనిఫార్మ్ ఫ్లేవర్డ్ రేట్స్ అన్ని రాష్ట్రాలలో అమలు చేసి దగ్గరదగ్గర సంవత్సరం పైగా పట్టింది. ఈ మధ్య కూడా పాండిచెర్రి అంగీకరించి, దానిలో చేర్చారు. వీటన్నింటికి పూర్తి సహకారం కేంద్రప్రభుత్వం ఇస్తుంది because the Central Government is committed to the tax reforms. They do not want this kind of competition between different States and that too unhealthy competition between the different States. అంతేకాకుండా, టాక్స్ రిఫార్మ్స్ లో కూడా పాత పద్ధతి నుండి కొత్త పద్ధతికి వెళ్లేటప్పుడు చాలా ఇబ్బందులు వస్తాయి. అందులో ఎన్ని రాష్ట్రాలు ఫెడరల్ వ్యవస్థలో ఉన్నాయో, వాటినన్నింటిని కూడా ఐరనౌట్ చేసి ఎంపవర్డ్ కమిటీ ఒక డ్రాఫ్ట్ చట్టాన్ని రూపొందించింది. అన్ని రాష్ట్రాల అంగీకారంతో పూర్తిగా రూపొందించడం జరిగింది. ఆ మాడల్ బిల్లును పంపించి, మొదట 2001కి తీసుకొద్దాము అనుకున్నారు, తరువాత 2002 ఫస్ట్ ఏప్రిల్‌కి అమలులోకి తీసుకొద్దాము అనుకున్నారు. ఇప్పుడు ఫైనల్‌గా 2003 ఫస్ట్ ఏప్రిల్ తప్పకుండా అమలు చేయాలని నిర్దిష్టమైన అభిప్రాయానికి రాష్ట్రప్రభుత్వం రావడం, తదనుగుణంగా ఆ మాడల్ బిల్లును అనుసరించి మనము చట్టాన్ని రూపొందించుకోవడం జరిగింది. ఆ చట్టాలన్నింటిని కూడా కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే పాస్ చేసుకున్నాయి. కొన్ని రాష్ట్రాలలో అసెంబ్లీ జరుగుతుంది, కొన్ని రాష్ట్రాలలో అసెంబ్లీ సమావేశాలు ఏప్రిల్‌లో కూడా జరుగుతాయి. చాలా చోట్ల పాస్ అయిపోయాయి. అన్ని రాష్ట్రాలలో ఇంట్రొడ్యూస్ చేశారని మాకు అందినటువంటి సమాచారం.

అయితే ఈ చట్టాన్ని అందరూ ఒకేసారి ఫస్ట్ ఏప్రిల్‌లో అమలుచేయాలనే అభిప్రాయం ఉంది. అందరూ ప్రెసిడెంట్ అసెంట్స్‌కి పంపించవలసి ఉంటుంది. పాస్ చేసిన తరువాత ఇప్పుడు అదే అభిప్రాయంతో అందరూ ఉన్నారు. బహుశా కొన్ని రాష్ట్రాలలో పూర్తి కానట్లయితే 5 - 10 రోజులలో అటూ, ఇటూ వచ్చే నెలలో దీనిని అమలు చేయడానికి అందరూ కృతనిశ్చయంతో ఉన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి గారు పార్లమెంట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. తరువాత, దీనిలో వచ్చేటువంటి నష్టాలకు ప్రాతిపదిక ప్రకారం చెల్లించడానికి కేంద్రప్రభుత్వం మొదటి సంవత్సరం నూటికి నూరు శాతం, రెండవ సంవత్సరం 75 శాతం, మూడవ సంవత్సరం 50 శాతం అనుకున్నది.

సా.4.10

మూడు సంవత్సరాల తరువాత సాధారణంగా పెరుగుదల వుంటుంది . సిస్టమ్ స్టెబిలైజ్ అవుతుంది కాబట్టి, లాసు వుండదు అనే అభిప్రాయంతో మూడు సంవత్సరాల తరువాత దీనికి నష్టపరిహారం ఇచ్చే అవసరం వుంటుందని వారు ఆ స్టేటుమెంటు చేశారు . వారు ఇంకో స్టేటుమెంటు కూడా చెప్పడం జరిగింది . సిఎస్‌టి గురించి , ఇంటర్ స్టేట్ ట్రేడ్ మీద విధించే పన్ను -- మనం ఇక్కడ వాడుకునే వస్తువులు వేరే రాష్ట్రం నుంచి తెచ్చుకున్నవి -- origin based tax ఎక్కడ అయితే గూడ్స్ ఇంకో రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి పోయినప్పుడు వేస్తాము. వేరే రాష్ట్రం నుంచి మనం తెచ్చినప్పుడు వారు విధిస్తారు . ఇక్కడ వచ్చిన తరువాత మనం టాక్సు ఏదీ వేసే అవకాశం లేదు . కాబట్టి, సిఎస్‌టి కూడా 4 శాతం నుంచి 2 శాతానికి తగ్గించడం జరిగింది . దీని వల్ల రాష్ట్రాలకు నష్టం వస్తుంది . ఆ నష్టాన్ని పూర్తిగా వాట్‌వల్ల వచ్చే నష్టం కంటె సిఎస్‌టి రేటు తగ్గించడం వల్ల నష్టాన్ని పూర్తిగా రెండు సంవత్సరాలు టు స్టార్టు విత్ టు ఇయర్స్ వరకు నూటికి నూరుపాళ్లు కాంపెన్‌సేట్ చేస్తామని చెప్పడం జరిగింది . మిగతా రెండు శాతం రాష్ట్రాల్లో వాట్ సక్సెస్‌ఫుల్ కావాలి అంటె.. since VAT is a destination based tax, it is a consumption tax, whereas C.S.T. is origin based tax. ఎక్కడ మొదలు అవుతుందో అక్కడ టాక్సు పడుతుంది . ఎక్కడ వాడకం జరుగుతుందో అక్కడ పడుతుంది టాక్సు . కాబట్టి, రాష్ట్రాలన్ని కూడా సిఎస్‌టి తీసేయాలనే అభిప్రాయంతో వున్న మాట వాస్తవం . కాని అది జరిగేముందు వాట్ పూర్తిగా అమలు లోకి వచ్చినట్లయితే మనం ఈ సిఎస్‌టి పద్ధతి వుండదు . ఏరాష్ట్రానికి ఆ రాష్ట్రం సిఎస్‌టి తీసుకుంటుంది . వేరే రాష్ట్రాల నుంచి తెచ్చుకున్న రాష్ట్రాలకు కొంత తక్కువ ఆదాయం వస్తుంది . వాట్‌లో కన్‌జంప్షన్ వుంటుంది . ఎంత మంది వాడుతారో, వాడకాన్ని బట్టి వస్తుంది . ఇది ఒకవైపు టాక్సు రాయితి కింద మనం త్వరలోనే దీని గురించి కూడా ఒక నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాము . ఈ బిల్లు నిన్న నేను ఏది అయితే ప్రతిపాదించానో సభలో చర్చకు వచ్చింది . It is part of overall fiscal reforms of the Government of India and the State Governments. ఇది ద్రవ్యలోటుగాని, మనయొక్క ఆర్థిక స్థిరతం పెంచడానికిగాని, రెగ్యులేషన్ తగ్గించి, క్వాలిటి పెంచి వుండాలనే అభిప్రాయంతో ఈ టాక్సు సిస్టమ్, మాడరన్ సిస్టమ్‌ను ఏడాప్టు చేస్తున్నాము . దీ్న వల్ల కొత్తగా భారం పడుతుందనే విషయం చాలా మంది సభ్యులు చెప్పారు . నేను వివరాలు చెప్పుతాను . ఇంతవరకు 7 – 8 రెట్లు ఈ టాక్సు వుంది . యూనిఫామ్ రేట్లు రాకముందు చాలా 15 – 16 రకాల టాక్సు వుంది . వాటిని 200 సంవత్సరంలో 7 – 8కి స్థిరీకరించడం జరిగింది . ఈ 7 – 8 యూనిఫామ్ రేట్సు వున్నాయో దానిని కూడా తేసేసి కేవలం రెండు రేట్లను మాత్రమే ప్రిస్క్రయిబ్ చేశాము . దేశమంతటా కూడా ఈ రెండు రేట్లు కు అంగీకరించడం జరిగింది . ఒకటి నాలుగు శాతం, ఇంకొకటి 12.5 శాతం . ఇదివరకు 2 నుంచి 20 శాతం దాకా రేట్సు వుండేవి . యుఎఫ్ ఆర్ . తెచ్చుకున్న తరువాత కూడా everything has been brought down only to two rates. If he is an intermediary manufacturer-- ఈరోజు కన్‌స్యూమర్ షాపుకు పోయి కొనదల్చుకుంటె, ఇంటర్‌మీడియెట్ మాన్యుఫాక్చరర్ తో తెచ్చుకుంటె, కన్‌స్యూమర్ పాయింటులో ఎంత టాక్సు అయితే వుంటుందో, మన రాష్ట్రంలో కూడా వుంటుంది . 4శాతం లేకపోతే, 12.5 శాతం వుంటుంది . లేకపోతే ఎ గ్జంప్షన్ వుంటుంది . రాష్ట్రాలయొక్క ఆదాయాన్ని కొంతవరకు నిలుపుకోవలసిన అవసరం వుంది . నూటికినూరుపాళ్లు వాట్ పడ్డట్లయితే వాటి ఆదాయం దెబ్బ తింటుంది . అందరు కలిసి ఒక అభిప్రాయానికి వచ్చారు . లిక్కర్, తరువాత డీజిల్, పెట్రోలు ఈ మూడింటిపైఒకొక్క రాష్ట్రంలో ఒక్కొక్క పద్ధతి వుంది . కొన్ని రాష్ట్రాల్లో ఎక్సైజు ఏక్టు కింద వసూలు చేస్తారు . కొన్ని రాష్ట్రాల్లో సేల్సు టాక్సు కింద వసూలు చేస్తారు . రకరకాలుగా వుంది . కాబట్టి, రాష్ట్రాలకు ఈ మూడు ఐటెమ్స్‌పై ప్రధానంగా ఆదాయం వస్తుంది . కాబట్టి, దీన్ని ముట్టుకున్నట్లయితే వెంటనే there will be a problem అని ఉద్దేశ్యంతో ఈ మూడింటికి ఇక్కడ వున్న రేట్లను స్థిరికరించి, దానిని వాట్ పరిధిలో పెట్టలేదు . It is not included in the VAT. అదేవిధంగా గోల్డుపై కూడా చేయాలని నర్సింహయ్యగారు చెప్పారు . గోల్డు , జుయల్‌రిపై 1 పర్సెంటు ఎందుకు పెట్టారంటె it is not consumable article. We do not use it for any other purpose. In our country gold is an investment for a poor man or for a middle class man or for rich man also. ఏదైనా చిన్న వస్తువు చేయించుకొని దాన్ని ఎక్సుచేంజ్ కింద , ఒక ఎసెట్ కింద వాడుకునే వస్తువు అది . స్మగ్లింగు ఎక్కువగా జరుగుతుంది . కస్టమ్ డ్యూటీ చాలావరకు తీసివేశారు . కాబట్టి, స్మగ్లింగు తగ్గించాము .

It is more or less like currency. It cannot be treated as a consumable article. కాబట్టి, దాని మీద 1 పర్సెంటు మాత్రమే మచ్చుకు టాక్సు వేశారు . It is more or less like buying. It is an investment. It is an asset. అందుకోసం దానికి ప్రత్యేకంగా 1 పర్సెంటు టాక్సు వేశారు . ఈ రేట్సు తప్ప మిగిలిన అన్ని కూడా ఎగ్జంప్ట్ గూడ్సు 4%. And whatevr is not in the 4%, goes to 12.5%. ఇది మన రాష్ట్రంలో చేస్తున్నది మాత్రం కాదు . ఇది ఎగ్రిడ్ లిస్టు, నేషనల్ కాన్సెన్షియస్‌తో ఏర్పడింది . నాకు అసెంబ్లిలో మాట్లాడే అవకాశం లేదు .... డిస్టర్బు అయితే ప్రాబ్లమ్ వస్తుంది .

(అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డిః– విజయరామారావుగారు ఇంతకు ముందు లెక్చరరుగా వుండేవారు – ఆ రకంగా లెక్చర్ ఇవ్వడంలో ప్రాబ్లమ్ వుండదు . బ్లాకు బోర్డు వుంటె ఇంకా బాగా చెప్పగలుగుతారు . అది కూడా.....

శ్రీ కె . విజయరామారావు ః– నిజం అధ్యక్షా .... వారు చెప్పింది .

శ్రీ పై . రామకృష్ణుడు ః– విజయరామారావుగారికి ఇదివరకు లాఠీ వుండేదికదా? అందరు గమ్మున వుండేవారు . ఇప్పుడు లాఠీ లేదు . కాబట్టి మనకు మనం గమ్మున వుంటె ఆయన కార్యక్రమం పూర్తి చేస్తారు .....

శ్రీ కె . విజయరామారావు ః– ఎంతసేపు పడుతుందో చెప్పలేము అధ్యక్షా ....

డా .ఎం .వి .మైసూరారెడ్డిః– మామూలుగా, వారు పోలీసు శా ఖ నుంచి వచ్చారు . లాఠీ ఛార్జి చేసినప్పుడు ఊరికనే కూర్చుంటారు?
సా. 4.20

శ్రీ కె. విజయరామారావుః ఇప్పుడు నాకు పోలీస్ పవర్స్ లేవు. ఇదే స్కీములో 4 types of taxes, Special additional tax and also 1% on gold, zero tax exemption, 4 and 12.5%. ఇది నేషనల్ లెవెల్‌లో అందరూ కలసి డిసైడ్ చేశారు. చాలా మంది మాట్లాడుతూ అది పెంచారు, ఇది తగ్గించారు అన్నారు. తగ్గించిన మాట వాస్తవమే చాలా విషయాలలో . ఆ లిస్ట్ కూడా ఇస్తాను. It is available with you in the schedule. కాబట్టి ఇదేదో ఈ ప్రభుత్వం పన్ను వేసి, ప్రజల మీద భారం మోపడానికి తెచ్చిన చట్టం కాదు. అట్లా చెయ్యాలంటే చట్టం తెచ్చే అవసరం లేదు. ఈ చట్టం మన దేశ ఆర్థికాభివృద్ధికి,ఇన్వెస్ట్‌మెంట్ పెంచుకోడానికి, దాని వల్ల వెల్త్ పెంచడానికి, వనరులు సేకరించడానికి, ట్యాక్స్ కంప్లయెన్స్ పెంచడానికి , పారదర్శకత రావడానికి, అధికారాలు తగ్గించి కంప్లయెన్స్ మీద ఎక్కువ ఎంఫసైజ్ చేసి, అన్నీ కలిపి, రాష్ట్రానికి,దేశానికీ సరిపోయిన చట్టం అని ఈ బిల్లును సభలో సమర్పించాము. ఒక విషయం చెప్పారు. తొందర తొందరగా పెట్టారు, ఇంకా కొంత ఎక్సర్‌సైజ్ జరపవలసింది అన్నారు. ఇది మూడు సంవత్సరాల నుంచీ తయారు చేస్తున్నాము. నిన్న మొన్న అప్పటికప్పుడు చేసింది కాదు. ఆ మోడల్ బిల్లు చాలా రోజులు కన్సల్టెంట్స్‌ను, ఎక్స్‌పర్ట్స్‌ను, సెమినార్స్ పెటి పబ్లిక్‌కు చెప్పి ,ఎన్నో లెవెల్స్‌లో అన్ని రాష్ట్రాలలో విస్తృతంగా చర్చించిన తరువాతనే, ఈ బిల్లు వచ్చింది తప్ప ఉన్నట్టుండి పట్టుకు వచ్చి పెట్టింది కాదు. ఈ బిల్లు తయారు చేసిన తరువాత, ఫస్ట్ టైం ఈ డ్రాఫ్ట్ బిల్లును ఇంటర్‌నెట్‌లో పెట్టాము. పబ్లిక్ సజెషన్స్ కోసం, ఇండస్ట్రీస్, వర్తకులు, కన్స్యూమర్స్‌కు అందరికీ కాపీస్ ప్రింట్ చేసి ఇవ్వడం జరిగింది. రెండు నెలలు దీని మీద అభిప్రాయాలు వచ్చాయి. ఆ అభిప్రాయాలలో సమంజసంగా తోచిన వాటిని దృష్టిలో పెట్టుకోవడం వల్ల కొన్ని మార్పులు కూడా వచ్చాయి. ఈ సభలో పెట్టేముందు, ఆ అభిప్రాయాల దృష్ట్యా వాటి వల్ల కొన్ని మార్పులు తెచ్చాము. చాలా మంది ఈరోజు వర్తక సోదరులు చాలా భయం ఎక్స్‌ప్రెస్

చేస్తున్నారన్నారు. I fully understand that. I appreciate that. అయితే ఇది వరకు యాక్ట్‌లో ఈ పనిష్మెంట్ కింద పెనాల్టీస్ కింద సెక్షన్ 30 అని ఒకటి ఉంది. దాని కింద ఎ, బి, సి 1) ఎ బి ఉ 2) ఎ బి ఉ అంతా కలిపి 9, 10 అఫెన్సెస్ ఉన్నాయి. అదంతా కలిపి ఒకే సెక్షన్‌లో whoever does this exercise will be punishable అని వుంది. 9,10 అఫెన్సెస్ అయిపోయిన తరువాత punishment with this offence. అని ఉంది. అంటే వాటిని వాటిని క్లారిటీ కోసం సెపరేట్ సెక్షన్‌గా ఈ మోడల్ బిల్లులో పెట్టారు. అంతే కానీ కొత్తగా ఏమీ చెయ్యలేదు. Not a single new offence except one which is specific to VAT. Nothing has been included which is not there already in the Act except to the extent relating to the tax invoice - ట్యాక్స్ ఇన్వాయిస్ ఇందులో చాలా ముఖ్యం. It is very very crucial to the whole VAT structure. అందుకని అదొకటే పెట్టాము. పనిష్మెంట్స్ ఇది వరకు గల యాక్ట్‌లో మినిమం పనిష్మెంట్ 3 నెలలు ఉంది. ఇది వరకు ఉన్న యాక్ట్-ఈ అసెంబ్లీ పాస్ చేసిన యాక్ట్. 1956 నుంచీ అమలు చేస్తున్న యాక్ట్. అందులో మినిమం పనిష్మెంట్ ఉంది. మూడు నెలలని ఉంది. అది తీసివేశాము. అదే విధంగా డ్రాఫ్ట్ బిల్లులో రిగరస్ ఇంప్రిజన్‌మెంట్‌కు చాలా మంది ప్రొటెస్ట్ చేశారు. " మేమయినా క్రిమినల్స్, చిన్న చిన్న పొరపాట్లు చేస్తాము " అన్నారు. మిగతా రాష్ట్రాలలో రిగరస్ అనే పదం ఉంచినా, ఇక్కడ తీసివేశాము. కాబట్టి ఈ రోజు, మాట్లాడితే జైలు, మాట్లాడితే పెనాల్టీ అన్నటువంటి విషయం వినిపిస్తోంది. నాకు ఆశ్చర్యంగా ఉంది. We have not done anything more severe than what is already there in the Act. విడదీసి వేరే సెక్షన్‌గా పెట్టడం జరిగింది, అది కూడా క్లారిటీ కోసం చేశార తప్ప భయపెట్టాలని కాదు. ట్రేడింగ్ సర్కిల్స్ లో సోదరులు ఎవరైతే జైలు శిక్ష ఉంటుందని అనుకుంటున్నారో, I would like to assure them through this House. ప్రభుత్వానికి చట్టంలో కానీ, వేరే విధంగా కానీ ఇదివరకు ఉన్నటువంటి తప్పులు, ఇదివరకు ఉన్న విషయాలు, ఇదివరకు గల నేరాలు తప్ప, కొత్తగా మిగతా రాష్ట్రాలలో లేనివి, మన రాష్ట్రంలో లేనివి ఏవీ కూడా పెట్టలేదు అని హామీ ఇస్తున్నాను. చాలా చోట్ల వినిపిస్తోంది. నేను జిల్లాలకు పోతే అడిగారు. ఈ రోజు చాలా మంది జైలు శిక్ష, అదీ, ఇదీ అన్నారు. ఒకటికి పది సార్లు చూశాను. ఎక్కడయినా పొరపాటు చేశామేమోనని చూశాను. ఒక్క అసాల్ట్ విషయంలో తప్ప even under IPC it is an offence. In course of doing his work, if a person is assaulted. దాని కోసం కొద్దిగా సెంటెన్స్ పెట్టాము. ఇంత కంటే ఐ.పి.సి అఫెన్సెస్ చాలా సీరియెస్. అసాల్ట్ జరిగితే ఒక ఆఫీసర్ మీద త్రీ don't have to take recource to this VAT Act. We have IPC which is much more severe. ఇది కాంపౌండబుల్, అసాల్ట్ తప్ప. తర్వాత వ్యాట్‌లో రెండు ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉన్నాయి. 1) రిజిస్ట్రేషన్ 2) ట్యాక్స్ ఇన్వాయిస్. ఎందుకంటే ప్రభుత్వానికి రావలసిన డబ్బు ట్యాక్స్ రూపంలో మధ్యన ఉండే డీలర్ కలెక్ట్ చేస్తారు. I want to emphasise that the dealer holds the money of the people and that the Government is the custodian. అది మనం మరచిపోకూడదు. He holds money of the Government. He holds money of the people. He is an Agent of the Government. అర్థ శాస్త్రంలో కౌటిల్యుడు చెప్పారు. వ్యాపారస్థులను గౌరవించాలని చెప్పారు.

(ఇంటరప్షన్)

వ్యాపారస్థులను ఎందుకు గౌరవించకూడదు? ఎందుకు నవ్వుతున్నారు?

(ఇంటరప్షన్)

అందరూ దొంగలు కాదు. పూర్తిగా వినండి. నేను కంప్లీట్ చెయ్యలేదు. కౌటిల్యుడు చెప్పారు. ఆయన వ్యాపారస్థులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. This is not my view. I am quoting the opinion of a person who is the first person and who wrote 'what is Economics?' ఆయన అభిప్రాయం. ప్రభుత్వానికి సంపద చేకూర్చి పెట్టే వారిని జాగ్రత్తగా చూడాలని అన్నారు. తరువాత కూడా సభ్యులు వింటే బాగుండేది. ప్రభుత్వ ధనం ఎవరయితే వేరే విధంగా వాడుకుని, దానిని ఎగవేసిన సంఘటనలలో చాలా కఠినంగా శిక్షించాలని అన్నారు. దీని కోసం వెయిట్ చేసి ఉంటే the whole picture would have been cleared. వ్యాట్ సిస్టమ్‌లో డీలర్ మీద ట్రస్ట్ పెడుతున్నాము. వేధింపులుండవు. వారిని ట్రస్ట్ చేస్తాము.

అసెస్మెంట్ ఇది వరకు ఆఫీసర్స్ పోయి చేసే వారు. అసెస్మెంట్ చేసినప్పుడు కంప్లయింట్స్ ఎన్నో విధాలుగా వచ్చేవి. రు. 3 లక్షలకు పైగా టర్నోవర్ ఉంటే అది రు. 20 లక్షలు కానీ, రు. 50 కోట్లు కానీ మొత్తం సెల్ఫ్ అసెస్మెంట్. నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను.

సా.4.30

సభకు నేను చేసే మనవి kindly understand the enormous trust which this Act is going to place on dealers - dealers could be anybody petty or big ఇంత ట్రస్ట్ వారి మీద పెట్టినప్పుడు should we not ensure that the trust is not betrayed. Should we not recover if there is some mistake? Should we allow the public money to be withheld for any reason? Therefore, punishments కొంత పెట్టాము. అవి కూడా కొత్తవి కాదు అని మరొకసారి తెలియజేస్తున్నాను. So, I want to assure through you Madam the public, the consumers and the dealers particularly that ~~ఈ~~ సిస్టమ్లో you are fully trusted by us and there is no question of asking you why you have done this and why you have not done that. అది కూడా రిస్ట్రిక్షన్స్ పెట్టాము. We have got risk parameters. ఔనండి. అంతా వారు ఇచ్చినట్లే మీరు ఒప్పుకుంటారా? మీరేమీ చేయరా? We are not like that. Today is the age of Information Technology. We have evolved certain risk parameters depending on the amount that we paid. ఆ పారామీటర్స్ కంప్యూటర్ జనరేటెడ్ ఆధారంగా ఆ పారామీటర్స్ ప్రకారం ఆడిట్ జరుగుతుంది. ఇన్స్పెక్షన్ జరుగుతుంది. ఈ సిస్టమ్ వర్క్ చేయడానికి ఎంత అవసరమో అటువంటి ప్రొవిజన్స్ ఇందులో ఉన్నాయని చెప్పి నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

రిజిస్ట్రేషన్ – రిజిస్ట్రేషన్కు ఇప్పుడు సెక్యూరిటీ డిపాజిట్ ఉంది. సెక్యూరిటీ డిపాజిట్తోబాటు స్యూరిటీస్ ఉన్నారు. ఇంకా ఎవరో ఉన్నారు. ఇంకా ఎవరో ఉన్నారు. ఏదో డబ్బు కట్టాలి. వారి చుట్టూ తిరగాలి. ఇప్పుడు రిజిస్ట్రేషన్ ఆటోమ్యాటిక్ అండ్ ఇప్పటికి సెక్యూరిటీ డిపాజిట్స్ కట్టి ఉన్నారో ఎవరైతే రు.3.00 లక్షల లోపల టర్నోవర్ ఉండి డీలర్ ఎవరైతే ఉన్నారో 1.50 లక్షల మంది వారి సెక్యూరిటీ డిపాజిట్స్ అన్నీ కూడా ప్రభుత్వం రిటర్న్ చేస్తుంది. It is going to cost Rs.8.00 crores to the Government. 1 లక్షా 50 వేల మంది ఇప్పుడు రిజిస్టర్ అయిన వారు రు.3.00 లక్షల లోపు ఉన్న చిన్న చిన్న వ్యాపారులు వారికి రిజిస్ట్రేషన్ అవసరం లేదు. టాక్స్ కట్టక్కర్లేదు. ఇప్పుడు ఒక్క రూపాయి వ్యాపారం చేసినా రిజిస్ట్రేషన్ అవసరం ఉండేది. అది తీసి వేయడం జరిగింది. అదే విధంగా వ్యాట్గా రిజిస్టర్ చేయవచ్చు. లేకపోతే టి.ఓ .టి డీలర్గా చేయవచ్చు. నిన్న మైసూరా రెడ్డి గారు మాట్లాడుతూ అశోక్గజపతి రాజు గారు టి.ఓ.టి ని చాలా వ్యతిరేకించారు అన్న మాట చెప్పారు. ఇప్పుడు కూడా టి.ఓ.టి యాక్ట్ తీసుకు రాలేదు. We have not brought it. We have provided TOT to reduce the tax burden and calculation burden. For small traders there is no question of TOT about Rs.20.00 lakhs.రు. 3 నుంచి 20 లక్షల దాకా ఉండే వారికి 1 1/2 శాతం irrespective of the commodity they sell, that too - taxable turnover అంటే ఏ వస్తువుకి అయితే టాక్స్ పడుతుందో వాడు గ్రాస్లో కలిపే టర్నోవర్ పైన తప్ప exempted goods కోట్ల రూపాయల వ్యాపారం చేసినా కూడా there is no need to pay tax. What I am telling you is that టి.ఓ.టి ఒక సిస్టమ్గా లేదు. We are going to show just now. టి.ఓ.టి కంటే ----

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, వారు మిస్కోట్ చేస్తున్నారు. టి.ఓ.టి ని పెట్టినప్పుడు 1993 లో అశోక్గజపతి రాజు గారు అపోజ్ చేశారు. దానిని 1995 లో తీసి వేశారు. మళ్లీ 1996 లో అదే టి.ఓ.టి తెచ్చారు. వ్యాట్ పెట్టేవరకు ఉంటుంది అన్నారు. కాని వ్యాట్ పెట్టబోతున్నారు కాని టి.ఓ.టి క్రింద రు.3.00 లక్షల క్రింద రు.20 లక్షల వారికి ఎక్జంప్షన్ ఇచ్చాము అన్నారు. రు.3.00 లక్షల క్రింద ఉన్న వారిని టి.ఓ.టి క్రింద వస్తున్నారు అన్నారు. రారా? మీరు ఇచ్చిన దానిలో నుంచి చెబుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు:– రు.3 లక్షల క్రింద టాక్స్ లేదు. అదే టి.ఓ.టి లో టాక్స్ లేదు. రిజిస్ట్రేషన్ లేదు.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:– రు.3 లక్షల నుంచి 20 లక్షల మధ్య ఉన్న వారు అంటున్నారు. ఇంతకు ముందు ఏ.పి.జి.ఎస్.టి లో రు.10 లక్షల వరకు ఉండేది. దానిని రు.3 లక్షలకు తగ్గించారు. రు.3.00 లక్షలకు తగ్గించిన దాని వల్ల సో దట్ అక్కడ వారు బేసిక్‌గా టి.ఓ.టి కాని, రిజిస్టర్ కాని చేసుకోవలసి ఉంటుంది. అది చిన్న వ్యాపారస్థులకు కష్టం అవుతుంది. అది కాకుండా వ్యాట్ డీలర్, టి.ఓ. టి డీలర్‌గా ఉన్నప్పుడు ఇబ్బంది అవుతుంది. కష్టం అవుతుంది అని చెప్పారు.

శ్రీ కె. విజయరామారావు:– టి.ఓ.టి అపోజ్ చేసి ఎందుకు తీసుకు వచ్చారు అని మీ పాయింట్. టి.ఓ.టి తీసుకు రాలేదు. టెంపరరీగా ఇచ్చాము. ఆ టి.ఓ.టి డీలర్ కూడా వ్యాట్‌లోకి పోవాలని మా అభిప్రాయం. ఎందుకంటే నేను మీకు ఒక టేబుల్ చెబుతాను. ఆ టేబుల్ ప్రకారం ఈ రు.3 నుంచి 20 తక్షల వరకు ఉండే వారు కూడా యాక్ట్యుయల్లీ వ్యాట్‌కి పోవడంలో అడ్వాంటేజ్ ఉంటుంది. వారికి ఆ ఆప్షన్ ఇచ్చాము. కాబట్టి TOT is not our intention, but we have provided for the facility of accounting. ఎకౌంటింగ్ ఆ తలకాయ నొప్పి లేకుండా ఏది ఎంత అనేది ఎకౌంటింగ్ క్రింద ఉండడానికి అని చెప్పి రు.20 లక్షల లోపల వారికి ఉంది. TOT as a principle we have allowed it. But VAT is allowed even for a person who is above Rs. 3.00 lakhs. It is advantageous to him which I will show.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:– అదే కన్‌ఫ్యూజన్ అని మేము చెబుతున్నాము.

శ్రీ కె. విజయరామారావు:– ఆ కన్‌ఫ్యూజన్ నేను చెబుతాను. రు.3 లక్షల నుంచి 20 లక్షల వరకు టాక్స్ టి.ఓ.టి 1.5 శాతం కట్టుకోవచ్చు. అతను ఇది మనకు బెనిఫిట్ రాదు యాక్ట్యుయల్‌గా వ్యాట్‌లో వస్తే అడ్వాంటేజ్ ఉంటుంది. కొన్ని కొన్ని సమయాలలో అతను ఎక్కువ టాక్స్ కట్టే అవకాశం ఉంది. 1.5 శాతంలో అవకాశం ఉంది. కానీ వారందరూ కూడా ఈ తలకాయనొప్పి అని చెప్పి వచ్చిన ఒపీనియన్ ఏదైతే 5న్నదో కాలిక్యులేషన్ ఈజీగా ఉండడం కోసం ఆ ఫెసిలిటీ ఎలౌ చేశాము తప్ప our system is VAT only between Rs.3.00 - 20.00 lakhs if they want. రు.3 నుంచి 20 లక్షల వరకు ఆప్షన్ ఇచ్చాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– రు.3 లక్షల వరకు ఏ రకమైన

మేడమ్ స్పీకర్:– ఇంద్ర సేనా రెడ్డి గారూ మినిస్టర్ గారి రిప్లయ్ అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. రిప్లయ్ మధ్యలో ఇంటరప్ట్ అయితే దానికి వారు సమాధానం చెప్పి మళ్లీ మీరు అడిగి వారు చెప్పి దానికే టైమ్ సరిపోతుంది. అది కరక్టు ప్రోసీజర్ కాదు. మైసూరా రెడ్డి గారూ మినిస్టర్ గారిని సమాధానం చెప్పనివ్వండి. మళ్లీ అదంతా ప్లాన్ చేసుకుని మీరు క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– సబ్జెక్ట్ విషయంలో ఏదైనా పోవాలన్నప్పుడు బేసిక్ అర్థం అయితే తరువాత ప్రశ్న అడగను. అడిగే అవసరం లేదు.

మేడమ్ స్పీకర్:– మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు మధ్యలో ఇంటరప్ట్ చేయడం మంచిది కాదు. సరే అడగండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– రు.3 లక్షల వరకూ నేను ఏదైనా బిజినెస్ చేసుకుంటే నేను ఏ రకమైన టాక్స్ చెల్లించనక్కర్లేదు అన్నది మాకు ఉన్నటువంటి అవగాహన. వారు చెప్పేది అదే అనుకుంటున్నాను నేను. రు.3 నుంచి 20 లక్షల వరకు నేను 1.50 శాతం డైరెక్టుగా కట్టేసినా ఏమీ లేదు. లేదూ అంటే వ్యాట్ క్రింద ఇది చేసి 12.50 శాతం నేను డైరెక్టుగా కట్టాలి. 12.50 శాతంలో 10 శాతం నేను ఇంతకు ముందు కొనుక్కువచ్చింది పోతుంది. నెట్‌గా కట్టవలసి వచ్చేది 2.50 శాతం. ఇది రు.20 లక్షల పైన ఉన్న వారికి ఇది కంపల్సరీ. రు.20 లక్షల లోపల అయితే డైరెక్టుగా 1.50 శాతం కట్టినా సరిపోతుంది. లేకపోతే ఈ సిస్టమ్‌లో తెస్తే సరిపోతుందా? నేను అడిగిన టెక్నికల్ క్లారిఫికేషన్ ఇస్తే సరిపోతుంది.

శ్రీ కె. విజయరామారావు:– ఓ. కె. సింపుల్‌గా చెబుతాను. రు.3 లక్షల లోపు టాక్స్ ఉండదు. I want to make it very clear. Between Rs.3.00 and Rs. 20.00 lakhs turnover - taxable turnover టాక్సబుల్ గూడ్స్ యొక్క టోటల్ గ్రాస్ టర్నోవర్ పైన 1.50 శాతం టి.ఓ.టి కడితే సరిపోతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– పుస్తకాలు అక్కరలేదా?

SRI K. VIJAYA RAMA RAO: There is no question about books. పుస్తకాలు లేకుండా ఉండదు. అది ఎప్పటికీ ఉంటుంది. He has to maintain. Every dealer has to maintain. He has to file return. What I am telling is that one and a half per cent calculation is very simple. Every three months he has to submit records. పారామీటర్ బేసిస్‌గా ఎక్కడైనాఅనుమానం వస్తే చెక్ చేయడానికి తప్ప సాధారణంగా ఉండదు. బికాజ్ కొంతమందికి అడ్వాంటేజ్ ఉంటుంది. ఫర్ ఎక్జాంపుల్ ఫర్టిలైజర్స్. ఒక వ్యక్తి కంప్లీట్‌గా ఫర్టిలైజర్స్ డీలర్. ఇంక వేరే ఏమీ అమ్మరు. అతనిని మేము లెక్క వేసి చూస్తే వ్యాట్‌లోకి వెళితే అతనికి అడ్వాంటేజ్ వస్తుంది.
సా.4.40

కాబట్టి ఆప్షన్ వల్ల కొంతమందికి ఎడ్వాంటేజ్ వుండవచ్చు. చాలామందికి వ్యాట్‌కు పోయినందువల్ల 1.1/2 కంటే తక్కువ అవుతుంది. అదే విషయం నేను చెప్పదలచుకున్నాను. అటువంటి వారికి వ్యాట్‌కు ఆప్షన్ యిస్తున్నాము. అందులో బలవంతం లేదు. In simple in between Rs.3 lakhs and Rs.20 lakhs a dealer can pay at the rate of 1 1/2% and be happy with it.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: రు. 20 లక్షల్లో రు. 3 లక్షలు పోతే రు. 17 లక్షలు అవుతుంది. రు. 178 లక్షలకు ఒకటిన్నర శాతం అంటే రు. 25 వేలు అవుతుంది.

శ్రీ కె. విజయరామారావు: ఇందులో ఎగ్జమ్షన్ వుండదు.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: ఒక గ్రామంలో ఒక వ్యాట్ డీలర్ ఒక టివొటి డీలర్ వుంటారు. మీరు ఆప్షన్ యిచ్చారు. నేను వ్యాట్‌కు పోవచ్చు, మరొకరు టివొటికి పోవచ్చు. రు. 3 లక్షల నుండి రు. 20 లక్షలవరకు కదా.

శ్రీ కె. విజయరామారావు: ఆ పద్ధతిలో విథిన్ రు. 20 లక్షలు.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: ఫెర్టిలైజర్స్‌కు సంబంధించి వ్యాట్ వల్ల మేలు కలుగుతుందని అన్నారు. ఉదాహరణకు నేను, యింకొకాయన ఒక గ్రామంలో ఊరగాయ అమ్ముతున్నామనుకోండి. నాకు వ్యాట్‌లో ఎక్కువ, ఆయనకు టివొటిలో తక్కువ అవుతుంది. ఎనామలీ వుంటుంది కదా.

శ్రీ కె. విజయరామారావు: మీరు వ్యాట్‌కు పోతే కొన్ని విషయాల్లో ఎడ్వాంటేజ్ వుంది. రు. 3 లక్షలు, రు. 20 లక్షలమధ్య వుంటే అడ్వాంటేజ్ వుంటుంది. అడ్వాంటేజ్ వున్న వారు వ్యాట్ లోకి పోవచ్చని అంటున్నాము.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: ఇందులో చాలా కన్‌ఫ్యూజన్ వుంది.ఈ వ్యాట్ వల్ల లోయర్ సెక్షన్ పీపుల్ సఫర్ అవుతారు. వారిలో కన్‌ఫ్యూజన్ వుంది. పైన వుండే షావుకార్లకు యిబ్బంది లేదు. రు.3 లక్షలవరకు ఎగ్జమ్షన్ అని అంటున్నారు. అంతకంటే తక్కువ ఎవరూ వుండరు. వ్యాట్‌లోకో టివొటిలోకో వస్తారు. ఎన్ని కోట్లలో అయినా వ్యాపారం చేయండని అంటున్నారు. ఇక్కడ ఒక కన్ ఫ్యూజన్ వుంది. గ్రామాల్లో వ్యాపారులు వ్యాపారం చేస్తూ వుంటారు. ఒకే వస్తువు ఎవరూ పెట్టుకోరు. మంత్రిగారు ఒక వస్తువు మీద లాభం వుంది, మరొక వస్తువు మీద లాభం లేదు అని చెబుతున్నారు. ఒక చోట వ్యాట్ వల్ల ఎక్కువ టివొటి వల్ల తక్కువ రావచ్చు. మరొక చోట వ్యాట్ వల్ల తక్కువ , టివోటి వల్ల ఎక్కువ రావచ్చు. ఈ విషయం క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

SRI K.VIJAYA RAMA RAO:Madam, I would like to clarify that T.O.T. depends upon the commodities. కొన్ని కమోడిటీస్‌కు సంబంధించి టివొటి వల్ల అడ్వాంటేజ్ వుండవచ్చు. A T.O.T. dealer can go to VAT only after declaration. He cannot be both. ఒకేసారి వుండడానికి వీలులేదు. టివొటి అన్నా వుండాలి, లేదా వ్యాట్ అయినా వుండాలి. టివొటిలో వున్న వారు వ్యాట్ అడ్వాంటేజ్ అనుకుంటే అందులోకి పోవచ్చు. That is all simple calculation. I hope that I have made myself clear. Where there are advantages in VAT..ట్రేడర్‌కు యిష్టం వున్న వైపు పోవచ్చు. The consumer will buy wherver it is cheaper. I won't go where it is costlier. కాబట్టి రు. 3 లక్షల నుండి రు. 20 లక్షల లోపల టివొటి is permitted. T.O.T., who wants to go to VAT, that option is available. For above Rs.20 lakhs, there is no option. This is given purely for the promotion of the small trader. But if he finds it is advantageous to go to VAT even small trader can go to VAT. Below Rs.3 lakhs, there is no tax. చాలామంది ధరలు పెరిగాయని అంటున్నారు అధ్యక్షా. నేను యింతకుముందే చెప్పాను. కొన్ని యూనిఫార్మ్ ఫ్లోర్ రేట్స్ మనం ఒప్పుకున్నాము. అందువల్ల కొన్ని పైకి వెళ్లాయి, కొన్ని క్రిందికి వచ్చాయి. దీనిలో కూడా 20 శాతం వుండేవి 12.5 శాతానికి వచ్చినవి కొన్ని వున్నాయి. ఉదాహరణకు సబ్బులు, టూత్ పేస్ట్‌లు, టూత్ పౌడర్స్, హెయిర్ ఆయిల్స్, వీటికి కాస్మెటిక్స్ అని పేరు పెట్టారు. అవి ఒకప్పుడు కాస్మెటిక్స్. ఇప్పుడు ఎక్కడికి పోయినా మనకు అవే కనబడుతూ వుంటాయి. ఏవయితే మనం రోజూ వాడే వస్తువులు వున్నాయో, అవి గ్రామంలో కానివ్వండి, పట్టణంలో కానివ్వండి, అన్ని చోట్ల 20 శాతం నుండి 12.5 శాతానికి వచ్చాయి అధ్యక్షా. అదే విధంగా అన్నింటికంటే ముఖ్యమైంది యల్‌పిజి గ్యాస్. యల్‌పిజి కుకింగ్ గ్యాస్‌ను పేద వర్గాల నుండి ధనిక వర్గాల వరకు అందరు వాడతారు. గృహలక్ష్మికి ముఖ్యమైన దీన్ని రాష్ట్రంలో విస్తృతంగా యిచ్చాము. అది కూడా యిప్పుడు 20 శాతం వుంది. అది కూడా 12.5 శాతానికి వచ్చింది. అదే విధంగా సిమెంట్ వుంది. We cannot say that cement is a rich man's building material alone. సిమెంట్ యిప్పుడు 16 శాతం వుంది అధ్యక్షా. అది 12.5 శాతానికి తగ్గింది. ఈ విధంగా చాలా తగ్గాయి. ఇంకా చాలా వున్నాయి. ఉదాహరణకు బ్యాటరీస్ 16 శాతం నుండి 12.5 శాతానికి తగ్గాయి. లూబ్రికెంట్స్ 16 శాతం నుండి 12.5 శాతానికి తగ్గాయి. పెయింట్స్ అండ్ కలర్స్ 15 శాతం నుండి 12.5 శాతానికి తగ్గాయి. ఇదివరకు ఎగ్జమ్షన్ లిస్ట్‌లో లేని కొన్నింటిని ఎగ్జమ్షన్ లిస్టులో పెట్టడం జరిగింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ మోటర్, పంప్‌సెట్స్ రైతులు వాడతారు. అవి 8 శాతం నుండి 4 శాతానికి వచ్చాయి. కిరోసిన్ 8 శాతం నుండి 4 శాతం అయింది. అదే విధంగా ఎగ్జమ్షన్ కేటగిరీలో కొత్తగా కొన్నింటిని పెట్టారు. ముఖ్యంగా రూరల్ లైఫ్‌ను గుర్తు పెట్టుకొని

పెట్టినవి కొన్ని వున్నాయి. పౌల్ట్రీ అండ్ ఆక్వా ఫీడ్ వుంది. Poultry feed was attracting C.S.T. It has been reduced. అదే విధంగా ఎక్కువైనవి కూడా చెబుతాను. పౌల్ట్రీ అండ్ ఆక్వా 8 శాతం నుండి 4 శాతానికి తగ్గింది. పౌల్ట్రీ 4 శాతం నుండి జీరో శాతానికి తగ్గించారు. పివిసి పైప్స్‌కు సంబంధించి 12 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. ఈవిధంగా యివన్నీ తగ్గాయి. అదే విధంగా కొన్ని పెరిగాయి అధ్యక్షా. I admit for example coffee and tea. డ్రగ్స్ అండ్ మెడిసిన్స్ అధ్యక్షా. ఈ విషయంలో ఆప్షన్ లేదు. We were not keeping this list again. పెంచే వాటి విషయంలో కూడా హైయ్యర్ రేట్స్ 8 శాతం నుండి 12.5 శాతం, 10 శాతం నుండి 12.5 శాతం పెంచాము. డ్రగ్స్‌కు సంబంధించి రైట్ నౌ ఆంధ్రప్రదేశ్‌లో 10 శాతం వున్న దాన్ని 12 శాతం చేయడంలో నేషనల్ కాన్సెన్సస్ లిస్ట్ ఫాలో అయినాము తప్ప , వోవర్ ఆల్ ప్రైస్ చూస్తే figures will show that much burden is reduced on the common man.
సా.4.50

For example, 550 కోట్ల రూపాయాలు నష్టం అవుతున్నది అంటే, 100 కోట్ల రూ.లు వస్తున్నాయి, 200 కోట్ల రూపాయాలు పోతున్నాయి. తరువాత ఇన్‌పుట్స్ ప్రైజ్ వల్ల, దాని ఎఫెక్ట్ వల్ల న్యాయంగా కొంచెం తగ్గాలి కొన్ని విషయాల్లో . అయినా, 450 కోట్ల రూ.లు నష్టం వస్తున్నది. ఇదంతా కంజ్యూమర్‌కు పాస్ ఆన్ కావాలి. కాబట్టి వ్యాట్ వల్ల ధరలు పెరిగాయి, వ్యాట్ వల్ల ప్రైజ్‌లు పెరిగిపోయాయి, వ్యాట్ వల్ల ట్యాక్స్ ఎక్కువ చేశారు అనేటువంటి అభిప్రాయం ఏదయితే కొంత మంది వినిపించారో అది కరెక్టు కాదు. ఇది కేవలం నేషనల్ కాన్‌సెన్సెస్ ప్రకారం మనం తీసుకున్నటువంటి చర్య . అంతే కాకుండా డ్రగ్స్ విషయంలో మేము మళ్లీ ఒకసారి ఎంపవర్డ్ కమిటీకి తెలియచేస్తాం . రేపు 8వ తారీఖున మీటింగ్ ఉంది, మళ్లీ ఒకసారి కొన్ని ఏవైతే పైకి ఎక్కాయో, వాటిని క్రింది లెవల్‌కు తీసుకుని రావలసిందిగా వారిని ఒప్పించడానికి ప్రయత్నం చేస్తామని నేను తెలియచేస్తున్నాను. ముఖ్యంగా నిన్ననే డ్రగ్ ట్రేడర్స్ రాష్ట్రంలో బంద్ నిర్వహించారు. ఆల్ ఇండియా బంద్ అది, కేవలం మన రాష్ట్రంలో చేసింది కాదు . అంతేకాకుండా ప్రజల యొక్క అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని వాటిని తగ్గించడానికి మేము ఎంపవర్డ్ కమిటీతో ప్రయత్నం చేస్తామని చెప్పి ఈ సభకు తెలియచేస్తున్నాను. అది ఇలా ఉంది.

ఇక హరిబాబుగారు చాల చక్కటి సలహాలు చెప్పారు. ఇది కాంప్లికేటెడ్ లా, దీంట్లో ఆఫీసర్స్‌కు చాల ట్రైనింగ్ అవసరం, ట్రైనింగ్ ఇచ్చిన తరువాత కూడ ఒక సంవత్సరం వరకు దీనిని ఒక ఎక్స్‌పరిమెంటల్‌గా అమలు చేయండని చెప్పారు. I agree. This requires a great deal of expertise in implementation and a great deal of expertise to prevent leakage of revenue, because, వాళ్ల పవర్స్ తగ్గించాం . చాల వరకు తగ్గించడం జరిగింది. సెల్ఫ్ ఎసెస్‌మెంట్ అయిపోయింది ఇప్పుడు . కాబట్టి ఎక్స్‌పరిమెంటల్‌గా ఒక యాక్ట్‌ను అమలుచేసేటటువంటి అవకాశం లేదు. కాబట్టి ఒక సంవత్సరమే కాదు, it will take two to three years. The Government of India itself is aware that it will take two to three years to stablise. ఈ ట్రైనింగ్ ఏదైతే మొదలు పెట్టామో, వారు కూడ అదే సంగతి చెప్పారు. అందులో దిగితే కాని తెలియదు లోతు ఎంత అని. ఇబ్బందులు వస్తాయి. Our Department is fully geared to meet the situation. For example, 2000 సంవత్సరం నుండి hundreds of training courses have been held. Computerisation is taking place in the entire Department . Several packages have been completed, Networking is taking place and Tax Payers Identity numbers are .going to be given. అదే విధంగా ఈ ఐడెంటిటీ నెంబర్స్ లేక "పాన్ " they are going to be given. కాబట్టి ఈ టెక్నాలజీ ఉపయోగించుకొని ఆఫీసర్ల యొక్క స్కిల్, వాళ్ల యొక్క ప్రొఫెషనలిజం పెంచితే అప్పుడే ఇది మంచిగా అమలు అవుతుందని మేము కూడ గట్టిగా నమ్ముతున్నాం . అందరి ఆఫీసర్లకు ఇప్పటికే రెండు రౌండ్లు ట్రైనింగ్ క్లాసెస్ పూర్తయ్యాయి. అదే విధంగా ట్రేడర్స్‌తో సెమినార్స్ అయ్యాయి. అదే విధంగా అకౌంట్స్ ప్రొసీజర్స్‌ను తెలుగులోనూ, ఇంగ్లీష్‌లోనూ ప్రింట్ చేసి ప్రతి డీలర్‌కు కూడ అందించడం జరిగింది. But that is not over. It is a continuing process and this process will be continued. Perhaps with the experience of implementation, we will be in a position to overcome the difficulties and if any difficulty arises, మనం యాక్ట్‌లో ప్రొవిజన్ పెట్టుకున్నాం . ట్రాన్సిషనల్ డిఫకల్టీస్ అన్నీ కూడ ఉంటాయి.

అదే విధంగా ఇంకొక పాయింట్. స్టాక్స్ గురించి ఆనం వివేకానందరెడ్డి, హరిబాబు గారు కూడ మెన్షన్ చేశారు. ఒకవేళ ఈ బిల్లు 1-04-2003 నుండి , subject to President's assent, అది ఇంప్లిమెంట్ అయి, ఇప్పటికే ఏ స్టాక్ మీద అయితే ట్యాక్స్ పే చేసి ఉన్నారో వారికి ఇన్‌పుట్ క్రెడిట్ ఇవ్వడం జరుగుతుంది. చాల మంది నా దగ్గరకు కూడ వచ్చి రిప్రజెంట్ చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి రిప్రజెంటేషన్స్ ఉన్నాయి. వారు చెప్పింది ఏమిటంటే, మేము ఎప్పుడో పోయిన సంవత్సరం డిసెంబర్‌లోనో, నవంబర్‌లోనో కొన్న స్టాక్స్ ఉన్నాయి, వాటిపైన ఇప్పటికే ట్యాక్స కట్టాం, వాటి సంగతి ఏమిటి అన్నారు. ఇందులో కూడ మూడు నెలల వరకు ట్రాన్సిషనల్ రిలీఫ్ కింద ఇన్‌పుట్ క్రెడిట్ ఇవ్వడం జరిగింది. That means, 1-1-2003 నుండి ఇది ఇంప్లిమెంట్ అయ్యేవరకు ప్రస్తుతం ఉన్న స్టాక్స్ మీద ఏదయితే ట్యాక్స్ పే చేసి ఉండి ఉంటారో, ఆ ట్యాక్స్‌ను ఇన్‌పుట్ క్రెడిట్ కింద ఈ సంవత్సరం అసెస్‌మెంట్‌లో కలుపుకొంటాం . చాల మంది చెప్పారు మూడు నెలలు చాలదని. మేము అయితే మూడు నెలలు సరిపోతుందని అనుకొంటున్నాం . ఒక హార్డ్ కేసు మా నోటీసుకు వచ్చింది ముఖ్యంగా రైస్ విషయంలో . మామూలుగా ప్యాడీ రిక్రూట్‌మెంట్ అక్టోబరు, నవంబర్ నుండి జరుగుతుంది. అప్పుడు వారు పర్చేజ్ ట్యాక్స్ పే చేసి ఉంటారు. అది సీజనల్ ఐటెమ్ కాబట్టి, ఎందుకంటే, our State is so much dependent on agriculture కాబట్టి ఒక జెన్యూన్ డిఫకల్టీ వచ్చింది. కాబట్టి ఈ విషయంలో మూడు నెలలు టైమ్‌కాదు, ఆరు నెలలు వరకు పొడిగించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. అదే విధంగా చాల మంది చెప్పారు కాటేజ్ ఇండస్ట్రీస్, చిన్న, చిన్న ట్రేడర్స్, డ్వాక్రా గ్రూపులు, సెల్ఫ్ ఎంప్లాయిడ్ పర్సన్స్ ఉన్నారు. ఇంకా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కింద షాపులు పెట్టుకున్న వారు ఉన్నారు. మన రాష్ట్రంలో సెల్ఫ్ ఎంప్లాయిడ్ గ్రూప్స్ చాల ఉన్నాయి. కాబట్టి మూడు లక్షల లోపు ఎట్లాగూ ట్యాక్స్ ఉండదు. We want to protect the self-employed persons and those who come under the category of DWCRA, we do not expect that more than 3 lakhs--ఉంటుందని మేము అనుకోవడం లేదు. ఒకవేళ అటువంటివి దృష్టికి వచ్చినట్లయితే in the course of time, we will be in a position to provide sufficient relief to them.

అంతేకాకుండా, ఇండస్ట్రీయల్ ఇన్‌సెంటివ్స్ గురించి చాల మంది సభ్యులు చెప్పారు. మైసూరారెడ్డిగారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు, పార్థసారథిగారు చెప్పారు. అదే విధంగా ఇక్కడి నుండి కూడ కొంత మంది మెన్షన్ చేశారు. ఇండస్ట్రీయల్ ఇన్‌సెంటివ్స్ ఉన్నాయి. Now we are fully committed to protecting the industrial incentives already given, particularly as a matter of policy. We are talking about Industrial Policy under which not only our State but many States have given and we intend to protecting them. We are committed to protecting the incentives. Because these incentives have been given by the Government with a view to promoting industry and those incentives already given , we are committed to protecting them. Secondly, as per the decision of the national consensus, all future tax based incentives have been done away with. అన్ని రాష్ట్రాలు అడుగుతున్నాయి. ఇక ముందు ఈ ఇన్‌సెంటివ్స్ ఉండవు. అధ్యక్షా, ఇంకా నేను ఎక్కువుగా మాట్లాడుతూ ఉంటే లెక్చరర్ అంటున్నారు.....

(ఎవరు అనలేదు చెప్పండి అని కాంగ్రెస్ సభ్యులు అన్నారు )

అధ్యక్షా, ఒక్క విషయం మీ దృష్టికి తీసుకొని రాదలిచాను. ఈ రోజున తెచ్చిన ఈ బిల్లులో దగ్గర దగ్గర 40 సెక్షన్స్ పాతవే ఉన్నాయి. There is nothing new. We are only talking about 50. Out of them, 10-- అవి పనిష్‌మెంట్‌కు సంబంధించినవి. నేను చెప్పాను వీటిలో కొత్తగా పనిష్మెంట్ తేలేదు.

సా.5.00

And we have made it liberal. మిగతావి 22 కి కొత్త డెఫినిషన్సు వచ్చాయి. Value addition input credit వంటి వాటికి కొత్త డెఫినషన్సు ఇవ్వవలసి వచ్చింది.

అందరి సభ్యుల ప్రశ్నలకు జవాబు చెప్పాననుకుంటున్నాను. ముఖ్యంగా ధరల గురించి చెప్పారు. ఇన్‌పుట్ క్రెడిట్ గురించి చెప్పారు. పన్ను ఎగవేత చేయకుండా తీసుకునే చర్యల గురించి చెప్పారు. It is not possible to accommodate al the opinions. But, ఏ అపోహ లైతే సభ్యులకు ఉన్నాయో వాటిని, I have tried my level best to dispel those misgivings.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :– స్పీకర్ మేడమ్, మినిస్టరు గారిని కొన్ని అనుమానాల గురించి అడగాలి. క్లాజు 15, సబ్ క్లాజ్ 1,2,3. Power of the State Govt. to grant refund of tax... Sir, under this column it was stated that " The Government may, if it is necessary so to do in the public interest and subject to such conditions as it may impose, by a Notification, provide for grant of refund of tax paid to any person, on the purchases effected by him and specified in the said Notification." మంత్రి గారిని అడిగేది, ఈ క్లాజును అడ్డం పెట్టుకుని, Govt. may misuse xxxxxx దీనిని మీరు ఏ విధంగా చెక్ చేస్తారు? మీరనవచ్చు, విదేశీయులు కొన్నపుడు వాళ్లకి ఇచ్చే దానికోసం రిఫండ్ ఇస్తామని. మీ జవాబు నాకు తెలుసు. ఇది మిస్‌యూజ్ చేయరా? సభకు ఆ విధంగా హామీ ఇస్తారా? రాజకీయంగా గాని, మానిటరింగ్ గా గాని మిస్‌యూజ్ చేయబోమని చెప్పండి. క్లాజ్ 15, సబ్ క్లాజ్ 1,2,3. నేను ఒకటే చదివాను. ఇంకో రెండున్నాయి. సభ సమయం సేవ్ చేద్దామని చదవలేదు. మీరు చదువుకుంటారు కదా అని. బేసిక్ విషయం, స్టేట్ గవర్నమెంట్‌కి పవర్ ఇస్తే ఎక్కడైనా డిస్క్రిషన్ ఉపయోగించి, రిఫండ్ ఇవ్వడం గురించి. మీరు ఆ క్లాజ్ అట్టే పెట్టుకున్నారు. ఈ క్లాజ్‌ని పొలిటికల్‌గాను, మానిటరింగ్ గాను మిస్‌యూజ్ చేయరని, రిఫండ్ ఇచ్చేదానికి గ్యారంటీ ఏమిటి?

అలాగే క్లాజ్ 53,54 పనిష్మెంట్ క్లాజెస్. మీరు యూనివర్సల్ చట్టం అని, కేంద్రం వద్ద సమావేశంలో అందరం అంగీకరించామని, ప్రతి రాష్ట్రంలోనూ ఇదే విధంగా యూనిఫాంగా ఉందని అన్నారు. నా వద్ద కర్ణాటకకు సంబంధించి సమాచారం ఉంది. వాళ్లు కూడా రంగు రంగుల బుక్ వేశారు. ఎవరు నేర్పిన జబ్బో గానీ, అన్ని రాష్ట్రాలకు ఇది అంటుకుంది. వాళ్ల నమూనా బిల్లులో penalties relating to Registration. మీరు పీనల్ సెక్షను పెట్టారు. దీనికి సంబంధించిన విషయంలో వాళ్లు కాంపౌండింగ్ ఫైన్ పెట్టారు. Penalty relating to returns. అక్కడ పీనల్ సెక్షను లేదు. మీరు పీనల్ సెక్షను పెట్టారు. Penalties in relation to unauthorized collection of taxes. కర్ణాటక ముసాయిదా బిల్లులో పీనల్ సెక్షను లేదు. Penalties relating to keeping of records. ఇక్కడ కూడా ఇంప్రిజన్‌మెంట్ లేదు. కాంపౌండింగ్ మాత్రమే పెట్టారు. మీరు మాత్రం చాలా ఇబ్బందికరమైన క్లాజు పెట్టారు. మీ ముసాయిదా బిల్లులో 62 లో చూడండి. క్లాజ్ 62 సబ్ క్లాజ్ 2 బి. " an answer to a question asked of a person by any authority prescribed or statement made to another person with the knowledge that it would be conveyed to any authority prescribed under the Act." అంటే ఎవరితోనైనా మాట్లాడినా, మీ అధికారులతో మాట్లాడినా దాని మీద మీరు కేస్ బుక్ చేయవచ్చు. కాని ఇక్కడ అటువంటిది లేదు. Penalties relating to tax invoices. క్రెడిట్ నోట్స్, డెబిట్ నోట్స్ వీటికి కూడా కాంపౌండ్ లేదు. దాదాపు 4–5 సెక్షన్సులో కాంపౌండింగ్ లేదు. మీరైతే ఇంప్రిజన్‌మెంట్ పెట్టారు. భయాందోళనలు ఉన్నాయని అంటున్నారు. కాని కర్ణాటక మన పక్కనే ఉన్న రాష్ట్రం. అన్ని రాష్ట్రాలలో ఏ పరిస్థితి ఉందో నాకు తెలియదు. ఇక్కడ ఏమీ లేదని అంటూ యూనిఫాం అన్నారు. కావాలంటే వారి ముసాయిదా బిల్లు మీకు పంపిస్తాను. మీరు కావాలంటే తెప్పించుకోగలరులెండి. మా బుక్స్‌తో మీకు ఏం అవసరం?

మీరు చెప్పారు, లైఫ్ సేవింగ్ డ్రగ్స్ ఎగ్జంప్షన్ గురించి. దీనికి 12.5 శాతం పెట్టారు. ఎక్కువ భాగం బల్క్ డ్రగ్స్ మన రాష్ట్రంలో తయారవుతాయి. కాని ఫినిష్డ్ గూడ్స్ మహరాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుంచి వస్తాయి. అది టోటల్‌గా చూసుకుంటే 15

శాతం నుంచి 17 శాతం  పెరుగుతాయి.  కాని నేను విన్నంతవరకూ కొన్ని రాష్ట్రాలలో లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌కి మాత్రం పూర్తి ఎగ్జంప్షన్ ఇచ్చారు.  ఆర్డినరీ డ్రగ్స్‌కి 4 శాతం పెట్టారు కొన్ని రాష్ట్రాలలో.  I may be correct or wrong.  Please check up.  సామాన్య జనానికి ఎప్పుడో జ్వరం వస్తుంది, మందులు ఎప్పుడో వాడతారని కాదు.  ప్రతి కుటుంబంలో ఎవరో ఒకరు హాస్పటల్సుకి పోక తప్పడం లేదు.  మందులు నిత్యావసర వస్తువులయ్యాయి ఈనాడు.  ప్రభుత్వ దవాఖానాకు పోదామంటే అవి పని చేయడం లేదు.  కార్పొరేట్ సెక్టారుకు పోవాల్సిందే. ప్రభుత్వ దవాఖానాలలో యూజర్ ఛార్జీలు వేస్తున్నారు.  కాని మందుల మీద చాలా పెద్ద భారం వేశారు.  కాబట్టి లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌ను ఎగ్జెంప్ట్ చేసి, ఆర్డినరీ డ్రగ్సుకు 4 శాతంకి తగ్గిస్తారా?  ఇన్‌పుట్స్ రిబేట్ లేని రామెటీరియల్స్ కొన్ని ఉన్నాయని అన్నారు.  మీ బిల్లులో ఉంది.  ఏదైనా ఒక ఫ్యాక్టరీ ఈ ఇన్‌పుట్స్‌లో రిబేట్ లేని రామెటీరియల్స్ తయారు చేసినపుడు వారికి ఇతర దేశాలకు అనగా నేపాల్ వంటి వాటికి ఎక్స్‌పోర్టు చేసినపుడు రిబేట్ ఇస్తారు.  కాని మన రాష్ట్రంలోనే ఇంకోచోటుకి ఇక్కడ ఉత్పత్తి అయిన మీరు పెట్టిన  ఐటెమ్సు, ఒక బ్రాంచికి ట్రాన్స్‌ఫర్ చేసినపుడు సబ్సిడీ ఇవ్వబోమంటున్నారు.  ఇది పరిశ్రమలకు నష్టం కాదా?   ఇతర రాష్ట్రాలలో ఈ విధంగా లేదు కదా?  మన రాష్ట్రంలో ముడి సరుకులు ఉత్పత్తి చేసే పరిశ్రమలు ఉన్నాయి.  మరి మీరు పరిశ్రమలను ప్రోత్సహించాలంటున్నారు.

సా.  5 . 10

కొత్తది ఇబ్బందికరంగా ఉన్నప్పుడు దీనిని మళ్లీ సవరిస్తారా ?  ఈ క్లాజ్  మన పరిశ్రమలకు దెబ్బ తగులుతుంది . ఎంప్లాయమెంట్ తగ్గిపోతుంది .  బ్రాంచి ట్రాన్స్‌ఫర్ లేనప్పుడు  ఇతరదేశాలకు  ఇచ్చినవి  ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు .  ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి  బ్రాంచి ట్రాన్స్‌ఫర్ ఇవ్వకపోవడం చాలా అన్యాయంగా ఉంది .  ఈ క్లాజు సవరిస్తారా  ? రివెంజ్ మోషన్ ఎందుకు ఇవ్వాలని  అఫీషియల్  మోషన్‌లో వచ్చి అడుగుతున్నాము .  వర్క్ కంట్రాక్టు, కోర్టు రిలీజ్ కంట్రాక్టు వీటికి 12 . 5 పర్సంట్ పెట్టారు .  గతంలో  ఎపిజిఎస్‌టి 5 శాతం  ఉంటే  ఇటీవల 8 శాతం చేశారు .  ఇన్‌పుట్ ట్యాక్స్ రిబేట్  పెద్దగా రాదు . ఇందులో  రిబేట్ ఇచ్చే రా మెటీరియల్ లేదు కాబట్టి  హోటల్ ఇండస్ట్రీ  మన రాష్ట్రంలో  మంచి పరిశ్రమ .  మంచి ఉపాధి . వినియోగదారులు కూడా  ఎక్కువ శాతం ఉన్నారు . మనం  ఇతర గ్రామానికి  వెళితే హోటల్‌కు వెళ్లడం తప్పదు కాబట్టి  ఇది ఎంతోమందికి ఉపయోగపడుతుంది .  హోటల్ దరలు పెరిగే అవకాశం  ఉంది కాబట్టి 12 . 5 నుండి రిబేట్  ఇస్తారా ?  మేరే చెప్పారు .  సిఎస్‌టి  4 శాతం నుండి 2 శాతానికి తగ్గిస్తామని  కేంద్రం హామీ ఇచ్చారు .  తగ్గిస్తే బాగుంటుందని మేము ఆలోచిస్తున్నాము .  మన రాష్ట్రానికి ఎక్కువ గా వచ్చే  వినియోగ వస్తువులు  మన రాష్ట్రంలో తయారుకావు .  మనకు  బల్క్ డ్రగ్స్, సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయి .  ఆంధ్ర రాష్ట్రంలో ఉండే ప్రజలు వాడే వస్తువులు ఉదయం నుండి సాయంత్రం  వరకు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నవే .  సిఎస్‌టి వేసినపుడు మీకు తెలియంది  కాదు .  సిఎస్‌టి ఎవరు విధిస్తారో  వారికే వెళుతుంది . మన రాష్ట్రానికి వచ్చే లాభం లేదు .  సిఎస్‌టి  2 పర్సంట్ పెట్టి తసివేయడానికి వ్యాట్ పెట్టారు .  మళ్లీ కేంద్రం 2 పర్సంట్ రిబేట్ ఇచ్చి  మాకు సబ్సిడీ ఇస్తామని అంటున్నారు .  సిఎస్‌టి 2 శాతం ఉన్నప్పుడు  ఇది అదనపు భారంగా  వినియోగదారుడి మీద పడుతుంది కాబట్టి  మంత్రుల సమావేశంలో  దీనిపై  జీరో పర్సంట్‌కు పట్టుబడతారా ? జీరో పర్సంట్  వేయడం వలన వ్యాట్‌కు ఉపయోగం ఉంటుంది .  లేకపోతే రెండు సంవత్సరాల నుండి  ఇంత ఎక్సర్‌సైజ్ చేసి  ఎక్స్‌ట్రా డ్యూటీ  పడడం తప్ప సిఎస్‌టి  2 శాతం  ఉండడంతో దీని ఉపయోగం దెబ్బ తింటుంది .  వ్యాట్ తెచ్చి ఉపయోగం లేదు .  నిరర్థకం కాబట్టి  కొండను త్రవ్వి ఎలుకను  పట్టినట్లు అవుతుంది .  ఈ వ్యాట్ రిఫాంస్  ఏమన్నా అంటే మీ మన్‌మోహన్‌సింగ్‌గారు  పెట్టారో మీకు తెలియదా ? మీ దగ్గర రికార్డులు లేవు .  యధాతథంగా  ఈ ప్రతిపాదన  ఆ సమావేశంలో పెడితే కేంద్రప్రభుత్వం గానీ మీ భుజస్కంధాల మీద నడుస్తున్న ప్రభుత్వం  మీరు ఏమిచెబుతున్నారో మీకు తెలియదా ?  ఆ రోజు  మీటింగ్‌లో పెట్టిన  ఎజెండా లో సభముందు పెడుతూ, మన్‌మోహన్ సింగ్‌గారు  పెట్టారు కాబట్టి  మేము  సపోర్టు చేస్తామని చెప్పారు దానికి అవకాశం ఉంది .  మన్‌మోహన్ సింగ్‌గారు పెట్టారు కాబట్టి  మీరు సపోర్టు చేయండి  అంటే  ఇవన్నీ చాలా వున్నాయి .  ప్రాక్టికల్‌గా పోయేప్పుడు ఎన్ని వుంటాయో నాకు తెలియదు .  ఇంకొక విషయం  డిజిల్, పెట్రోలు  ఇన్‌ప్లేషన్ ప్రైసెస్  ఎస్కలేషన్  ఇతర రాష్ట్రాలలో ఏమి పెట్టారో మాకు తెలియదు .  ఏ రాష్ట్ర అభిప్రాయం ప్రకారం అక్కడ  వుండవచ్చు అనుకున్నారు .  ఇతర రాష్ట్రాలు పెట్టారు, మేము

పెట్టాము అని కాకుండా పెట్రోలు మీద 33 శాతం, డిజిల్ మీద 22 శాతం ఎక్కువ ఉంది . దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము . దీనిని వ్యాట్‌లోకి తెస్తున్నారా ? మందుల విషయంలో వ్యతిరేకిస్తున్నాము . ఈ పాయింట్లపై మాకు అభ్యంతరం ఉంది . టెక్స్‌టైల్స్, షుగర్, టొబాకో ఉంది . దీనిని వ్యాట్‌లోకి తెస్తున్నారా ? ఇది పెరుగుతుందా, తరుగుతుందా సభ సందేహ నివృత్తి చేయాలని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారికి నిన్న చాలా విషయాలు చెప్పాము . మంత్రిగారు వారి ఆలోచనతో వారు ఉన్నారు కాబట్టి ఇది చెప్పారు . అయినాసరే మంత్రిగారిని స్పెసిఫిక్‌గా ఒక విషయం అడగదలచుకుంది నేత కార్మికులకు సంబంధించింది . అలంకాలీ అద్దకం పరిశ్రమపై పై ఎక్సైజ్ సుంకం వ్యాట్ ట్యాక్స్ రద్దు చేయకపోవడం వలన నష్టం రాబోతున్నది . దీనిని ఎగ్జంప్ట్ చేయండి . దీనిని ఎవరు వాడుతారో దయచేసి చూడండి . దీనిని కూడా వదలము అనే ఆలోచన ఉంటే ఎలా బ్యాలెన్స్ చేస్తారో చూడండి . అద్దకం పరిశ్రమకు సంబంధించిన వారు చెబుతున్నారు, భయపడుతున్నారు . 22 . 5 శాతం ఎక్సైజ్ వ్యాట్ ట్యాక్స్ భారం పడుతుందని వారి ఆలోచన . స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది . అన్ని రాష్ట్రాల గురించి చెప్పారు . ఎటికేట్ ట్రేడ్ పబ్లిక్ నేను అనేది వ్యాట్‌కు సంబంధించిన విషయంలో వారి అవసరాలు, పరిధినిబట్టి వారికి వస్తున్న ఇబ్బందులను బట్టి సరిచేసుకుంటున్నారు . మన స్పెసిఫిక్‌గా చెబుతున్నాము . అగ్రికల్చర్ ఇన్‌పుట్స్‌కు కొంత తగ్గింది అన్నారు . షెడ్యూలు 4 లో చెప్పిన 46 వున్నాయి . పెరిగాయి, పెరగబోతున్నాయి ఇచ్చినవాటిలో వ్యాట్‌లోకి రావడం వలన ఏమి పెరగబోతున్నాయో కంపేర్ చేసి చెబితే బాగుంటుంది . చివరగా నేను చెప్పేది నిన్న మొన్న పౌల్ట్రీ మెడికల్ నీడ్స్ మాన్యుయల్ పెరిగిపోతుంది, వ్యాట్ క్రిందకు వచ్చి నష్టపోతున్నాము అంటున్నారు . ఇప్పటికే మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు పౌల్ట్రీ నీడ్స్ మీద పెడితే మూతపడే ప్రమాదం ఉంది . దీనిపై మరొకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది . భేషజాలకు పోయి అందరూ పోతున్నారు మనం పోతాము అంటే, మన అవసరాలను బట్టి చూడాలని తమరిని కోరుతున్నాను .

SRI N. UTTAM KUMAR REDDY : Madam Speaker, I wish to seek clarifications from the Hon'ble Minister regarding building activity and contract related works. In VAT tax a rate of 12.5% has been imposed on materials such as sand etc. Usually, no bills will be issued in rural areas for sand and other input materials such as bricks etc. How do the contractor get input tax paid on such things ? Inspite of 12.5% I would request the Government, through you to reduce it to 4%, so that we can put the sand and material dealers under VAT Registration.

Madam, secondly, I would like to draw the attention of the Minister to Sub-Clause 7 of Section 4, which states that " Subject to such conditions as may be prescribed, a dealer executing works contract may opt to pay tax by way of composition, a tax at the rate of 12.5% on such portion of value of the consideration received or receivable as may be prescribed. "

సా.5.20

It is not clear. What is the meaning of such proportion of consideration? This is not defined. I request the Hon'ble Minister to give clarification on this. Earlier, under the composition scheme, the builders used to pay Rs.4/- per square feet. However, in V.A.T., it is totally silent. I request the Hon'ble Minister to also clarify this.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఈ చట్టం కొత్తది కాబట్టి చాలా మందికి కన్‌ఫ్యూజింగ్‌గా వుంది కాబట్టి, ఈ విషయంలో చాలా అసోసియేషన్స్ వారు ఈ యాక్ట్ ఇంప్లిమెంటేషన్ ఏ రకంగా జరుగుతుందని రకరకాలైన అనుమానాలతో వున్నారు కాబట్టి, నిన్న మా హరిబాబుగారు చెప్పినట్లుగా 6 నెలలు కాని, ఒక సంవత్సర కాలంపాటు కాని వారిని ఎడ్యుకేట్ చేసి, పర్స్యూ చేసే ప్రయత్నం చేయండి కాని వారిని పనిష్ చేసే పద్ధతిలో చేయకూడదని, లీనియంట్ వ్యూ తీసుకోమని కోరుతున్నాను. ఆల్

ఇండియా లెవెల్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ వారు మమ్మల్ని ముందర ఎడ్యుకేట్ చేయండనే పద్ధతిలో చెప్పారు. ఆ రకమైన హామీని ఏమైనా మంత్రిగారు ఇస్తారా ?

ఇక ఫుడ్ గ్రెయిన్స్ విషయంలో ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ లేదని అసోసియేషన్స్ వారు చెబుతున్నారు కాబట్టి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ఇచ్చే విధంగా ఆలోచన చేస్తారా ? టర్నోవర్ టాక్స్ విషయానికి వచ్చేసరికి నిన్న 1, 2 అసోసియేషన్స్ వారు మా దగ్గరకు వచ్చారు. ఇంతకు ముందు 10 శాతం టాక్స్ వుండేది, ఇప్పుడు దానిని 12.5 శాతం చేసారు, ఆ విధంగా పెంచిన 2.5 టాక్స్ కట్టడానికి సిద్ధంగా వున్నాము, మళ్లీ టర్నోవర్ టాక్స్ పద్ధతి మీద మరొక 1.5 శాతం టాక్స్ పెట్టారు. ఆ రకంగా మొత్తం 14 శాతం అవుతుంది, ఆ తరువాత ఇంకొక రకమైన టాక్స్ అని అందులోనే వుంది, ఆ రకంగా మొత్తం 17 శాతం అవుతుందని నాకు రిప్రజంటేషన్ ఇచ్చారు.

17 % ఎట్లా అవుతుందంటే, ఆఫీసర్స్ చెబుతున్నారు, అందరూ చెబుతున్నారు కాబట్టి ఇందులో క్లారిటీ లేదని చెప్పారు. ఈ బిల్ వల్ల మనకు లాభం జరుగుతుందని స్పష్టంగా కనిపిస్తుంది. ఇవన్నీ జరిగినపుడు టాక్స్ తగ్గుతుందని, కొన్నిటిమీద మార్జినల్‌గా పెరుగుతుందని చెబుతున్నారు. అది వాస్తవంగా జరిగినట్లయితే మన టాక్స్ సిస్టమ్ చాలా డెఫిసిట్‌లోకి పోవాలి. అందుచేత నిజంగా మనకు అంత ఆదాయం తగ్గుతుందా ? మనకు రు.400 కోట్ల నుంచి 500 కోట్ల వరకూ తగ్గుతుంది, సి.ఎస్.టి. ద్వారా కంపెన్సేట్ చేస్తామని చెప్పారు. అదే కాకుండా మిగతా విషయాలలో కూడా మీరు చెప్పే ప్రకారం టాక్స్ తగ్గిస్తున్నామని చెబుతున్నారు కాబట్టి టోటల్ రెవిన్యూ తగ్గే అవకాశం వుందా ? పెరిగితే ఏ రకంగా పెరుగుతుంది ? అది కూడా చెప్పాలి. అన్నిటికంటే ఇంపార్టెంట్ అయిన విషయం, హెరాస్‌మెంట్ విషయంలో నెక్స్ట్ వన్ ఇయర్ ప్రొబేషనరీ పీరియడ్ అనుకుని వారిని ఎడ్యుకేట్ చేస్తూ, పనిష్‌మెంట్ లేకుండా వుండడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కొన్ని విషయాలను క్లారిఫై చేయాలని కోరుతున్నాను. క్లోజింగ్ స్టాక్స్ విషయంలో తమిళనాడు రాష్ట్రం దాదాపు 2 ఇయర్స్ ఇచ్చింది. మనకు తెలుసు అది. డిక్లరేషన్ ఇవ్వడానికి కూడా మీరు 10 డేస్ టైమ్ ఇచ్చారు. ఏప్రిల్ 10 వ తేదీ అనే విధంగా కాకుండా డిక్లరేషన్‌కు ఇంకా ఎక్కువ టైమ్ కావాలి. ముఖ్యంగా ఆటోమొబైల్ ఇండస్ట్రీలో విడిభాగాలను కౌంట్ చేసి డిక్లరేషన్ ఇవ్వాలంటే, అది సామాన్యమైన పని కాదు. అట్లాగే మెడిసిన్స్ విషయంలో హెల్త్ సేవింగ్ డ్రగ్స్ అనో, ఇంకొకటనో కాదు, మొత్తం డ్రగ్స్ మీద దాదాపు 14.5% హోల్‌సేలర్ దగ్గర పడితే, రిటైలర్ దగ్గరకు వచ్చేసరికి మళ్లీ 3% యాడ్ అవుతుంది. అదే విధంగా రా మెటీరియల్ ప్రాసెస్, ఇవన్నీ కలుపుకుంటే ఎక్సెస్ టాక్స్ 35 % పడుతుందని మనకు అర్థమవుతోంది. మొత్తం ఇంచుమించు 50 % టాక్సెస్ పోతున్నాయి.

ఈ విధంగా 50 % టాక్సెస్ పోతున్న విషయంలో అన్నిటినీ పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఒక్కొక్క మందు మీద ఖచ్చితంగా 50 % టాక్స్ పోతుంది. అటువంటప్పుడు సామాన్య, మధ్య తరగతి వారికి ఇది ఏ విధంగా లాభిస్తుంది ? మీరు ప్రచురించిన దాంట్లో 'మినహాయించబడిన సరుకుల ముసాయిదా జాబితా' అని చెప్పారు. 35 ఐటెమ్స్‌కు మీరు మినహాయింపు ఇచ్చారు. 'వరి ధాన్యం, బియ్యం, గోధుమల' మినహాయింపు అన్నారు. అంటే దీంట్లోంచి మినహాయించబడుతుందా లేక టాక్స్ లోంచి మినహాయించబడుతుందా అనేది చెప్పాలి. అట్లాగే 'మానవ రక్తం, రక్తం ప్లాస్మా' – ఈ రెండింటికీ కూడా 'వ్యాట్' ఇంప్లిమెంట్ అయితే కమర్షియల్ దోమలకూ, మునిసిపల్ దోమలకూ కూడా కరువు అయిపోతుంది. అట్లాగే ఐటమ్ 26లో 'వీర్యం, శుక్లం' – వీటికి టాక్స్ ఎగ్జెంప్షన్ ఏమిటి ? ఏదో కౌంటింగ్ కోసం పెట్టినట్లుగా వుంది కాని, 'వీర్యం, శుక్లం' – వీటికి టాక్స్ ఎగ్జెంప్షన్ ఏమిటి ?

'కల్లు, నీరా, నాటు సారా' అన్నారు. ఇది చూస్తే ఎవరికైనా గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లుగా వుంటుంది. అసలు సారా లేదని చెబుతుంటే, 'నాటుసారా' ఎక్కడుంది ? 'నాటుసారా'ను ఓన్‌గా మ్యాన్యుఫాక్చర్ చేసేటట్లు ఏమైనా అవకాశం కల్పిస్తారా ? ఈ 33 సబ్జెక్ట్స్‌లోంచి నేను ఒక్కదానికోసం వెతికాను. మందుల విషయానికి సంబంధించి 50% టాక్స్ విధిస్తే, కన్‌జూమర్‌కు ముఖ్యమైనది, 34వ ఐటమ్‌గా 'ఎండ్రిన్' కు ఎగ్జెంప్షన్ ఇచ్చేస్తే అదే కొంత ఉపయోగపడుతుంది.

మందుల విషయానికి సంబంధించి 50% టాక్స్ విధిస్తే, ఇది ఎంతవరకూ సమంజసం ? ఎట్లాగూ గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఫ్రీ మెడికల్ ఎయిడ్ ఇవ్వలేకపోతున్నాము. అక్కడ కూడా మనం యూజర్ ఛార్జెస్ వసూలు చేస్తున్నాము. అక్కడ ఇచ్చే మందులు గుంటూరు మందులే. గుంటూరు మందుల గురించి మనకూ, లోకానికీ తెలుసు, అవి వేసుకునే వారికి తెలుసు. కాబట్టి వీటి మీద మంత్రిగారు క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె.విజయ రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరా రెడ్డిగారు కర్నాటక విషయం చెప్పారు. కర్నాటకలో కూడా కొన్ని ఇంప్రిజన్‌మెంట్స్ వున్నాయి. అయితే మిగతా రాష్ట్రాల వివరాలు కూడా నా దగ్గర వున్నాయి. వారు కొన్నికొన్నిటికి పెట్టుకోలేదు. It is a fact. కాని ముఖ్యమైన అఫెన్సెస్‌కు వారు కూడా పెట్టారు. రెండోది, దానికి అనుబంధ ప్రశ్న, 65లో ఎక్సెప్ట్ అసాల్ట్, మిగతా అన్ని అఫెన్సెస్ కాంపౌండబుల్. ఒక్క అసాల్ట్, తరువాత అబ్‌స్ట్రక్షన్, ఫోర్జరీ, ఇవి తప్ప మిగతా అన్ని అఫెన్సెస్‌నూ సబ్‌సీక్వెంట్ సెక్షన్స్‌లో చూస్తే, అన్ని అఫెన్సెస్ కాంపౌండబుల్. No body will be straight away sent to jail. అది క్లారిటీ ఇస్తున్నాను. అది ఏ ఒక్క సెక్షన్‌కు విరుద్ధంగా అర్థం వచ్చేటట్లుగా వున్నా, I do not stand on prestige. అటువంటిది ఏమైనా వుంటే సవరించుకుంటాము. అటువంటిది ఏమీ లేదు. Almost all the offences are compoundable with fine or penalty or taxes.

తరువాత టాక్స్ రేట్లు కూడా తగ్గించాము. పెనాల్టీ రేట్లు ఇప్పుడు వున్న దాని కంటే తగ్గించాము. నాకు వున్న ఇబ్బంది ఏమిటంటే, సభ్యులు ఒకవైపున మీరు గట్టిగా వుండండి అంటారు. మరొక వైపున మరీ ఎక్కువగా వున్నాయని అంటున్నారు. కాబట్టి ఈ రెండు అభిప్రాయాల మధ్యలో ప్రభుత్వం బ్యాలెన్స్ చేసింది. I have got the details of punishments and other provisions of V.A.T., which are existing in other states. మనది, కర్నాటకది, అన్నిటికంటే సరళంగా వుంది. అదే విధంగా ఎర్లియర్ ఎగ్జెంప్షన్స్ ఇచ్చినటువంటివి, ఇప్పుడు డిజర్వింగ్ కేసెస్‌కే రిఫండ్ వస్తుంది. రెండేళ్ల తరువాత అతని ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ అంతా అయిపోయి ఇంక మనం ఇవ్వవలసిన డబ్బు డిజర్వింగ్ కేసెస్‌లో తప్పకుండా రిఫండ్ చేస్తాము.
సా.5.30

అలాగే నిన్న వీరుచెప్పారు. కర్ణాటకలో ఉందన్నారు. ఆ ఒక్క ఇంప్రిజన్‌మెంట్ కూడా రద్దు చేశారు. కాబట్టి it is difficult to strike a line about the punishments and other things. తరువాత ప్రాసిక్యూషన్ గురించి సెక్షన్ 65 provides composition. As per Section 77, now the Commissioner alone has to permit. Prior sanction of Commissioner is needed. ఇంతకు ముందు డెప్యూటీ కమీషనర్ ఉన్న యాక్ట్‌లో sanction is necessary for prosecuting any body. అలాగే failure to register and collecting taxes, bogus taxes, invoices and assault on officers. ఈ మూడు తప్ప మిగతా అన్నీ కూడా కాంపౌండబుల్. Branch transfers and consignments, in which the taxes are paid to other states. మన రాష్ట్రంలో మనం ట్యాక్స్ కడితేనే the question of input tax arises. బయట రాష్ట్రంలో సి.ఎస్.టి ఉన్నందువల్ల we cannot give rebate for taxes paid to other states. We can give rebate to taxes that are paid to our state. It is the position with every body. మనం ఒక్కరం కాదు. అందరూ రిడక్షన్ ఆఫ్ సి.ఎస్.టి అన్నారు. నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నేను ముందే చెప్పాను. వ్యాట్‌కి సి.ఎస్.టి. కొంచెం ఇన్‌కంపాటబిలిటి ఉంది. అన్ని రాష్ట్రాల అభిప్రాయము ఇదే. దీని గురించి ఎంపవర్డ్ కమిటి తప్పకుండా సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి ఒక సొల్యూషన్‌కి

వస్తుంది. ఇప్పటికి ట్యాక్స్ తగ్గించారు. We hope that eventually C.S.T., may be removed. Our effort will be towards that end. తరువాత ఎక్స్‌పోర్ట్స్ ట్యాక్స్ ఫ్రీ ఉన్నాయి. ఇన్‌పుట్ రిబేట్ వారికి ఇస్తున్నాము. ఇందులో ఎక్స్‌పోర్ట్ కాకుండా ఇక్కడ నుండి ఇంకొకరికి అమ్మి అతను ఇంకొకరికి ఎక్స్‌పోర్ట్ చేసినా వారికి కూడా ఇన్‌పుట్ రిబేట్ వస్తుంది. సమస్య లేదు. లోకల్ సేల్స్, ఇంటర్‌స్టేట్ సేల్స్ ఇప్పుడూ టాక్సబుల్. మన భారతదేశంలో కన్‌జ్యూమ్ అయ్యే ఆర్టికల్స్ they are taxable as per the rate applicable. Whatever is going outside either directly or indirectly they will get tax input. కర్ణాటకలో పనిష్‌మెంట్ గురించి ఇంతకు ముందే చెప్పాను. మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. మినిమం పిరియడ్ 15 రోజులు పెట్టారు. మనము పెట్టలేదు. In some areas they are more liberal and in some areas they are stringent than us. నర్సింహయ్యగారు హ్యాండ్‌లూమ్స్ గురించి అడిగారు. దాని మీద ఏమీ లేదు. ఇప్పుడు టాక్స్ లేదు. We are awaiting the decision of the Government of India. ఏ.ఇ.డి. ఐటెమ్స్ క్రిందకు వస్తాయి. అయినా కూడా హ్యాండ్‌లూమ్స్‌కి లేదు. వారు చెప్పింది కళంకారి హ్యాండ్‌లూమ్స్. మిల్లులో చేసిన దుస్తుల మీద అర్థకం. అది ఏ.ఇ.డి. ఐటెమ్ క్రిందకు వస్తుంది. As of now, there is no sales tax. As of now, the Government of India has not yet withdrawn the Additional Excise Duty of 11% or 12% on textiles. మనం ట్యాక్స్ చేసుకోవచ్చుఅనే విషయం ఇంకా పెండింగ్‌లో ఉంది. ఇప్పటికిప్పుడు ట్యాక్స్ లేదు. రేపు వ్యాట్ వచ్చినా, దాని మీద వెంటనే ఉండకపోవచ్చు. ఇది కేంద్ర ప్రభుత్వ డిసీషన్ మీద ఆధారపడి ఉంటుంది. అది కూడా we should be allowed to tax, provided they should also be allowed to reduce the Additional Excise Duty. వారు అన్నట్లు, అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ, మరియు సేల్స్ ట్యాక్స్ కలిపితే కష్టపడే మాట వాస్తవం. ఇంతవరకూ వాటి మీద ట్యాక్స్ విధించే ప్రపోజల్ లేదు. కేంద్ర ప్రభుత్వం దగ్గర క్లియర్ అయిన తరువాత తేలుతుంది. దాని గురించి ఆందోళన అవసరం లేదు. టొబాకో గురించి అడిగారు. అది కూడా ఏ.ఇ.డి ఐటెం క్రిందకు వస్తుంది. దీనికి లేదు. కేంద్ర ప్రభుత్వం డిసైడ చేసిన తరువాత మనం డిసైడ్ చేయాలి. ఆర్గానిక్ మాన్యూర్ అన్నారు. దానికి ట్యాక్స్ లేదు. ఉత్తమ్‌కుమార్‌గారు asked about the works contract. They are taxed at two times. Two times they are taxed viz., once in purchases and once during incorporation. Under V.A.T., the purchases are completely rebatable. The composition scheme is more attractive, where 10% of the contract value is taxable. Earlier the T.D.S. was 4% and under V.A.T., the T.D.S., is only 1%. In case of apartments and building constructions Rs.6-00 per square feet in corporation areas and in case of constructions in other areas, it is Rs.4-00 per square feet.

ఇంద్రసేనారెడ్డిగారు అడిగారు. No dealer will pay V.A.T., and T.O.T. The dealer will pay V.A.T., on value addition portions only. రెండు చేయడు. ఒకటే చేస్తాడు. కాబట్టి అన్నీ కలిపి ఎక్కువయ్యే ప్రశ్న ఉత్పన్నం కాదు. వివేకానందరెడ్డిగారు transitional relief గురించి చెప్పారు. ఇంతకుముందే చెప్పాను. మూడు నెలలు సరిపోవడం లేదు. ముఖ్యంగా ప్యాడి ప్రొక్యూర్‌మెంట్ గురించి చెప్పారు. అది దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 3 నెలల నుండి 6 నెలలు ఇవ్వాలని నిర్ణయం చేసిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. తరువాత వారు 6 ఇన్‌స్టాల్‌మెంట్స్ జూలై మొదటి నుండి అన్నారు. The national consensus is to give twelve installments. In Andhra Pradesh the refund is given in six months, which is an improvement over national consensus. అదేవిధంగా other than rice and wheat, which are taxable; coarse grain other than rice. ఆ మినహాయింపు చదివారు. తరువాత ఎరక్ గురించి చెప్పారు. ఆ లిస్ట్‌ని అలాగే రీప్రొడ్యూజ్ చేశాము. నేషనల్ కాన్‌సెన్సెస్ కొన్ని రాష్ట్రాలలో ఎరక్ ఉంది. అక్కడ పర్మిషన్ ఉంది. మన దగ్గర లేదు. కాబట్టి ట్యాక్స్ ప్రశ్న ఉత్పన్నం కాదు. మిగతా రాష్ట్రాలలో ఉంది. కాబట్టి ఆ లిస్ట్ అలాగే పెట్టడం జరిగింది. దానికి ట్రాన్స్‌లేషన్ నాట్‌సారాఅని వచ్చింది. అలా కాదు. సారాఅని రాయాలి. It is a translation mistake. అన్‌నెసనరీగా నాట్‌అని వచ్చింది. Since the court language is english, the english version is more correct. It would not apply to our state. It is not there and there is no question of applying it to our state. మాకు అభిప్రాయం లేదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మొత్తం మీద ఈ వ్యాట్‌లో పీనల్ సెక్షన్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. ఛాన్స్ దొరికితే జైళ్లలో వేసే కార్యక్రమానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ పీనల్ సెక్షన్‌కి నిరసనగా, లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌కి పూర్తిగా ఎగ్జెంషన్ ఇవ్వకపోవడానికి నిరసనగా, ఆర్డినరి డ్రగ్స్‌కి 4 శాతం కన్నా ఎక్కువ ఉండకుండా ఉండాలి, అది చేయకపోవడానికి నిరసన తెలుపుతున్నాము. చాలా బీదవారు వారి బ్రతుకే ఆధారమయిన ఇసుక, మెటల్, ఇటుకలు వీటిపైన పన్నెండున్నర శాతం వ్యాట్ విధించినందుకు నిరసనగా, హోటెల్ లీజ్ కాంట్రాక్టర్స్‌కి పన్నెండున్నర శాతం ట్యాక్స్ విధించినందుకుగాను నిరసన తెలుపుతున్నాము. ఇక డీజిల్, పెట్రోలు విషయం చూసినట్లయితే...

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడుః దాదాపు రెండున్నర సంవత్సరాలపైన నేషనల్ లెవెల్‌లో చర్చ జరిగింది. ఆర్థిక శాఖామాత్యులందరూ, తరచూ కూర్చొని చర్చ జరిపారు. దీనిలో ప్రైవేట్ ఐడియాలజి కాకుండా కామన్ ఐడియాలజితో ట్యాక్స్ రిఫార్మ్స్‌లో వ్యాట్ తీసుకురావాలనే ఉద్ధేశ్యంతో డిసీషన్ తీసుకోవడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుండి వస్తోంది. దీనిలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు సభ్యులు కొన్ని కొన్ని అబ్జక్షన్స్ చెప్పారు. వాటి మీద మనం సొంతంగా చేయడమనేది సబబయిన పని కాదు. ఒకసారి నేషనల్ కాన్‌సెన్సెస్ వచ్చిన తరువాత సభ్యులు చెప్పిన డ్రగ్స్ మీద నేషనల్ లెవెల్‌లో ఢిల్లీలో 8వ తేదీన సమావేశం ఉంది. అక్కడ దీనిని తప్పకుండా మళ్లీ టేకప్ చేస్తామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

మ.5.40

దీనిపైన వారు నిరసన చెప్పాల్సిన అవసరం లేదు. ఏకాభిప్రాయం వచ్చిన తరువాతే బిల్స్ అన్నీ భారత ప్రభుత్వం స్క్రూటినైజ్ చేసి, అవన్నీ వచ్చిన తరువాతే చేసింది. నిరసన చెపితే అభ్యంతరం లేదు. నిరసన వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని నేను అనుకొంటున్నాను. మైసూరా రెడ్డి గారు సి.ఎస్.టి. గురించి చెప్పారు. There is no doubt that CST has to go. Ultimately, there will be zero tax on CST. అందుచేత CST phased manner లో వెళ్లడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. సి.ఎస్.టి. అబ్‌రప్ట్‌గా అబాలిష్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ లాస్ వస్తుంది. దాన్ని భరించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు లేవనే ఉద్ధేశ్యంతో first phase లో hundred percent C.S.T. compensation ఇవ్వడానికి ట్యాక్స్ కూడా రెండు నుండి నాలుగు శాతం వరకు చేయడం జరిగింది. Ultimately అది ఒక విధం. First year phase out లో దీంట్లో వంద శాతం ఇస్తున్నారు. సెకండ్ ఇయర్‌లో ఎద్దైతే ఫేజ్ అవుట్‌కి వంద శాతం అట్లానే ఇస్తారు. Third year C.S.T Zero tax కి వస్తుంది. I request the whole House to have a consensus on passing of the Bill.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మంత్రి గారు మొత్తం దేశ మంతా వ్యాట్ అమలౌతోందన్న పద్ధతిలో మాట్లాడారు. మా సభ్యులు కర్నాటక రాష్ట్రానికి మన రాష్ట్రానికి ఉన్న డిఫరెన్సెస్ గురించి చాలా స్పష్టంగా చెప్పారు. I am subject to correction. కనీసం 5 రాష్ట్రాలో వ్యాట్ అమలుని వాయిదా వేసే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని వింటున్నాము. దేశం మొత్తం మీద ఏకాభిప్రాయం తీసుకురావాలన్నప్పుడు డీజిల్, పెట్రోల్‌ని వ్యాట్ పరిధిలోకి ఎందుకు తీసుకురావడం లేదు. దేశం మొత్తంలో మన రాష్ట్రంలోనే ఎక్కువ ఖరీదు ఉంది. మీకు ఎక్కడెక్కడ అవసరంగా ఉందో అక్కడ వ్యాట్ అంటున్నారు. ఎక్కడెక్కడ లేదో మీకు కావాల్సిన విధంగా చట్టాలు చేసుకొంటున్నారు. మేము national consensus కి వ్యతిరేకంగా లేము. ఈ పర్టిక్యులర్ ప్రొవిజన్‌కి వ్యతిరేకంగా మా నిరసనను కూడా తెలియజేయనీయకుండా ఉంటే ఎట్లా? సి.ఎస్.టి ని తగ్గించే కార్యక్రమాన్ని చేస్తున్నారు. అది ఎప్పుడో జీరో పర్సంట్ అవుతుందని అంటున్నారు. మీరు దీని గురించి ప్రయత్నం చేస్తామంటే మంచిదే. రాష్ట్ర ప్రజల ప్రయోజనకరంగా ఏ మంచి చేసి అమలు చేసినా మాకు అభ్యంతరం లేదు. రాష్ట్ర ప్రజలకు ఫలానా, ఫలానా విషయాల్లో నష్టం

వస్తోంది, రాష్ట్ర ప్రజలను ఎడాపెడా వాయిస్తున్నారని మేము చెప్పవద్దాండి. ఈ వాయింపు కార్యక్రమానికి మేము వ్యతిరేకం అని చెప్పవద్దా. దానికి కూడా మా గొంతు నొక్కేస్తారా?

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, రాష్ట్ర ప్రజలను ఎడాపెడా మేము వాయించడం లేదు కానీ, రాజశేఖరరెడ్డి గారు మమ్మల్ని ఎడాపెడా వాయిస్తున్నారు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- డీజీల్, పెట్రోల్‌ని వ్యాట్ పరిధిలోకి తీసుకురాండి. ఈ రెండు కమాడిటీస్‌కి సంబంధించి ట్యాక్స్ ఎక్కువగా ఉన్న విషయానికి నిరసనగా మా కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం తరపున వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, కలంకారి అద్దకం, పౌల్ట్రీ ఫీడ్స్, మెడిసెన్స్‌పై అత్యధిక భారం పడే పరిస్థితి ఉందని చెప్పడం జరిగింది. అయినా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏమి చేస్తుందా అని చూశాక చేస్తామని మంత్రి గారు చెప్పడం బాధాకరం. మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ వై.రామకృష్ణుడు :- మంత్రి గారు అన్ని పాయింట్స్ క్యాటగారికల్‌గా, క్లియర్‌గా చెప్పారు. పీనల్ ప్రొవిజన్ గురించి అందోళన వెలిబుచ్చడం జరిగింది. Initial stages లో VAT ఎప్పుడూ ఉంటుంది కాబట్టి genuine cases ఉంటే we do not invoke any penal provisions.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Value Added Sales Tax Bill, 2003 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MADAM SPEAKER: The question is:

"That Clauses 2 to 89, Schedules 1 to 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 89, Schedules 1 to 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

` SRI K. VIJAYARAMA RAO: Madam, I beg to move:

"That the Andhra Pradesh Value Added Sales Tax Bill, 2003 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Sales Tax Bill, 2003 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత వర్ణముల మరియు అనుసూచిత జాతుల కమిషన్ బిల్లు

(ఎల్.ఎ.బిల్ నెం.50/2001 )

SRI J.R. PUSHPA RAJ: Madam, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2002 be taken into consideration."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ :- మేడమ్ స్పీకర్, షెడ్యూల్డ్ కులాల వారిపైనా, షెడ్యూల్డ్ తెగలవారిపైనా అత్యాచారాలను, దౌర్జన్యాలను నిర్మూలించడానికి, అంటరానితనాన్ని రాష్ట్రం నుండి సమూలంగా నిర్మూలించే దిశగా జస్టిస్ పున్నయ్య కమీషన్ని ఏర్పాటు చేసిన సందర్భం మీకందరకూ, తెలుసు. జస్టిస్ పున్నయ్య గారు రాష్ట్ర మంతటా పర్యటించి రెండు వాల్యూమ్స్ లో రెండువేల పేజీల రిపోర్టుని రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన చేసిన 42 సిఫార్సులను యథాతథంగా ఆమోదించిన సంగతి ఈ సభ దృష్టికి తీసుకు వస్తాను. ఆయన చేసిన రికమండేషన్స్ అన్నింటిపైనా, సమగ్రమైన జి.ఓ.లు జారీ చేసి దానిని రాష్ట్ర ప్రభుత్వం నేడు అమలు చేస్తోందని తెలియజేస్తున్నాను. అందులో భాగంగా ఈ 36 రికమండేషన్స్ని ఈ రాష్ట్రంలో శాశ్వతమైన న్యాయమైన అధికారాలతో కూడుకొన్న ఎస్.సి. ఎస్.టి. కమీషన్ రాష్ట్రంలో ఉంటే బాగుంటుందని సూచించారు. ఆయన ఆశించిన మేరకు, రాష్ట్ర ప్రభుత్వం, ఈ శాసనసభలో ఈ బిల్ని ప్రవేశపెట్టిన సంగతి సభ్యుల దృష్టికి తీసుకొస్తాను. 2002వ సంవత్సరంలో ఈ సభ ఆ బిల్ని ఆమోదించి, కేంద్ర ప్రభుత్వ పరిశీలన కోసం పంపించడం జరిగింది. ఎందుకంటే, ఈ షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన అన్ని అంశాలు కానీయండి, ఎస్.సి. ఎస్.టి. కమీషన్ కానీయండి కాన్కరెంట్ లిస్ట్లో ఉండడం వల్ల కేంద్రంలో వివిధ శాఖల పరిశీలన నిమిత్తం పంపించాల్సిన అవసరం ఉంది. కాబట్టి, పంపినప్పుడు Ministry for Social Justice and empowerment, షెడ్యూల్డ్ ట్రైబ్స్కి సంబంధించిన డిపార్ట్మెంట్కి, National Commission for SC, ST కి పరిశీలన నిమిత్తం బిల్ని పంపించినప్పుడు, ఆయా శాఖలు ఈ బిల్పై కొన్ని కొన్ని సూచనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అవన్నీ సింపుల్ అమెండ్మెంట్స్. వాటన్నిటినీ కేంద్ర ప్రభుత్వం తూచా తప్పకుండా ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పుడు, అది ప్రెసిడెంట్ ఆఫ ఇండియా అసెంట్ నిమిత్తం పంపినప్పుడు, ఈ అమెండ్మెంట్స్ అన్ని బిల్లోనే ఇన్కార్పొరేట్ చేసి, అమెండెడ్ బిల్ని తిరిగి పంపించాల్సినదిగా చెప్పడం జరిగింది. దానిని పురస్కరించుకొని, రాష్ట్ర క్యాబినెట్ కూడా తీర్మానం చేసి, దీనిపైన రాష్ట్ర గవర్నర్ గారు కూడా recommends for consideration letter కూడా ఇచ్చిన సందర్భాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏవైతే అమెండ్మెంట్స్ ఉన్నాయో, వాటిని సభ పరిశీలన కోసం పెడుతున్నాము. 8 అమెండ్మెంట్స్ ఉన్నాయి. (1) ఈ ఎనాక్టింగ్ ఫార్ములా లో 53rd year కి బదులుగా 54 yearsగా పెట్టడం జరిగింది.

సా. 5.50

రెండవ అమెండ్మెంట్ యాక్టు 2002 కి బదులుగా 2003 కి పెట్టడం జరిగింది. అదే విధంగా క్లాజ్ 5-1 - ఎ లో హైకోర్టు సిటింగ్ జెడ్జ్ లేకపోతే రిటైర్డ్ జెడ్జి, లేకపోతే రిటైర్డ్ సుప్రీం కోర్టు జెడ్జ్ ఛైర్మన్గా ఉండాలని చెప్పి మనం బిల్లులో పెట్టుకుంటే ఈ రోజు వారు సూచన చేసింది ఏమంటే "A Chairman shall be an eminent person belonging to Scheduled Caste or Scheduled Tribe to be appointed by the Government" అని వారు సూచన చేయడం జరిగింది. అదే విధంగా క్లాజ్ 5-1 - బి లో ఐదుగురు సభ్యులు ఎస్సి, ఎస్టి కమిషన్లో ఉంటారని చెప్పి మనం చెబితే అందులో ఒక లేడీ మెంబర్ ఖచ్చితంగా ఉండాలని వాళ్లు సూచన చేయడం జరిగింది. అదే విధంగా ఇంతకు ముందు ఎస్సి, ఎస్టి కమిషన్ సెక్రటరీగా

డెప్యూటీ సెక్రటరీ ఉండాలని చెప్పి బిల్లులో ఉంటే , జాయింట్ సెక్రటరీ స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి అయితే బాగుంటుందని వారు అమెండ్‌మెంట్ సూచన చేయడం జరిగింది. క్లాజ్ – 8 లో దానిలో "the Chairman and members and the administrative expenses" అని సబ్‌స్టిట్యూట్ చేసి "the Chairman and members should be commensurate to

the status and dignity of the office and the administrative expenses." అని చెప్పి సబ్‌స్టిట్యూట్ చేయాలని చెప్పి, అదే విధంగా క్లాజ్ 12 లో జాతీయ స్థాయిలో ఒక ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో కూడా ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఏర్పాటు అవుతుంది. ఏదైనా ఒక అంశం మీద రెండు కమిషన్స్ ఉండి కూడా ఒకే ఒక అభిప్రాయానికి వస్తే ఫర్వాలేదు గానీ భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయినపుడు నేషనల్ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ వ్యూస్‌నే ప్రివేల్ కావాలని కూడా అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. అదే విధంగా క్లాజ్ – 13 లో ఇంతకు ముందు ఎస్‌సి, ఎస్‌టి యాన్యువల్ కమిషన్ యాన్యువల్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పిస్తే దానిని హౌస్‌లో పెట్టాలని బిల్లులో ఉంటే ఇప్పుడు ఈ అమెండ్‌మెంట్‌లో ఈ యాన్యువల్ రిపోర్టు హౌస్‌లో పెట్టేప్పుడు యాక్షన్ టేకెన్ రిపోర్టు కూడా ప్రభుత్వ పక్షంగా పెట్టాలని చెప్పి చెప్పడం జరిగింది. ఇవ్వాళ ఈ కన్సిడిరేషన్ అంతా కూడా కేవలం ఈ అమెండ్‌మెంటుకు మాత్రమే పరిమితమైంది కాబట్టి గతంలో ఏ విధంగా ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ బిల్స్‌ను ఏకగ్రీవంగా , పార్టీ రహితంగా అందరూ కూడా సమర్థించారో, అదే విధంగా సమర్థించ వలసిందిగా గౌరవ సభ్యులను కోరుతూ నేను ముగిస్తున్నాను.

MADAM SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2002 (As passed by the Legislative Assembly) be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE -5

SRI J.R. PUSHPA RAJU: Madam, I beg to move:

"That for Clauses 5 (1) (a) substitute the following:-

" (a) a Chairman shall be an eminent person belonging to Scheduled Caste or Scheduled Tribe to be appointed by the Government; and"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That for Clauses 5 (1) (a) substitute the following:-

" (a) a Chairman shall be an eminent person belonging to Scheduled Caste or Scheduled Tribe to be appointed by the Government; and"

(Pause)

The motion was adopted and Clause 5 was amended.

SRI J.R. PUSHPA RAJU: Madam, I beg to move:

"For Clause 5 (1) (b) substitute the following:-

"(b) not more than five members to be appointed by the Government from amongst persons of ability, integrity and having outstanding record of self-less service to the cause of justice for the Scheduled Castes and Scheduled

Tribes belonging to Scheduled Castes and Scheduled Tribes out of which one woman member shall be appointed by the Government."

MADAM SPEAKER: Motion moved. The question is:

"For Clause 5 (1) (b) substitute the following:-

"(b) not more than five members to be appointed by the Government from amongst persons of ability, integrity and having outstanding record of self-less service to the cause of justice for the Scheduled Castes and Scheduled Tribes belonging to Scheduled Castes and Scheduled Tribes out of which one woman member shall be appointed by the Government."

(Pause)

The motion was adopted and Clause 5 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 5, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 5, as amended, was added to the Bill.

CLAUSE 7

SRI J.R. PUSHPA RAJU: MADAM, I beg to move:

"That in Clause 7 (1) for 'Deputy Secretary' substitute 'Joint Secretary'."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That in Clause 7 (1) for 'Deputy Secretary' substitute 'Joint Secretary'."

(Pause)

The motion was adopted and Clause 7 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 7, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 7, as amended, was added to the Bill.

CLAUSE 8

SRI J.R. PUSHPA RAJU: Madam, I beg to move:

"That in Clause 8 for 'the Chairman and members and the administrative expenses' substitute 'the Chairman and members should be commensurate to the status and dignity of the office and the administrative expenses."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That in Clause 8 for 'the Chairman and members and the administrative expenses' substitute 'the Chairman and members should be commensurate to the status and dignity of the office and the administrative expenses."

(Pause)

The motion was adopted and Clause 8 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 8, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 8, as amended, was added to the Bill.

CLAUSE 12

SRI J.R. PUSHPA RAJU: Madam, I beg to move:

"That in Clause 12 after Clause (p) add the following:-

"(g) The recommendations of National Commission for Scheduled Castes and Scheduled Tribes will prevail in case of conflicting recommendations on the same issue by the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes and the National Commission for Scheduled Castes and Scheduled Tribes."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That in Clause 12 after Clause (p) add the following:-

"(g) The recommendations of National Commission for Scheduled Castes and Scheduled Tribes will prevail in case of conflicting recommendations on the same issue by the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes and the National Commission for Scheduled Castes and Scheduled Tribes."

(Pause)

The motion was adopted and Clause 12 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 12, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 12, as amended, was added to the Bill.

CLAUSE 13

SRI J.R. PUSHPA RAJU: Madam, I beg to move:

"That to Clause 13 add the following:

"along with a Memorandum explaining the action taken or proposed to be taken on its recommendations and the reasons for the non-acceptance, if any, of such recommendations."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That to Clause 13 add the following:

"along with a Memorandum explaining the action taken or proposed to be taken on its recommendations and the reasons for the non-acceptance, if any, of such recommendations."

(Pause)

The motion was adopted and Clause 13 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 13, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 13, as amended, was added to the Bill.

CLAUSE 1

SRI J.R. PUSHPA RAJU: Madam, I beg to move:

"That in Clause 1 (i) for 'Act, 2002' substitute 'Act, 2003'."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That in Clause 1 (i) for 'Act, 2002' substitute 'Act, 2003'."

(Pause)

The motion was adopted and Clause 1 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA

SRI J.R. PUSHPA RAJU: Madam, I beg to move:

"That in Enacting Formula for 'Fifty Third Year' substitute 'Fifty Fourth Year'."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That in Enacting Formula for 'Fifty Third Year' substitute 'Fifty Fourth Year'."

(Pause)

The motion was adopted and the Enacting Formula was amended.

MADAM SPEAKER: The question is:

"That Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

సా.6.00

SRI J.R.PUSHPARAJ, MINISTER FOR SOCIAL WELFARE: Madam Speaker, I beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2002 (L.A.Bill No.50 of 2001) (as passed by the Assembly) be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2002 (L.A.Bill No.50 of 2001) (as passed by the Assembly) be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

శ్రీ కాగిత వెంకటరావు: అధ్యక్షా, ఇప్పుడు ఎస్.సి., ఎస్.టి. ఎమెండు మెంటు బిల్లు పాస్ అయినది, కాంగ్రేస్ పార్టీలో 91 మందికి ఒకేఒక వివేకానందరెడ్డిగారు ఉన్నారు. ఏకైక నాయకుడు ఉన్నారు. ఎస్.సి., ఎస్.టి., బిల్లుకు ఆయన వ్యతిరేకమా, అనుకూలమా ఒకసారి చెబితే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్: కూర్చో,

## 3. 2003, కాంట్రాక్ట్ కార్మికుల (క్రమబద్ధము మరియు రద్దు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్ నెం.5/2003 )

SRI P.BABU MOHAN: Madam Speaker, I beg to move:

"That the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2003 be taken into consideration."

MADAM SPEAKER: Motion moved. Now salient features.

శ్రీ పి.బాబుమోహన్: అధ్యక్షా, ఈ కాంట్రాక్టు లేబర్ చట్టంలో చేసిన సవరణలో ముఖ్యాంశములు. ముఖ్యంగా ఈ సవరణంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని, మరీ ముఖ్యంగా కార్మికుల శ్రేయస్సును దృష్టిలో

పెట్టుకొని కార్మికుల ప్రయోజనాలకు భంగం కలగకుండా, కార్మికుల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీపడకుండా సవరణలు చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఉద్యోగావకాశాలు మెరుగుపర్చుటకు పారిశ్రామిక శాంతిని కాపాడుటకు ఈ సవరణలు చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షిస్తూ ఉత్పత్తులలో నాణ్యతను పెంచుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో దీటుగా నిలబెట్టేందుకు ఈ చట్టంలో సవరణ చేయడం జరిగింది. ఇందులో కోర్, నాన్‌కోర్ అని 2 సవరణలు చేయడం జరిగింది. కోర్ అనగా మెయిన్ యాక్టివిటిగా ఏ ఉద్దేశ్యంతో ఫ్యాక్టరీ చేయబడిందో, ప్రొడెక్టు తయారు చేయడానికి ఫ్యాక్టరీ పెట్టబడిందో, పర్మినెంటు ఉద్యోగులు, క్వాలిఫైడ్ ఉద్యోగులు, అర్హత కల్గిన వారు మాత్రమే కోర్ యాక్టివిటీలో పనిచేయాలని వున్నది. నాన్‌కోర్‌లో డిఫరెంటు క్యాటగిరీస్ ఉన్నాయి అందులో ముఖ్యంగా శానిటేషన్, ఊడ్చుట, శుభ్రము చేయుట, దుమ్ము దులుపుట , భద్రతా సేవలతో సహా కాపలా మరియు పహారా సేవలు, క్యాంటిన్ మరియు క్యాటరింగ్ సేవలు, లోడింగ్ అన్‌లోడింగ్ పనులు, అతిథి గృహములు, సివిల్ మరియు ఇతర నిర్మాణపు పనులు, తోటపని, మరియు పచ్చికబయళ్ల నిర్వహణ మొదలగునవి ఇంటి సంరక్షణ, లాండ్రీ సేవలు, అంబులెన్స్ సేవలుతో సహా రవాణా సేవలు ఇలాంటి వాటిలో నాన్‌కోర్ ఎంప్లాయిస్‌ను అపాయింటు చేసుకోడానికి కాంట్రాక్టు కార్మికులను నియమించుకోడానికి అవకాశాం కల్పిస్తూ ముఖ్యంగా కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఈ సవరణలు చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కాంట్రాక్టు లేబర్ సిస్టమ్ అనేది లేకుండా, ఒకవైపు నుంచి పర్మినెంటుగా ఉంచుకొనే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా సరే అదే పద్ధతిలో పీస్ రేటు అని కాంట్రాక్టు బేసెస్ చెప్పి పెట్టుకుంటూ పర్మినెంటు కార్మికులు అనేది లేకుండా పోతున్న తరుణంలో దీనికి సంబంధించి ఈ రంకంగా టెంపరరీగా ఉండే పరిస్థితి లేకుండా చేయడం ఉన్నది. పూర్తిగా దారుణమైన కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చేస్తున్నది అనడం మాత్రం సరైనది కాదు. అంతో ఇంతో అన్‌గ్యారెంటెడ్‌గా కొద్దిమంది మీ దగ్గర పనిచేస్తున్న దినకూలినసే అదే రకంగా చెప్పుకొనే వారు ఇది కూడా లేకుండా చేయడం అంటే ఇది అన్యాయం .ఈ బిల్లుకు సంబంధించినంతవరకు ఉద్దేశ్యాలకు ఖచ్చితంగా కార్మికులకు వ్యతిరేకం, అనుకూలంగా లేదు. మంత్రిగారు దీనిని మంచి నిమ్మకాయ వాటంగా వుంది కార్మికులకు ఇది మంచిగా వుంటుంది అంటే మంచి విషపు గుళికలు అన్నీతీపులు పెట్టి మింగిస్తున్నారు తప్పా వాస్తవం కాదు ఇది. వాస్తవంగా మీరు చెప్పినట్టుగా ఉద్దేశ్యాలకు సంబంధించినంతవరకు చిన్న చిన్న క్యాజువల్ లేబర్‌కు సంబంధించి క్లీనర్సు వీళ్లందరికి చేస్తున్నాము చెప్పడం అయితే సరైనది కాదు. కార్మికులను అనేక ఇబ్బందులతో గురిచేస్తున్నటువంటి పరిస్థితి . కేంద్ర బృందంగా కూడా కూలీలకు దక్కని కనీస వేతనాలు చేసేసుకుంటూ అనేక విషయాలను కూడా మనం పత్రికల ద్వారా బయటకు వచ్చినటువంటి పరిస్థితి వుంది. ఇప్పుడు దీనిని కూడా లేకుండా చేయడం సరైనది కాదు. ఈ విషయాలు వీళ్లకి వ్యతిరేకం తప్ప అనుకూలం కాదు. ఈ విషయం మరొకసారి ఆలోచించాల్సిన అవసరం వుందని చెప్పి మీ ద్వారా చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.అప్పలసూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, ఈ నాడు ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ అండ్ ఎబాలిషన్)యాక్టు, 1970 పెట్టి ఏదైనా ఒక ఆర్గనైజేషన్‌లో 20 మంది కంటే ఎక్కువ మంది వుంటే ప్రిసీడింగ్ 12 నెలలో ఒక్క రోజు ఈ యొక్క కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ అండ్ ఎబాలిషన్ యాక్టు అప్లయి అవుతుంది అని తీసుకురావడం జరిగింది. మళ్లీ ఫర్దర్‌గా ఎనాక్టుమెంటు చేస్తూ, క్లీనింగ్, క్యాటరింగ్, సివిల్ వర్క్స్,గ్రీనరీ డెవలప్ చేద్దాముఒక ఇండస్ట్రీలో అనుకున్నప్పుడు కాంట్రాక్టు లేబర్ క్రింద వాళ్లను అపాయింట్ చేసుకోవచ్చు. ఇండస్ట్రీయల్ యాక్టివిటీస్‌లో క్యాంటిన్ కావాలన్నప్పుడు కాంట్రాక్టు లేబర్ క్రింద పెట్టుకోవచ్చు, లాన్ డెవలప్ చేసుకోవాలన్నా కాంట్రాక్టు లేబర్‌ను పెట్టుకోవచ్చు. కోర్ యాక్టివిటీలో ఉన్న వాళ్లు మాత్రమే పర్మినెంటుగా ఉంటారు వాళ్లకు ఈ యాక్టు అప్లయిఅవుతాయి. అదే సందర్భంగా కాంట్రాక్టు లేబర్ ఎడిషనల్ యాన్సలరీ ఏదైనా పక్కా వుండెటప్పుడు తీసుకోవచ్చు అనే ఉద్దేశ్యంతో ఇది పెట్టడం జరిగింది. గవర్నమెంటుకు కూడా పవర్ వుంది. ప్రొహిబిట్ చేస్తే అక్కడ కో ర్ యాక్టివిటిని అందులో పనిచేసే వాళ్లను పెట్టాలని చెప్పి గవర్నమెంటు డైరక్షన్

ఇవ్వడం జరుగుతుంది. గవర్నమెంటు ఎక్కడెక్కడ ఎగ్జంమ్షన్ ఇవ్వాలన్నా ఈ యొక్క యాక్టు ద్వారా ఇవ్వవచ్చు, స్పెషల్ సర్క్సమస్టెన్సుసెస్‌లో ఎమర్జెనీలో ఇవ్వవచ్చు అని పెట్టడం జరిగింది. మారుతున్న పరిస్థితులను, విధానాలను, సంస్కృతిని బట్టి ఈ ఎనాక్టుమెంటు వుంది. ఈ విధానాలను బెట్టి డెవలప్‌చేద్దాము అనే ఉద్దేశ్యంతో మనం ముందుకుపోతున్నాము. ఈ చట్టాన్ని మనస్ఫూర్తిగా సపోర్టు తెలియచేస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.బాబుమోహన్:అధ్యక్షా, గౌరవ సభ్యులు నరసింహయ్యగారు మాట్లాడుతూ కార్మికశాఖ మంత్రిగారు నిమ్మకాయ తీయగా వుంటుందని అంటున్నారు. ఇది నేను అన్నది కాదు, ఇది సెంకడ్ నేషనల్ లేబర్ కమీషన్ వారు చేసిన సిఫార్సులలో ఇది ఒక సవరణ అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గతంలో 2001లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ విషయంలో సుప్రీం కోర్టులో కేసు దాఖలు చేయడం జరిగింది. అక్కడ 9మంది జడ్జీలతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం వీరి అభ్యర్ధనను కూలంకషంగా పరిశీలించి కాంట్రాక్టు లేబర్ కార్మికుల చట్టంలో మార్పులు అవసరమని భావించి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకోవలసిందిగా ప్రభుత్వాలను 2001 తీర్పు ద్వారా ఆదేశించడం జరిగింది.

సా. 6.10

అధ్యక్షా, ఈ ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వం కొన్ని సవరణలు చేసి కేంద్రప్రభుత్వ ఆమోదం పొందడం జరిగింది. అప్పుడు బిల్లు రూపంలో ఈ చట్ట సభలో ప్రవేశపెట్టడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇప్పుడు వారు చెబుతున్నది నిజమే. ఇది వారి బుద్ధిలో పుట్టినటువంటిది కాదు. నేషనల్ లేబర్‌కి సంబంధించిదని అంటున్నారు. అసంఘటితంగా ఉన్నటువంటి లేబర్ ఒక వైపు నుండి అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారు. వారు ఏ రకమైన సౌకర్యాలకు నోచుకోవడం లేదు. దానికి సంబంధించినటువంటి ఒక బిల్లు పెడితే, అది ఇప్పటికీ ఏ రకమైన రూపానికి నోచుకోలేదు. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో కార్మికులు ఎన్ని ఇబ్బందులకు గురవుతున్నారో, చెప్పడానికి కూడా వీలు లేకుండా వుంది. రోజురోజుకు కంపెనీలు మూత పడుతున్నాయి. మరొకవైపు నుండి కార్మికులకు ఇబ్బందులు వస్తున్నాయి. ఈ విషయంలో మంత్రి గారికి ఏ మాత్రం శ్రద్ధ లేదు. అసంఘటిత రంగంలో ఈరోజు భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులకు అందరికి కలిపి ఒక బిల్లు తెస్తామన్నారు. అది వారి నోటితో వారే చెప్పారు. బీ.డి కార్మికులకు సంబంధించిన వారందరూ ఏదో కొంత వెల్ఫేర్ కోసం తెస్తామన్నారు. దాని విషయం మాత్రం మంత్రి గారికి ఏ రకమైన బుద్ధి పుట్టలేదు. ఇది నేషనల్ లేబర్ కమీషన్ చెప్పిందని చెప్పారు. అంటే, కావలసినది ఏమో ప్రక్కకు పెట్టి, అక్కరలేనిది ఏమో తీసుకొచ్చి పెట్టడం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుంది కాని, న్యాయం కాదు. అందుకని, ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సీ.పి. యం సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

MADAM SPEAKER : The question is:

"That the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2003 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

## Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title

MADAM SPEAKER: There are no amendments to Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title which are before the House. The question is:

"That Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P.BABU MOHAN, MINISTER FOR LABOUR AND FACTORIES: Madam Speaker, I beg to move:

"That the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2003 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2003 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXX (30)** – సహకారం

అభ్యర్థన నెం. **XXVII (27)** – వ్యవసాయం

అభ్యర్థన నెం. **XXXVIII (38)** – పౌర సరఫరాల నిర్వహణ

అభ్యర్థన నెం. **XXVIII(28)** – పశుసంవర్ధన, మత్స్యాగారములు

శ్రీ సి. ముత్యం రెడ్డి(దొమ్మాట): అధ్యక్షా, సహకార, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, పశుసంవర్ధన శాఖ మీద గౌరవసభ్యులు చిన్నా రెడ్డి గారు, నోముల నరసింహయ్య గారు, పెద్ది రెడ్డి గారు, నరేంద్ర కుమార్ గారు, ఆనం రామనారాయణ రెడ్డి గారు, రామకృష్ణా రెడ్డి గారు ఇలా ఆరుగురు గౌరవసభ్యులు ఈ డిమాండ్‌పై మాట్లాడడం జరిగింది. ఈ డిమాండ్‌లో మాట్లాడిన తరువాత సభ్యులు వైట్ కార్డ్ గురించి అడగడం జరిగింది. గిట్టుబాటు ధరలు, నిత్యావసర వస్తువులు అన్నీ అదుపులో

ఉంచడం జరిగింది. బియ్యం సేకరణ గురించి కరవు వచ్చినా గాని ఇప్పటివరకు 16 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది. ఇరవై లక్షల మెట్రిక్ టన్నులు టి.డి.ఎస్‌కు కాని , అంత్యోదయ, అన్నపూర్ణకు అవసరం వున్న బియ్యాన్ని మనం సేకరించడం జరిగింది. మనకు కావలసిన బియ్యం రబీ సీజన్‌లో కూడా ఈస్ట్, వెస్ట్ గోదావరిలో వచ్చినప్పుడు నిల్వలు ఉన్నాయి. వంటనూనెలు మాత్రమే కొద్దిగా పర్సెంటేజ్ పెరిగినప్పుడు దానిని ఆయిల్ ఫామ్ ద్వారా పామ్ ఆయిల్ తీసుకొచ్చి, నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోల్‌లో పెట్టడానికి సిద్ధముగా వున్నాము. రామకృష్ణా రెడ్డి గారు చెక్కర గురించి, గ్యాస్ నూనె గురించి మాట్లాడడం జరిగింది. ఈ గ్యాస్ నూనెను, కేంద్రప్రభుత్వం దీపం పథకం ఇచ్చినతరువాత తక్కువ చేయడం జరిగింది. చెక్కర రేట్లు ఎక్కువ పెరిగినప్పుడు మేము ఆ షుగర్ బయట నుండి కొనకుండా గృహ మిత్ర ద్వారా మనకు కావాలసిన సరుకులన్నీ తక్కువ ధరలకు నో లాస్ నో గెయిన్ మీద రిమోట్ ఏరియాలో ఈ నిత్యావసర వస్తువులన్నీ సప్లై చేయడం జరుగుతుంది. కావలసిన అన్ని ధరలు అదుపులో ఉంచడం జరిగింది. ఈ కార్డ్స్ గురించి నరసింహయ్య గారు చెప్పినట్లు కూపన్లు ఇవ్వడానికి కొత్త కార్డ్స్ డోర్‌లాక్స్ గురించి చెప్పడం జరిగింది. ఈ కూపన్లు ఇవ్వడానికి సుమారు మూడు సార్లు నలభై పైసల చొప్పున ఇచ్చినా, అప్పటికీ రాకపోతే ఆ కార్డ్స్ రద్దు చేయడం జరిగింది. ఈ కొత్త కార్డ్స్ గురించి కీ రిజిస్టర్‌లో మొన్న తమరితో చెప్పినట్లు, ఆంధ్రప్రదేశ్‌లో ఇక్కడ ఉన్న హైదరాబాద్‌లో వున్న డిస్ట్రిక్ట్ ఎం.ఎల్.ఏలతో మాట్లాడడం జరిగింది. వారు కూడా ఏప్రిల్‌లో మీటింగ్ పెట్టి ఇవన్నీ చేయడం జరుగుతుంది. కొత్త కార్డ్స్ కీ రిజిస్టర్ ప్రకారం యం .పి.హెచ్ సమాచారాన్ని అనుబంధ పరచి తరువాత బోగస్ కార్డులు ఏరివేసి కొత్తగా కార్డులు ఇవ్వడం జరుగుతుంది. తెలుగుదేశం మానిఫెస్టోకు కూడా బిలో పావర్టీ లో ఉన్న వారికి ఈ కార్డ్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. ఈ కార్డ్స్ ఇచ్చేందుకు ఈ మంథ్ ఎండింగ్ లోపల సమాచారం యం .పి.హెచ్.ఎస్ డాటా కంప్లీట్ అవుతుంది. తరువాత నిత్యావసర వస్తువులు, సరుకుల ధరలు కాని కరువు వచ్చినా అన్ని అందుబాటులో ఉన్నాయి. అందుబాటులో ఉన్న ఈ డిమాండును పాసే చేయాలని కోరుకుంటూ ఈ కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ, సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావు: అధ్యక్షా, మత్స్య శాఖ డిమాండు మీద గౌరవసభ్యులు సురేష్ రెడ్డి గారు, శ్రీనివాస్ గారు, నాగేందర్ గారు కట్‌మోషన్స్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా నోముల నరసింహయ్యగారు , వెంకట సుబ్బయ్యగారు, రామకృష్ణారెడ్డి గారు కూడా మాట్లాడడం జరిగింది. ఈ కట్‌మోషన్స్‌లో మత్స్యకారులకు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయాలని చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారుగా 8 లక్షల 72 వేల మంది వృత్తికారులైనటువంటి మత్స్యకారుల కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్ల మనకు మెరిన్ సెక్టార్ వచ్చింది. మనం దీనిలో గతంలో ఏడవ స్థానంలో ఉండేవాళ్లం . ఇప్పుడు ఈ యొక్క సముద్ర ఉత్పత్తులలో మన స్థానం భారతదేశంలోనే ఐదవదిగా వుంది. అదేవిధంగా ఇన్‌లాండ్ సెక్టార్‌లో మనం మూడవ స్థానం నుండి ఇప్పుడు రెండవ స్థానానికి రావడం జరిగింది. అలాగే ఉప్పు నీటి రొయ్యలలో కాని మంచినీటి రొయ్యలలో గాని భారతదేశంలో మనం మొదటి స్థానంలో ఉన్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా సముద్రంలోకి వేటకు వెళ్లే మత్స్యకారుల కోసం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా షోర్ కమ్యూనికేషన్ సిస్టమ్ ద్వారా వీరికి వైర్‌లెస్ సెట్లు 50 శాతం సబ్సిడీతో ఇచ్చి ఏదైనా ఇబ్బందులు సముద్రంలో కలిగినా, లేదా ఎక్కడైనా డామేజస్ కలిగినా వెంటనే కమ్యూనికేషన్ చేరవేసి వాళ్ళను ఒడ్డుకు తీసుకురావడం కోసం మన ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నటువంటి విధానం వల్ల గత రెండు మూడు సంవత్సరాల నుండి సముద్రంలో ఎటువంటి హాని జరగలేనటువంటి పరిస్థితి వుంది. అలాగే మత్సకారులు గతంలో కేవలం రెండు వేల రూపాయలు ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చినటువంటిది గత సంవత్సరం నుండి నలభై వేలకు పెంచడం జరిగింది. అదే విధంగా మత్స్యకారుడు చనిపోతే 35 వేలు మాత్రమే ఇన్సూరెన్స్ ఇచ్చినటువంటి దానిని ముఖ్యమంత్రి గారు రెండు వేల సంవత్సరం నుండి 50 వేలకు పెంచడం జరిగింది. తద్వారా గతంలో పెండింగ్‌లో ఉన్నటువంటి సుమారుగా 200 కేసులను డిస్పోజ్ చేసినటువంటి పరిస్థితి వుంది. అదే విధంగా వీళ్లకు లీన్ పిరియడ్ అని ఏప్రిల్ నుండి జూన్ వరకు వేట లేని సంధర్భంగా వాళ్ల యొక్క కుటుంబాలకు బ్రతుకుతెరువు కోసం సుమారుగా 700 రూపాయలు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్క కుటుంబానికి ఇవ్వడం జరిగింది.

అంతేకాకుండా మనకు కోస్తా తీరం 974 కి.మీ వున్నప్పటికి కేవలం మూడు హార్బర్లు వుండడం వల్ల ఎవరికైనాఐ వాతావరణం బాగోలేక ఇబ్బంది వచ్చినప్పుడు బోట్లు పగిలిపోతున్నటువంటి దానిని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం 18 లాండింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడానికి మూడు కోట్ల ఇరవై రెండు లక్షల రూపాయలను కేటాయించి రిలీజ్ చేయడం జరిగింది.
సా. 6.20

అదే విధంగా మత్స్యకారుల పిల్లలు చదువుకోడానికి వీలుగా 62 ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. వారికి పదవ క్లాస్ వరకు చదువుకోడానికి మూడు రెసిడెన్సియల్ స్కూల్స్‌ను గత సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇకపోతే ట్రెడిషనల్ బోట్లకు ఇంజన్లు లేకుండా తెరచాపలు వేసి చేపలుపట్టుకోవడం వల్ల ఆలస్యమై అవి చెడిపోయే అవకాశమున్నందున వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఇంజన్ బోట్లను సబ్సిడీ ధరలకు ఇవ్వడం జరుగుతున్నది. ఆ విధంగా 500 మందికి ఇవ్వడం జరిగింది. మహిళలు కూడా చిన్నచిన్న వ్యాపారాలు అనగా ఉప్పుచేపలు, కోళ్ల పరిశ్రమ లాంటివి నడుపుకోడానికి వెయ్యి రూపాయల చొప్పున రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడం జరుగుతున్నది. గౌరవసభ్యులు నరసింహయ్య గారు సొసైటీలలో బోగస్ సభ్యుల గురించి చెప్పారు. బోగస్ సభ్యుల ఏరివేత గురించి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. బోగస్ సభ్యులను తొలగించడానికి జిల్లా కలెక్టర్లు సంబంధిత సొసైటీలకు నోటీసులు ఇవ్వడం కూడా జరిగింది. ఇకపోతే ఆక్వా కల్చర్ గురించి గౌరవసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారు, వెంకట సుబ్బయ్య గారు మాట్లాడుతూ కరెంటు బిల్లు ఎక్కువగా వసూలు చేయడం జరుగుతుందని చెప్పారు. అందుకు గాను ప్రస్తుతం దీనిని ఇండస్ట్రీ సెక్టారులో పెట్టి యూనిట్‌కు 90 పైసలు చొప్పున వసూలు చేయడం జరుగుతుంది. నీటి తీరువ కూడా ఎక్కువగా వసూలు చేయడం జరుగుతున్నదని చెప్పారు. దాని గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడే ప్రయత్నం చేస్తాను. ఇది చాలా చిన్న డిమాండు. కేవలం రూ. 25 కోట్ల 60 వేల మాత్రమే ఉన్న డిమాండు కాబట్టి గౌరవసభ్యులందరూ కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకొని ఈ బడ్జెటును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: అధ్యక్షా, ఉద్యానశాఖ బడ్జెట్ డిమాండ్స్ పైన గౌరవసభ్యులు మాట్లాడుతూ అనేక విషయాలు చెప్పారు. ముఖ్యంగా గౌరవసభ్యులు నరసింహయ్య గారు ఉద్యానశాఖ రైతులకు వివిధ పంటలపై జిల్లా స్థాయిలోనూ, మండల స్థాయిలోనూ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగారు. అభ్యుదయ రైతులకు పండ్లు, కూరగాయలు మొదలగు అంశాలపై మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ వివిధ పంటలపై శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నాము. అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో పండ్లు పండించే 9260 మంది రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అదే విధంగా కూరగాయలు పండించే 25,000 మంది రైతులకు కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, రాష్ట్రస్థాయిలో ఉద్యాన ప్రదర్శనను ఈ సంవత్సరంలోజనవరి నెలలో నిర్వహించి వివిధ జిల్లాల నుండి పది వేల మంది రైతులను సమీకరించి వారికి నూతన విధానాలపై అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా ముఖ్యమైన పండ్ల ఉత్పత్తికి సంబంధించిన అంశాలపై సరియైన అవగాహన కల్పించడం కోసం కోత అనంతరం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి ఒక సెమినార్ కూడా నిర్వహించడం జరిగింది. 1800 మంది అభ్యుదయ రైతులకు వివిధ అంశాలపై శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. నల్గొండ జిల్లాలో చీని, నిమ్మ విస్తారంగా పండించడం జరుగుతుంది కాబట్టి దానికి సంబంధించి నల్గొండ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహించడమే కాకుండా వాటిని మార్కెట్ చేయడంలో గల మెళకువల గురించి తెలియజేయడం జరిగింది. అంతే కాకుండా వాటి యొక్క మార్కెట్ కోసం మార్కెట్ కమిటీయార్డులలో నిల్వ వుంచడానికి వీలుగా తగు సదుపాయాలను కూడా కల్పించడం జరిగింది. అంతేకాకుండా, 2001-2002 లో కొబ్బరి సాగును రైతులకు అందుబాటులో ఉంచి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఉద్యాన శాఖ అమలు చేసిన అన్ని కార్యక్రమాల పై వార్తాపత్రికలు, టెలివిజన్, రేడియో, రైతు మిత్ర మొదలగు ప్రసార సాధనాల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. దీనికి సంబంధించి డ్రిప్, ఫల్‌గుణ, హైబ్రిడ్ మొదలగు అంశాలపై తరగతులు నిర్వహించడం జరిగింది. కూరగాయల పంటలకు సంబంధించి పత్ర విశ్లేషణ యాజమాన్య పద్ధతులపై వార్తపత్రికల ద్వారా వివరించడం జరిగింది. అంతేకాకుండా, నిమ్మ పంటకు సంబంధించి వచ్చే ఆకు

ముడత పురుగు చెట్టు చిగురించేటప్పుడు సర్వసాధారణంగా వస్తుంది కాబట్టి దీనిని నివారించడానికి చేపట్టవలసిన చర్యలలో భాగంగా వేప గింజల కషాయం తయారు చేయవలసిన విధానం గురించి, దానిని పిచికారి చేయవలసిన విధానం గురించి తెలియజేయడంతో పాటు మిగతా విషయాలపై కూడా తీసుకోవలసిన చర్యల గురించి వారికి వివరించడం జరిగింది. నిమ్మ పరిశోధనా స్థానం తిరుపతి మరియు కడపలలోని శిక్షణ మరియు పరిశోధన సంస్థల ద్వారా నిమ్మ పంటను పండించేరైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి సన్నకారు, చిన్నకారు రైతులు నీటి ఉత్పత్తి విషయంలో ముందడుగు వేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా కాయకూరలు ఇతర పండ్ల తోటల గురించి ఈ రాష్ట్రప్రభుత్వం కల్పించిన అన్ని సదుపాయాల గురించి రైతులకు ఎప్పటికప్పుడు వివిధ ప్రసార సాధనాలద్వారా తెలియజేయడం జరుగుతున్నది.

హార్టికల్చర్ గురించి దానికి ఇస్తున్న సబ్సిడీ గురించి రైతులకు అనేక కార్యక్రమాల ద్వారా తెలియజేయడం జరుగుతున్నది. కాబట్టి ఉద్యాన శాఖకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న వివిధకార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని గౌరవసభ్యులు ఈ బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా 6.30

గౌరవ సభ్యులు రామనారాయణరెడ్డిగారు మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాలోని కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చెల్లనేరదని గౌరవ హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. హైకోర్టు తీర్పు లోని అంశాలను పరిశీలించి, వారి ఆదేశాల మేరకు చట్టపరంగా అవసరమైన తదుపరి చర్యలను తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ఇ. ప్రభాకర్ః గత సంవత్సరం 2002-2003 కాకుండా ఈ సంవత్సరం 2003-2004కు గాను ఎనిమిది వేల ఎకరాలలో మల్బరీని సాగు చేయడానికి ప్రతిపాదించడం జరిగింది. దానికి గాను మల్బరీ ఆకు ఉత్పాదనను పెంచి, నాణ్యత ప్రమాణాలను పెంచడానికి ఎంవి-5, ఎంఆర్-2 వంటి రకాల మల్బరీ విస్తరణను పెంచాలని ప్రతిపాదించడం జరిగింది. అదే విధంగా విత్తన ఉత్పత్తికి సంబంధించి సంకర జాతి పట్టుపురుగుల ఉత్పత్తికి అవసరమైన స్వజాతి పట్టుపురుగుల విషయంలో స్వయంసమృద్ధి సాధించడం జరిగింది. 2002-2003 డిసెంబర్ మాసాంతానికి 148 లక్షల సంకర జాతి గుడ్లను ఉత్పత్తి చేయడం జరిగింది. ఆవిధంగా విత్తన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సాంకేతి సేవా కేంద్రాల ద్వారా సరికొత్త పద్ధతులను రైతులకు అందించి వారికి వివరించడం జరిగింది. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో నూరు పట్టు గుడ్లు 52 కేజీల పట్టు గూళ్లను పెంచే స్థాయికి చేరుకుంది. 2002-2003 డిసెంబర్ మాసాంతానికి 36672 టన్నుల పట్టు కాయల ఉత్పత్తి చేయడం జరిగింది. ఇవి గాక ఈ మధ్య చిత్తూరు జిల్లాలో నక్కలపల్లి, ముదుర వంక లను ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ ఆదర్శ గ్రామాలలో సకల సదుపాయాలు కల్పించడం వల్ల, నూతన సాంకేతిక విజ్ఞానం అందించడం వల్ల, ప్రత్యేక పట్టుపురుగుల పెంపకం గదులను ఇవ్వడం వల్ల , కొమ్మ మేతకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం వల్ల, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పించడం వల్ల నూరు గుడ్లకు 52 కేజీలు ఇచ్చే పట్టు గూళ్ల ఉత్పతి ఈరోజు 65 నుంచి 70 కేజీలకు చేరింది. ఈ మోడల్ ప్రాజెక్టును చిత్తూరులోని రెండు గ్రామాలలోనే కాకుండా ఇంకా రాష్ట్రంలో సుమారు 225 ఆదర్శ గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. త్వరలోనే రాష్ట్రం మొత్తాన్ని కూడా తీసుకోవాలనే ఆలోచనను ప్రభుత్వం చేస్తోంది.

కొత్తగా డై ఓల్టైన్ పట్టు గూళ్ల ఉత్పతిని ప్రపంచ స్థాయికి తీసుకపోవాలనే ఉద్దేశ్యంతో 2001-2002లో 802 మెట్రిక్ టన్నులు, 2002- 2003 డిసెంబర్ మాసాంతానికి 470 మెట్రిక్ టన్నుల డై ఓల్టైన్ పట్టు గూళ్ల ఉత్పతిని సాధించడం జరిగింది. వీటన్నింటికీ మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని మన రాష్ట్రంలో ఎనిమిది పట్టుగూళ్ల మార్కెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది గాకుండా దశిలి పట్టు రంగం కూడా రాష్ట్రంలో 8400 హెక్టార్లలలో తీసుకోబడింది. 2195 దశిలి పట్టుపురుగుల పెంపకందార్లను ఎంపిక చేయడం జరిగింది. మనకున్న పరిశోధన, అభివృద్ధి సంస్థ ద్వారా కొత్త రకాలను

కనుక్కోవడం జరిగింది. స్వర్ణాంధ్ర, హేమావతి, కల్పతరువు వంటి సంకర జాతి పట్టుపురుగులను విజయవంతంగా విడుదల చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, జిల్లాలలో 1.30 లక్షల ఎకరాలను సాగు చేస్తున్న మాట వట్టి అవాస్తవం, ఆ పరిస్థితులు లేవన్నారు. డిపార్టుమెంటులో ఎన్ని ఎకరాలను సాగు చేస్తున్నారనే విషయాన్ని కంప్యూటరీకరణ చేయడం జరిగింది. సర్వే నెంబర్, రైతుల పేర్లతో సహా కంప్యూటరీకరణ చేయడం జరిగింది . అయినప్పటికీ ఎక్కడైనా సర్వే చేయవలసిన అవసరం వుంటే చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ డిపార్టుమెంటు గురించి ఎక్కువ మంది మాట్లాడలేదు. నోముల నరసింహయ్య గారు మాత్రం కట్ మోషన్స్ ఇచ్చారు. ఆయన కంటిన్‌జెన్సీ వర్కర్స్ గురించి అడిగారు. కేబినెట్ సబ్ కమిటీ వుంది, ఆ విషయాలను కమిటి చూస్తుందని తెలియజేస్తూ, ఇచ్చిన కట్ మోషన్స్ ను ఉపసంహరించుకుని ఈ డిమాండ్స్‌ను పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ నిమ్మల కిష్టప్పః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పశు సంవర్ధక శాఖ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వుండే రైతాంగం యొక్క ఆదాయాన్ని పెంచాలనే ఆలోచనతో, పాలు, మాంసం, గుడ్ల మీద ఆధారపడిన రైతాంగం యొక్క స్థూల ఆదాయాన్ని, పర్ కేపిటా ఇన్‌కమ్‌ను పెంచాలనే ఆలోచనతో ముందుకు పోతోంది. మన రాష్ట్రంలో పశు గణాభివృద్ధి ద్వారా 6.58 శాతం రాష్ట్ర స్థూల ఆదాయానికి కంట్రిబ్యూట్ చేయడం జరుగుతోంది. ఈరోజు రాష్ట్రంలో పాల ఉత్పత్తి 58.14 లక్షల టన్నులుంది. మాంసం 3.3 లక్షల టన్నులు, 1331 కోట్ల గుడ్ల ఉత్పత్తి వుంది. రాష్ట్రంలో ఉన్నటువంటి దేశవాళీ ఆవులను, గేదెలను సంకర జాతిగా మార్చి పాల ఉత్పత్తిని అధికంగా పెంచాలనే ఆలోచనతో ఈరోజు ఆ దిశలో ప్రయాణం చేయడం జరుగుతోంది. ఈరోజు రాష్ట్రంలో 2290 గోపాల మిత్ర కేంద్రాలను స్థాపించాలనే ఆలోచన వుంది. ఇప్పటికే 1443 గోపాల మిత్ర కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు ఇంటి ముంగటే ఈ కృత్రిమ గర్భోత్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. రానున్న మూడు సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసి రాష్ట్రంలో వున్నటువంటి దేశవాళీ ఆవులను, గేదెలను సంకర జాతిగా మార్చి తద్వారా పాల ఉత్పత్తిని అధికంగా పెంచడానికి, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం అయిన 121.6 లక్షల టన్నులను అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నాం . గుడ్లకు సంబంధించి స్వర్ణాంధ్ర లక్ష్యం అయిన 2400 కోట్ల గుడ్ల ఉత్పతిని సాధించాలనే ఆలోచనతో మనం ఎక్స్‌పోర్ట్ జోన్లను ఏర్పాటు చేసుకున్నాం . ఈ ఎక్స్‌పోర్టు జోన్ల ద్వారా గ్రేడింగ్, క్లీనింగ్ సిస్టంను డెవలప్ చేసుకుని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. ఇప్పటికే మనం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి హైదరాబాదు పరిసర ప్రాంతాలలో ఎక్స్‌పోర్టు జోన్‌ను ఏర్పాటు చేశాం . ఇంకా ఇతర జిల్లాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మాంసానికి సంబంధించి దాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి , వ్యాధులను తగ్గించుకుంటూ నాణ్యత గల మాంసాన్ని ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం . ఈరోజు 14 రకాల వ్యాక్సిన్లను తయారు చేసుకుని వ్యాధులన్నింటినీ తగ్గించుకుంటూ ఈ మాంస ఉత్పత్తిని అధికంగా పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నాం . ఈరోజు కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, నిరుద్యోగులైన పట్టభద్రులున్నారు, వారిచే ఖాళీలు భర్తీ చేయాలన్నారు. కోర్సును పూర్తి చేసుకున్న వారున్నప్పటికీ ఇంకా ఖాళీలను భర్తీ చేయలేదని చెప్పారు.

సా 6.40

ఇదివరకే ముఖ్యమంత్రిగారు వీటిలో ఖాళీగా వున్నటువంటి దాదాపు 300 పోస్టులు భర్తీ చేయాలనే ఆలోచనతో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఆన్ కాంట్రాక్టు మీద యివ్వాలా లేక రెగ్యులర్ బేసిస్ మీద యివ్వాలా అనే ఆలోచనతో చర్చ కోసం కొంత పెండింగ్ వుంది. వచ్చే 10,15 రోజులలో ఒక నిర్ణయం తీసుకొని, ఈ ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. మనకు కేవలం మూడు వెటర్నరీ కాలేజీలు మాత్రమే వుండడం వలన కావలసినంత మంది క్వాలిఫై అయినవాళ్లు ఎవైలబిలిటీ లేకపోవడం వల్ల, వున్న ఖాళీలన్నింటినీ తొందరగా భర్తీ చేయలేకపోతున్నాము. ఈ మధ్యనే ప్రైవేటు కాలేజీలు ఏర్పాటుచేయాలని చాలా ప్రయత్నం చేశాము. దానికి అయ్యే ఖర్చు విపరీతంగా వున్నందున , ఒక్కో కాలేజీ ఏర్పాటుచేయడానికి రూ.30 నుంచి రూ.40 కోట్లు ఖర్చు అవుతుందని ప్రైవేటు వ్యక్తులు ముందుకు రాలేకపోయారు. అందుకోసమై ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే

పలమనేరులో ఒక వెటర్నరీ కోర్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా దూర ప్రాంతాలలో కూడా ఏర్పాటుచేసి వారిని కూడా ఈ సర్వీసెస్‌కు ఉపయోగించుకొనే దానికోసం ప్రయత్నం చేయాలనేటటువంటి ఆలోచనతో వున్నారు. ఆ విధంగా కొంతైనా ఈ ఖాళీలను భర్తీ చేయాలనేటటువంటి ఆలోచనతో వున్నారనే విషయాన్ని కూడా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. చిన్నారెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో డైరీ మూతపడిందని, దీనికి ప్రైవేటు డైరీలు కారణమని తెలియజేస్తున్నారు. ఇది వాస్తవంగా మీరు ఆలోచనచేయవలసినటువంటి అవసరం వుంది. ఆర్థిక సరళీకృత విధానాలను ఏర్పాటు చేసుకుంటూ, 1993లో తీసుకున్నటువంటి నిర్ణయం వలన దాదాపు చిత్తూరు జిల్లాలో 23,24 ప్రైవేటు డైరీలు వచ్చాయి. అక్కడ అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రైవేటు డైరీలు వున్నవి. ఒక్క హెరిటేజ్, ఇతరులవి ఏవీ కాకుండా అందరివీ వున్నాయి. చిన్నారెడ్డి గారు హెరిటేజ్ గురించి మాట్లాడారు. మీరు తీసుకున్న నిర్ణయం వల్ల దాదాపు 24 ప్రైవేటు డైరీలు చిత్తూరు జిల్లాలో వచ్చినందువలన 1993 నుంచి తగ్గుదల పట్టింది. ప్రస్తుతం వున్న విజయా డైరీ కూడా తగ్గుదల వచ్చింది . చిత్తూరు జిల్లాలో వున్న ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా వుండడం వల్ల అయ్యే ఖర్చు ఎక్కువగా వుండడం వల్ల అక్కడ డైరీ ఈ మధ్యనే వి.ఆర్.యస్. యిచ్చి క్లోజ్ చేయడం జరిగిందనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. చిన్నారెడ్డి గారు గాలికుంటు వ్యాధి గురించి చెబుతూ, దానికి టీకాలు లభించడం లేదని చెబుతున్నారు. ఈ మధ్యనే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మన రాష్ట్రంలో టోటల్‌గా ఈ గాలికుంటు వ్యాధిని ఎరాడికేషన్ చేసేదానికి టేకప్ చేయడం జరిగింది. ప్లానింగ్ కమీషన్ కూడా ఒప్పుకోవడం జరిగింది. రాష్ట్రంలోఈ గాలికుంటు వ్యాధిని కంట్రోలు చేయడానికి కావలసిన అన్ని చర్యలను త్వరలోనే తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ 1990లో రూ.86 కోట్లు గొర్రెల సంఘాలకు యిస్తామని చెప్పి కేవలం రూ.2 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు మిగతావి రిలీజ్ చేయలేదని చెప్పారు. 2,3 సంవత్సరముల నుంచి ఈ స్కీమును ఇంప్లిమెంట్ చేయాలనేటటువంటి ఆలోచనతో వున్నప్పటికీ, కరువు వెంటాడుతున్నందున ఈ సంవత్సరము చేయలేకపోయామని, వచ్చే సంవత్సరము చేస్తామని గతంలో నేను ఇదే శాసనసభలో చెప్పడం జరిగింది. ఈ సంవత్సరము దీనిని ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతో వున్నాము. తప్పకుండా ఈ సంవత్సరము ఇప్లిమెంట్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ రోజు దాదాపు 1,443 మంది గోపాలమిత్ర పథకంలో పని చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో కూడా గోపాలమిత్ర పథకంలో వున్నారు. అక్కడ మంచి దూడలు కూడా పుట్టడం జరిగింది. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ మా జిల్లాలో ఎక్కడా గోపాల మిత్రులు కనపడడం లేదని చెప్పారు. చాలా మండలాలలో, వారి నియోజక వర్గంలో కూడా ఈ గోపాల మిత్రులు పని చేయడం జరుగుతుంది. ఒకసారి గౌరవసభ్యులు వెళ్లి వారి మండలాలలో వున్న విషయాన్ని చూసుకోవలసిన అవసరం వుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ రోజు టీకాలు వేసినందువలన 3,000 గొర్రెలు చనిపోయినవని చెబుతున్నారు. ఒక్క కడప జిల్లాలో ఈ ఇ.టి. వ్యాక్సిన్ ఒకచోట వేయవలసిన ఇంజెక్షన్ మరొక చోట వేయడం వల్ల జరిగినటువంటి పొరపాటు వలన సుమారు 500 గొర్రెలు చనిపోయినవి. దానికి యివ్వవలసిన కాంపెన్సేషన్ పూర్తిగా యివ్వడం జరిగింది. మూడు వేల గొర్రెలు చనిపోయాయి అనడం వాస్తవం కాదు. ఈ విషయం గురించి మైసూరా రెడ్డిగారు అడిగినప్పటికీ సమాధానం యివ్వడం జరిగింది. పాల సేకరణ ధర తగ్గించడం జరుగుతుందని గౌరవసభ్యులు తెలియజేశారు. ఈ రోజు వాస్తవంగా ఫెడరేషన్ పాల సేకరణ ధర తగ్గించినప్పుడు ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి పాల సేకరణ ధర యధావిధిగా వుండే దాని కోసం రూ.10 కోట్లు కేటాయించి, రూ.3 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. మొట్టమొదటిసారి చరిత్రలో డైరీ కోసం రూ.3 కోట్లు యివ్వడం అనేది జరిగింది. పాల సేకరణ తగ్గకుండా గత సంవత్సరము మనం ఏ రేటు యిచ్చామో, అదే రేటును కొనసాగించే దానికోసం రూ.3 కోట్లు రైతాంగానికి యివ్వడం జరిగింది. రైతాంగానికి యిచ్చే రేటును యధావిధిగా కంటిన్యూ చేసే దానికోసం ప్రయత్నం చేయడం జరుగుతుందనే విషయం కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పాల సేకరణ ధర తగ్గిస్తున్నారని చెప్పారు. అది వాస్తవం కాదు. రైతాంగం నుంచి వచ్చిన పాలన్నీ తీసుకోవడం జరుగుతుంది. ఎక్కడా కూడా రెఫ్యూజ్ చేయడం జరగలేదు. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ కోళ్లకు దాణా, వ్యాక్సిన్ యిచ్చేందుకు యిదివరకు ఆఫీసులు వుండేవి, వాటిని తీసివేశారని చెప్పారు. ఈ రోజు జన్మభూమి ప్రోగ్రాములో డ్వాక్రా గ్రూపు మహిళలకు ట్రైనింగ్ యిచ్చి వారి ద్వారా కోళ్లకు వ్యాక్సిన్ యివ్వడం జరుగుతుంది. ఇది మంచి సత్ఫలితాలను యిచ్చింది. అదే విధంగా మిడ్–డే మీల్స్ పథకంలో కోడి

గుడ్లను సరఫరా చేయాలని చెబుతున్నారు. దీనికి సంబంధించి చాలా మంది పౌల్ట్రీ ఫెడరేషన్ వారిని, మంత్రులను, శాసనసభ్యులను పిలిచి ఒక మీటింగు కండక్ట్ చేయడం జరిగింది. ఆ రోజు ఎడ్యుకేషన్ మినిష్టరు గారు దీని మీద ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. త్వరలోనే దీని గురించి ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ 10,15 సంవత్సరముల క్రింద యిచ్చిన మెడిసిన్స్ ఈ రోజు యిస్తున్నారు. బడ్జెట్ పెంచడం లేదు, అదే కొనసాగిస్తున్నారు. ఈ రోజు పశువుల సంఖ్య పెరిగింది. మందుల అవసరాలు పెరిగాయి. అటువంటి సందర్భాలలో మందులు యివ్వలేకపోయారని చెబుతున్నారు. వాస్తవంగా గతంలో హాస్పిటల్స్‌కు మాత్రమే యిచ్చేవాళ్లం . ఈ రోజు జన్మభూమి ప్రోగ్రాములు పెట్టి గ్రామ,గ్రామంలో ఈ క్యాటిల్ క్యాంప్స్‌ను కండక్ట్ చేసి, ప్రతి పంచాయితీకి డీవార్మింగ్ కోసం వెయ్యి రూపాయలు యివ్వడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే మొట్టమొదటిసారిగా జన్మభూమిలో క్యాటిల్ క్యాంప్స్‌ను కండక్ట్ చేయడం, మెడిసిన్స్ యివ్వడం వలన సరైన ఫలితాలు రావడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ రోజు జన్మభూమి ప్రోగ్రాము పెట్టారంటే, రైతులు తమ పశువులను, గొర్రెలను, మిగతా లైవ్ స్టాక్ తీసుకువచ్చి ఈ కార్యక్రమానికి విరివిగా ఉపయోగించడం జరుగుతుంది. అదే విధంగా పౌల్ట్రీ, మొక్కజొన్న మీద ఇంపోర్టు డ్యూటీ రద్దు చేయాలని చెప్పి అడుగుతున్నారు. దాని గురించి మేము కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దీనిని పాజిటివ్‌గా తీసుకుంటుందని అనుకున్నాం గాని అంగీకరించక పోవడం జరిగింది. మరలా ఆ ప్రయత్నం చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా ఆ విషయం తీసుకుపోవడం జరిగింది. మొక్కజొన్న, గోధుమల మీద డ్యూటీస్‌ను తగ్గించడానికి ప్రయత్నం జరుగుతుందనే విషయాన్ని కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. తప్పకుండా ఆ ప్రయత్నం జరుగుతుంది. ప్రస్తుతం వున్నటువంటి వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని పాలు, మాంసము, గుడ్లు అధిక ఉత్పత్తిని సాధించేందుకు ప్రయత్నం జరుగుతుంది. ప్రస్తుతం పాల ఉత్పత్తిలో మన రాష్ట్రం 2001లో 7 వ స్థానం నుండి 5వస్థానం లోకి రావడం జరిగింది. గుడ్ల ఉత్పత్తిలో మన రాష్ట్రం మొదటిస్థానంలో వుంది. సాధ్యమైనంతవరకు ఉత్పత్తిని పెంచుకుంటూ, మన స్థానాన్ని పదిలం చేసుకునేదానికోసం ప్రయత్నాలుచేస్తూ ఈ శాఖ ముందుకు పోతుందనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తూ, కోతతీర్మానములు చాలా వరకు యిచ్చారు. వాటన్నిటినీ కూడా ఉపసంహరించుకొని మేము ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

సా.6.50

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, ..................

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారూ, సంక్షిప్తంగా ముగించండి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు నరసింహయ్యగారు చెప్పిన విషయాన్ని గమనంలో పెట్టుకుని సంక్షిప్తంగా మనవిచేస్తాను. మీ అసహనాన్ని పరీక్షించాలని నేను అనుకోవటంలేదు. గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు, రామకృష్ణారెడ్డిగారు, నరసింహయ్యగారు, పెద్దిరెడ్డిగారు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌గారు, వెంకట సుబ్బయ్యగారు, ఆనం రామనారాయణరెడ్డిగారు వ్యవసాయ అనుబంధశాఖలకు సంబంధించిన డిమాండ్స్‌పైన చర్చలో పాల్గొని ఎంతో విలువైన సూచనలు చేశారు. I really thank all of them. వాటిల్లో కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. సహజంగానే కొన్ని విమర్శలు కూడా ఉంటాయి. It is part of democracy. ఆ బెంచెస్‌లో ఉన్నప్పుడు నేను కూడా అట్లాగే మాట్లాడతాను, సహజమే. I take it in the right spirit. ఈ సంవత్సరం చాలా తీవ్రమైన కరువు వాటిల్లింది. కరువుపై కొద్దిరోజుల క్రితం శాసనసభలో తమరు సదీర్ఘమైన చర్చకు అనుమతిచ్చారు. అన్ని పక్షాలనుండి చాలామంది గౌరవసభ్యులు మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు ఈ డ్రౌట్ సిట్యుయేషన్‌లో రైతాంగానికి, సేదవ్యవసాయ కార్మికునికి సహాయం చేయటానికి, పశువులకు

మేత అందించటానికి ఏరకమైన చర్యలు తీసుకుంటున్నారో, రిలీఫ్ మెజర్స్‌గురించి చాలా వివరంగా చెప్పారు. కాబట్టి నేను మరలా వాటి జోలికి వెళ్లటంలేదు. గౌరవసభ్యులు చాలా సంపూర్ణమైన సానుభూతితో చెప్పారు. ఈనాడు వ్యవసాయరంగంలో జరగవలసినంత అభివృద్ధి జరగలేదు. రైతు పరిస్థితి కూడా అంత సంతృప్తికరంగా లేదు. ఇతర రంగాలలో ఉన్నటువంటి వారితో పోల్చుకుంటే వారి జీవన పరిస్థితులు అంత మెరుగుగా లేవనే భావన గౌరవసభ్యులందరూ వ్యక్తంచేశారు. ఇది వాస్తవం. వాస్తవానికి ఈనాడు మన దేశంలో వ్యవసాయరంగంలో మనకు ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకుని మనం సాధించవలసిన ప్రగతిలో 40% మాత్రమే సాధించాము. మిగిలిన 60% పొటెన్షియల్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేయవలసి ఉన్నదని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

1950వ దశకంలో వ్యవసాయరంగంలో ఉన్నటువంటి, వ్యవసాయేతర రంగాలలో ఉన్నటువంటి ప్రజలయొక్క సగటు ఆదాయం 1:2 నిష్పత్తిలో ఉండేది. ఈనాడు ఆ నిష్పత్తి 1:6 అయినది. ఈ పరిస్థితుల్లో మనం రైతాంగాన్ని ఏవిధంగా ఆదుకోవాలి, ఏవిధంగా వారిని ముందుకుతీసుకెళ్లాలనేది గౌరవసభ్యులు చెప్పారు. ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలగురించి వారు చెప్పారు. డబ్ల్యు.టి.ఓ. వచ్చిన నేపథ్యం గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ మెన్షన్ చేశారు. 2003 వరకు ఉండగా ఈలోపల క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్స్ ఎందుకు తీసివేశారని అడిగారు. మనకు బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ ప్రాబ్లం ఉంది. మొత్తం మీద కొన్ని ఆబ్లిగేషన్స్ పాటించవలసిన అవసరంలేదు. క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్స్ మేము తీసివేయాల్సిన అవసరం లేనప్పటికీ యు.ఎస్.ఎ. దానిని డిస్ప్యూట్ చేయటం, సెటిల్‌మెంట్ బాడీ ముందుకు తీసుకెళ్లి చేసినదాని పర్యవసానంగా మనం వాటిని తీసివేయవలసిన పరిస్థితి వచ్చింది. దాని మూలంగా కొన్ని పరిణామాలు వచ్చాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్‌వంటి అనేక రాష్ట్రాల్లో ఇబ్బందులు వచ్చాయి. పంజాబ్ రాష్ట్రంగురించి మనం ఎంతో అనుకుంటూ ఉంటాము. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈనాడు పరిస్థితి దరిదాపు ఒకేవిధంగా ఉంది.

గత సంవత్సరపు వర్షాభావ పరిస్థితులవల్ల పంటలు ఎక్కువ విస్తీర్ణంలో వేయలేకపోయాము. వేసిన పంటలు కూడా సగానికి పైగా దెబ్బతిన్నాయి. గత సంవత్సరపు ఖరీఫ్ పంట కాలంలో ప్రకృతి మనపై కన్నెర్ర చేసింది. రబీ పంట కాలంలో కూడా తీవ్రమైన నష్టం వాటిల్లింది. గౌరవసభ్యులకు మీద్వారా అందచేసిన రెండు వివరణాత్మక పత్రాలలో స్టాటిస్టికల్ ఇన్ఫర్మేషన్ అంతా ఉన్నది. వాటన్నింటినీ రిపీట్ చేయాలని నేను అనుకోవటంలేదు. నరసింహయ్యగారు చెప్పినదానిని దృష్టిలో ఉంచుకుని ఆ వివరాలలోకి వెళ్లటంలేదు. విపరీతమైన నష్టం జరిగింది. భగవంతుని దయవల్ల ఈ సంవత్సరం, అనగా 2003-04 సంవత్సరంలో మంచి వర్షపాతం పడి మన రాష్ట్రంలో దాదాపు 168 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, దాదాపు 26 లక్షల టన్నుల ఆయిల్‌సీడ్స్, 17 లక్షల బెయిల్స్ కాటన్ ఉత్పత్తిచేసుకోగలమనే ఆశాభావంతో ఉన్నాము. దానికి ప్రధానంగా కావలసిన ఇన్‌పుట్స్ సీడ్స్. 14.56 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, 21 లక్షల టన్నుల ఫెర్టిలైజర్స్, ప్లాంట్ ప్రొటెక్షన్ కెమికల్స్ అందించటానికి కావలసిన కార్యక్రమం తీసుకున్నాము.

ఏరకంగా రైతుయొక్క ఆదాయం పెంచాలో చాలామంది గౌరవసభ్యులు చెప్పారు. ఈనాడు మన రాష్ట్రంలోనేకాదు మొత్తం భారతదేశంలో నూటికి 66 నుండి 70 శాతంమంది వ్యవసాయమే ప్రధానవృత్తిగా ఉంటున్నారు. వీరియొక్క ఆదాయం పెరిగి తద్వారా వీరియొక్క కొనుగోలుశక్తి పెరిగితేనే అటు ప్రాథమికరంగం, టెర్షియరీ సెక్టార్, ఇతర రంగాలు అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయరంగం అభివృద్ధి కానిదే, రైతులయొక్క జీవనపరిస్థితులు మెరుగుపడనిదే, రైతుయొక్క కొనుగోలుశక్తి పెరగనిదే తతిమ్మా రంగాలు అభివృద్ధికావు. వారు చెప్పింది నూటికి నూరుపాళ్లు సత్యం. ఈనాడు ఉన్నటువంటి ప్రత్యేకమైన పరిస్థితులు ఇంతకుముందే వివరంగా చర్చించుకున్నాము. ప్రపంచ వాణిజ్యంలో ఈనాడు మనం కూడా కాంపిటీషన్‌లో నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. రామనారాయణరెడ్డిగారు చెప్పారు. జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, యు.ఎస్.ఎ. అన్నింటిలో వ్యవసాయరంగానికి సంబంధించి వారి గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్ట్ కేవలం 2% లేక 2.5% మాత్రమే. వ్యవసాయరంగంపై

ఆధారపడి జీవిస్తున్నవారు యు.ఎస్.ఎ.లో పదికి ముగ్గురు మాత్రమే. యురోపియన్ కంట్రీస్‌లో నాలుగు, అయిదుగురు ఉండవచ్చు. అదే జపాన్‌లో ఆరుగురు వరకు ఉన్నారు. ఆ దేశాల్లో వారి కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ ఎక్కువగా ఉన్నప్పటికీ వ్యవసాయరంగంలో ఉన్న కొద్దిమంది కూడా వ్యవసాయరంగంనుండి వెళ్లిపోతారేమోనని, కనీసం ఆ కొద్దిమందినైనా ఆ రంగంలో ఉంచాలని భావించి అక్కడ వారికి చాలా పెద్దయెత్తున సబ్సిడీలు ఇస్తున్నారు. తక్కువమంది ఉన్నారు కాబట్టి పెద్దయెత్తున సబ్సిడీలు ఇచ్చినప్పటికీ వారికి భారం అన్పించటంలేదు. యు.ఎస్.లో గత సంవత్సరం వారికి 90 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇచ్చారు. రాబోయే ఆరు మాసాల్లో అదనంగా మరో 180 బిలియన్ డాలర్లు ఇవ్వబోతున్నామని అమెరికా అధ్యక్షుడు అమెరికన్ కాంగ్రెస్‌లో చెప్పారు. అటువంటి వారు మనం ఇక్కడ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని మనకు ె బుతున్నారు. వారు వ్యవసాయరంగానికి, ఇతర రంగాలకు పెద్దయెత్తున సబ్సిడీలు ఇస్తున్నారు. వారు కొన్ని సంస్థలద్వారా సలహాల రూపంలో సూచనలు ఇస్తున్నారు. ఈ ప్రపంచమే ఒక గ్లోబల్ విలేజ్. ప్రపంచ విపణిలో మనం కూడా కంపీట్ చేయాలి. కాస్ట్ ఆఫ్ కల్టివేషన్‌ను, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్‌ను తగ్గించుకోవాలి. రామనారాయణరెడ్డిగారు ఫిగర్స్ కూడా కోట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వడ్లు, బియ్యం, చెరకు, ప్రత్తి, గ్రౌండ్‌నట్ మొదలగు పంటల విషయంలో ఏకరేజ్ ఎక్కువగా ఉంటోంది. అదేవిధంగా ఒక పంటకు యూనిట్ కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ కూడా ఎక్కువగా ఉంటుందనేది కూడా వాస్తవం.

రా.7.00

వీటికి మనం తగ్గించుకోకపోతే ఈనాడు నిలబడగలిగే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం చూశాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బియ్యం, గోధుమలకు ప్రాక్టికల్‌గా మినిమం సపోర్ట్ ప్రైజ్ రు.1 కూడా పెంచలేదు. కానీ డ్రాట్ బోనస్‌అనే పేరుతో రు.20 క్వింటాల్ బియ్యానికి, రు.10 చొప్పున గోధుమలకు ఇచ్చారు. ఈ నేపథ్యంలో మనం మన కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తగ్గించుకోవాలి. ప్రభుత్వం దాని కోసం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. కొంత వరకూ గత కాలంతో పోలిస్తే, ఈ దశాబ్దం వరకు ఒక హెక్టారుకి 2,440 నుండి 2,940 కేజీల ఉత్పాదకత పెంచుకోగలిగాము. జొన్నలు కూడా ఫరవాలేదు. 2086 నుండి 3,600 కేజీలకు పోయింది. వేరే పంటలలో పెరుగుదల లేదు. పత్తిపంట చూసినట్లయితే, చాలా తక్కువగా ఉంది. అందువల్ల మా ప్రభుత్వం దీనిపైన ప్రత్యేకంగా దృష్టి పెట్టుకొని ఏ విధంగా అనువుకాని భూములలో కూడా అక్కడున్న శీతోష్ణస్థితి, నీటి వనరులు అన్నింటిని దృష్టిలో పెట్టుకొని దానికి తగిన విధంగా పంటలు పండించాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాము. ఆ విధంగా డైవర్సిఫికేషన్ ఆఫ్ క్రాప్స్‌కి ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యంగా ఎర్రనేల, చల్కా నేల, దుబ్బా నేలలు తేలిక నేలలు. ఈనాడు హైబ్రీడ్ కాటన్ వేసి రైతాంగం నష్టపోతున్నారు.

అవసరానికి మించి ఎరువులు వేస్తున్నారు. పూర్తిగా మందులు వాడుతున్నారు. చివరకు దుకాణాదారుడి దగ్గరో, ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థుడి దగ్గరో నూటికి దాదాపు ఆరు, లేక ఏడు రూపాయల చొప్పున వడ్డీ కడుతూ, ఆ రుణ భారంతో బాధలు పడుతున్న విషయం సభ్యులకు తెలియనిది కాదు. అటువంటి నేలల్లో హైబ్రీడ్ పంటలు వేయవద్దు. నైపుణ్యం ఉంటే మాత్రమే వేసుకోవాలి. కాటన్ వేయాలని తహతహలాడితే, నర్సింహ లాంటిది వేసుకోవాలి. హైబ్రీడ్ కాటన్ వేయవద్దని తమద్వారా తెలుపుతున్నాను. ఇటువంటి చోట మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు, పల్లీ మొదలైనవి వేసుకోవాలని చెబుతున్నాను. పొగాకు పంటను మన ప్రాంతంలో డిస్‌కరేజ్ చేయవలసిన అవసరం ఉంది. అటు సదరన్ లైట్ సాయిల్స్‌లోగానీ నార్తెన్ లైట్ సాయిల్స్‌లోకాని పంట విస్తీర్ణత పెరిగినా ఫరవాలేదు. కానీ నల్లరేగడి భూముల్లో పొగాకు పండించిన దానిలో ఈనాడు శనగలు, మినుములు,సోయాబీన్స్‌వంటి పంటలు తీసుకోమని చెప్పే పరిస్థితి జరుగుతుంది. ఇప్పటివరకూ సర్వసాధారణంగా రైతాంగం ఒకే పంట వేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ తరఫున మిక్స్‌డ్ ఫార్మింగ్‌కి వెళ్లవలసిందిగా చెబుతున్నాను. ఒక పంటలోరెండవ పంట కూడా

వేయమనండి. అప్పుడు అదనపు ఆదాయం వస్తుంది. ఆ మిక్స్‌డ్ క్రాప్ అయి సోయాబీన్, మినుములు వేస్తే ఆ పంట ఆదాయం ఆర్థికంగా పొందడమే కాకుండా దానితో పవర్ ట్రైయిలర్ నడిపించినట్లయితే అది గ్రీన్ మెన్యూర్‌గా భూమిని ఇంప్రూవ్ చేయడానికి ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది.

మన రాష్ట్రంలో ఇప్పటికి కేవలం 40 శాతం పంట విస్తీర్ణానికి మాత్రమే ఈ నాడు సాగునీటి సౌకర్యం ఉంది. 60 శాతం వరుణ దేవుని దయ మీద ఆధారపడి ఉంది కాబట్టి ముఖ్యమంత్రి నీరు, మీరు కార్యక్రమం పెట్టారు. కొంత మంది దానిలో ఉన్నదానిని అవగాహన చేసుకోకుండా విమర్శలు చేస్తూ ఉంటారు. పడిన వర్షాన్ని జాగ్రత్తగా నిల్వ చేసుకోవాలి. ఆ నీటిని పంటకు ఇచ్చి ఉత్పాదకత ప్రొడక్టివిటీ పెంచాలనే ఉద్దేశ్యంతో చేశారని తమ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో ఉన్న 487 స్ట్రెస్ మండలాలను పెద్ద ఎత్తున డ్రిప్ ఇరిగేషన్ క్రింద ఎంకరేజ్ చేసి కావలసిన కార్యక్రమాలను తీసుకుంటున్నాము.

గౌరవ సభ్యులు నిన్న అడిగారు. దేశం మొత్తం మీద డ్రిప్ ఇరిగేషన్‌కి సంబంధించి మహారాష్ట్ర తరువాత ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. ఇప్పటివరకూ 60,000 హెక్టార్లకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తే, రాబోయే రెండు సంవత్సరాలలో రెండున్నర లక్షల హెక్టార్లలో పెట్టాలనే పెద్ద ప్రణాళికతో ఈనాడు ముఖ్యమంత్రి ఫైనాన్షియల్ ఇన్‌స్ట్యూషన్స్ నుండి, నాబార్డ్ నుండి దానికి కావలసిన కృషి చేస్తున్నారని మనవిచేస్తున్నాను. అన్నింటికన్నా ముఖ్యమయినది వ్యవసాయం. సరయిన మంచి విత్తనం కావాలి. వీలయినంతవరకూ రైతులు బయట కొనుక్కునే పని లేకుండా తాము పండించే దానిలో మంచి నాణ్యత కలగిన విత్తనాలను వారే చేసుకోవాలి, కొనుక్కునే అవసరం లేదు. ఈ సంవత్సరం బి.టి. విత్తనాలు 450 గ్రాములు రు.1600 చేసి అమ్మిన పరిస్థితి ఉంది. వీలయినంతవరకూ రైతులకు సీడ్ విలేజ్ కాన్సెప్ట్‌ని బాగా ఎంకరేజ్ చేస్తున్నాము. 5 కిలోల ఫౌండేషన్ సీడ్‌ని ఇచ్చి దానిలోంచి తయారుచేసిన విత్తనాలను రైతులు ఉంచుకునే విధంగా లక్షలాది పార్సెల్స్‌ని సరఫరా చేస్తున్నాము. రాబోయే సంవత్సరానికి కావలసిన విత్తనాలను ఏ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ సీడ్ విలేజ్ కాన్సెప్ట్‌లో కావలసిన సీడ్‌ని పొజీషన్ చేసుకోవడానికి కావలసిన కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది.

ముఖ్యంగా ఈనాడు మన ఆంధ్ర రాష్ట్రంలో 9 సంవత్సరాలు చూస్తే, రెండు సంవత్సరాలే సరయిన పరిస్థితులు ఉన్నాయి. ఏడు సంవత్సరాలలో దాదాపు 5 సంవత్సరాలు కరువు, 2 సంవత్సరాలు అధిక వర్షాలతో రైతాంగం నష్టపోయిన పరిస్థితి జరిగింది. శస్య విప్లవం తరువాత పశువుల ఎరువు కాకుండా, యూరియా పొటాష్ మీద ఆధారపడిన తరువాత మట్టి చాలా బలహీనపడింది. కాబట్టి భూమి సారం పెంచాలనే ఉద్దేశ్యంతో ఈనాడు పెద్ద ఎత్తున గ్రీన్ మెన్యూర్ సీడ్‌ని మొదటిసారి ఇచ్చాము. గత సంవత్సరం 62,000 క్వింటాళ్లు రాష్ట్రం మొత్తం మీద సరఫరా చేయడం జరిగింది. మంచి ఫలితాలు కనబడ్డాయి. వచ్చే సంవత్సరం 50,000 క్వింటాళ్లు ఇవ్వాలని అనుకుంటున్నాము. ముఖ్యంగా బయటి ఫెర్టిలైజర్స్ బాగా ఎంకరేజ్ చేయాలని అనుకుంటున్నాము. ఈనాడు చాలా మంది పురుగు మందులను విచక్షణారహితంగా కొడుతున్నారు. అవసరమో, అనవసరమో చూడడం లేదు.పక్క రైతు కొడుతున్నాడని తనూ కొట్టడం జరుగుతోంది. డబ్బు లేకున్నా అప్పు చేసి కొని కొట్టడం జరుగుతోంది. ఇది చాలా దురదృష్టకరమయిన విషయం. ఈనాడు పెస్ట్ మ్యానేజ్‌మెంట్ పద్ధతులు వచ్చాయి. తన చేతుల్లో ఉన్న శనగ పచ్చపురుగును తాను వేసి, తిరిగి వాటి రసంతో మందులు కొట్టేట్లయితే ఆపగలిగే పరిస్థితులు కూడా ఉన్నాయి. అలాగే ట్రైకోడెమో తయారుచేసుకోవచ్చు. ఇవన్నీ అతి తక్కువ ఖర్చుతో పల్లెసీమల్లో ఆడవారే రైతుకుటుంబాలలో డ్వాక్రా గ్రూపులలో చేసుకోవచ్చు. రు.11,000 ఖరీదు చేసే ట్రేసర్ మందును ఎందుకు అనుమతించారని అప్పుడు గౌరవసభ్యులు అడిగారు.

రా.7.10

ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ . రైతులు కావాలంటె నేను వద్దు అని చెప్పను . నేను ఆపాలన్నా అది న్యాయం కాదు . ఇవ్వకపోతే ఇవ్వలేదు అంటారు . క్యూలు కట్టుకుని, లాఠీఛార్జి జరుగుతుంటె కనీసం పురుగు మందులు ఇవ్వలేదంటారు . వారి డబ్బుతో కొంటున్నాడు అని విమర్శ చేసే సందర్భాలు కూడా వున్నాయి . అందుమూలంగా దీనిని ప్రభుత్వం వీలైనంతవరకు ఎంకరేజ్ చేయకుండా మేము సమర్ధవంతంగా అమలు చేస్తున్నాము . 6-7 సంవత్సరాల క్రితం 11 వేల టన్నులు పెస్టిసైడ్సు వాడారు . దదాపు 3,400 టన్నులకు తగ్గించాము . దీన్ని ఇంకా బాగా తగ్గించాలనేదె మా ప్రయత్నం . ఈనాడు సాయిల్ టెస్టింగు లెబొరెటరిస్ 25 నుంచి 52కు పెంచడం జరిగింది . 4 లక్షల సాంపుల్స్‌ను పరీక్ష చేస్తున్నాము . వేసె పంటను బట్టి, ఇంకా వేయాల్సిన పోషకాలనుబట్టి, సాయిల్ టస్టింగ్ సాంపిల్ బేస్డు రిజల్ట్సు పంపిస్తున్నాము . ఫెర్టిలైజర్సు వినియోగంలో కుడా ఎకరేజ్ మేనేజ్‌మెంటు కూడా వేస్టుఫుల్ కాకుండా , ఖర్చు తగ్గించే దిశలో ప్రయత్నం చేస్తున్నాము . వేరుశనగ పంటకు జిప్సమ్ వాడినట్లయితే యీల్డింగ్ పెరుగుతుంది . ఆయిల్ కంటెంటు పెరుగుతుందనే ఉద్దేశ్యంతో అనంతపూర్ , ఇంకా కొన్ని జిల్లాలలో 50 వేల మెట్రిక్ టన్నులు జిప్సమ్ ఫ్రిగా ట్రన్సుపోర్టు చేసి రైతాంగానికి అందించడం జరిగింది . ఫ్లై యాష్ ను కూడా ట్రాన్సుపోర్టు సబ్సిడి ఇచ్చి కృ షి చేశాము . పండించిన ధాన్యం అముకునే విషయంలో - ఇబ్బంధులు పడకుండా, ప్రమాణాలు పాటించడానికి ఫేర్ ఏవరేజ్ క్వాలిటి ఏర్పాటు చేస్తున్నారు . ధాన్యంలో రాళ్ల, రప్పలు, చిన్న చిన్న తప్ప తాళ్లు గురించి అవగాహన సరిగా లేదు . దానిగురించి ఫస్టుటైమ్ పెద్ద ఎత్తున పుస్తకాలు వేయడమే కాకుండా, మాటలు చెప్పడమే కాకుండా దానికి కావలసిన ఫాన్సు, క్లీనర్సు, డ్రయర్స్ వీటిని సబ్సిడితో అందించి రైతులకు అవేర్‌నెస్ తెచ్చాము . దాని మూలంగా 95 శాతం ఫేర్ ఏవరేజ్ క్వాలిటికి వచ్చింది . ఒక్క 5శాతం మాత్రం లోపం వుంది . పండించిన పంటలయొక్క నాణ్యత ప్రమాణాలు పెంపొందించవలసిన అవసరం వుంది . ఆవిధంగా వ్యవసాయ రంగంలో కొంత యాంత్రికత జరుగలేదు . మొత్తం అంతా చేయాలి అనుకోవడం లేదు . వీలైనంతవరకు రైతు యొక్క , మానవ శ్రమ , హ్యూమన్‌డ్రడ్జరి తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము . దాంట్లో భాగంగా ఈ ప్రభుత్వంంం పోయిన సంవత్సరం 3 కోట్లు సబ్సిడి ఇచ్చింది . ఈ సంవత్సరం 7 కోట్లు వ్యవసాయ డిపార్టుమెంటు నుంచి - 10 కోట్లు మార్కెటింగు డిపార్టుమెంటు నుంచి ఇస్తున్నాము . పవర్ టిల్లర్లు, ఇతర పనిముట్లు ఇచ్చాము . చిన్న రాష్ట్రాలు అయిన పంజాబ్, హర్యానాలో వెయ్యి హెక్టార్లకు 45 ట్రాక్టర్లు వున్నాయి . మన రాష్ట్రం వ్యవసాయికంగా ఎంతో పురోగమునం చెంది, అన్నపూర్ణ అని పేరు వున్న రాష్ట్రం లో వెయ్యి హెక్టార్లకు 10 ట్రాక్టర్లు మాత్రమే వునానయి . సన్నకారు రైతులు ఎక్కువగా పవర్ టిల్లర్సును ఎంకరేజ్‌చేయాలి అనుకుంటున్నాము . 1/3 సబ్సిడి ఇస్తున్నాము . ఖాళీగా వున్న పోస్టుల గురించి మాట్లాడారు . ఈ సంవత్సరం 310 మంది ఎగ్రికల్చరు ఆఫీసర్సుకు పోస్టింగు ఆర్డర్సు ఇచ్చాము . ఒక 16 - 20 పోస్టులను కోర్టు ఆర్డర్ వల్ల భర్తీ చేయలేదు . 2003 మంది మల్టీ పర్పస్ ఎక్సుటెన్షన్ ఆఫీసర్సును కాంట్రాక్టు బేసిస్ మీద తీసుకోవడం జరిగింది . డిప్లొమా హోల్డర్సును, ఎగ్రికల్చరు గ్రాడ్యుయెట్సును, బిఎస్‌సి.గ్రాడ్యుయేట్సును 2000 హెక్టార్సుకు ఒక ఎక్సుటెన్షన్ ఆఫీసర్ వుండాలి . అట్లగే, ఎగ్రి బిజినెస్, ఎగ్రి ఎకానమి సెంటర్సు పెట్టాము . నాబార్డు నుంచి మంచి స్కీమ్సు ఉన్నాయి . ట్రయినింగుప్రొగ్రామ్సు నిర్వహించబడుతున్నాయి . ఆ ట్రయినింగు ద్వారా అభివృద్ధి చేయడం, ఇంకా ఎక్కువ మందికి ఉపయోగించే విధంగా ముందుకు రావలసిన అవసరం వుంది . తరువాత, ప్రభుత్వం మన వ్యవసాయ విశ్వవిద్యాలయం తరఫున ప్రత్యేకంగ ఆ ఒక గంట తేజ టివి . లో సా . 6 - 7 గంటలవరకు రైతులకు తెలియచేస్తే కార్యక్రమం తీసుకున్నాము . ఒక అరగంట సైంటిస్టులుగాని, డిపార్టుమెంటు వారు గాని, క్వశ్చన్ ఆన్సర్స్ అడిగితే తీర్చడానికి కావలసిన కర్యక్రమం తీసుకున్నాము . మన రాష్ట్ర ప్రభుత్వం ఆ పని చెస్తున్నది. అంతకు ముందు ఈటివి . విశ్వవిద్యాలయం తరఫున వారి ద్వారా తెలియచేయడం జరుగుతున్నది . ప్రైవేటు ఛానల్ అయినా కూడా ంతాంగానికి సమాచారం తెలియచెప్పాలి అనే ఉద్దేశ్యంతో ఆ విధంగా కార్యక్రమం తీసుకున్నాము . పబ్లిక్, ప్రైవేటు ఎక్సుటెన్షన్‌కు ఎంకరేజ్ చే యడానికి కావలసిన కార్యక్రమం తీసుకున్నాము . వ్యవసాయ రంగంలో అంత్యోదయ ప్రాజెక్టు ద్వారా అవగాహన పెంచి, స్కిల్స్ అప్‌గ్రెడేషన్ చేస్తున్నాము . ఇతర దేశాలలో అల్లోపతి మెడిసిన్‌లో సైడ్ ఎఫెక్ట్సు వస్తున్నాయని మన ఆయుర్వేద వైద్యం ప్రొడక్ట్సుకు డిమాండు పెరిగింది . కొన్ని వేల కోట్లు ఎక్సుపోర్టు చేస్తున్నాము . ఆయుర్వేదం పుట్టింది మనదేశంలో . వాల్యూ అర్ధం చేసుకోవాలి

. దానికి కావలసిన ప్రోత్సాహం ఇజవ్వాలి . అందుకని మెడిసిన్ ఏరోమాటిక్ వైద్యం చేయడానికి కార్యక్రమం తీసుకున్నాము.. ముఖ్యంగా, పండించిన వాటిని అమ్ముకునే సందర్భంలో ఎగ్రి ఎక్సుపోర్ట్సు జోన్సు కిలకమైన పాత్ర వహిస్తున్నది . అటు చిత్తూరులో మామిడిపళ్లు,విజిటెబుల్స్ ఎక్సుపోర్టు కూడా ఎగ్రి ఎక్సుపోర్టు జోన్సు పెట్టాము . విజయవాడలో మామిడి పళు ఎక్సుపోర్టు సెంటరు పెట్టడం జరిగింది . హైదరాబాదులో ద్రాక్ష పళ్లు, విజిటెబుల్స్‌కు సంబంధించిన ఎక్సుపోర్టు సెంటర్సు పెట్టాము . విశాఖపట్నంలో ఫిషరిస్ ప్రొడక్ట్సుకు ప్రాధాన్యం పెరిగింది . వాటిని ఎక్సుపోర్టు చేయడం జరిగింది . హైదరాబాదులో పౌల్ట్రి ఎగుమతులకు చాలా అవకాశాలున్నాయి . అట్లాగే, ఈస్టు గోదావరి, వెస్టు గోదావరి, కృష్ణా , గుంటూరు ఈ బెల్టు నుంచి బియ్యాన్ని ఎక్సుపోర్టు చేయడానికి చాలా అవకాశాలున్నాయి . కాకినాడపోర్టు, విశాఖపట్నం పోర్టు నుంచి అవకాశాలున్నాయి . దానికి కావలసిన ఒక పథకాన్ని కూడా తయారుచేస్తున్నాము . దీంట్లో ముఖ్యంగా ఎగ్రి ప్రొసెస్ చాలా డెవలప్‌కావలసిన అవసరం వుంది . ఇవాళ మనదేశంలో వ్యవసాయోత్పత్తులుగాని, 7 పర్సెంటు ప్రొసెస్ లోపం వుంది . దేశంలో 70 – 80 శాతం ప్రొడక్ట్సుప్రొసెస్ చేయాలి . దాని వల్ల వేస్టేజి పోతుంది . పోస్టు హార్వెస్టు మినిమైజ్ అవుతుంది . రైతాంగానికి డిమాండు సస్టెన్సు రావడానికి అవకాశం వుంటుంది . దీంట్లో, ఫారమ్ కాంట్రాక్టు చాలా అవసరం ఎందుకంటె, మన దేశంలో వున్న సన్నకారు, చిన్నకారు రైతులకు సంబంధించి ఎన్నోసార్లు మీటింగులో ప్రతి సంవత్సరం చెప్పాను . క్రెడిట్ ప్లాను దాంట్లో పాల్గొంటున్నాము . న్యాయంగా, వ్యవసాయ రంగానికి ఇవ్వవలసిన ఆ క్రెడిట్ వుందో, అప్పు సరిగా అందడం లేదు . అందుకోసం దేశంలో చూస్తే, 15 నుంచి 10 పర్సెంటుకు తగ్గింది . ఒ క విషయం ఏమిటంటె, 20 పర్సెంటు మన ఆంధ్రప్రదేశ్ నుంచి ఇస్తున్నాము . దేశంలో ఒక కోటి కిసాన్ క్రెడిట్ కార్డులు వుంటె, 1/3 మంది ఆంధ్రప్రదేశ్ నుంచి వున్నారు అని మీకు తెలుసు . కాంట్రాక్టు ఫారమ్ వుంటె, ఎగ్రో ప్రొసెస్ ఉత్పత్తి చేసిన రైతులకు మధ్య అవగాహన కుదరాలి అనే దానికోసం ఇప్పటికె మేజ్ ఫార్మర్సుకు, పౌల్ట్రిలో ఒక మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగు ఏర్పాటు చేయడం జరిగింది . ఏరకంగా మెమోరాండంఆఫ్ అండర్‌స్టాండింగు పెట్టాలి,. రాష్ట్రంలో ఒకటి పెట్టారు . కాంపెన్‌సేషన్ చేయడానికి, రిప్లేసు చేయడానికి మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగు పట్టాము . ఇచ్చిన కార్యక్రమం ప్రకారం కొనుగోలు చేసే విధంగా ఎగ్రిమెంటు చేసి, కావలసిన విధి విధానాలను తయారు చేస్తున్నాము . మన ఆంధ్ర రాష్ట్రం స్పైసెస్‌లో మిర్చి, టర్మరిక్‌లో మన రాష్ట్రమే నెంబరు వన్ .

రా.7.20

దీనికి సంబంధించి ఇప్పటివరకు కూడా మినిమమ్ సపోర్ట్ ప్రైస్ లేదు. మొన్న ఈమధ్య అగ్రకల్చర్ ప్రైస్ కమీషన్ వారు హైదరాబాదు వచ్చారు. వారితో చెప్పి ఈ రెండు పంటలకు కూడా ఎందుకంటే తతిమ్మా వారు అడగడం లేదు. ఎక్కువగా మనం వేసే పంట కాబట్టి దానిని మనం డిమాండ్ చేశాము. మన రాష్ట్ర రైతాంగానికి ఉపయోగించేది కాబట్టి తప్పనిసరిగా దానిని పరిశీలించి దానికి కావలసిన నిర్ణయాలు చేస్తాము అన్నారు. యూనివర్శిటీ వారు కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ ఆ పర్టిక్యులర్స్ డేటా కలక్ట్ చేస్తున్నారు. ఈనాడు స్పైసెస్ బోర్డ్ కొచ్చిన్‌లో ఉంది. మన రాష్ట్రంలో పండిస్తున్న మిర్చి, టర్మరిక్ ఇవన్నీ కూడా మనకు స్పైస్ బోర్డ్ కావాలని ఒక రీజియనల్ ఆఫీస్ కావాలని డిమాండ్ చేస్తే గుంటూరులో రీజియనల్ ఆఫీస్ కూడా పెట్టారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా వ్యవసాయ రంగంలో రైతాంగాన్ని ఆదుకోవడానికి చేయగలిగింది చేస్తున్నాము. అంటే ఇప్పుడు చేసింది అంతా బ్రహ్మాండంగా సరిపోతుంది అని చెప్పబోవడం లేదు. ఈనాడు ఎంత చేసినప్పటికీ కూడా చేయవలసింది చాలా ఉంది అన్నది నగ్న సత్యం. ఎందుకంటే ఈనాడు వ్యవసాయ రంగం నుంచి స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్స్, నేషనల్ డొమెస్టిక్ ప్రొడక్ట్స్ దానికి వెళ్లే కంట్రిబ్యూషన్ కాని అగ్రికల్చర్ అండ్ ఎలైడ్ సెంటర్ ఇస్తున్న ఎలకేషన్స్ చూసుకుంటే తగినంత ప్రపోర్షనేట్‌గా లేవు అన్నది మన ముందు ఉన్న నగ్న సత్యం. అయితే ఉన్న దానిలో అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. ఉదాహరణకు – నిరుడు అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ పైన రు.70 కోట్లు పెట్టాము. ఈ సంవత్సరం రు.65 కోట్లు పెట్టాము. కొత్తగా ఇప్పుడు హార్టికల్చర్‌కు రు.100 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందాక మంత్రి గారు చెప్పారు. హార్టీకల్చర్ డెవలప్‌మెంట్ బోర్డ్ పెట్టారు. ఈ ప్రభుత్వ పక్షంగా ఉన్న వనరులను మాక్జిమమ్ ఏలకేషన్ చేసుకుంటూ వస్తున్నాము.

ముఖ్యంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గురించి చెప్పవలసిన అవసరం ఉంది. మన ఏ.పి వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆచార్య రంగా విశ్వ విద్యాలయం చక్కటి కృషి జరిపింది. న్యాయంగా మన వారు తయారు చేస్తున్నటువంటి హై ఈల్డ్ వెరైటీ ఎన్నో రాష్ట్రాలలో లేదు. స్వర్ణ మసోరి ఎమ్‌పియు 70:29 వెస్ట్‌బెంగాల్‌లోకాని, యు.పి లో కాని బీహార్ లో కాని లేదు. మన వారు పెద్ద ఎత్తున పెంచుతున్నారు. అలాగే బిపిటి 5204 మనం రూపొందించిన దానిని ఈనాడు కర్నాటక పెద్ద ఎత్తున వాడుతున్నారు. మొన్నటి దాకా 1001 పెద్ద ప్రాబ్లమ్ ఉంది. ప్రతి సంవత్సరం మంత్రి గారు ఇక్కడ నుంచి ఢిల్లీ వెళ్లి వారితో పేచీ పడి ఇది ఫైన్ వెరైటీ, తీసుకుంటారా, లేదా అని బాగా ప్రెజర్ పెట్టి దానికి ఆర్డర్ తేవలసిన పరిస్థితి ఉండేది. దానిని రీప్లేస్ చేయడానికి చాలా గట్టి ప్రయత్నం చేశాము. ఈనాడు 10:61 వెరైటీ ఎమ్‌పియు 1001 కాని ఐఆర్ 64 కాని ఈనాడు రీప్లేస్ చేసింది. జగిత్యాల 1798, జగిత్యాల 384 బ్రహ్మాండమైన వెరైటీస్ అందుబాటులోకి వ్యవసాయ విశ్వవిద్యాలయం పెంచగలిగింది. నిరంతరంగా ఇంకా అనేక పంటలు ఏ విధంగా అయినా పండించడానికి కృషి చేస్తున్నారు.

ప్రతి జిల్లాలో కూడా ఆటోమ్యాటిక్ వెదర్ ఫోర్‌కాస్ట్ ఎక్విప్‌మెంట్ పెట్టాము. దాని ద్వారా రాబోయే 24 గంటలలో, 48 గంటలలో పెస్ట్ ఏ రకంగా వచ్చే అవకాశం ఉందీ అన్న సమాచారం కూడా తేజ టి.వి లో తెలియజేస్తున్నాము. అలాగే ఎంబ్రియో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఇన్ లైవ్ స్టాక్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో దానికి సంబంధించి కొన్ని కార్యక్రమాలు చేయడం జరిగింది. అలాగే నెదర్‌ల్యాండ్ సహకారంతో రు.2.50 కోట్ల వ్యయంతో బయోటెక్నాలజీ డెవలప్‌మెంట్‌కు కావలసిన కార్యక్రమం తీసుకున్నాము.

అలాగే సెలైన్ ల్యాండ్స్ ఉన్నాయి. సముద్ర కోస్తా ప్రాంతంలో అక్కడక్కడా కొన్ని చోట్ల కంటిన్యుయస్ నీరు నిలిచిపోయి సెలైనిటీ డెవలప్ అయినవి కొన్ని లక్షల హెక్టార్ల భూమి ఉంది. దానిలో సెలైనిటీ తీసి వేసి, మార్పు చేసి దానిలో మంచి పంట పండించుకోవడానికి కావలసిన విధంగా సబ్ సర్‌ఫేస్ డ్రైనేజ్ సిస్టమ్‌ను ఆల్‌రెడీ ప్రకాశం జిల్లాలో ప్రయోగాత్మకంగా చేయడం జరిగింది. నెదర్‌ల్యాండ్ సహకారంతో దానిని పెద్ద ఎత్తున కొన్ని లక్షల ఎకరాలు చేయడాకి రు.24 కోట్లతో స్కీమ్ తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రపంచ వాణిజ్య సంస్థ నేపథ్యంలో క్వాలిటీ బియ్యంలోనే కాకుండా ఇతర పంటలలో కూడా తేవాలంటే పెస్టిసైడ్స్ పూర్తిగా తగ్గించవలసిన అవసరం ఉంది. కాబట్టి కాన్షియస్‌నెస్ పెంచవలసిన అవసరం చాలా ఉంది. ఎందుకంటే ఇతర దేశాలలో ఈనాడు వారు 'హక్ ఆఫ్' అంటే ఒక పంట అది చేను దగ్గర నుంచి ప్రాసెస్ అయ్యేవరకు వివిధ దశలలో హైజెనిక్ కండిషన్స్ ఏవి ఉన్నాయో అవి ముట్టుకుంటున్న మనుషుల చేతులకు గ్లోస్ వేసుకున్నారా, లేదా, సుచిగా, శుభ్రంగా ఉన్నారా, లేదా ఇన్ని చేసినా కానీ అనుమానించే పరిస్థితులలో క్రిమేపీ మామూలుగా మన దేశంలో ఉన్న పరిస్థితులు రైతాంగం ఊహకు అందే విషయం కాదు. చాలామంది ప్రాసెసర్స్‌కి కూడా తెలియదు. అందు మూలాన పెద్ద ఎత్తున అవన్ని తేవడానికి ఆ ప్రయత్నం కూడా చేస్తున్నాము.

అలాగే అగ్రికల్చర్ ఎలక్ట్రిసిటీ టారిఫ్ గతంలో చాలా డీటెయిల్డ్‌గా డిస్కస్ చేశాము. వాస్తవానికి ఇతర రాష్ట్రాలలో ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా కూడా ఆంధ్ర రాష్ట్రం 3 హెచ్‌పి, 5 హెచ్‌పి, 10 హెచ్‌పి వ్యవసాయ విద్యుత్ రేట్లు తక్కువ అని మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారు చాలా దూరదృష్టితో ముందు నుంచీ కరెంటు ఉత్పత్తి కూడా పెంచడం వల్ల ఈనాడు ఈ మాత్రం చేయగలుగుతున్నాము. కొన్ని రాష్ట్రాలలో నాలుగు గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి. రెండు రోజులకు కూడా కరెంటు ఇవ్వలేని పరిస్థితి జరుగుతున్నదని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ సందర్భంగా నేను చెప్పిన వాటిలో మన గౌరవ సభ్యులు కట్‌మోషన్స్‌లో ప్రస్తావించిన అంశాలు చాలా వరకు వచ్చాయి. కాబట్టి వాటిని ఉపసంహరించుకుని వ్యవసాయ డిమాండ్స్‌ను పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులను హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకసిర):– అధ్యక్షా, అగ్రికల్చర్ మినిస్టర్ గారిని రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. మంత్రి గారు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తగ్గించాలి అన్నారు. ఇవ్వాళ రు.50 లు హార్స్ పవర్ ఉన్న దానిని రు.500 లు చేశారు. ఒక లీటర్ డీజిల్ రు.8 లు ఉన్నదానిని రు.25 లు చేశారు. బ్యాగ్ యూరియా రు.110 లు ఉంటే రు.280 లు చేశారు. ఇవన్నీ గవర్నమెంట్ ఆధీనంలో ఉన్నవి. వాటిని తగ్గిస్తారా? ఇవి మీరు తగ్గిస్తే కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ ఆటోమ్యాటిక్‌గా తగ్గుతుంది. మిగిలినవి మీ చేతిలో లేనివి చాలా ఉన్నాయి. సీడ్, పెస్టిసైడ్స్ వాటి పైన టాక్స్‌లు తగ్గిస్తే అది కూడా తగ్గుతుంది. అవన్నీ ఏమీ తగ్గించకుండా మీరు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తగ్గించండి అంటే కేవలం ఉచిత సలహా అవుతుంది. బాధ్యతా రహితం అవుతుంది. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తిగ్గించాలి అంటున్నారు. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తగ్గించడానికి ఇవి మాత్రమే ఉన్నాయి నాకు తెలిసినంతవరకు. ఈరోజు రైతులు ఇంకో విధంగా దుబారా పెట్టేది ఏమీ లేదు. దీనిని మీరు ఏ విధంగా తగ్గిస్తారు దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. Ball is in your court. ఇవ్వాళ గిట్టుబాటు ధరలు నియంత్రించేది ఎవరు చేస్తున్నారు? మీరు ఈ రాష్ట్రంలోనే, ఈ దేశంలోనేఎన్నటికీ కూడా చాలా మార్గదర్శకంగా ఉంటామని చెప్పుకుంటున్నారు. ఈరోజు రైతులకు స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ ఏర్పాటు చేసి వారి ధరలు వారు నిర్ణయించుకునే విధంగా విప్లవాత్మకమైన రీతిలో ఏదైనా చేసే ఆలోచన ఉందా?

మూడవ విషయం. 20 లక్షల ఎకరాలలో అనంతపురం జిల్లాలో గ్రౌండ్‌నట్ సీడ్ వేయాలి. మా ఫాదర్ చెబుతున్నారు. ఎప్పుడైతే వేప పూత బాగా పూస్తుందో అప్పుడు వేరుశనగ పంట బాగా అవుతుంది అని ఒకటే చెబుతున్నారు. ఈ సంవత్సరం పంటబాగా అవుతుంది. వర్షాలు బాగా వస్తాయి అని రైతాంగం అంటున్నారు. ఎందుకంటే వేప చెట్లు ఎక్కడ చూసినా తెల్లగా కనిపిస్తున్నాయి. పచ్చగా కనపడడం లేదు. వేప పూత బాగా ఉంది. మాకు కూడా విశ్వాసం ఉంది. వర్షాలు వస్తాయి. పంట వస్తుంది. 20 లక్షల ఎకరాలలో వేరుశనగ వేయాలంటే కనీసం 20 వేల ఎకరాలకు సరిపడా వేయడానికి కూడా విత్తనం లేదు. వేరుశనగ విత్తనం ప్రొక్యూర్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దానిని క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

క్రాప్ ఫెయిల్యూర్ అయినప్పుడు ఇన్స్యూరెన్స్ రైతులకు వెంటనే రావాలి. దానికి ఒక ప్రధానమైన ప్రతిబంధకం గవర్నమెంటాఫ్ ఇండియాలో వారు తీసుకున్న నిర్ణయాలు దెబ్బ అయితే రెండవది జి.ఐ.సి వారు డబ్బు రిలీజ్ చేసినా, వారు ఒప్పుకున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన షేర్ వెంటనే రిలీజ్ చేయకపోవడం వల్ల మీరు ఇన్స్యూరెన్స్ డబ్బు రైతులకు చేర్చడం ఆలస్యం అవుతున్నది. ఫర్ ఎక్జాంపుల్ – మీకు కూడా రిప్రజెంటేషన్ ఇచ్చారు. మీరు కేవలం రు.20 లక్షలు రిలీజ్ చేయకపోవడం వల్ల పెనుగొండ, గోరంట్లలో ఎవరికీ రాలేదు. మా జిల్లా మంత్రి గారు ఉన్నారు. మంత్రి గారు చూశారు. వారి నియోజక వర్గంలో కూడా ఈనాటి వరకు ఏ రైతులకు ఇన్స్యూరెన్స్ అందలేదు. ఎందుకు జాప్యం జరుగుతున్నది? దానికి కారణాలు ఏమిటి? దానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటారు అన్నది తెలియజేయాలి.

అగ్రికల్చర్ మినిస్టర్ గారికి సంబంధించి క్లారిఫికేషన్ అడగాలి. రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. మీరు ఇప్పటికైనా ఆత్మహత్య చేసుకున్న రైతులకు – ఎందుకంటే మొన్న జీరో అవర్ అన్నారు. అది సరే ఏదో జరిగిపోయింది. డిమాండ్స్ మీద మాట్లాడండి అన్నారు. నాకు ఉన్న విశ్వాసం ఏమంటే నేను నిజంగా ఇంతవరకూ ఇక్కడ లేను. ఈ డిమాండ్స్ జరుగుతున్నాయి అంటే మళ్లీ రావడం జరిగింది. ఎందుకంటే ఈ డిమాండ్స్ మీద ఖచ్చితంగా పాజిటివ్‌గా రియాక్ట్ ఔతారని ఆశతో వచ్చాను. కానీ ఇంతవరకూ చెప్పలేదు. ఇప్పటికైనా ఆశిస్తున్నాను. బహుశా మీరు మర్చిపోయి ఉంటారు. ఒకసారి గుర్తు చేయమని మాకే వదిలినట్టు ఉన్నారు. ఎందుకంటే రైతుల మీద చాలా కన్సరన్ ఉన్న వారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించండి అని మిమ్ములను కోరుతున్నాను.

సెరికల్చర్ మినిస్టర్ గారు లేరు. ఎట్లా సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఉన్న మినిస్టర్ల దగ్గర క్లారిఫికేషన్స్ తీసుకోండి.
రా.7.30

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:– అధ్యక్షా, హార్టీకల్చర్ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను. మండలానికి ఒక అధికారిని పెట్టకపోతే హార్టీకల్చర్ డెవలప్‌మెంట్ కాదు. ఈనాడు అన్ని జిల్లాలలో కూడా బొప్పాయి తోటలకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తున్నారు. పక్కనే ఉన్నటువంటి కడప, కర్నూలు జిల్లాలకు ఇస్తున్నారు. అనంతపురం జిల్లాకు ఇవ్వడం లేదు. ఒక్కో జిల్లాకు ఎందుకు ఈ విధంగా మారుతున్నది? బొప్పాయ తోటలకు ఈ డ్రిప్ ఇరిగేషన్ ఫెసిలిటీ ఏదైతే ఉన్నదో దానిని అనంతపురం జిల్లాకు ఎక్స్‌టెండ్ చేస్తారా, లేదా? ఇక్కడ వీరు బడ్జెట్‌లో కేటాయించింది కాకుండా రు.1100 కోట్లతో ఈ డ్రిప్ ఇరిగేషన్ ఎక్స్‌టెండ్ చేద్దామనుకుంటున్నారు. మంచిదే. కానీ దీనిలో ఉన్నటువంటి మాకు ఉన్న సమాచారం ప్రకారం దీనిని పెద్ద ఎత్తున కంపెనీలకు ఇచ్చి గవర్నమెంట్ నేరుగా వారితో అగ్రిమెంట్ అయ్యి రైతు ఖచ్చితంగా ఇది తీసుకోవాలని వారి మీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది తప్పు అంటున్నాను. నేనే రెండు సంవత్సరాల క్రితం నా తోటలో డ్రిప్ ఇరిగేషన్ వేయాలనుకుంటే ఒకరు వచ్చారు. రు.33 వేలు అన్నారు. నేను నేరుగా మార్కెట్‌కు పోయాను. జైన్ కంపెనీ మంచి కంపెనీ. వాడు ఏదైతే రు.33 వేలు అడిగాడో దానిని రు.12 వేలకు తీసుకున్నాను. అంటే ఈ రోజు దాదాపు 200, 300 పర్సెంట్ మార్జిన్ ఉంది. మాకు ఉన్నటువంటి అనుమానం ఏమంటేఈ రు.1100 లు ఒక బూచీ రైతుకు చూపించి మీరు రాబోయే ఎలక్షన్స్‌లో రు.300, 400 కోట్లు దానిని కాజేసుకుని ఒక్కో నియోజక వర్గానికి ఒక్కో కోటి రూపాయలు మీ పార్టీ ఫండ్‌గా మీరు ఉపయోగించుకోబోతున్నారని ఈ రోజు స్పష్టంగా ఉంది. అందుకే చెబుతున్నాను.

(అంతరాయం)

చెప్పేది పూర్తిగా వినండి. నేను చెబుతాను. ఈ ప్రభుత్వం మీద ఈ అపోహ వచ్చింది.

(అంతరాయం)

మంత్రి గారూ నన్ను కంప్లీట్ చేయనివ్వండి.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, the Hon'ble Member has chosen this occasion to level charges of total dishonesty against this Government. He is also aware of the fact that he can not do this without giving an advanced notice.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– నేను పేర్లు ఏమీ చెప్పలేదు.

(అంతరాయం)

శ్రీ పి. అశోకగజపతి రాజు:– మన దురదృష్టం అధ్యక్షా, ఇక్కడ ఒక స్థాయిలో జరగవలసిన చర్చ. ఆ స్థాయి చాలా దిగజార్చి ఆయన స్వంత స్థాయికి తీసుకు వచ్చి this is totally incorrect. We are in a Parliamentary Democracy. అయితే మీరు ఏమి అనుకుంటున్నారు అంటే మేము బురద జల్లుతూ పోతాము. మీరు కడుక్కోండి అన్నట్లు. పైన ఎప్పుడూ బురద చల్లడమే తప్ప వేరే ఏమీ పని లేదు. Is this a Parliamentary Democracy? There should be an element of fairness in what we do. Is this fair...అని అడుగుతున్నాను. అభూత కల్పనలు చేసి మాట్లాడం న్యాయమా? What is this? Therefore, Sir, I would request you to kindly give the Member a direction to withdraw such

remarks. He should submit his apologies for making such remarks. దయచేసి తమరు ఆయనకు డైరెక్షన్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- నన్ను పూర్తిగా చెప్పనివ్వలేదు. వినండి. నేను ఏమంటున్నానంటే ఈ విధంగా మీరు చేయబోతున్నారు అనే అపోహ ప్రజలలో ఉంది. అందుకే - ఎస్ ఐ యామ్ టెల్లింగ్. కుప్పం ప్రాజెక్టులో కన్సల్టన్సీ అని రు.15 కోట్లు ఇచ్చారు. అక్కడ ఏమి జరిగింది? ఇచ్చారా, లేదా? ఇవ్వలేదు అని చెప్పండి. రు.15 కోట్లు ఇచ్చారు. ఇటీజ్ ఎ ఫ్యాక్ట్. అందుకోసం నేను చెబుతున్నాను. నేను స్వయంగా చూశాను. రు.33 వేలు అని అడిగింది నేను మంచి కంపెనీది రు.12 వేలకు కొన్నాను. ఈ అపవాదు మీకు రాకూడదు అంటే మీరు రైతుకు చెక్కు నేరుగా ఇవ్వండి. మీకు అపవాదు రాకూడదు అంటే నిజంగా మీ చేతులు చాలా నీట్‌గా క్లీన్‌గా ఉన్నాయి అనుకుంటే నేను మీకు సలహా ఇస్తున్నాను. మీరు ఫలానా వారి దగ్గరే కొనమని కంపెల్ చేయవద్దు. కావాలంటే ఐఎస్ఐ మార్క్ ఉన్న ఫలానా కంపెనీలు 10 ఉన్నాయి అని నోటిఫై చేయండి. వారే కొంటారు. కంపెనీ వారితో రైతులు బార్గెయిన్ చేసుకుంటారు. ఇంకో పది రూపాయలు తగ్గే అవకాశం ఉంది. అందువల్ల మ్యాంగో డిఫరెంట్ వెరైటీస్ ఉన్నాయి. ఎకరానికి రెండు వేల రూపాయల సబ్సిడీ మీరు ఫిక్స్ చేయండి. ఎకరానికి 5 వేలు, 10 వేలు సబ్సిడీ ఇస్తామని చెక్స్ నేరుగా మీరు ఐడెంటిఫై చేసిన రైతాంగానికి ఇవ్వండి. ఆ విధంగా ఇస్తే మీ మీద ఎటువంటి అపవాదు రాదు. ఒకవేళ నేను అనుకున్నది తప్పు అయితే ఆటోమ్యాటిక్‌గా మీకు ఎటువంటి అపవాదు రాదు. మీకు ఎటువంటి చెడు పేరు వచ్చే అవకాశం లేదు. లేకపోతే రైతాంగం ఏదైతే అనుకుంటున్నారో అని నిజం అయ్యే అవకాశం ఉంటుంది. మీరు దాని మీద చర్యలు తీసుకోవాలని మిమ్ములను కోరుతున్నాను.

రా. 7.40

ఇకపోతే అధ్యక్షా, సెరికల్చర్ . సెరికల్చర్ మినిస్టర్‌గారు పాపం సీటులో కూడ లేరు ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఉన్నారు, చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : సీట్లు కూడ మారిపోతున్నాయి. అధ్యక్షా, ఇదే శాసనసభలో గతంలో చెప్పడం జరిగింది. దుర్భిక్ష ప్రాంతాల్లో ముఖ్యంగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో కష్టాలు పడుతున్న స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ గురించి ముఖ్యమంత్రిగారు ఇక్కడనే హామి కూడ ఇచ్చారు. ఇంపోర్ట్ డ్యూటీని 30 నుండి 44 శాతం తగ్గించారని, దానిని నూటికి నూరు శాతం తగ్గేటట్లు కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు. ఇప్పటికి ఆరు నెలలు అయినా ఇంతవరకు తగ్గించలేదు, వారి స్వాధీనంలోనే ఉంది, వారి కనుసన్నుల్లోనే ఉంది, ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించలేదు. అదే విధంగా ఈ రోజున 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న 1778 మందిని ఈ రోజున ఊచకోత కోశారు. ఇదేమి న్యాయం ? ఈ రోజు తోటలను తీసేశారు. ఏమండీ ప్రభాకర్‌గారు, సెరికల్చర్ డిపార్టుమెంట్‌ను ఏదైన వైండ్ అప్ చేయడానికే మీరు సెరీకల్చర్ మినిస్టర్‌గా ఉన్నారా? ఆ చెడ్డపేరు మీరు ఎందుకు తెచ్చుకుంటారు? 1778 మందిని తొలగించారు. ఇది తప్పు. మీరు వారిని రీ-ఇన్‌స్టేట్ చేస్తారా లేదా? దానికి క్లారిఫికేషన్ ఇవ్వాలని మీ ద్వారా అడుగుతున్నాను.

డా. కె. హరిబాబు : అధ్యక్షా, నేను మొట్టమొదటగా మత్స్య శాఖ మంత్రిగారికి సంబంధించి వివరణ అడుగుతాను. ఈ రోజున ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి తొమ్మిది తీర ప్రాంతాల్లో ఉన్న అనేక గ్రామాల్లో మత్స్యకార్మికులు చేపల వేటనే ప్రధాన వృత్తిగా, ఆధారం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే చేపల వేటకు ఉపయోగించేటటువంటి మర పడవలకు సంబంధించి

డీజిల్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వారు పట్టేటటువంటి రొయ్యలను, చేపలను ట్రాన్స్‌పోర్టు చేసుకొని అమ్ముకోవాలంటే చేపల వేట లాభసాటిగా లేకుండా పోతున్నది. కాబట్టి మరపడవలకు, మెకనైజ్డ్ ఫిష్ బోటులకు ఉపయోగించే డీజిల్ ధరల మీద రాష్ట్ర ప్రభుత్వం అమ్మకం పన్నుకు కన్‌సెషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం కూడ హామీ ఇచ్చింది. మూడు కోట్ల రూపాయాల వరకు మేము సేల్స్ ట్యాక్స్ సబ్సిడీ ఇస్తామని చెప్పారు. బడ్జెట్‌లో ఏ పద్దు కింద ఆ మూడు కోట్ల రూపాయాల కేటాయింపు జరిగింది? అసలు కేటాయింపు జరిగిందా లేదా? జరిగినట్లయితే, ఆ యొక్క సబ్సిడీ పథకాన్ని ఏ విధంగా అమలు చేయాలో మొడాల్టీస్ ఏమైన తయారు చేశారా అని అడుగుతున్నాను.

ఇక ఉద్యానవన శాఖ మంత్రిగారిని వివరణ అడుగుతున్నాను. ఈ రోజున వ్యవసాయం మన రాష్ట్ర రైతాంగానికి మంచి అవకాశాలు ఇస్తున్నది. అనేక వేల కోట్ల రూపాయాల విదేశీ మారక ద్రవ్యంను వెచ్చించి క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకొంటూ ఉంటే, ఈవేళ మన అదృష్టవశాత్తు పెట్రోల్‌లో ఇథనాల్ కలిపి ఉపయోగించుకోవడానికి అవకాశం మన దేశానికి లభించింది. ప్రభుత్వం కూడ అయిదు శాతం పెట్రోల్‌లో ఇథనాల్ కలిపేందుకు అనుమతి ఇచ్చింది. చెరుకు పంటను పండించి, తద్వారా చక్కెరను ఉత్పత్తి చేయడం ద్వారా ఇథనాల్ తయారుచేయవచ్చు. కాబట్టి చెరుకును ఎక్కువగా ఉత్పత్తి చేసే రైతులకు ఎక్కువ ఆదాయం సమకూర్చేందుకు, విదేశీ మారక ద్రవ్యాన్ని మనం పొదుపు చేసుకోవడానికి మన హార్టికల్చర్ శాఖ ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నది? ఈ రాష్ట్రంలో ఇథనాల్ రాబోయే సంవత్సరాల్లో ఎంత ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది? ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నది? అట్లాగే ఈ రోజున పూలకు , పండ్లకు, కూరగాయలకు అత్యధిక ఎగుమతి అవకాశాలు వచ్చాయి. రానునటువంటి సంవత్సరాల్లో మన రాష్ట్రం నుండి ఎగుమతి లక్ష్యం ఏమైన పెట్టుకున్నారా? పెట్టుకున్నట్లయితే ఆ లక్ష్యాన్ని సాధించడానికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

ఇక వ్యవసాయ శాఖ మంత్రికి సంబంధించి వివరణ అడుగుతున్నాను. ఈ రోజున చైనాలాంటి దేశం ఔషధ మొక్కల ఎగుమతి ద్వారా సంవత్సరానికి 50 వేల కోట్ల రూపాయాల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నది. మన దేశంలో చైనా కంటే అధికమైన అవకాశాలున్నాయి. కాబట్టి ఈ వేల కోట్ల రూపాయాల పరిమాణంలో మన రాష్ట్రం నుండి ఈ ఔషధ మొక్కల ఎగుమతులు చేసి ఎన్ని వందల కోట్ల రూపాయాలను రానున్న సంవత్సరాల్లో ఎగుమతుల ద్వారా ఆర్జించాలని లక్ష్యంగా మీరు పెట్టుకున్నారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? మీరు ఇస్తున్న ప్రోత్సహకాలేమిటి?

ఇక సివిల్ సప్లయిస్ శాఖామాత్యులకు సంబంధించినది అడుగుతున్నాను. ఈవేళ రాష్ట్రంలో మనం దీపం పథకం అమలు చేస్తున్నాం . గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద మహిళలకు దీపం పథకం కేటాయించాం . పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేద మహిళలకు కూడ దీపం పథకం వర్తింప చేస్తున్నాం . గౌరవ మంత్రిగారు సూటిగా అడగమంటున్నారు కాబట్టి, సూటిగానే అడుగుతాను, విశాఖపట్టణం నగరంలో పట్టణ పేద మహిళలకు మీరు కేటాయించిన దీపం పథకం కింద ఇంత వరకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వలేదు. కాబట్టి విశాఖపట్టణంలో పేద మహిళలకు ముందుగా ప్రకటించిన విధంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తారా?

ఇక సహకార శాఖకు సంబంధించి వివరణ అడుగుతున్నాను అధ్యక్షా . ఈ రోజున ప్రతి రోజు కూడ మనం పేపర్లో చూస్తు ఉన్నాం . వివిధ కోఆపరేటివ్ బ్యాంకులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ డిపాజిటర్లు చాల కష్టాల పాలవుతున్నారు. రోజుకు ఒక కోఆపరేటివ్ బ్యాంక్ మూతపడే పరిస్థితి వస్తున్నది. దీనిని గమనంలోకి తీసుకొని రానున్న రోజుల్లో కోఆపరేటివ్ బ్యాంకులు కష్టాల బారిన పడకుండా, డిపాజిట్‌దార్ల హక్కులను పరిరక్షించడానికి ఈ బ్యాంకులు మూతపడకుండా ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నారు? ఏ విధమైన ప్రణాళికలు మీరు అమలు చేయబోతున్నారో తెలుపవలసిందిగా మీ ద్వారా కోరుకొంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా మత్స్య శాఖకు సంబంధించి బి.సి.వెల్ఫేర్ మినిస్టర్ గారిని కొన్ని విషయాలపై క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో మేము కట్ మోషన్స్ కూడ ఇవ్వడం జరిగింది. బోగస్ సభ్యులను ఏరివేసి, వాస్తవంగా వృత్తి మీద ఆధారపడిన వాళ్లతో సొసైటీలు నడిపించి, వాటిల్లో వచ్చే లాభాలను వారికే కేటాయించాలని చెపితే, ఇప్పటి దాకా అది ఎందుకు అమలు జరగలేదు? దీని మీద మత్స్యశాఖ మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించే వాళ్లు అయితే ఇది ఎందుకు జరుగుతున్నది? ఏదో ఒక సొసైటీ చేసిన అభ్యర్థనను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సొసైటీలను ఎందుకు ఆపేశారు? ఇప్పటికే కరవు వల్ల చెరువుల్లో నీళ్లు లేవు. కాబట్టి అటువంటి చెరువుల లీజులు రద్దు చేయడానికి ఎం .ఆర్.ఓ. సర్టిఫికేషన్ కావాలి. దాని కోసం మత్స్యకారులు పడరాని పాట్లు పడుతున్నారు. చెరువులన్నీ ఎండిపోయాయి. అంచేత ఇబ్బంది పడుతున్నారు. మీరు సీడ్ సప్లయ చేస్తామన్నారు. మీరేమి చేయడం లేదు, ఆ కంట్రాక్టర్లే సప్లయ్ చేస్తున్నారు. వీరి వల్ల వస్తున్నది ఏమీ లేదు. దీని విషయంలో ఏ రకమైన చర్యలు తీసుకొంటున్నారు? వీళ్లకు సంబంధించి ఆ రకమైన దోపిడీని నిరోధించి, కంట్రాక్టర్లు బలిసిపోకుండా,మత్స్యకారులు దెబ్బతినకుండా ఏమి ఆలోచిస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

రెండవది, ఉద్యానవన శాఖకు సంబందించి చాల విషయాలు చెప్పారు. కాని ప్రాక్టికల్‌గా ఎక్కడా జరగడం లేదు. రాష్ట్ర వ్యాప్తమైన సమస్య . మార్కెటింగ్ విషయంలో బాగా దోపిడికి గురవుతున్నారు. కాబట్టి పూలు, పండ్ల రైతులకు ఏవిధమైన రాయితీలు ఇస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి ఆపరేషన్‌లో ఇబ్బందులున్నాయి. ఆపరేట్ చేయడానికి ఏ రకమైన శిక్షణ ఇప్పిస్తారో చెప్పండి.

ఇకపోతే ఇంతకు ముందే సోదరుడు రఘువీరారెడ్డి చెప్పారు. సెరికల్చర్‌కు సంబంధించి సుమారు 1700 మందిని ఉద్యోగంలో నుండి తీసేసినందువల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. మీరేమో కోర్టు ఉత్తర్వులు అడ్డువస్తున్నట్లుగా చెపుతున్నారు. కోర్టు ఇవ్వాలనే చెప్పింది మహాప్రభూ. వారిని అర్థాకలితో చంపేస్తారా? మీరు దీనిని ఏ రకంగా సరి చేస్తారు? దానిని సరిచేయవలసిన అవసరం ఉంది. మరొక విషయం 134 మందిని అపాయింట్ చేస్తామని చెప్పారు. మాలీలను అపాయింట్ చేయకుండా ఉండటం వల్ల చాల ఇబ్బందులు పడుతున్నారు. వారు రిప్రజెంట్ చేసుకున్నప్పటికీ, అది సరి కాలేదు.

సివిల్ సప్లయ్స్‌కు సంబంధించి ఒక విషయం తమరి ద్వారా మనవి చేస్తున్నాను. దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం . ఇప్పుడు ఆ గ్యాస్ సిలిండర్ల ధర 175 నుండి 300 రూ.ల వరకు పోయింది,అందువల్ల ఇప్పుడు అవన్నీ అటకెక్కాయి. వాటిని అటక మీద నుండి దించాలి. సబ్సిడీ ఇవ్వాలి. సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? లేకపోతే దీపం పథకం ఆరిపోయే ప్రమాదం ఉంది. దానిని ఎట్లా సరిచేస్తారోచెప్పవలసిన అవసరం ఉంది .
రా.7.50

రెండవది, 17 లక్షలకు పైచిలుకు దరఖాస్తులు ఉంటే ఒక్క కొత్త కార్డు కూడా ఇచ్చే పరిస్థితిలో లేరు. డోర్ లాక్కు వేసుకుని వెళ్లిన వారు లేనే లేరంటున్నారు. నా నియోజకవర్గంలో మండలానికి కనీసం 400 మంది ఉంటున్నారు. మేము తీర్మానం చేసి పంపించాము. మా జే.సి. కూడా వివరాలు పంపించారు. అయినా ఇవ్వండి. నాదైనా నాకివ్వరా రాజన్న దేవుడా అని వారికి ఊడబీకినవైనా వారికి ఇవ్వమంటున్నాం.

మార్కెటింగ్‌కి సంబంధించి, మరి కాగిత వెంకట్రావు గారు నేనేదో బాంబులు తెచ్చానేమో అంటున్నారు. వారికి ఈ సమస్యలు పట్టవు. మంత్రిగారు పెద్దవారు. వారంటే నాకు గౌరవం. అన్ని రకాలుగా మేము సేవలు చేస్తున్నామని, వారు దోపిడీకి గురికాకూడదని అన్నారు.

ఇది రెండు కేజీల బాటు. దీనికి ముద్ర ఉంది. 2003 అని, 22వ ఇన్స్‌పెక్టర్ అని లోపల ముద్ర ఉంది. తమరికి పంపిస్తాను. ఇది కూడా రెండు కేజీల బాటే. దీనికి కూడా ముద్ర ఉంది. ఒకసారి గమనించండి.

( ఈ దశలో గౌ.సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య ఒక తక్కెడ, రెండు తూకం రాళ్ల తీసి, రెండు రాళ్లనూ తక్కెడలో వేసి తూకం తూచి ప్రదర్శించారు.)

అధ్యక్షా, రెండు రాళ్లకీ కనీసం 200 గ్రాములు, 150 గ్రాముల తేడా ఉంది. అనుకున్న తూకం లేదు.

( ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

వారంత అరవాల్సిన పనిలేదు అధ్యక్షా. వినియోగదారులు సుమారు కోటి మంది ఉన్నారు. ఈ కోటి మందీ కొనేటప్పుడు, అమ్మేటప్పుడు రోజూ రూ.4 కోట్లు దోపిడీకి గురవుతున్నారు.

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం) :- అధ్యక్షా, It is highly objectionable. ఇటువంటివి శాసనసభలో ఎప్పుడూ జరగవు. పైగా వారు ఫ్లోర్ లీడరు. ఎక్కడ నుంచో వారు తయారు చేసిన తక్కెడ, రాళ్లు తీసుకువచ్చారు. మీరు హేండోవర్ చేసుకోండి అధ్యక్షా. ఇక్కడకు అవి తీసుకురాకూడదు. ఒక ఫ్లోర్ లీడరాయన.

శ్రీ నోముల నర్సింహయ్య :- అంత ఉలిక్కిపడాల్సిన అవసరం వారికి లేదు. తమరి పర్మిషను తీసుకున్నాను. కనీసం ఆ ఆలోచనైనా లేకుండా మాట్లాడుతున్నారు. వినియోగదారుడు ఏ రకంగా నష్టపోతున్నాడో నేను చెప్పదలచుకున్నాను. మనకు తూనికల ఇన్స్‌పెక్టర్సు ఉన్నారు. ఈ దోపిడీలో మనకు భాగం ఉందా? ఉంటే అరవండి ఇలాగే. అధ్యక్షా, వారికి అరిచే పోర్టుఫోలియో ఇచ్చారేమో. నేనేం చేయను? ఈ రకంగా మార్కెట్‌లో దోపిడీ జరిగితే వినియోగదారుడు మోసపోతున్నాడు. ఉత్పత్తి చేస్తున్న వ్యవసాయదారుడు మోసపోతున్నాడు. ఈ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. అనేక విషయాలు తేటతెల్లంగా చెప్పాము. అయినా వారినుంచి ఏ మాత్రం స్పందన లేదు. ఇది అత్యున్నతమైన వేదిక. ఇక్కడైనా చూపించాలని చూపించాను.

అలాగే మార్కెటింగ్ శాఖా మంత్రి గారికి సంబంధించి చెబుతున్నాను. ఏ లోడులో పంట తీసుకువెళ్లినా మార్కెట్‌లో రాబందుల్లా మధ్య దళారులు వస్తున్నారు. మరి వీరిని ఏ విధంగా కంట్రోల్ చేస్తారో చెప్పండి. తూనికల పరిస్థితి చూస్తే ఈ విధంగా ఉంది. మరి రైతులు అమ్ముకోడానికి, ఈ రాబందులను కంట్రోల్ చేయడానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. విజయరామారావు :- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. మనకు రూల్ 279లో క్లియర్‌గా ఉంది. బయటి నుంచి ఇంత లావు బండలు లోపలకు తెచ్చారు. What is it? Is it correct? He is very eloquent speaker and he can make the point. But should he bring such a huge thing? What is that he is trying to prove? I request you to kindly order him to take away and hand it over to the security staff outside.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, విజయరామారావు గారికి గతంలో ఆలోచనే ఉంటుంది. ఎప్పుడూ అదే మాట్లాడతారు. మాట్లాడవద్దంటే మాట్లాడను. I know all this. I am a prudent man. I wanted to show the gravity, which is going on in the market. నేను అందుకోసం చెప్పాను తప్ప మరొక ఉద్దేశం కాదు.

ఇకపోతే సహకారానికి సంబంధించి, 116 సి కి సంబంధించి ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– నర్సింహయ్య గారూ, వాటిని ఇక్కడ నుంచి తీసివేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య :– పంపిస్తాను అధ్యక్షా. ఎక్కడకు పంపడానికైనా అభ్యంతరం లేదు. వారికున్న ఎమోషను నాకు లేదు. I am a prudent man. మీ పర్మిషనుతో తెచ్చాను కాబట్టి పంపిస్తాను.

( సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య తమ బల్ల మీద నున్న తక్కెడ, తూకం రాళ్లు బయటకు పంపించారు.)

మీకు పంపిస్తున్నాను. ఇందులో మోసం ఉందో లేదో చూడండి. చూస్తే మీకు తెలుస్తుంది. మీరు చూడాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య :– కన్‌క్లూడ్ చేస్తాను అధ్యక్షా. ఇలా అరుపులు అరుస్తూ వుంటే, మంటలుంటే ఎట్లా కన్‌క్లూడ్ చేయాలి? నేను ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు కమర్షియల్ బ్యాంక్సుకు లేని నిబంధనలు ఒక్క కోఆపరేటివ్ బ్యాంక్సుకే ఎట్లా పెట్టారు? మాకు అన్నీ సవ్యంగా ఉన్నాయంటారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రాస్ ఇన్‌కం 21.21 మాత్రమే ఉంది. గ్రాస్ ప్రాఫిట్ 54.34. కెనరా బ్యాంక్ 20.42. ఓరియెంటల్ బ్యాంక్ 15.04. వీటన్నింటికీ లేని నిబంధనలను వీరి నెత్తిన రుద్దాల్సిన అవసరం ఏమిటి? అంటే, సహకార రంగాన్ని పూర్తిగా మూసేసి, చేతులు దులుపుకునే ఆలోచనే తప్ప ఇంకొకటి కాదు. ఒకవైపు వసూళ్లు వద్దని అంటున్నారు. ఇంకోవైపు టార్గెట్ పేరుతో నిర్బంధంగా వసూళ్లు చేస్తున్నారు. మీరే చెప్పండి.

వ్యవసాయ రంగానికి సంబంధించి మంత్రి గారు చాలా చెప్పారు. వాటి జోలికి పోను. రెండు మూడు విషయాలు ప్రస్తావిస్తాను. మండలానికి సంబంధించిన మండలాఫీసరు ఎంపిడిఓ ఆఫీసు కంట్రోల్‌లో లేరు. అసలు వాళ్ల ఆఫీసు ఎక్కడుంటుందో కూడా తెలియదు. ఎంపిడిఓ ఆఫీసరు కంట్రోల్‌లో మండల్ ఆఫీసరును పెడతారా? పెడితే బాగుంటుంది.

అదే రకంగా, మినిస్టరు గారు చెబుతూ, సాయిల్ టెస్టింగ్ శాంపిల్సు పెంచామని అంటున్నారు. అసలు వాటి సంఖ్య చెప్పారు గానీ వాటి రిపోర్టు మండలాలలో లేవు. మండలాలకు ఉపయోగపడటం లేదు.

రా.8.00

ఇకపోతే, నిన్న, మొన్న చెప్పాము. వడగళ్ల వాన పడింది. అందరం ఆందోళన వ్యక్తం చేశాం. మినిస్టరు గారు ఏదో తెచ్చి ఇస్తామంటారు. దీన్ని గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. వడగళ్ల వాన పడి, వ్యవసాయం చేసుకునే వాళ్ల మోటర్లు మొత్తం మునిగిపోయాయి. వారికి ఏమిస్తారో చెప్పలేదు. డిమాండ్సు ఉన్నాయని చెప్పారు. మరి రాజుగారి పేరు మీద పెట్టారో ఏమో.

మంత్రి గారు సబ్జెక్టును ఎలా కావాలంటే అలా మార్చి చెప్పగలరు. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఎందుకు జరుగుతున్నాయి? కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుల మందులు –– వీటి వల్ల రైతు నష్టపోతున్నాడు. ప్రభుత్వ

నిర్లక్ష్యం వల్ల నదీ జలాలు సముద్రంలో వృధాగా కలిసిపోతున్నాయి. వీటిని మలపకపోవడం వల్ల కూడా రైతు నష్టపోతున్నాడు. ఈ 4 కారణాల వల్ల రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? ఇవ్వరా? కేటగారికల్‌గా చెప్పండి.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- అధ్యక్షా, ఇది డిమాండ్సా లేక క్లారిఫికేషన్సా? మాకు అర్థం కావడం లేదు. క్లారిఫికేషన్సు అంటే క్లుప్తంగా ఉండాలి. పాయింట్ టు పాయింట్ ఉంటుంది. ఎక్స్‌ప్లనేషన్స్ ఎక్కువ ఉండవు. ఉపోద్ఘాతాలుండవు. మాకర్థం కావడం లేదు, మనం ఎక్కడున్నాము? క్లారిఫికేషన్సా లేక స్పీచెస్‌లో ఉన్నామా? దయచేసి క్లారిటీ ఇస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- ఈ లోగా అయిపోయేది. సూటిగా అడుగుతున్నాను. వారికి అర్థం కాకపోతే నేనేం చేయను? ఆత్మహత్యలకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా ఇస్తారా లేదా? మీ వల్ల, మీ కారణాల వల్ల చనిపోయారు. మీ కారణాలు, కల్తీ విత్తనాలు, పురుగు మందులు, వృధాగా సముద్రంలో కలిసి పోతున్న నదీ జలాల గురించి వారు చనిపోతున్నారు. ఇది సూటిగా ఉందా లేదా? ఉపోద్ఘాతం లేదు.

వ్యవసాయ యూనివర్సిటీలతో ఇచ్చే విత్తనాలు మొత్తం 10 శాతం కూడా రైతులకు సప్లయి కావడం లేదు. దాని మీద నియంత్రణ లేదు. నియంత్రణ చేస్తారా?

అధ్యక్షా, ఇప్పటికే మినిస్టరు గారు ఇబ్బంది పడుతున్నారు. అటువైపు పోను. ఇంత ఇబ్బంది ఉన్న రైతులకు సంబంధించి ఒక మాట చెప్పక తప్పదు. నెత్తి ఉన్న అమ్మకు పూలిస్తే ఆనందంగా తీసుకుంటుంది. బోడమ్మకు పూలిస్తే నెత్తి మీద రెండు మొత్తుతుంది. రైతు అనేక బాధల్లో ఉన్నాడు. యూనివర్సిటీలలో చేశాము, గిట్టుబాటు ధర ఇస్తాము అంటూవుంటే ఎట్లా? క్లారిఫికేషను చెప్పమనండి.

పశుగణాభివృద్ధికి సంబంధించి పౌల్ట్రీ కి సంబంధించి చాలా విషయాలు చెప్పారు. నిన్న చెప్పారు. పౌల్ట్రీకి సంబంధించి, ఆ జిల్లా ఆఫీసులు ఎత్తివేశారని నేను చెప్పాను. వాటిని పునరుద్ధరిస్తారా? గొర్రెలకు సంబంధించి ఫెడరేషన్ గురించి చెప్పలేదు. ఖాళీలకు సంబంధించి రాజయ్య గారి నియోజకవర్గంలోనే 6 ఉన్నాయి. వాటి గురించి చెప్పమనండి.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, మీ ద్వారా కోఆపరేటివ్ మినిస్టరు గారి దృష్టికి తెస్తున్నాను. పిసిఎస్ లలో పాలకవర్గం ఎన్నికలు జరపకుండా వాటిని పొడిగిస్తూ పోతున్నాము. దీని వల్ల అవినీతి ఎక్కువ అవుతోంది. మంత్రి గారు జిల్లాలకు వెడితే చెబుతున్నారు. వారిని కోరేది, ఈ పాలకవర్గాన్ని రద్దు చేసి ఎన్నికలు జరపండి. లేకపోతే పర్సన్సు ఇన్‌ఛార్జిలను వేస్తారా?

2002లో పంట నష్టం జరిగింది. ఆ నష్టానికి సంబంధించి క్రాప్ ఇన్సూరెన్సు ఎప్పుడు పే చేస్తారు? ఖరీఫ్ సీజన్ కు సంబంధించింది. అలాగే అది రాని రైతులకు పంట నష్టపరిహారం, మీరు ఇన్‌పుట్ సబ్సిడీ అంటారు, దానికి విత్తనాలు కాకుండా క్యాష్ పే చేస్తారా? కేంద్ర ప్రభుత్వం కూడా నిబంధన విధించారు. రూ.25 కోట్లు కేటాయించారని పత్రికలలో చూశాము. కాని ఇంతవరకూ ఇన్‌పుట్ సబ్సిడీ క్యాష్ ఇవ్వలేదు. ఎవరికైతే ఇన్సూరెన్సు రాదో అటువంటి రైతులకు ఇవ్వలేదు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా, యానిమల్ హస్బండరీకి సంబంధించిన విషయం ఇది. ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ కోసం మీరు సప్లయి చేస్తున్నది, 1994 వరకూ రైతుకు రూ.3 కు 3 డోసులు చేశారు. ఆ విధంగా ఉండగా దానిని తగ్గించి రూ.10 కి 3 డోసులు ఇస్తే హౌస్ కమిటీలో రిప్రజెంట్ చేయడం జరిగింది. ఆలోచన చేయండి.

మిడ్‌డే మీల్ డిస్‌కషను జరిగినపుడు మంత్రి గారు హౌసులో చెప్పారు. 70 లక్షల మంది పిల్లలకు పాలు ఇస్తామన్నారు. ఎప్పటిలోగా దీనిని ఇంప్లిమెంట్ చేస్తారు? పౌష్టికాహారమే కాకుండా మార్కెటింగ్ ఫెసిలిటీతో దగ్గర దగ్గర రోజుకు 7 లక్షల లీటర్సు లిక్విడ్ మిల్క్ సేల్ చేసే ఆస్కారం ఉంటుంది. అది మీరు ఇమీడియెట్‌గా చేయాలి.

సివిల్ సప్లయికి సంబంధించి, సెలవు రోజులలో కూడా పిల్లలకు భోజనం పెట్టే సౌకర్యం కల్పించాలి. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి, 365 రోజులకు వస్తోంది. ఇది కూడా కన్సిడర్ చేయండి.

ఆస్ట్రేలియా నుంచి ఆంబోతులను, ఆవులను తెచ్చారు. వాటికి ఎంత ఖర్చు చేశారు? వాటిలో ఎన్ని చనిపోయాయి? అవి ఇప్పుడు ఎక్కడున్నాయి? ఎప్పుడు మన రాష్ట్రానికి వస్తాయి? వాటికి ఎంత ఖర్చు చేశారు? నాకు తెలిసి, ఒక్కొక్క ఆంబోతుకు 2 నుంచి రెండున్నర లక్షల రూపాయలు ఖర్చు చేశారు. 6 మాసాల నుంచి అవి మద్రాసు పోర్టులో ఉన్నాయి. అవి ఎప్పటిలోగా రాష్ట్రానికి వస్తాయి?

చిత్తూరు డైరీ గురించి చెప్పారు. ప్రభుత్వంలోకి మీరు వచ్చేసరికి రోజుకు రెండున్నర లక్షల లీటర్సు ఉండేది. దానిని సున్నా చేశారిపుడు. నేను డీటెయిల్సులోకి పోవడం లేదు. డిస్‌కషన్ అయింది దీని మీద. మీరు ప్రభుత్వంలోకి వచ్చినపుడు రెండున్నర లక్షల లీటర్లున్న దానిని సున్న చేసి, వాలంటరీ విఆర్ఎస్ ఇచ్చామన్నారు. వారికి డబ్బు చెల్లించారా? వెటర్నరీ యూనివర్సిటీ పెట్టే ప్రతిపాదన ఉందన్నారు. ఎప్పటిలోగా పెడతారు?

సివిల్ సప్లయిస్‌కి సంబంధించి, జన్మభూమిలో ఇచ్చే అప్లికేషన్సు ఎలిజిబిలిటీ లిస్టు తయారు చేసి, హైదరాబాదుకు పంపించారు. చిత్తూరు జిల్లాలో 55 వేలు అర్హత ఉందని కలెక్టరు గారు తేల్చి, 12వ జన్మభూమిలో పంపించారు. ఇప్పటివరకూ ఒక కార్డు కూడా ఇష్యూ కాలేదు. 10 సంవత్సరాల నుంచి లేవని సభ్యులు చెబుతున్నారు. ఎంతమంది ఇటువంటి వారున్నారో మీ దృష్టిలో? ఎలిజిబిలిటీ ఉండి కార్డు రాని వారు ఎంత మంది ఉన్నారు?

దీపం పథకం గురించి నర్సింహయ్య గారు చెప్పారు. గ్యాస్ రూ.170 నుంచి రూ.300 అయిపోయింది. 14-15 లక్షల సిలిండర్సు ఇచ్చినా, ఎన్ని సర్క్యులేషనులో ఉన్నాయి? వాటి మీద అవగాహన ఉందా? దీపం పథకంలో 3/ 4 సర్క్యులేషనులో లేవు. మీకు తెలుసు. ప్రతి సిలిండరుకు రూ.100 సబ్సిడీ ఇవ్వడానికి ఆలోచన చేయండి. ఎక్కువ కాదు. రూ.14 లక్షలు సంవత్సరానికి సబ్సిడీ ఇచ్చినప్పటికీ రూ.50 లేక 60 కోట్లు మాత్రమే అవుతుంది. దీపం పథకం ప్రెస్టేజ్ ఇష్యూగా చేశారు కాబట్టి ఆలోచన చేయండి.

షుగర్ ఫ్యాక్టరీస్ చిత్తూరులో, తిరుపతిలో ఉన్న రెండింటినీ ప్రైవెటైజ్ చేసి అమ్మేశారు. పుంగనూరులో షుగర్ ఫ్యాక్టరీలో రైతులకు ఇచ్చే రూ.800 పోయిన సంవత్సరం ఇచ్చారు. దానిలో రూ.40 కట్ చేసి, ట్రాన్స్‌పోర్టుకు భరించేవారు. ఈ రెండింటినీ ప్రైవెటైజు చేశాక ఇప్పుడు రూ.800 లో రూ.150 కట్ చేసుకుని రైతుకు రూ.650 మాత్రమే చెల్లిస్తున్నారు. మరి రైతును ఏ విధంగా కాపాడతారు. ట్రాన్స్‌పోర్టేషను షుగర్ ఫ్యాక్టరీల వారే భరించేలా చేయాలి గానీ, ప్రైవెటైజ్ చేసినందు వల్ల రైతుకు విపరీతమైన నష్టం వస్తోంది. దీనిని ఏ విధంగా సేఫ్ గార్డు చేస్తారు?

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):- అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రి గారికి సంబంధించింది ఈ అంశం. ప్రతి సంవత్సరం ఖరీఫ్ సమయంలో కె.సి.కెనాల్ ప్రాంతంలో పచ్చిరొట్ట నిమిత్తం విత్తనాలు సప్లయి చేస్తామంటారు. మార్కెట్‌లో కేజీ రూ.8.50 దొరుకుతూవుంటే అగ్రికల్చర్ వాళ్లు ఇచ్చేది రూ.12 కి.

రా.8.10

అంటే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రు.6 ఎక్కడకు పోతోందో తెలియదు కాని, మళ్లీ ఆ రైతు రు.6 పెట్టి కొనుక్కోవాలి. అదే బజారులో ఆ రైతు కొనుక్కొంటే రు.8.50కే దొరుకుతుంది. మిగతా రు.4.50 సబ్సిడీ ఎక్కడకు పోతోందో తెలియదు. జీలిగలు కాని, జనుములు కాని, పెసలు కాని, వీటన్నిటికీ కూడా ప్రతి సంవత్సరము మార్కెట్‌లో రు.6 సబ్సిడీ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. రైతు దగ్గరకు వచ్చేసరికి, అతను 8.50 చెల్లించవలసి వస్తోంది. మిగతా సబ్సిడీని ఉద్యోగస్థులు తినేస్తున్నారా, లేక డీలర్స్ తినేస్తున్నారా, ఎక్కడకు పోతోంది అనేది తెలియదు. పైగా రైతుకు నాసి రకమైన విత్తనాలు దొరుకుతున్నాయి. అందుచేత ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకే అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఈ విషయాలను గురించి చాలాసార్లు శాసన సభా సమావేశాలలో చెబుతూనే వున్నాము, మీరు సరే అంటున్నారు, జరిగేది జరుగుతూనే వుంది. అట్లాగే ఇంకొక విషయం, గత 15 సంవత్సరాల క్రిందట వరి వంగడాలను ఫార్మ్స్‌లో తయారు చేసి, ఆ ప్రాంతంలో వుండే అగ్రికల్చర్ ఆఫీసర్స్‌ను జవాబుదారీగా పెట్టి, రైతులకు అందించేవారు. ఇప్పుడు సీడ్ కార్పొరేషన్ ద్వారా ఎక్కడో నిజామాబాదులోనో, కృష్ణా జిల్లాలోనో కొని పంపించడం వల్ల అవి నూటికి నూరు శాతం మొలవకుండా కేవలం 40 నుంచి 50 శాతం వరకు మాత్రమే మొలుస్తున్నాయి. రైతు సంవత్సరంలో ఒకసారే పైరు వేస్తాడు. ఆ ఇచ్చేది మంచి విత్తనం ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ప్రభుత్వం ఇచ్చే విత్తనం మంచిదని రైతులు నమ్మి పైర్లు వేసుకుంటే అక్కడ 40 నుంచి 50 శాతం మాత్రమే వస్తున్నాయి.

కాబట్టి మంత్రిగారికి చెప్పేది, వరి వంగడాలను ఫార్మ్స్‌లో తయారు చేసి, కొంత పొలాన్ని గుత్తకు తీసుకుని, జిల్లాకు కావలసిన విత్తనాలను అక్కడే పండించి, ఆ జిల్లా అధికారులను జవాబుదారీగా పెట్టి రైతులకు ఇస్తే సరిపోతుంది. ఇప్పుడు సెంట్రలైజ్ చేసి, సీడ్ కార్పొరేషన్ ద్వారా సప్లయ్ చేస్తున్నారు. కాబట్టి గతంలో లాగ ఇప్పుడు డీ-సెంట్రలైజ్ చేయండి, ఆ జిల్లాలో వుండే అధికారులను జవాబుదారీగా పెట్టండి. దాని వల్ల నూటికి నూరు శాతం విత్తనం మొలవడానికి అవకాశం వుంటుంది.

అట్లాగే ఫాడర్ సప్లయ్ చేస్తామని అంటున్నారు. ఇంతవరకూ ఒక లారీ గడ్డి కాని, ఒక ట్రైన్ గడ్డి కాని కరువు ప్రాంతాలలో ఇచ్చింది లేదు. రైతులు చాలా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. అట్లాగే విత్తనాలు రైతుల నుంచి కొనుగోలు చేసి సప్లయ్ చేస్తామని అంటున్నారు కాని కడప జిల్లాకు సంబంధించి ఒక్క ఎకరం భూమిలో కూడా వేసేందుకు ఇవ్వలేదు. ఒక టన్ను రు.600, 800 లకు ఇస్తామని చెప్పినా గడ్డి ఇంత వరకూ ఒక్క చోట కూడా ఇవ్వలేదు.

అదే విధంగా మంత్రి గారికి ఒక ఇంపార్టెంట్ విషయం మనవి చేస్తాను. మా ప్రొద్దుటూరులో ఒక పాల కేంద్రం వుంది. అది ప్రభుత్వ ఆస్థి. చుట్టూ గోడలు, ఫ్యాక్టరీ వున్నాయి. అయితే ఫ్యాక్టరీలో సామాన్లను ఎత్తుకుపోతున్నారు. అందులో పనిచేసే ఉద్యోగస్థులకు, 4, 5 సంవత్సరాల క్రితం వి.ఆర్.ఎస్. ఇచ్చి బయటకు పంపించేసారు. కాని 1994-95 సంవత్సరంలో పాలు సప్లయ్ చేసిన సుమారు 16,000 మంది రైతులకు చెల్లించవలసిన బాకీలు రు.54.52 లక్షలు చెల్లించవలసిన అవసరం వుంది. అందులో ఎస్.సి., ఎస్.టి., బి.సి., వెనుకబడిన కులాలకు చెందిన రైతులు వున్నారు. ఉద్యోగస్థులకు రు.5, 6 కోట్లను ఇచ్చి పంపించేసారు కాని, పాలు పోసిన రైతులకు చెల్లించవలసిన బాకీలు రు.54.52 లక్షలు మాత్రం మీరు చెల్లించ లేదు. వారికి చెల్లించవలసిన బాకీలు చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందా లేదా ? అందుచేత వారికి చెల్లించవలసిన బాకీలను చెల్లిస్తామని ఈ హౌజ్‌లో ఒక అస్యూరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

అదే మాదిరిగా పురుగుల మందులలో చాలా కల్తీలు జరుగుతున్నాయి. వాటిని కూడా మీరు డీలర్స్ ద్వారా సప్లయ్ చేస్తున్నారు. డీలర్స్ నుంచి లీటర్ రు.1000 పెట్టి కొన్ని స్ప్రే చేసినా కాని పనిచేయని మందులు వున్నాయి. ఈ నకిలీ పురుగు మందుల గురించి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, మా ప్రాంతంలో డీలర్ల మీద కేసు పెట్టి చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. అగ్రికల్చర్ గురించి చాలాసేపు చాలా ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పారు మంత్రిగారు. మంచి విత్తనాలను సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కల్తీ లేని పురుగు మందులను ఇవ్వవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది.

రేపు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 'వ్యాట్' అమలులోకి వస్తోంది, అగ్రికల్చర్‌కు సంబంధించి ట్రాక్టర్లు, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ మీద, విత్తనాల మీద 4% టాక్స్ పడే పరిస్థితి వుందని చెబుతున్నారు. అందువల్ల రైతులకు అందించే అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ మీద, విత్తనాల మీద 4% వ్యాట్ విధించకుండా చూడాలని మీ ద్వారా వ్యవసాయ శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. వీటికి స్పెసిఫిక్‌గా జవాబు చెప్పాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, కోపరేటివ్ మంత్రిగారిని మీ ద్వారా కొన్ని క్లారిఫికేషన్స్ అడుగదలచాను. రాష్ట్రంలో లాభాలలో వున్న సుమారు 220 సహకార సంఘాలకు మైథిలి కోపరేటివ్ సొల్యూషన్ సంస్థ ద్వారా సంవత్సరం క్రితమే కంప్యూటర్లు సప్లయ్ చేసారు. ఈ రోజు ఎంత మంచి కంప్యూటర్ కొన్నా, ప్రింటర్‌తోసహా దాని ఖరీదు రు.60,000 నుంచి రు.70000 వరకూ వుంటుంది, అంతకు మించి వుండదు. కాని 'ఆప్కాబ్' ద్వారా, మైథిలి కోపరేటివ్ సొల్యూషన్స్ ద్వారా నెలకు రు.5000 చొప్పున 60 మాసాల పాటు వాయిదాలలో చెల్లించాలనే పైలట్ ప్రాజక్ట్ పెట్టినందువల్ల ఒక్కొక్క కంప్యూటర్ ధర రు.3 లక్షలకు చేరి, అది సహకార సంఘాల వారు చెల్లించుకోవలసి వస్తోంది.

ఈ విధంగా రు.60000 ఖరీదు చేసే కంప్యూటర్‌ను రు.3 లక్షలకు ఖరీదు చేసారంటే ఆప్కాబ్ వారి ఆలోచన ఏ విధంగా వుందో మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా సహకార సంఘాల కాలపరిమితి దాటి, అంటే ఎన్నికలు జరిగి 8 సంవత్సరాలైపోయింది. దానివల్ల రాష్ట్రంలోని సుమారు 75000 సహకార సంఘాలలో అవినీతి, అవకతవకలు జరుగుతున్నాయి. వాటి మీద ఎక్కడా విచారణ లేదు. అనేక మంది జిల్లా కోపరేటివ్ బ్యాంక్ డైరక్టర్ల మీద కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. వారిలో ఎవరి మీదా, ఎటువంటి రికవరీ లేదు. అదే విధంగా ఈ మధ్య ఆప్కాబ్ గురించి అన్ని పేపర్లలోనూ వచ్చింది, సహకార మంత్రిగారు చూసే వుంటారు. సుమారు రు.120 కోట్ల మేరకు రుణాలను ఇచ్చి, ఆ లోన్స్ రికవర్ చేయలేక, ఆ లోన్స్ ఎవరు తీసుకున్నారో కూడా వారి దగ్గర ఎడ్రస్‌లు దొరకడం లేదు. ఆ విధంగా విచ్చలవిడిగా రైతులకు ఇవ్వవలసిన లోన్స్‌ను వ్యవసాయేతర రంగాలకు మళ్లించి, అక్వా కల్చర్‌కు కాని, ప్రైవేటు హాస్పిటల్స్‌కు కాని, గ్రానైట్ కంపెనీలకు కాని ఇచ్చి, వాటి నుంచి రికవరీ ఏమీ చేయడం లేదు. దాని మీద కూడా క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

అదే విధంగా 1995 లో సహకార సంఘాలకు ఎన్నికలు అయిన తరువాత ఇప్పటివరకూ ఆప్కాబ్ ద్వారా రాష్ట్రం మొత్తం మీద ఎన్ని లోన్స్ ఇచ్చారు, ఎంత మొత్తం రికవర్ అయ్యాయి, అసలు లోన్స్ రికవర్ కానివి ఎన్ని వున్నాయి అనేది మంత్రిగారు వివరంగా సభకు తెలపాలని కోరుతున్నాను.

అట్లాగే సహకార రంగంలో వున్న కోపరేటివ్ బ్యాంకులను మనం చూసాము. కృషి బ్యాంక్ కాని, చార్మినార్ బ్యాంక్ కాని, వీటన్నిటిలో అనేక చోట్ల అవినీతి కుంభకోణాలు జరుగుతున్నాయి. వాటి మీద సమగ్రమైన విచారణ జరిపించాలి. సిబ్బంది మీద ఆర్టికల్ 116 (సి)ని పెట్టి 50 శాతం డి.సి.సి. బ్యాంకులలోని సిబ్బందిని కుదించాలని అంటున్నారు. ఈ విధంగా సరియైన ఆలోచనా విధానం లేక ఆప్కాబ్ వ్యవహరిస్తున్న తీరు రాష్ట్రంలోని సహకార వ్యవస్థ వుంటుందా లేదా అనే అనుమానం కలిగిస్తోంది.

కాబట్టి రైతాంగం కోసం ఉపయోగపడే సహకార సంఘాలను రక్షించాలి. దీని మీద అనేకమైన అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి మంత్రిగారు దీని మీద సరియైన వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.
రా.8.20

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- అధ్యక్షా, అర్బన్ కోపరేటివ్ బ్యాంకులు మూతపడుతున్నాయని అన్నారు .సరళీకృత ఆర్థిక విధానం వల్ల దేశంలో, రాష్ట్రంలో ఎక్కువగా కోపరేటివ్ అర్బన్ బ్యాంకులు ప్రవేశపెట్టడం జరిగింది . అయితే, 1992 సంవత్సరం తరువాత 100 అర్బన్ బ్యాంకులు రావడం జరిగింది . అంతకు ముందు 65 బ్యాంకులు మాత్రమే వుండేది . 100 ఎక్కువ వచ్చాయి . తద్వారా చాలా మంది వచ్చారు . కొంతమంది ఈ రకంగా వ్యాపారం తెలియనివారు , ఏదో వ్యాపారం చేసి మోసం చేసేవారు వచ్చారు . గవర్నమెంటు, ముఖ్యమంత్రి , చంద్రబాబునాయుడుగారు ఒక ఎక్సుపర్టు కమిటిని వేశారు . నర్సింహ్మమూర్తిగారి కమిటి రిపోర్టు ఇచ్చింది . మానిటరింగు చేయడానికి బ్యాంకువైజ్ మానిటరింగు కమిటి వేయడం జరిగింది . ఆ కమిటి యొక్క రిపోర్టును అమలు చేస్తున్నాము . డిసిఐ. కార్పొరేషన్ వుంది. ఆర్‌బిఐ, వుంది . డిపాజిటర్సు డిపాజిట్సు పే చేయకపోతే , లక్ష రూపాయల లోపు వున్నవారికి పే చేయడం జరుగుతుంది . ఈ రికవరి ఏవిధంగా చేయాలనేదాని మీద సెంటరు కొత్తగా ఒక ఏక్టును పెట్టింది . ఆ ఏక్టు ద్వారా కూడా చేస్తున్నాము . ఈ ఏక్టు ద్వారా సివిల్, క్రిమినల్ ఏక్షన్ తీసుకునే అవకాశం వుంది . ఆర్‌బిఐ., కోపరేటివ్‌రెండు వున్నాయి . 64 కోట్లు, 95 కోట్లు వుంది . కోపరేటివ్ డిపార్టుమెంటుకు కొన్ని ఇబ్బంధులు ఏర్పడుతున్నాయి . కాబట్టి, ఒ క కామన్ ఏక్టును తీసుకురావాలనే ఆలోచనతో వున్నాము . ఏరకంగా అర్బన్ బ్యాంకులను పరిరక్షించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది . అందుకు కామన్ ఏక్టు తీసుకురావాలని ఆలోచనతో వున్నాము . వచ్చే అసెంబ్లీలో తీసుకురావడం జరుగుతుంది . శ్రీ నర్సింహయ్యగారు చెప్పారు . 116 .సి . గురించి చెప్పారు . మొన్న కూడా చెప్పాను ఎక్కువ ఖర్చు పెట్టకూడదని ఆంక్షలు పెట్టాము.. ఈనాడు కాస్టు ఆఫ్ మేనేజ్‌మెంటు బాగా పెరుగుతున్నది . దీని ఇంటరెస్టు, మనకు వచ్చే కలక్షన్సు అంతా కూడా ఎంత డబ్బు అయితే రైతులు కడుతున్నారో, బ్యాంకులో కట్టకుండా వున్నారు . ప్రైమరి కోపరేటివ్ బ్యాంకులో ఎక్కువ ఖర్చు చేస్తున్నారు . బ్యాంకుకు కట్టిన డబ్బు 373 కోట్లుఇంబ్యాలెన్సు వుందని తమద్వారా తెలియచేస్తున్నాను . ఈరకంగా రైతులు డబ్బు కడుతున్నారు . ఇక్కడ స్టాఫ్‌గాని, మెనేజ్‌మెంటు కమిటి గాని ఈ రకంగా పే చేయడం లేదు . అందుకు ఇంబ్యాలెన్సు పెరిగింది . అందుకోసం ఏదో నియంత్రణ పెట్టకపోతే బాగుండదు అనే ఉద్దేశ్యంతో 116 .సి . పెట్టడం జరిగింది అని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . మైసూరారెడ్డిగారు పిఏసిలకు ఎలక్షన్స్ పెట్టాలని అడిగారు . బ్యాంకు లెవెల్‌లో ప్రైమరి సహకార సంఘాలలో ఛైర్మన్‌ను వేస్తున్నాము . మిగతావారు బ్యాంకు మేనేజరు, సీనియర్ ఇన్‌స్పెక్టర్సు, సూపర్‌వైజర్‌తో కమిటి వేస్తున్నాము . బ్యాంకు లెవెల్‌లో, బ్యాంకుకు వున్న ఎలిజిబిలిటి వున్నవారిని , జాయింటు కలక్టరును, డిజిఎంను, జాయింటు ఎగ్రికల్చరు ఆఫీసరును ఇతరులతో కమిటి వేస్తున్నాము . బ్యాంకు కమిటి ఆప్కాబ్ లెవెల్‌లో కమిటి ఛైర్మెన్ వుంటారు . దాంట్లో ఎం డి . ఆప్కాబ్, ఆర్‌సిఎస్, ఫైనాన్సు డిపార్టుమెంటు సెక్రటరి, తదితరులతో కమిటి వేశాము అని తెలియచేస్తున్నాను . ఎలక్షన్స్ పెట్టడానికి సిద్ధంగా వున్నాము . కరువులో రైతులు వున్నారు . రిలీఫ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి . బాధలో వున్నారు . తరువాత ఎలక్షన్సు పెట్టే అవకాశం వుంది . కంప్యూటర్సు గురించి చెప్పారు – అది వాసవం కాదు . ఒక పైలట్ ప్రాజెక్టు తీసుకుని రావడం జరిగింది . కృష్ణా జిల్లా, చిత్తూరు, నిజమాబాదు, పశ్చిమగోదావరి జిల్లా, నాలుగు జిల్లాలలో కంప్యూటరు ప్రాజెక్టును తీసుకుని రావడం జరిగింది . ఒక నెలకు రు . 5 వేలు కట్టాలి . 60 నెలలు ఇవ్వాలి . మొత్తం ట్రయినింగు , అన్ని ఇస్తారు . ట్రయినింగు ఇచ్చి, కంప్యూటర్ ఏర్పాటు చేస్తే నెలకు రు . 3 వేలు, 4 వేలు పే చేయాలి . 5 వేలకు మొత్తం అన్ని వారే చేస్తారు . వారే కంప్యూటరు ఇస్తారు . ఆ రకంగా పైలట్ ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది . ఇది సక్సెస్ అయితే రాష్ట్రం అంతటా పెడతాము. 633 సంఘాలలో 100 వయబుల్ సంఘాలలో పెట్టాము అని గౌరవసభ్యులకు తెలియచేసున్నాను . ఆప్కాబ్‌లో అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు . 120 కోట్లు వుంది . ఇదివరకు 92 కోట్లు అవినీతి జరిగిందా . అప్పుడు ఎవరు వున్నారు . అది కాంగ్రెసు గవర్నమెంటు వున్నప్పుడు, ఛైర్మన్

వారే వున్నారు . జనార్ధనరావుగారు వచ్చిన తరువాత జరిగింది . తరువాత 10 కోట్లు ఇచ్చారు . అంతకు ముందు 77 కోట్లు అక్వాకల్చరుకుగాని, ఇండస్ట్రీస్‌కు గాని ఇచ్చారు . తెలుగుదేశం వారు ఇచ్చారని ఆరోపణ చేయడం కాదు . 10 పర్సెంటు కొల్లెటరల్ సెక్యూరిటి లేకుండా ఇచ్చారు . వారు ఇచ్చి, ఎలాగా వసూలు చేస్తారని అడుగుతున్నారు . అయినప్పటికి కూడా దీని మీద ఏక్షన్ తీసుకుంటాము . రికార్డెడ్‌గా చెప్పుతున్నాను . 120 కోట్లు వుంటె, ఇదివరకు ఒటిఎస్ 16 కోట్లుప వస్తుంది . 15 పర్సెంటు పే చేశారు . 16 కోట్లు ఒటిఎస్ ద్వారా వచ్చే అవకాశం వుంది . లీగల్‌గా 31 కోట్లు వస్తుంది . 51 కోట్లు పెండింగులో వుంది . మొత్తం 120 కోట్లు వుంది . రు . 70 కోట్లు మీ హయాంలో జరిగింది . కాంగ్రెసు హాయాంలోనే జరిగింది . తమరువినండి, వ్యక్తిగతంగా కూడా శ్రీ చిన్నారెడ్డిగారు చెప్పారు . జనార్ధనరావుగారి హయాంలో వచ్చిందని చెప్పారు . వాస్తవం కాదు . వారు వసూలు చేయలేదు . మేము వసూలు మొదలు పెట్టాము.. 13 కోట్లు వసూలు అయింది . అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము . ట్రాన్స్‌పరెంటుగా వుంది . ఎక్కడ అవినీతి జరిగినాసరె మేము ఏక్షన్ తీసుకుంటున్నాము కమిటిలు వేశాము . మిస్ ఎప్రొప్రియేషన్ జరిగితే వారి మీద ఏక్షన్ తీసుకుంటున్నాము . గౌరవసభ్యులు శ్రీ రఘువీరారెడ్డిగారు చెప్పారు ......

శ్రీ ఎన్ . వరదరాజులు రెడ్డి :- అధ్యక్షా, సొసైటీలకు ప్రెసిడెంట్లనే పర్సనల్ ఇన్‌ఛార్జిలుగా పెట్టారని మంత్రిగారు చెప్పారు. కాని, మా కడప జిల్లాలో చాపాడ మండలంలో ఒక సొసైటిలో డబ్బులు తినివేశారని ఎంక్వయిరి కమిటి వేశారు. 13 1/2 లక్షలు డబ్బులు తినేశారని ప్రభుత్వం ధృవీకరించింది .

రా.8.30

వారిపైన పోలీసు కేసులు పెట్టమని చెప్పింది. తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీలపై కేసులు పెట్టమని అన్నారు. 34 లక్షల డబ్బు తినేశారు. వారినే ఇన్‌ఛార్జీలుగా కొనసాగిస్తున్నారు. ఇంత కంటే అధ్వాన్నమైన పరిస్థితి ఎక్కడైనా ఉందా? 13 లక్షల రూపాయలుగా ఈ ప్రభుత్వం వేసిన ఆఫీసరు ధృవీకరించారు. అటువంటి వారిని ఇన్‌ఛార్జీలుగా కొనసాగిస్తున్నారు. ఇంతకంటే అన్యాయం ఎక్కడైనా ఉందా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- పి.ఏ.సి. ప్రెసిడెంట్లను వేయడానికి జిల్లా కలక్టర్‌కి అధికారాలు ఇచ్చాము. స్క్రీనింగ్ కమిటి ఛైర్మన్‌గా జిల్లా కలక్టర్లు ఉన్నారు. డి.సి.ఓ. మరియు మెనేజర్లు మెంబర్స్‌గా ఉన్నారు. వరదరాజుల రెడ్డి గారు చెపుతున్న విషయమై పిటీషన్ ఇవ్వమనండి. తప్పక యింక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి :- అసెంబ్లీలో చెపుతుంటే పిటీషన్ ఇవ్వమంటే ఎట్లా?

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇప్పటికిప్పుడు చెప్పమంటే ఆయన దగ్గర సమాచారం ఉండాలి కదా. యాక్షన్ తీసుకొంటామని చెపుతున్నారు కదా.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, పట్టు ధరపై దిగుమతి సుంకం తగ్గడం వల్ల, చైనా దేశం నుండి అక్రమంగా దిగుమతి జరగడం వల్ల పట్టు ధర పడిపోయింది. ముడి పట్టు ధర పెంచాలని మన ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో 5 నెలల క్రితమే సంప్రదించడం జరిగింది. దీని ఫలితంగా 30% ఉన్న పట్టు గుళ్ల ఇంపోర్టెడ్ డ్యూటీ 30 శాతం నుండి 331/3 శాతానికి పెంచడం జరిగింది. దీని వల్ల 56రూపాయలు కేజీగా ఉన్న పట్టు గుళ్ల ధర, 105 రూపాయలకు పెరిగింది. డ్రై ఓల్టిన్ రకం రూ.130కి

పెరిగింది. ఈ పట్టుగుళ్ల ధరలు పడిపోయినప్పుడు దీనిని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వం కేజీ ఒకటికి పది రూపాయల మద్దతు ధరని ప్రకటించడం జరిగింది. దీనికి రు.150 లక్షలు కేంద్ర ప్రభుత్వం, మరో రూ.150 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం కలిపి మూడు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన తరువాత, చైనా అక్రమ దిగుమతిని అరికట్టడానికి గాను, అక్రమ దిగుమతి నిరోధక సంస్థ ద్వారా తగిన ఆంక్షలను పెట్టించడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ ఆంక్షలు 2003వ సంవత్సరం వరకు ఉంటాయని తెలియజేస్తున్నాను. తొలగించిన వర్కర్స్ విషయమై సభ్యులు చెప్పడం జరిగింది. వీరు కోర్టులో కేసు వేయడం జరిగింది. కోర్టు ఆదేశాలు వచ్చిన వెంటనే ఈ విషయమై స్పందించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. నర్సింహారావు :- అధ్యక్షా, హరిబాబు ఆరు కోస్తా తీరంలో ఉన్న చేపల, రొయ్యల వేటకి వెళ్లే బోట్లకి సంబంధించిన ఆయిల్ సబ్సిడీ విషయం పై అడగడం జరిగింది. బోట్స్ డీజిల్ ఆయిల్‌తో నడుపుతున్నందు వల్ల నష్టపోతున్నారని ముఖ్యమంత్రి గారు గ్రహించి మూడు కోట్ల రూపాయలను దీనికి గాను ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఒక కోటి 16 లక్షల రూపాయలను రిలీజ్ చేయడం జరిగింది. రాబోయే బడ్జెటులో ముందుగానే రూ.20 కోట్లను కేటాయించడం జరిగింది. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌తో ఈ ఆయిల్ సబ్సిడీ విషయంలో ఎలా చేయాలా అని సంప్రతింపులు చేయడం జరుగుతోంది. ఆయిల్ విషయమై సబ్సిడీ ఇవ్వడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నోముల నర్సింహయ్య గారు మాట్లడుతూ, సొసైటీలో బోగస్ సభ్యుల రద్దు విషయం అడిగారు. వేమాలపల్లి గ్రామ సర్పంచ్ మరి కొంత మంది సభ్యులు బోగస్ ఓటర్లు ఉన్నారని చెప్పడం జరిగింది. 4.12.2001 నుండి 16.1.2003 వరకు జరిగిన సమాచారం ఉంది. కావాలంటే గౌరవ సభ్యులకు పంపిస్తాను. 115 మందిని అనర్హులుగా గుర్తించి కలెక్టర్ గారు తీసివేయడానికి సంజాయిషీ నోటీసు ఇవ్వడం జరిగింది. 16.1.03న ఫైనల్ నోటీసులు ఇవ్వడం జరిగింది. తప్పకుండా దీనిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. లీజు రద్దు విషయంలో ఎమ్.ఆర్.ఓ. సర్టిఫికెట్ ఇవ్వాలన్న ఆంక్షలం పెట్టారని చెప్పారు. అది తప్పనిసరిగా కావాలి. పెద్ద పెద్ద చెరువులు ఉన్న చోట వాటర్ ఉంది. దాంట్లో ఫిషింగ్ యాక్టివిటీ జరుగుతోంది. అక్కడున్న ఎమ్.ఆర్.ఓ. పొజీషన్‌ని బట్టి సర్టిఫికెట్ ఇస్తే లీజు రద్దు చేయడం జరుగుతుంది. చేపల సొసైటీ కాంట్రాక్టర్ వ్యవస్థ రద్దు చేయాలని చెప్పారు. సీడ్ సప్లయి చేయాలని అడిగారు. పరిస్థితులను ఆలోచించాల్సి ఉంది. మత్స్యకారులు చాలా పేద వారు. ప్రభుత్వం చెరువులను ఇచ్చింది. సొసైటీలు చేశాము. నీటిలో తీసుకోడానికి సీడ్ ఫీడ్ కావాలి. 12 నెలలు పెంచితే కేజీ సైజ్ వస్తుంది. ప్రభుత్వం నుండి, బ్యాంకు నుండి ఏ మేరకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇంతకు ముందు లేకపోవడం వల్ల, మధ్య దళారీల దగ్గరకు వెళ్లి డబ్బులు తెచ్చుకొంటున్నారు. జీవనం గడపడానికి ఎంతో కొంత వాడుకోవడం వల్ల దళారీ వ్యవస్థ ఉంది. దీనిని రద్దు చేయాలని ఉంది. మత్స్య కారులందరిని 'వెలుగు ప్రాజెక్టు'లోకి తీసుకు వచ్చి వారికి అవసరమైన సీడ్, ఫీడ్ ఇచ్చి, వారు మార్కెటింగ్ చేసుకొనే విధంగా ట్రెయినింగ్ కుడా ఇవ్వడానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడున్న సొసైటీకి రాబోయె రోజుల్లో సీడ్ ఇవ్వడం, తెలంగాణా, రాయలసీమ ఏరియాల్లో ఉన్న నీటి వనరులు మంచిగా ఉపయోగించుకొని జయంతి అనే కొత్త రకం చేప ఉంది. దీని గ్రోత్ రేటు 33 శాతం ఉంటుంది. దీనిని డెవలప్ చేయడం జరుగుతొంది. తెలంగాణాలో ఉన్న చెరువులలో వేయడానికి 'వెలుగు ప్రాజెక్టు' ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు :- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికి, చిన్న సన్నకారు రైతాంగానికి ఉపయోగపడే విధంగా డ్రిప్ ఇరిగేషన్‌ని వినియోగించాల్సిన అవసరం ఉందని సభ్యులు రఘువీరారెడ్డి గారు చెప్పారు. వారు కొన్ని సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో 5,6మండలాలకు ఒక ఉద్యానవన ఆఫీసర్ని నియమించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులను పరిశీలన చేసి డ్రిప్ ఇరిగేషన్ రాష్ట్ర ప్రభుత్వం చిన్న సనన కారు ంరైతులను ఎట్లా ఆదుకోవాలా అని, వారి ఆర్థికాభివృద్ధిని పెంపొందించాలా అన్న ఉద్దేశ్యంతో డ్రిప్ ఇరిగేషన్‌లో ముందెన్నడూ లేనటువంటి పరిస్థితులు ఈనాడు రాష్ట్ర

ప్రభుత్వం చేపట్టింది. తక్కువ ఖర్చుతో చిన్న సన్నకారు రైతులకు ఉపయోగపడుతుంది. రెండు ఎకరాలకు సరిపోయే నీటిని 5ఎకరాలకు సరిపోయే పరిస్థితి ఈ డ్రిప్ ఇరిగేషన్ వల్ల వస్తుందన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. చిన్న సన్నకారు రైతులు కూరగాయల పంటలను, ఇతర పంటలకు వినియోగం నిమిత్తం డ్రిప్ ఇరిగేషన్ అవసరం ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ డ్రిప్ ఇరిగేషన్‌కి బి.ఐ.ఎస్. మార్కు కలిగిన అన్ని కంపెనీలను చర్చలకు పిలిపించి 5 సంవత్సరాలకు వీరు ఏర్పాటు చేసిన డ్రిప్ ఇక్విప్‌మెంట్ వారు కూడా పబ్లిక్ ఆక్షన్‌లో పిలిపించి అందులో నాణ్యత ఉన్నటువంటి ఈ పైపులు చేకూర్చి 5 సంవత్సరాలు వారే మెయింటేన్ చేయడానికి ప్రయత్నం చేయాలి.

రా. 8.40

రాష్ట్ర ప్రభుత్వం మరి సన్నాహాలు చేస్తున్నది. అంతేగాకుండా 5 సంవత్సరాలలో ఒప్పందం కుదుర్చుకుని ఆయా కంపెనీలకు ఆర్డర్సు ఇవ్వడానికి నియమితమై , అవినీతికి తావు లేకుండా పారదర్శకత పాటిస్తూ ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హరి బాబు గారు చెరకు విషయమై విత్తనాల గురించి మాట్లాడారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాజమండ్రి గోకవరం వద్ద విత్తనాల ఇండస్ట్రీని పెట్టడం జరిగింది. చెరుకు ఫ్యాక్టరీల పరిస్థితులేమిటో, అవి ఎలా ఉన్నాయో మీకు తెలుసు. రాబోయే రోజులలో వీటికి విత్తనాలు చేకూర్చడానికి ప్రయివేటు లేక ప్రభుత్వం అయినా సరే విత్తానాలు చేకూర్చడానికి ఇది తక్కువ ధరతో పెట్రోలు కలిపి విత్తనాలకు పనికి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అంతేగాకుండా మన రెడ్డి గారు షుగర్ ఫ్యాక్టరీల గ్రోయర్స్‌కు పేమెంట్ ఇవ్వడంలో ఇప్పటికే చాలి కాలాతీతం అయింది. పేమెంట్స్ ఇవ్వలేదని చెప్పారు. వారికి కొంత పే మెంట్ ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, పేమెంట్ గురించి కాదు. ఉంగనూరు షుగర్ ఫ్యాక్టరీలో రైతుల వద్ద నుంచి టన్నుకు ట్రాన్స్‌పోర్టు చార్జీలు అంటూ గత సంవత్సరం రూ. 40 కట్ చేశారు. ఈ సంవత్సరం టన్నుకు రేటు రూ. 800 ఇస్తూ, ట్రాన్స్‌పోర్టు చార్జీలు అంటూ రూ. 160 కట్ చేస్తున్నారు. చిత్తూరులో రెండు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను అమ్మివేయడం జరిగింది. అందువల్ల ఈ ప్రయివేటు ఫ్యాక్టరీల వారు రైతుల నుంచి ట్రాన్స్‌పోర్టు చార్జీలను కట్ చేస్తున్నారు. మీరు రైతులను కాపాడండి .

శ్రీ పి. నారాయణ స్వామి నాయుడు :- అదే విధంగా ప్రభుత్వం రైతుల కోసం మీరు చెప్పినటువంటి విషయాలను గురించి ఆలోచిస్తుంది. తగు విధంగా పరిశీలించి రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వపరంగా ప్రయత్నం చేస్తున్నదని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. ముత్యం రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరిబాబు గారు విశాఖపట్నంలో దీపం పథకం గురించి , దానికి కేటాయించిన దాని గురించి అడిగారు. దీపం పథకం కింద కేటాయించిన అన్ని కనెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని, దానికి తగిన ఆదేశాలను ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

నర్సింహయ్య గారు దీపం ధరల గురించి అడిగిరు. డోర్ లాక్స్ గురించి అడిగారు. రేషన్ కార్డుల గురించి అడిగారు. వెనుకటి గుణమేల మాను ... విశ్వదాభిరామ వినురవేమ అన్నట్లుగా ఆయనకు ఎన్ని శాస్త్రాలు చెప్పినా వారిలో మార్పు రాలేదు. ఈ రోజు తూనికలు కొలతలు అన్ని ఎలక్ట్రానిక్సు సిస్టంలో వస్తున్నాయి. ప్యాకేజ్ సిస్టెంలో వస్తున్నాయి. అయినా ఆయన ఎక్కడ నుంచో ఊసి పోయిన బాట్లను అసెంబ్లీకి తెచ్చి చూపారు. అలా వారు తేవడం సిగ్గు చేటుగా ఉంది. డోర్‌లాక్ అన్నది ఆయన ఒక్క నియోజక వర్గంలోనే ఉందని , ఇంక ఎక్కడా లేదని వారు అంటున్నారు. రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారు? అసలు ఇస్తారా లేదా అని కిరణ్ కుమార్ రెడ్డి గారు అడిగారు. మొన్ననే హైదరాబాదులో సంబంధించిన శాసన సభ్యులతో మాట్లాడటం

జరిగింది. అందుకు శాసన సభ్యులు అందరూ ఒప్పుకున్నారు. ఎమ్‌పిహెచ్‌ఎస్ డేటా మల్టీపర్పస్ హౌస్ హోల్డు సర్వే చేసిన తర్వాత రేషన్ కార్డులు ఇస్తే బాగుంటుంది. ఎవరికి పడితే వారికి కార్డులు ఇచ్చే పద్ధతి ఎలా ఉంటుందో వారికే తెలియాలి? టిడిపి ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం, ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యం , టిడిపి వారి మానిఫెస్టోలో కూడా కార్డులు ఇవ్వాలనే ఉంది. అయితే బిలో పావర్టీ లైను వారికి ఇవ్వాలని ఉంది. మరి సర్వే చేయకుండా ఏ విధంగా ఇస్తాము. నెలరోజుల లోపు సర్వే నిర్వహించి కార్డులు ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చిత్తూరులో 48,697 కార్డులు వచ్చాయి. రాలేదనడం లేదు. 12 లక్షల 57 వేల 543 కార్డులు ఒక జన్మభూమిలో ఒక విధంగా , మరొక జన్మ భూమిలో కొంత ఉంది. కొన్ని చోట్ల 3 సార్లు కూడా ఇచ్చారు. ఆ విధంగా కార్డులు ఇవ్వడంలో సర్వే చేసి ఇవ్వడం జరిగింది. అలా చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం . దాని గురించి సభ్యులు ఎప్పటిలోగా ఇస్తారంటూ అడిగితే ఎలా? సర్వే చేయాల్సి ఉంది. మొన్న కరువు కింద 10 వేల కార్డులను వలసలు పోయిన వారి తల్లితండ్రులకు ఇవ్వడం జరిగింది. అలాగే నాలుగు మాసాలకు సరిపడా ఇప్పుడు 1000 టన్నులు దాని తర్వాత ఒక లక్షా ఐటిడిఎ ఏరియా కింద 1000 టన్నుల బియ్యం ఇవ్వడం జరిగింది. బిలో పావర్టీ లైన్ ఉన్న వారికి 10 వేల టన్నుల బియ్యం ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం .

నర్సింహయ్య గారు కూడా అడుగుతున్నారు. ఆయన పాత పంచాంగం విడచి ఇప్పటికైనా కొత్తదానిలోకి రావాలి. ఈ నాడు ఎలక్ట్రానిక్ కొలతలు వచ్చాయి. వారు పాతవాటిని తీసుకుని ఇక్కడికి వచ్చారు. వారు చెప్పినట్లుగా ఎక్కడో ఒక చోట ఉండి ఉండవచ్చు. ఊడి పోయిన వాటిని అసెంబ్లీకి తేవడానికి సంబంధించి ఏ విధంగా ఉందో వారి విజ్ఞతకే వదలుతున్నాను. ఎక్కడైనా తప్పు జరిగినట్లయితే వాటిని మా దృష్టికి తీసుకు వస్తే తప్ప కుండా తగు చర్యలు తీసుకునేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. జిల్లాలలో డిస్ట్రిక్ట్ ఇనిస్పెక్టర్లు, అసిస్టెంటు కంట్రోలర్లు ఉన్నారు. వారికి ఫోన్ చేసినట్లైతే తప్పకుండా వెంటనే చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

కిరణ్ కుమార్ రెడ్డి గారు మధ్యాహ్న భోజన పథకం గురించి అడిగారు. అది ఎడ్యుకేషన్ శాఖకు సంబంధించింది. తర్వాత కార్డుల విషయం సర్వే చేసి, ఆ తర్వాత ఎమ్‌పిహెచ్‌హెచ్ సర్వే చేసి 23 జిల్లాలలో కంప్లీట్ చేయించి రాబోయే నెలలో ఆర్డరు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బిలో పావర్టీలైన్‌లో ఉన్న వారికి కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. 38 డిమాండ్సును పాస్ చేసుకుంటూ, కట్‌మోషన్స్‌ను విత్ డ్రా చేసుకోవాలని గౌరవ సభ్యులను కోరుతూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప :- అధ్యక్షా, నర్సింహయ్యగారు మాట్లాడుతూ కోళ్లకు సంబంధించి జిల్లా ఆఫీసులు మూసి వేశారని చెప్పారు. 1997 లో ఈ కోళ్ల అభివృద్ధి సంస్థను రీ ఆర్గనైజ్ చేయడం జరిగింది. అప్పుడు కోళ్ల పెంపకం ప్రయివేటు రంగంలో బాగా అభివృద్ధి చెందింది. సుబ్రహ్మణ్యం కమిటీ సిఫారసు మేరకు జిల్లాలో ఆఫీసులు మూసి వేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇచ్చి టీకాలు వేయడం జరిగిందని కూడా తెలియ జేస్తున్నాను. అలాగే వాక్సినేషన్ గురించి అడిగారు. కడపలో వాక్సినేషన్ వేయడం మూలంగా దాదాపు 600 గొర్రెలు చనిపోయాయి. అన్ని రకాల వాక్సిన్స్ ఇవ్వడం జరుగుతోందని యుబిఆర్‌ఐలో ప్రొడక్షను ఉంది. ఏది కావాలన్నా సప్లై చేస్తాము. ఫెడరేషన్ గురించి అడుగుతున్నారు. మనకు ఫెడరేషన్ చేసే ఆలోచన లేదని గతంలో చెప్పాము. వాళ్లకు వాళ్లుగా ఎలక్షన్స్ పెట్టుకుని ఫెడరేషన్స్ చేసుకుంటున్నారు. గవర్నమెంటు పరంగా ఏర్పాటు చేయడం జరగలేదు. వారికి కావలసిన సదుపాయాలు ఇవ్వడం చేస్తున్నాము. కాబట్టి ప్రత్యేకంగా ఫెడరేషన్ ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని సభ్యులకు తెలియ జేస్తున్నాను. దానిలో ఎటువంటి ఇబ్బంది లేదు. కిరణ్‌కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ ఎఐ ప్రోగ్రాం గురించి ఒకప్పుడు అంటే 1994 లో రూ. 10 ఇస్తే మూడు డోసులు వేసే వారనీ, ఇప్పుడు రూ. 20 తీసుకుంటున్నారనీ అన్నారు. 1994 లో కేవలం 3,456 వెటర్నరీ సెంటర్స్‌లో మాత్రమే ఈ సౌకర్యం ఇచ్చే వారు. హాస్పటల్స్‌కు పశువులను తీసుకు వెళ్ల వలసి వచ్చేది. అప్పుడే ఈ ప్రోగ్రాం ఉండేది. ఇప్పుడు ఇంటి

ముందుకు కూడా వచ్చి చేయడం అన్నది ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. ముందు 6,625 సెంటర్స్‌లో మొబైల్‌లో కూడా రైతుల ఇంటి వద్ద ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. 3,225 సెంటర్స్‌లో ఎఐ ప్రోగ్రాముని ఇవ్వాలని , రైతుల ఇంటి వద్ద కూడా ఇచ్చే విధంగా దీనిని చేయడం మూలంగా రేటు పెరిగిందని తెలియజేస్తున్నాను.

అలాగే మిడ్ డే మీల్స్ ప్రోగ్రాంకు సంబంధించి 70 లక్షల మందికి పాలు సరఫరా చేస్తే బాగుంటుందనే విషయాన్ని కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. స్కూలు పిల్లలకు పాలు ఇవ్వాలని కూడా వారు చెప్పారు. విద్యా శాఖ మంత్రి గారు పాలు ఇవ్వాలా? గుడ్లు ఇవ్వాలా? లేదా రెండూ కూడా ఇవ్వాలా అన్న విషయమై పరిశీలిస్తున్నారు. ఆ విషయమై ఎడ్యుకేషన్ మినిష్టరు గారిని, వారి బడ్జెటులో ఇవ్వవలసిందిగా మీరు అడిగితే బాగుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మాకు కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంది. కానీ ఎడ్యుకేషన్ బడ్జెటులో ఇవ్వవలసిందిగా చెబితే బాగుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రా.8.50

ఆదే విధంగా చిత్తూరు జిల్లాలో 2 లక్షల లీటర్లు వారు అధికారంలో ఉన్నప్పుడు వచ్చేవని చెప్పారు, అది వాస్తవం కాదు. వారు అధికారంలో ఉన్నప్పుడు 1993 సంవత్సరంలో 686.27లక్షల లీటర్లు, సంవత్సరానికి వచ్చేటటువంటింది 1993-94లో 537.84 లక్షల లీటర్లు వచ్చింది. 1994 డిసెంబరులో 273 లక్షల లీటర్లు అంటే మీరు అధికారంలో ఉన్న ప్పుడే సగానికి పడిపోయింది. మీరు పడిపోయిన తరువాత మాకు ఇచ్చారు. దానిని యధావిధిగా 5 సంవత్సరాలు కంటిన్యూ చేశాము. చివరి రెండు సంవత్సరాలు బాగా తగ్గిపోయిన తరువాత వాళ్లకి విఆర్ఎస్ ఇచ్చివేసి పంపించడం జరిగింది. దానిని క్లోజ్ చేయడం జరిగిందన్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. వెటర్నరీ యూనివర్శిటీ గురించి మాట్లాడారు. వెటర్నరీ యూనివర్శిటిలు దేశంలో ఇతర రాష్ట్రాలలో 2,3 రాష్ట్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఏర్పాటు చేసిన రాష్ట్రాలలో ప్రయోజనకరంగా వుందా లేదా అనే విషయాన్ని పరిశీలించేందుకు ఒక టీమ్ ఏర్పాటు చేశాము. ఆ టీమ్ పోయి సర్వే చేసి వచ్చిన తరువాత ప్రయోజకరంగా ఉంటే, ఇక్కడ కూడా వెటర్నరీ యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు కావలసినటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వరదరాజులరెడ్డిగారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పాల కర్మాగారాన్ని మూతపడ్డటువంటి సమయంలో పాల డబ్బులు రైతులకు ఇవ్వవలసిన బకాయిలు చెల్లించాల్సిన అవసరం వుందని చెప్పారు. అది లిక్విడేషన కు ఏర్పాటు చేయడం జరిగింది. లిక్విడేటరును నియమించడం జరిగింది. లిక్విడేట్ అయిన తక్షణమే వచ్చిన డబ్బులు రైతులకు చెల్లించడం జరుగుతుందన్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. పశుగ్రాసాన్ని బై బ్యాక్ పాలసీలో 1600 రూపాయలకు తీసుకున్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి జిల్లాలో ఈ రేటు ఫిక్సు చేసి ఒక కమిటిని ఏర్పాటు చేసి వాళ్లకి ఈ బాధ్యతలు అప్పచెప్పడం జరిగింది. ఆ విధంగా మీ జిల్లా కలెక్టర్ 1600 రేటు ఫిక్సు చేయడం జరిగింది. ఆ విధంగా కలెక్టర్ 1600 రూపాయలు రేటు ఫిక్సు చేసి బైబ్యాక్ పాలసీలో అగ్రిమెంటు చేసుకోవడం జరుగుతావుంది. పశ్చిమ గోదావారి, తూర్పుగోదావరి, కరీంమ్‌నగర్, కృష్ణా జిల్లాల నుంచి వ్యాగెన్సు పోవడం జరుగుతావుంది. ఇప్పటికే చిత్తూరు జిల్లాకు 3 వ్యాగెన్లు, అనంతపురం జిల్లాకు 3 వ్యాగెన్లు గడ్డి పంపించడం జరిగింది. వెటర్నరీ డాక్టర్సును ఖాళీగా ఉన్న వాళ్లతో 15 రోజుల లోపల భర్తీ చేయబోతున్నాము. కోత తీర్మానాలు కొన్ని పెట్టారు అన్ని కూడా సమాధానం ఇవ్వడం జరిగింది. కోత తీర్మానాలు ఉపసంహరించుకొని ప్రవేశపెట్టిన బడ్జెటు తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వరదారాజులురెడ్డి:అధ్యక్షా, పాడిపరిశ్రమ మంత్రిగారు ప్రొద్దుటూరు రైతులు చెల్లించవలసిన పాల బకాయిలు లిక్విడేటరను వేసినాము, అది అయిపోయి లిక్విడేటరును వేసి కూడా 4 సంవత్సరాలు అయినది, అది ముందుకు పోలేదు, వెనక్కు పోలేదు. అది అమ్మే ప్రయత్నం కూడా ఒకసారి పేపర్లో కూడా రావడం జరిగింది. రైతులకు చెల్లించవలసింది 52 లక్షల రూపాయలు. మా ప్రాంతంలో కరువు వచ్చింది చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. ఎస్.సి., ఎస్.టి., బీద వర్గాలు అందరూ

చాలామంది ఉన్నారు. దయచేసి 52 లక్షల రూపాయలు మీరు లిక్విడేటరుతో సంబంధం లేకుండా ప్రభుత్వం నుంచి ఇచ్చి పుణ్యం కట్టుకోండి. మీకు మంచి పేరు వస్తుంది. 5 కోట్ల రూపాయలు ఉద్యోగస్థులకు ఇచ్చారు, అందులో 15 లక్షల రూపాయలు మిగిలి వుంటే రైతులకు కూడా ఇవ్వడం జరిగింది.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, గతంలో వరదరాజులరెడ్డి చెప్పినపుడు 15 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది ఇంకా కొంత బ్యాలెన్సు వుంది. ఈ లిక్విడేషన్ అయిపోయిన తరువాత వాళ్ల బకాయిలు చెల్లించడం జరుగుతుంది

శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావు: అధ్యక్షా, వ్యవసాయ విద్యుత్ రేటును ఇంకా బాగా తగ్గించకూడదా అని గౌరవసభ్యులు రఘువీరారెడ్డిగారు అడిగారు. మన రాష్ట్రంలో దాదాపు 23 లక్షల విద్యుత్ మోటార్లు ఉన్నాయి రైతాంగం మీద భారం పడకూడదనే ఉద్దేశ్యంతో 3 హెచ్‌పికి 275 రూపాయలు, 5 హెచ్‌పికి 425 రూపాయలు, 10 హెచ్‌పికి 525రూపాయలు , అదే మీటరు అయితే 2500 యూనిట్సు లోపల యూనిట్‌కి 20 పైసలు, మొత్తం భారత దేశంలో మనమే తక్కువ రేటుకు కరెంటు ఇస్తున్నాము. కర్నాటక రాష్ట్రంలో అన్నీ హెచ్‌పిలకు 720 రూపాయలు, పంజాబ్‌లో ఎన్నికల్లో ఉచితంగా విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేసి తరువాత 600 రూపాయలు చేశారు. రాజస్థాన్‌లో వీళ్ల ప్రభుత్వమే ఉంది అక్కడ 1020 రూపాయలు, మధ్యప్రదేశ్‌లో 684,804, 828 రూపాయలు వుంది. మహారాష్ట్రలో సంవత్సరానికి ఒక హెచ్‌పికి 1440 రూపాయలు చార్జి చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో 1000 నుంచి1669 రూపాయలు ఉన్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. This is lowest in the entire country. మన ప్రభుత్వం దాదాపు 2 వేల కోట్ల రూపాయలు సబ్సిడీ భారాన్ని భరించుతున్నది. ఈ సంవత్సరం ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ మేము పెంచబోవడం లేదని వారు చెప్పారు ఈ విషయాన్ని సభ దృష్టిలోకి తీసుకొనివస్తున్నాను. ప్రభుత్వ పక్షంగా మ్యాగ్జిమమ్‌గా దానికి కావలసినటువంటి సహకారం చేస్తున్నాము. రైతులే ధరలను ఎందుకు నిర్ణయం చేయకూడదని అడిగారు. అమెరికా లాంటి అభివృది చెందిన దేశాలు ఉన్నాయి. We are not at level playing field. వాళ్లే డిక్టేట్ చేస్తున్నారు. మార్కెటులో కొనుగోలుదారులు, వ్యాపారస్థులు ఉన్నారు చిన్న రైతులు వీళ్ల ఇద్దర మధ్య లెవల్ ప్లేంగ్ ఫీల్డు లేదు, అందుమానమే మినిమ్ సపోర్టు ప్రయిస్ పెట్టారు, అయితే మినిమ్ సపోర్టు ప్రయిస్ రాకపోతే రైతులకు సంతృప్తికరమైన ధర రాకపోతే రైతు బంధు పథకం క్రింద అతను సరుకు పెట్టుకొని వంద రూపాయల విలువగల సరుకుకు 75 రూపాయలు తీసుకొని మూడు నెలలు పాటు ఒక్క రూపాయి వడ్డీభారం లేకుండా ఉంచుకొని అతనికి నచ్చినప్పుడు అమ్ముకొనేటటువంటి అవకాశాన్ని కల్గించింది చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వమే అని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అట్లాగే అనంతపురం జిల్లాలో గ్రౌండ్‌నెట్ సీడ్ రిక్వైర్‌మెంటు చెప్పారు. 2 ½ లక్షల క్వింటాళ్లు గ్రౌండ్‌నెట్ ప్రొక్యూర్‌చేసే దానికి కావలసిన చర్యలు తీసుకున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. హరిబాబుగారు మెడిసినల్ ఏరోమ్యాటిక్ ప్లాంట్లు గురించి అడిగారు. చాలా ముఖ్యమైన విషయం . ప్రభుత్వ పక్షంగా దీనిని ప్రోత్సహించాలని మెడిసినల్ ఏరోమ్యాటిక్ ప్లాంట్ బోర్డు గత సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగింది. దానికి కన్జర్‌వేటర్ ఫారెస్టు ఆఫీసర్ క్యాడర్లలో ఒక ఆఫీసరును వేయడం జరిగింది. దీనికి హార్టీకల్చర్ డిపార్టుమెంటు మాగ్జిమమ్‌గా ప్రమోట్ చేస్తావుంది. మెడిసినల్ ఏరోమ్యాటిక్ ప్లాంట్సులో పంట ఒక ఎత్తు అయితే మళ్లీ మార్కెటింగ్ పెద్ద ప్రాబ్లమ్. రైతులు ముందుకు వచ్చి వేసుకున్నారు కూడా మార్కెటింగ్‌లో ప్రాబ్లమ్ వచ్చి క్రూడ్ డిస్టిలేషన్ యూనిట్ మూసివేశారు. Through primary distillation units -- ప్రయిమరీ డిస్టిలేషన్ యూనిట్ దగ్గరలో వుంటే అప్పుడు లెమన్ గ్రాస్ అయిన ఇది కంటిన్యూ అవడానికి అవకాశం వుంటుంది. దానికి కూడా సర్వసాధారణంగా 70, 80 వేలు, లక్ష రూపాయలు లోపు అవుతుంది. ఆ క్రూడ్ డిస్టిలేషన్ యూనిట్ దాంట్లో 50 శాతం సబ్సిడీ కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఆ విధంగా దానిని ఎంకరేజ్ చేసేటటువంటి కార్యక్రమం జరుగుతావుంది.

రా.9.00

ప్లాంట్ మెటీరియల్ ఖరీదులో 50% సబ్సిడీ ఇస్తున్నారు. అదేవిధంగా ట్రైనింగ్ కూడా ఇస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్‌ను దానికి కూడా ఎక్స్‌టెండ్ చేస్తున్నాము. గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.20 లక్షలు ప్రొవైడ్ చేశాము. ఈ సంవత్సరం దానిని డబుల్ చేయటం జరిగింది. ఎ.ఎన్.జి.ఆర్.ఎ.యు. కూడా హెర్బల్ గార్డెన్ ఒకటి ఏర్పాటుచేసింది. ఆవిధంగా మాగ్జిమమ్ ఎంకరేజ్ చేస్తున్నాము. అదేవిధంగా హెయిల్ స్టార్మ్స్‌గురించి అడిగారు. హెయిల్ స్టార్మ్ వివరాలు సేకరించి క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద కవర్ అయ్యే రైతులకు దానిక్రింద సహాయం అందచేస్తున్నాము. అట్లాకాకుండా రెవెన్యూ అండ్ రిలీఫ్ ప్రొవిజన్స్‌లోకి వస్తే దానికి సంబంధించి సహకారం ఇవ్వటానికి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము.

మండల వ్యవసాయాధికారులగురించి చెప్పారు. నరసింహయ్యగారు మొన్న ఈ విషయం ప్రస్తావించినప్పుడే నోట్ చేసుకుని డిపార్ట్‌మెంటల్‌పరమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటం జరిగింది. మండల పరిషత్ సమావేశాల్లో మండల వ్యవసాయాధికారి, **he has tobe present there.** మండలపరిషత్ సమావేశాలలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. పాతరోజుల్లో సమితులు ఉన్నప్పుడు ఏవిధమైన రెస్పాన్సిబులిటి ఉందో ఆవిధమైన రెస్పాన్సిబులిటి ఫిక్స్ చేస్తున్నాము. అక్కడ ఉన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ఏ ఊరిలో ఏ కార్యక్రమాలు తీసుకోవాలి, ఏ నిర్ణయాలు తీసుకోవాలి అనేదానిపై రాజ్యాంగపరంగా మండలపరిషత్‌లకు సంక్రమించిన అధికారాన్ని గౌరవిస్తూ మా వ్యవసాయశాఖ పక్షంనుండి ఒక జి.ఓ. కూడా ఇష్యూ చేయటం జరిగింది.

గౌరవసభ్యులు నరసింహయ్యగారు మాట్లాడుతూ సీడ్స్ రీప్లేస్‌మెంట్‌గురించి అడిగారు. ఒక్కొక్క పంట ఒక్కొక్క రకంగా ఉంటుంది. ప్యాడీలో ఓవరాల్‌గా సెంట్రల్ గవర్నమెంట్ నార్మ్స్ ప్రకారం 50% సీడ్ రీప్లేస్‌మెంట్ ఉంటుంది. జవార్‌లో 10%, మేజ్‌లో 18%, రెడ్‌గ్రామ్‌లో 10%, గ్రౌండ్‌నట్‌లో 10% సీడ్ రీప్లేస్‌మెంట్ ఉంటుంది. క్రాప్ టు క్రాప్ సీడ్ రీప్లేస్‌మెంట్ శాతం మారుతూ ఉంటుంది. హై ఈల్డింగ్ కాటన్‌లో, సోయాబీన్‌లో సీడ్ రీప్లేస్‌మెంట్ ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయాధికారులనుండి రిక్వైర్‌మెంట్ తీసుకుని సీడ్ రీప్లేస్‌మెంట్‌కు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ఖరీఫ్‌కు సంబంధించినంతవరకు క్రాప్ ఇన్సూరెన్స్‌గురించి అడిగారు. రఘువీరారెడ్డిగారు కూడా ఈ విషయం ప్రస్తావించారు. ఖరీఫ్ 2001కు సంబంధించినంతవరకు ఆల్‌రెడీ రూ.87.23 కోట్లు రిలీజ్‌చేశాము. కడపలో రూ.15.95 కోట్ల టోటల్ క్లైయిమ్స్ ఉన్నాయి. ఖరీఫ్ 2002కు సంబంధించినంతవరకు ప్రిలిమినరీ ఎస్టిమేట్స్ తయారవుతున్నాయి. ఫైనల్‌గా మనకు అందిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటాము. గౌరవసభ్యులు రఘువీరారెడ్డిగారు రూ.31.1 లక్షల పేమెంట్ చేయాలని చెప్పగా ఇమ్మీడియెట్‌గా దానిపై చర్యలు తీసుకున్నాము. గతంలో మేము వారికి పే చేసినదాంట్లో రూ.2 కోట్లు ఎక్సెస్‌గా పే చేయటం జరిగింది. దాంట్లో ఈ రూ.31.1 లక్షలు ఎడ్‌జస్ట్ చేసుకుని మిగిలిన మొత్తం ఇమ్మీడియెట్‌గా క్లియర్ చేయమని ప్రభుత్వపక్షంగా ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది. అతి త్వరలోనే రాబోతోందని మనవిచేస్తున్నాను.

గౌరవసభ్యులు వరదరాజులురెడ్డిగారు మాట్లాడుతూ గ్రీన్ మెన్యూర్ సీడ్‌కు ఎందుకు ఎక్కువ పెడుతున్నారని అడిగారు. 8 పైసలకు బజారులో దొరుకుతుంటే 12 పైసలు ఎందుకు పెడుతున్నారని అడిగారు. రైతులవద్దనుండి కొన్న తరువాత దానిని విన్నోయింగ్ చేసి, దాంట్లో ఉండే సీడ్ క్లీన్‌చేసి, ప్రాసెస్ చేసి, ప్యాకింగ్ చేసి పంపించటం జరుగుతుంది. అందుకు కొంత కాస్ట్ పడుతుంది. మార్కెట్‌లో ఒక సమయంలో ఒక రేటు ఉంటుంది, తరువాత పెరుగుతుంది. మేము కొనుగోలు చేసేప్పుడు పెరుగుదల ఉంటుంది. సర్వసాధారణంగా మేము టెండర్ పిలిచేప్పుడు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పిలవటం జరుగుతుంది. ఆ రేటుకే సప్లై చేయవలసిన బాధ్యత అతనిపై ఉంటుంది. ఇక్కడ ఒక్క విషయం అర్థంచేసుకోవాలి. అది రూ.8తో ఆగేది కాదు. మేము ఎవరికీ ఫేవర్ చేయటంలేదు. మేము వీలైనంత వరకు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నాము. సీడ్స్ కార్పొరేషన్‌కు గతంలోఉన్న మార్జిన్ కంటే మినిమైజ్ చేసుకుని, ఇంకా ఎకనమైజ్ చేసి రైతుకు ఇంకొక 5 పైసలో, 10 పైసలో తక్కువకే ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాము. ఇతర జిల్లాలనుండి సీడ్స్ వస్తున్నాయి, అవి బాగోవటంలేదని అంటున్నారు. కొన్నికొన్ని జిల్లాల్లో సీడ్స్ ప్రొడక్షన్‌కు కావలసిన చక్కని వాతావరణం ఉంది. నిజామాబాద్ జిల్లాలో చాలా చక్కని వాతావరణం ఉంది. అక్కడ ఉన్నటువంటి

క్లైమాటిక్ కండిషన్స్ సీడ్స్ ప్రొడక్షన్‌కు ఉపయోగపడతాయి. భారతదేశం మొత్తం మీద ఆంధ్ర రాష్ట్రంలో సీడ్స్ ప్రొడక్షన్‌కు సర్కమస్టాన్సెస్ బాగా ఉన్నాయి. అందువల్లనే Andhra Pradesh has become the seed capital of the entire country. ఆవిధంగా అందచేయటం జరుగుతోంది.

ఈనాడు గౌరవసభ్యులు ఇద్దరు, ముగ్గురు సూసైడ్స్‌కు సంబంధించి అడిగారు. ఈవిధమైన వార్తలు పత్రికల్లో చూసినప్పుడు బాధ అందరికీ ఉంటుంది. ఏ పక్షంలో ఉన్నప్పటికీ రైతు కుటుంబంనుండి వచ్చిన ప్రతిఒక్కరూ బాధపడతారు. స్వాతంత్ర్యం వచ్చిన 53 సంవత్సరాల తరువాత కూడా ఇటువంటి పరిస్థితులు ఉన్నాయంటే ఎవరికైనా బాధకలుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ఒక్క రాష్ట్రమే కాదు, అన్ని రాష్ట్రాల్లో ఇవి జరుగుతున్నాయి. ఈ విషయమై పార్లమెంట్‌కు సమర్పించిన ఆన్సర్స్‌లో ఒక ఆన్సర్‌ను మీకు చదివి విన్పిస్తాను. ''1997-98లో సూసైడల్ డెత్స్ ఎ.పి.లో 358, కర్ణాటకలో 60, మహారాష్ట్రలో 32, పంజాబ్‌లో 418'' అని లోక్‌సభకు సమర్పించిన రిటెన్ ఆన్సర్‌లో చెప్పారు. దక్కన్ హెరాల్డ్, హిందూ పేపర్లలో కూడా వేరియస్ ఫిగర్స్ వచ్చాయి. కర్ణాటకలో సూసైడల్ డెత్స్ 35 అని, 110 అని వేరియస్ ఫిగర్స్ వచ్చాయి. Its is a fact. Everywhere it is there. కర్ణాటకలో చాలా కాలంగా ఇవి జరుగుతున్నాయి. మొన్న బడ్జెట్ సందర్భంగా అక్కడి ముఖ్యమంత్రిగారు చెప్పారు. "Government has examined the Viresh Committee report" అని చెప్పారు. కర్ణాటకలో చాలా పెద్దయెత్తున రైతులు చనిపోతే అగ్రికల్చర్ యూనివర్సిటీ మాజీఛాన్సలర్ అధ్యక్షతన ''వీరేష్ కమిటి'' అనే ఒక కమిటీని వేశారు. That Committee has not recommended. మొన్న బడ్జెట్ సందర్భంలో ''పరిశీలించుతాము'' అని ముఖ్యమంత్రిగారు చెప్పారు, " I propose to provide relief of Rs.1 lakh to the family. Committee chaired by the sub-divisional magistrate will certify the institutional borrowing burdens as the approximate costs for the suicide by a farmer. Such applications which received, will be disposed of within three months" అని చెప్పారు. ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇచ్చే ఆలోచనను ఆయన చెప్పాడు. దానికి ఒక కమిటి వేశారు. అదే నేను మీకు చదివి విన్పించాను. కమిటి పరిశీలించి ఎందుకు చనిపోయిందీ తెలుసుకుంటుంది. ఈనాడు రైతులు అనేక కారణాలవల్ల చనిపోతున్నారు. క్రాప్ ఫెయిల్యూర్‌వల్ల, కొన్నికొన్ని సందర్భాల్లో ప్రకృతి వైపరీత్యాలవల్ల, డెట్ మూలంగా, కొన్ని సందర్భాల్లో కుటుంబాల్లో సంభవించే పరిణామాలవల్ల ఇవి జరుగుతున్నాయి. అది సరిగా ఎనలైజ్ చేయాలి. రెండవ విషయం ఏమంటే exgratia payment is not the solution. దానిద్వారా సమస్యలు పరిష్కారం కావు. ఎందుకు జరుగుతున్నాయనేది పరిశీలించి వాటిని మినిమైజ్ చేయటానికి ప్రయత్నించాలి. ఒక గౌరవసభ్యులు ఒక మాట చెప్పారు. గతంలో 1997-98లో వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కొంతమంది ప్రత్తిరైతులు చనిపోతే వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు, ఇప్పుడు ఎందుకు ఇవ్వటంలేదనే ప్రశ్న అడిగారు.

రాత్రి 9.10

ఆ రోజున అప్పటికి కమర్షియల్ క్రాప్స్‌కు ఇన్సూరెన్స్ లేదు. క్రాప్ ఇన్సూరెన్స్ ఇంకా కొన్నిటికి కవర్ కాలేదు. ఫుడ్ క్రాప్స్, ఆయిల్ సీడ్ క్రాప్స్, పల్స్ క్రాప్స్‌కు మాత్రమే వుండేవి. అప్పటికి కాటన్ క్రాప్స్‌కు కూడా ఇన్సూరెన్స్ కవరేజ్ వుండేది కాదు. కాబట్టి నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లతో మాట్లాడి కాటన్ క్రాప్స్‌కు కూడా ఇన్సూరెన్స్ కవరేజ్ తీసుకురావడం జరిగింది. అదేవిధంగా అగ్రికల్చర్‌కు సంబంధించి రైతులకు వ్యవసాయం మీద చేసే ఖర్చులను తగ్గించేలా చేయడానికి కృషి చేస్తున్నాము. అట్లాగే రైతులకు రుణ పరపతి సౌకర్యం ఎక్కువగా కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాను. రైతులు చేసిన అప్పులపై అసలు కన్నా వడ్డీ కాని అపరాధ వడ్డీ కాని ఎక్కువగా ఉండకుండా ఏమేమి చేయగలమో ఆ విషయాలన్నీ పరిశీలించి వాటి గురించి తగిన నిర్ణయం తీసుకోవాలనుకుంటున్నాము. లోగడ ఎప్పుడు పంటల ఫెయిల్యూర్ జరిగినా రైతుల నుండి వసూలు చేసే రుణాలపై వడ్డీని మాఫీ చేయడం కాని వారి రుణాలను వాయిదా వేయడం కాని చేయడం జరుగుతున్నప్పటికీ వారు ప్రయివేట్ వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీకి రుణాలు తెచ్చుకోవడం జరిగేది. ప్రభుత్వం వైపు నుండి రుణాల వసూలు వాయిదా కాని వడ్డీల మాఫీ కాని చేసినప్పటికీ ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుంచి తెచ్చుకున్న రుణాల పై వారి మీద అధిక భారం పడడం జరిగేది. ఇప్పటి పరిస్థితులలో రైతులు ప్రయివేటు వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీలకు ఏ విధమైన రుణాలు తీసుకోవడాన్ని నిరోధించడానికి కృషి

చేయడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని కల్పించి ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల వైపు వారు మళ్లే దురదృష్టకరమైన పరిస్థితుల నుండి వారిని మళ్లించడానికి వీలుగా వారిలో తగిన ఆత్మవిశ్వాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవలసి ఉంది. ఈనాడు సంభవిస్తున్న పరిణామాలను గమనించి రైతులకు ఎటువంటి సహాయసహకారాలను అయినా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని గౌరవసభ్యులకు అందరికీ మనవి చేస్తూ వారు లేవనెత్తిన అంశాలను సంబంధించిన సమాధానాలు కాని, క్లారిఫికేషన్స్ కాని ఇవ్వడం జరిగింది కాబట్టి దయచేసి వారిచ్చిన కట్‌మోషన్స్ ఉపసంహరించుకొని మా బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 70 శాతం పైగా ప్రజలు ఆధారపడిన వ్యవసాయం గురించి కాని, రైతాంగం గురించి కానిఈ ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన కాని ఆలోచన గాని లేదు.అదేవిధంగా వారినిఆదుకోవడానికి చేపట్టవలసిన కార్యక్రమాలను గురించిన కార్యాచరణ కాని లేదు. అదే విధంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని మేము అడిగినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. అదే విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ గురించి స్పష్టత లేదు. ఇన్సూరెన్స్ 2002 ఖరీఫ్‌కు సంబంధించి ఇంకా ప్రతిపాదనా స్థాయిలోనే ఉందంటున్నారు. గ్రౌండ్‌నట్ 20 లక్షల క్వింటాల్స్ అవసరమవుతాయని చెబితే కేవలం రెండున్నర లక్షల క్వింటాల్స్ మాత్రమే ప్రొక్యూర్ చేస్తామని అంటున్నారు. కోఆపరేటివ్ ఎలక్షన్స్ ఎప్పుడు పెడతారని అడుగుతుంటే గత డిసెంబర్ నుండి ఇంకా నానుస్తూనే ఉన్నారు. 75,000 రూపాయలు విలువ చేసే కంప్యూటరును మూడు లక్షలకు ఎందుకు కొన్నారని అడిగితే దాని గురించి మంత్రి గారు నీళ్లు నములుతున్నారు. దాని వల్ల నాలుగున్నర కోట్ల రూపాయల ధనం దుర్వినియోగం అయ్యిందని చెబితే దాని గురించి పట్టించుకోవడం లేదు. రైతులనుండి బలవంతపు వసూళ్లు చేయము అని ఆర్డర్ వేసినప్పటికీ యదేచ్ఛగా కొనసాగుతున్నది. సాక్షాత్తు ఈ సభలో హామి ఇచ్చినప్పటికీ అది నెరవేరడం లేదు. ఫ్రీ ఫాడర్ ఇవ్వమని అడిగితే దాని గురించి పట్టించుకోవడమే లేదు. డ్రిప్ ఇరిగేషన్ క్రింద రైతులకు చెక్స్ ఇవ్వకుండా డైరెక్టుగా డబ్బులు చెల్లించమంటే దాని గురించి పట్టించుకోవడం లేదు. ఏది ఏమైనా ఈ డిమాండ్స్ పాస్ చేయడంలో మేము భాగస్వాములం కాలేము. ఈ డిమాండ్స్ పాస్ చేసి ఆ పాపంలో భాగం పంచుకోవడానికి మేము సిద్ధంగా లేము. కాబట్టి మా కాంగ్రెస్ పార్టీ తరపున మా పార్టీ సభ్యులంతా ప్రొటెస్ట్ చేస్తున్నాము.

**(శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి గారి నాయకత్వంలో సభలో ఉన్న కాంగ్రెస్ సభ్యులందరూ వాకౌట్ చేశారు)**

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి ఉత్పత్తి వ్యయం తగ్గించామని అన్నారు. కాని అది మాకు ఎక్కడా కనిపించడం లేదు. రైతులకు సంబంధించిన విత్తనాల కల్తీని కాని పురుగు మందుల కల్తీని కాని అరికట్టే చర్యలు ఏమీ కనపడడం లేదు. వృధాగా పోతున్న నదీజలాల గురించి తగిన చర్యలు తీసుకోవడానికి ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేయమని చెప్పాము. దాని గురించి ఎటువంటి చర్య లేదు. పశువులకు సంబంధించిన పశుగ్రాసం సరఫరా గురించి ఎటువంటి విధానం లేదు. కేంద్రీకృత రుణాన్ని రైతులకు ఇవ్వడానికి చర్యలు తీసుకోమంటే దానిని ఇవ్వడానికి సిద్ధంగా లేరు. కోఆరేటీవ్ రుణాల బలవంతపు వసూళ్లను ఆపాలని చెప్పాము. దానిని ఆపడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇక సివిల్ సప్లయిస్‌కి సంబంధించి కనీసం 2003లో నైనా కొత్త కార్డుల సరఫరా చేస్తారా అని అడిగితే దానికి సంబంధించి ఎటువంటి హామి ఇవ్వలేదు. దానికి సంబంధించి ఎటువంటి ప్రణాళిక కూడా రూపొందించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఈ పద్దులన్నీ ప్రజలను దగా చేసే విధంగా ఉన్నాయి కాబట్టి వీటిని సమర్థించడం న్యాయం కాదు. కాబట్టి మాపార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

**(సి.పి.యం సభాపక్ష నాయకుడు శ్రీ నోముల నర్సింహయ్య మరియు సభ్యులు శ్రీ సున్నం రాజయ్య వాకౌట్ చేశారు)**

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రఘువీరా రెడ్డి గారు గడ్డి సరఫరా గురించి మాట్లాడడం జరిగింది. కాబట్టి ఈ సంధర్భంలో ఈ విషయం తమరి దృష్టికి తీసుకుచ్చేదేమంటే నిన్న మా సభ్యులు రామకృష్ణా రెడ్డి గారు వారి నియోజక వర్గంలో గడ్డిని సేకరించి ఉచితంగా ఒక ట్రెయిన్ పంపించడం జరిగింది. ఇంకా అక్కడ గడ్డి ఉందని, దానిని అక్కడ

నుండి తరలించే ఏర్పాట్లు చేయమని చెప్పినా దానిని తరలించడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరని చెప్పారు. కాబట్టి ఆ గడ్డిని అక్కడ నుండి తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? పెద్ద పల్లి నుండి దానిని ఏ విధంగా తరలిస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, పెద్దపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌పారమ్ మీద పశుగ్రాసం ఉందని గౌరవసభ్యులు చెప్పారు. వాటిని ఇక్కడకు తీసుకురావడానికి రైల్వే వ్యాగన్ల కొరత ఉంది కాబట్టి ఆలస్యం జరిగింది. ఈ విషయమై కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి శ్రీ దత్తాత్రేయ గారిని ఆ గడ్డిని తీసుకురావడానికి వ్యాగన్ల సరఫరా కోసం కోరడం జరిగింది. గౌరవసభ్యులు కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రితో తక్షణమే మాట్లాడి వ్యాగన్ల సరఫరాకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 99,47,94,000/- under Demand No. XXX (30) - Cooperation."

"That the Government be granted a sum not exceeding Rs. 580,77,47,000/- under Demand No. XXVII (27) - Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs. 493,10,91,000/- under Demand No. XXXVIII (38) - Civil Supplies Administration."

ా.9.20

"That the Government be granted a sum of not exceeding Rs.185,72,15,000/- under Demand No.XXVIII (28) - Animal Husbandry and Fisheries."

(Pause)

The motion was adopted and the demands were granted.

MR.DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the Thursday, the 27th March, 2003.

(The House adjourned at 9.21 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 27th March,2003)